శ్రీ జానకీ త్రిశతి - ఆత్మనివేదనము

శ్రీ రామకృష్ణానందస్వామి

అనకాపల్లి వాస్తవ్యులు శ్రీ సీతారామ పదపంకజభక్తి పరాయణులు పండితులు కవిహంస శ్రీ వేదుల వేంకటశాస్త్రి గారు తాము రచించిన మున్నూరు పద్యములకు 'శ్రీ జానకీ త్రిశతి' యని పేరిడి అభిప్రాయంకోసం ఆశీర్వాదాలకోసం గ్రంథాన్ని నాకు పంపారు. వారికీ నాకూ పరిచయం మొన్న మొన్ననే యీ కీలకసంవత్సర చైత్ర బహుళంలో యేర్పడింది. నేను పండితునికాదు; కవినికాదు; కాని వారికి నాకుయేర్పడిన స్నేహానుబంధానికి సూత్రము భక్తిసూత్రము వారు భక్తులు; నేనూ ఆ పంక్తిలోవాణ్ణి. సన్యాసులను హంసలని పరమ హంసలని అంటారు, వారో కవిహంసలు, ఆ విధంగాకూడ ఒకమూల. సంబంధం కలిసేవుంది. అన్నింటికి ముందు హృదయాలు కలిశాయి. అసలుమాట అది. ఎక్కడ విశాఖజిల్లా అనకాపల్లి; ఎక్కడ కడపజిల్లా గండిక్షేత్రం. గ్రంథంయెగిరి యింతదూరం యెందుకు రావాలె ?

ఈకవి యీావరకు "శ్రీరాఘవేశ్వర శతకమును." వ్రాశాడట. ఇప్పుడు "అమ్మ" జ్ఞాపకం వచ్చింది. శ్రీరామునికి వేడికోళ్ళు చెల్లించి చెల్లించి "సీతమ్మ చెప్పవమ్మ" అని గోపన్న తన ఆర్తిని అమ్మకు చెల్లించినట్లు మన కవి ఆత్మ సంతృప్తి కొఱకు అమ్మపై పద్యాలు అల్లాడు.

"రాక్షసస్త్రీలు రాత్రింబగళ్లు నిన్ను హింసిస్తున్నారే ! ఒక్కపూట చూచేందుకు నాకు దుర్భరమై పోయిందే !

అమ్మా ! అనుమతి యిస్తే ఒక్క దెబ్బతో అందరిని హాతా హాతం చేసిపోతా ! తల్లీ ! సెలవా?''- అశోకవనంలో ఆంజనేయుడు అమ్మతో అన్నాడట. ''అరే ! నాయనా ! ఎంత పాపిష్టి కోరిక కోరావురా ! వారు రాక్షసులు. మనము మానవులము. హింసచేసేది రాక్షసస్వభావం, దయచూపేది మానవస్వభావం. మనమూ హింసకు పాల్పడితే వాళ్ళకు మనకు తేడా యేముంది ?

''రాక్షసులంటే అయ్యకు దయలేదుకాని అమ్మకు బలేదయ!!''- ఆంజనేయుడు అరుస్తూ గంతులు వేశాడు.

మచ్చు పద్యాలు తీరు చూడండి-

''మనుజుండందును బ్రాహ్మణుండుఁ గవితా
మాన్యుండునై ; జానకీ !
యని, 'రామా!' యని సంస్తుతింపక వృథా
వ్యాపారమేలా ? యిటుల్
తనువుల్ శాశ్వతమైన వా కొ్ల్ ? పరమా
ర్థంబైన మీ పాదసే
వనమేఁ గోరెద, నన్యచింతనలు వా
వన్ జేయుమా ! జానకీ!''

''కవియై పుట్టిన దానికిన్ ఫలము వి
జ్ఞాన ప్రభాభావ వీ
థి విహారంబుల భక్తి కావ్యరచనో
త్సేకంబుఁ జూపించు టే

యవ్వుఁగా ! యింతగఁ గూడుగుడ్డలకు నై
యారాటమున్ జెందఁగా
నవునే ? యాధనిక ప్రజాశ్రయము లే
లా ? చాలు, శ్రీ జానకీ''

ఈ రచనలు పోతనగారి ఉదాత్తత స్వభావానికి పరిచాయకంగా వున్నాయి.

''తల్లికిఁ దండ్రికిన్ ఋణము దప్పక దీర్పఁగలట్టిఁడేడి ? మా తల్లులతల్లి వీవుగద ! తండ్రులతండ్రి రఘూద్వహుండు, మమ్మెల్లపు డెంతయేనియు శుభేక్షణరక్షణ దీక్షనొప్పు, మీకెల్ల ఋణంబు దీర్పఁగలమే! యిటు మ్రొక్కుటగాక జానకీ!''

ఎంత వినమ్రత ! ఎంత వైదుష్యం? ''శతశ్లోకేన పండితు''లు అనేకు లుండొచ్చు. వారికి లోకుల సన్మానాలూ అనేకం వుండొచ్చు. విద్యావినయసంపన్నుఁడైన పండితుడు పండితుడు. ఆ పండితుని లోకేశ్వరుడు సన్మానిస్తాడు.

భక్తుడైన కవి ధన్యుడు; భగవదర్పితమైన కవిత్వము ధన్యము. ఈ అమృత పాత్రను పాఠకుల కరకమలాల కందజేసిన ప్రకాశకులు సాధన గ్రంథ మండలి వ్యవస్థాపకులు ధన్యులు. ధన్యులకు ధన్యవాదాలర్పిస్తూ ''నేనూ ధన్యుణ్ని'' అనుకుంటూ కన్నులు ముకుళిస్తూ కలాన్ని మూస్తున్నాను.

భక్తజనవశంవదుడు.
శ్రీరామకృష్ణానందస్వామి
''గీతావాణి'' సంపాదకుడు,

శ్రీ శ్రీ శ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామివారు

సామాన్యముగా సీతారాములను, రాముని బహువిధములుగ భక్తులు, కవులు స్తుతించుచుందురు. ఈ "జానకీ త్రిశతి" సీతను ప్రధానముగా స్తుతించు గ్రంథము. తండ్రి కరుణకంటె తల్లి కరుణ దొడ్డది. తల్లి కరుణపొందినవారికి తండ్రి కరుణ వేరుగా నుండ నక్కరలేదు. సీత పరాశక్తిగా, కరుణామయినిగా నీ గ్రంథమున వర్ణితము. శ్రీ 'వేదుల వేంకట శాస్త్రిగారు సీతారాముల భక్తులు. సీతారాములకంటె వేరు దైవము లేరని హృదయపూర్వకముగా శాస్త్రిగారు నమ్మిరి. పద్యములు ధారాళముగానున్నవి. శ్రీ సీతారాములు శ్రీశాస్త్రి గారికి ఆయురారోగ్యములనిచ్చి, ఇతోధికముగ నిట్టి గ్రంథ రచన చేయునట్లు మా నారాయణ స్మరణలు.

తాడేపల్లిగూడెం
కీలక-విజయదశమి

అవధూతేంద్ర సరస్వతీస్వామి

భూమిక

కళాప్రపూర్ణ

బ్ర. శ్రీ. మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు

"శ్రీ జానకీరామము" మూఁడు పద్యకృతుల సంపుటము బాలరాముఁడు- జానకీ త్రిశతి- అద్భుతరామాయణము. ఈ మూఁడును శ్రీరామ దైవపరములైన యితివృత్తములు కలవి. నిర్వాచనములు.

ఏతత్కృతిత్రయకర్త శ్రీ వేదుల వేంకటశాస్త్రిగారు. కవిహంస, కవిభూషణాది బిరుదాంకితులగు పండితులు; భాషా ప్రవీణులు. విశేషించి, రామభక్తులు. నిసర్గధారా సుందరమైన వీరి తెలుఁగు పద్యమునకు భక్తిరస మాధుర్యము తోడై రక్తిజనక మగుచున్నది.

'బాలరాముఁడు' అన్న తొలికబ్బము స్వతంత్రమైన రచన, పరిమాణమునఁ జిన్నదైనను గుణోల్బణమైన కల్పనము కలది. శైశవదశలో నుండఁగా రాముని యొకనాఁటి దినచర్యావిశేషము లిందు ముద్దుగా ముచ్చటగా నభివర్ణితములు. అది ధనుర్మాసము. హరిభక్తులకు మహాపర్వదినమైన వైకుంఠైకాదశి. వామనస్తుతి పవిత్రస్వాంతయై కౌసల్య ప్రత్యూషమున పాన్పు విడిచి పతిపాదములకు నమస్కరించినది. దేవతార్చనకు వేళ యగుచున్నది. "శ్రీరామచంద్రాపత్యానంద ముఖారవింద మధుప వ్యాపార పారీణ"యైన కౌసల్య మనోవృత్తి యీ కవివరునిచే నెంత సహజముగా వర్ణితమైనదో చూడవచ్చును.

లేపి తనవెంట నిడుకొన్న లేఁతనిసుఁగు
చలి కెటుల నోర్వఁగలఁ డంచు సందియపడుఁ;
జిన్నిరాముఁడు పజ్జ లేకున్న దేవ
తార్చనలఁ జిత్త మెటులోర్చు నని కలంగు.

"స్వార్థముకంటె బాలకుని సౌఖ్యమే ముఖ్యము"గాఁ దలంచినదఁట కౌసల్య. అనఁగా బిడ్డను లేపలేదు. దశరథుఁడు

ముప్వురు రాణులతో రంగనాథునకుఁ బూజాకైంకర్యము నిర్వ
ర్తించెను, వసిష్ఠుల సన్నిధానముననే దేవతార్చన సాగినది.
ఆ సందర్భమునఁ గల 'యీయుత్పలము' రామచంద్రుని కన్న
తల్లి కౌసల్యా హృదయమునకు దర్పణము పట్టినది.
శ్రీయుత దేవతార్చనలఁ జేసెడుపట్లఁ బ్రశాంతతన్మయ
త్వాయత చిత్తవృత్తి గలదయ్యును గోసలరాజపుత్త్రి లేఁ
బ్రాయపు రామచంద్ర ముఖపద్మ వసద్ధృదయార్ద్రభావనన్
ధ్యేయము విస్మరించియును ధ్యేయమునందె విలీనతం గనెన్.

మఱియు - గోశాలయందు జరిగిన ముచ్చట్లు చదువు
చున్నపుడు భాగవత కృష్ణుని చర్యలు తలంపునకు వచ్చును.
శ్రీశాస్త్రిగారు భక్తిభావనలో పోతనగారి కనుచరులుగాఁ గని
పింతురు. బాలరాముఁడు సోదరసహితుఁడై రాజభవనమున
నుండఁగా గురుపాదులు వసిష్ఠులు వత్తురు. గురువర్యులకు వారు
వినమ్రభావముతో వందనము చేయుదురు. ముని ఆశీర్వదిం
చును. ఆయన ఉన్నతాసనస్థుఁడు కాఁగా, రాజబాలకులు నేలఁ
గూర్చున్నారు. ఇక్కడ గురుకుల విద్యాబోధన రీతులు
కన్నులఁ గట్టినట్లు వర్ణితములైనవి. వసిష్ఠుఁడు రామున కొక
కథ చెప్పును. ధర్మశర్మ యను బ్రాహ్మణబాలకుఁడు 'సత్య
మాని' యన్న సద్గురుసన్నిధిని వేదశాస్త్రములు అభ్యయనిం
చును. ఆతఁడు తత్త్వదర్శియై జగన్మిథ్యాత్వము నెఱిఁగి
వైరాగ్యభావముతో నుండును. ఇంటియొద్ద నున్న తలిదండ్రు
లను విస్మరించును. వృద్ధులైన పితరుల కోరికతో ధర్మశర్మ

దగ్గఱకు ఆతని పినతండ్రి జ్యేష్ఠపుత్రుడు వచ్చెను. ఆతఁడు శర్మను ప్రథమ ధర్మోన్ముఖుని చేయుటకు యత్నించును. గురువు సత్యవ్రాని శర్మకు ధర్మసూక్ష్మము నెఱిగించుచు నను చున్నాఁడు.

"అది మూలము పితరుల పాదసేవ
యది లభించుట సామాన్య మనఁగరాదు
జన్మ జన్మాల సుకృత విస్తార పటిమ
వరలఁగావలె జన్మసాఫల్యమునకు."

పదపడి గుర్వాజ్ఞ శిరసావహించి ధర్మశర్మ యింటికిఁ బోయి మాతా పితృసేవ చేసి తరించెను. వసిష్ఠుఁడు ఈకథ చెప్పుటలోని యాంతర్యము వైరాగ్యవృత్తి నుండి రాజకుమారుని మనస్సును ప్రథమ ధర్మోన్ముఖము చేయుటయే.

రాముని భావి జీవనవృత్తాంతమునకు బీజప్రాయములగు బాలక్రీడలు కోతి కొమ్మచ్చులు వంటివి చక్కఁగా వ్యంగ్య మర్యాదామధుర్యములుగా వర్ణితములు.

ఈ సంపుటి యందలి రెండవ రచన జానకీ త్రిశతి' కామితార్థప్రదాయిని, భక్తార్తిహారిణి, జ్ఞానప్రదాయిని, ధర్మ బోధిని, కలిధ్వంసిని, జగజ్జనని, అర్చనానందిని, అను నుప శీర్షికలతో నున్న మూఁడు శతకములు. పద్యములన్నియు ధారామనోహరములు, భక్తిరసవాహినులు. 'భక్తార్తిహారిణి' అను శీర్షికతో గ్రంథకర్త తనయొక్క గురుపరంపరనుగూర్చి, వంశీయ వృత్తమునుగూర్చి వెల్లడించెను. ఎక్కడఁ బట్టిచూచి

నను చిత్తశుద్ధి కనుగుణమైన శబ్దశుద్ధి పరితోషము కలిగించు చున్నది.

శా. భ్రూమధ్యంబున నిశ్చలంబయిన చూపున్ నిల్పి, శ్రీరామపా
దామోదాంబుజయుగ్మతిగ్మ సుధనాత్మన్ గ్రోలి,
యానంద సౌ
దామిన్యాంతర దీపితుండగుచు నద్వైతాత్మతత్త్వాన హృ
ద్వ్యోమాంతశ్చరుఁ డెవ్వఁడో యతఁడె ధన్యుం డెన్న
శ్రీజానకీ!

మ. కవితా మానసపూజనిన్ దనుపఁగాఁగావించియున్నాఁడ; నిం
దవివేకమ్ము లనేకమున్నను వనన్యంబైన మద్భక్తి భా
వవిధిన్ మాత్రమె గైకొనంగఁదగు నంబా! పుత్రుఁ
డన్నీకు; నెం
దువిదల్ సైహ! సంతసించి సుతు లెట్లో పల్కెనన్ జానకీ!

కవిగారి భక్తితత్త్వమును, అంతరంగమును తెలిసికొనుట కిట్టిపద్యము లనేకము లుదాహరింపవచ్చును.

ఈ సంపుటియందలి మూఁడవ కావ్యము అద్భుత రామాయణము. ఆంధ్రపద్యానువాదము. గురువరుఁడైన వాల్మీకి భరద్వాజునకుఁ జెప్పినది. బ్రహ్మలోకమున విరాజిల్లుచున్న శతకోటి ప్రవిస్తరమైన రామాయణములోని విశేషము లిందుఁ జెప్పఁబడినవి. ప్రధానముగా, నిది "సీతాయాశ్చరితం మహత్" సీతాదేవియే మూలప్రకృతి. సహస్రకంఠరావణుని పరాశక్తి రూపములో నామె సంహరించిన యద్భుతగాద

లోకోత్తరమైన యానందమును గలిగించుచున్నది. ఈ కావ్య కథాసంగ్రహమును గ్రంథాంతమున రెండు సీసములలో శాస్త్రి గారు చెప్పియున్నారు. ఇది యొకటి.

అంబరీషచరిత్ర మాధారముగఁ జేసి
శ్రీమతీ విష్ణుల ప్రేమగాథ
నారద శాపంబు కారణంబుగ దండ
కాటవి మునుల రక్తాశియైన
మండోదరీ గర్భమందు లక్ష్మీదేవి
జన్మించి సీతయై జనకు నింట
నుండుట మఱియు విష్ణుండు నారదశాప
మున రామచంద్రుఁడై పుట్టుటయును.

జానకీరాములకుఁ బెండ్లి జరుగుటయును
భార్గవుఁడు రామవిశ్వరూపంబు గనుట
యాంజనేయుఁడు పంపాప్రవాహనీ త
టంబునకు రామునందు విశ్వంబుగనుట.

సహస్ర కంఠరావణునితో చేసిన సంగరమున రాముఁడు మూర్ఛితుఁడగును. అపుడు.

గీ॥ ప్రళయమే ఘూకృతిం గల్గి పాశఘంట
ములు ధరించియు భీకరమూర్తి యగుచు
నందఱును జూచుచుండ మహాద్భుతముగ
క్షణములో సీత కాళియై కానుపించి.

ఉ. వేగమె రావణాసురుని వేయిశిరంబులఁ ద్రుంచె నోర్లఁ; దా
నాగతి రాక్షసాధముల నందఱఁ బట్టి శిరఃప్రఖండనో
ద్వేగముఁజూపె; నిర్దయమతిన్ మఱికొందఱి గర్భగోళపుం
బ్రేగులు లాగి చంపె; నతిభీకరరూపము దాల్చి యత్తఱిన్.

ఈరీతిగా శ్రీ శాస్త్రిగారి పద్యములు కథాసందర్భాను గుణశైలీ సుందరములై యున్నవి. అద్భుతరామాయణము ప్రతిప్రకరణాంతమునందును క్రొత్త వృత్తములు వాడిరి. ఆ వృత్తములు సాభిప్రాయముగా నుండి కథార్థస్ఫోరకములై యందగించుచున్నవి. స్వాగతము, ప్రియకాంత, మనోరమ, వన మయూరము, నిశావృత్తము, ఏకరూప, మహాస్రగ్ధర, కౌముది, మత్తకోకిల, వసంతతిలక, స్రగ్విణి, అజిత ప్రతాపము, నళినిఁ, కుసుమవిచిత్రము, భుజంగ ప్రయాతము, శిఖరిణి, భాస్కర విలసితము, మంగళ మహాశ్రీవృత్తము. ఇత్యాదులు.

సహృదయులగు పాఠకులు తత్తద్విశేషములు కనుఁ గొని యానందింతురు. తన వైదుష్య వైదగ్ధ్యములను జానకీ రామ భావనామయము గావించుకొనుచుఁ బవిత్రజీవితము సాగించుచున్న బ్రహ్మశ్రీ వేదుల వేంకటశాస్త్రిగారి నభినం దించుచున్నాను.

మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి
లలితానగర్, రాజమండ్రి-5
1-10-85

స్వర్ణకంకణ విభూషిత శతావధాని
శ్రీ మాడుగుల నాగఫణిశర్మగారు

బ్రహ్మశ్రీ - కవిహంస
వేదుల వేంకటశాస్త్రిగారికి — నమస్కారము.

శ్రీరామ భక్త్యభిరామమయిన తమ "జానకీరామము"ను చూచితిని. మీ మనస్సువలె యిందలి రచనయు ప్రసన్నగంభీరము. మీ రచనయందు ఆలోచనకంటె అనుభూతి మెండు. బుద్ధి ధర్మముకంటె హృదయధర్మము ప్రధానము. హృదయ స్పందన కవితాకళకు జీవము. అట్టి స్పందనాస్పదమైన కవిత్వము మీది. శ్రీరామభక్తి ఆస్తికులకెంత ఫలదాయకమో మీ గ్రంథపఠనము పఠితలకు అంతఫలదాయకము. పఠించి భక్తులు తరింతురు గాక.

నా వ్రాసిన యీ నాలుగు మాటలు మీపై మీ గ్రంథముపై గల ఆదరమునకు సూచకము లేగాని సాహిత్యము లోని నా అధికారమునకు కాదు.

ప్రభూదారగుణైః స్సర్వైః భక్త్యాది రసనిర్భరైః।
కాంతం శ్రీజానకీరామం జీయా దాచంద్రతారకమ్॥

అభివాదయే పునః

కడప
4—11—86

స్వర్ణకంకణ విభూషిత శతావధాని
మాడుగుల నాగఫణిశర్మ

అభిప్రాయము

కవిసమ్రాట్, కళాప్రపూర్ణ, పద్మభూషణ, ఆంధ్రాస్థానకవి
డా. విశ్వనాథ సత్యనారాయణగారు

శ్రీ వేదుల వేంకటశాస్త్రిగారు రచించిన అద్భుతరామాయణమును చదివితిని. లోకమునందు రామాయణకథ బహు

విధములుగా ప్రచురితమైయున్నది. అద్భుతరామాయణము, ఆశ్చర్యరామాయణము, అధ్యాత్మరామాయణము, యోగవాసిష్ఠము ఇట్టివెన్నో రామాయణములు గలవు. అందులో నిది యొకటి.

ఈ రామాయణము మహాకథ నెన్ని విధములుగా వ్రాసినను నెల్లువ్రాసినను భగవత్కైంకర్యమే యగును గదా! అందులో నొకచక్కని శైలి భాషాజ్ఞానము నిర్దుష్టముగా నుండునట్లు వ్రాయుట జరిగినచో భగవంతుని యనుగ్రహమును గూర్చి చెప్పవలయునా?

రచనలో అనంతములైన విధములుండును. ఈ వేంకటశాస్త్రిగారి రచన యొకమాధుర్యమునకు నిలయమని చెప్పవలయును. పద్యముయొక్క ఒకయెత్తుగడ యొక దింపుగడ ఒక సమర్థము విలక్షణముగా కొందరియందుండును మాటలకూర్పే విలక్షణముగా నుండును. పలుకుబడి విలక్షణముగా నుండును. "ఈ విశ్వంబున నెల్లవారలను నే నేడ్పించుచున్నాను. నన్నే వాడుం గనులెత్తి చూడఁగలఁడే?" రావణశబ్దము మీద ఇట్లన్నవాఁడు పూర్వము లేఁడు. వ్యుత్పత్తి అదియే. ఈగ్రంథమునం దిట్టివి వందలు చూపవచ్చును. వీరిపద్య రచన నాకు ప్రియముగానున్నది. వీరిగ్రంథముకూడ నాకు చాలసుకుమారముగా నున్నది. వీరికి పరమేశ్వరుఁడు దీర్ఘాయురారోగ్య భాగ్యముల నొసంగుఁ గాక!

విజయవాడ
మకాం - అనకాపల్లి
23—1—72

(సం) విశ్వనాథ సత్యనారాయణ
M. A.

ఆర్ష విద్యాభూషణ

శ్రీ జటావల్లభుల పురుషోత్తము M. A.

ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూపరిష దధ్యక్షులు

కవిసింహ శ్రీవేదుల వేంకటశాస్త్రి తెలుగు కవనములో సిద్ధహస్తుడు. ఆస్తిక్య మాతని కవితకు ప్రధాన ప్రేరకము. విష్ణుసహస్రనామ వివరణాదులను కళాశోభితమైన కవితలో వెలయింప చేసిన దిట్ట యితడు.

ఈ యద్భుతరామాయణములోని కవిత సర్వవిధముల శోభాయమానమై సమకాలికకవులలో నీతని కున్నతస్థానమును గూర్చుచున్నది. కవితకు ఆవేశము ప్రాణము. ఈతని భక్తి పరవశత పాఠకులను మైమరపించును. ఛందో వ్యాకరణాదులలో నీతడు చూపు పరిశుద్ధి యనన్య సామాన్యము. ధారాశుద్ధి, ప్రసాదగుణము ఈ గ్రంథము నెత్తిన పిమ్మట ముగించువఱకు మనలను దించనీయవు.

ఈ గ్రంథము ఆంధ్రాళిలో విశేషవ్యాప్తి నొందగలదని నా విశ్వాసము.

కాకినాడ　　　　జటావల్లభుల పురుషోత్తము
12—11—71



పరిచయము

ఆచార్య డా. దివాకర్ల వేంకటావధాని,
M A. (Hons) Ph. D

మిత్రులు కవిహంస బిరుదాంకితులు శ్రీ వేదుల వేంకట శాస్త్రిగారు రచించిన శ్రీమదద్భుత రామాయణము నాద్యంతము చదివి యానందించితిని. ఈ రామాయణమున కద్భుతమను విశేషణము సార్థకమైయున్నది. దీనిని వాల్మీకి మహర్షి తన శిష్యుఁడైన భారద్వాజున కెఱింగించెను. వాల్మీకి తొలుత శతకోటి విస్తృతమైన రామాయణమును జెప్పెనఁట ! అది బ్రహ్మలోకమున నిల్చెనఁట ! భూలోకప్రచారము పొందిన చతుర్వింశతిశ్లోక పరిమిత మైన రామాయణమునఁ జెప్పబడనిదియు, బ్రహ్మలోక రామాయణమున విస్తృతమైనదియు నగు విశేష విషయమును జెప్పు మని భారద్వాజుఁడు ప్రార్థింప వాల్మీకి దయామేదురుఁడై యాతని కీయద్భుతరామాయణమును దెల్పెను. "ప్రకృతికి మూలభూతమయి పావన మైనది సీత" యనియు "ఇమ్మహాదేవి సీతమ్మయె యాచరాచర జగద్రూపాన వెలయు చుండు" ననియు నిందు చక్కఁగాఁ బ్రతిపాదింపఁ బడినది. వాల్మీకి శ్రీమద్రామాయణమును "సీతాయాశ్చరితమ్ మహ" త్తనుటకుఁ గారణ మేమో దీనిని బఠించిన వారికిఁ దేటతెల్లమగును.

ఈ రామాయణము త్రిశంకుసుతుఁడగు నంబరీషుని చరిత్రములో నారంభించుచున్నది. అంబరీషుని భక్తికి మెచ్చి విష్ణు వాతనికిఁ జక్ర మొసంగెను. అంబరీషునకు శ్రీమతి యను

కూఁతు రుదయించెను. నారద తుంబురు లామెను వలచిరి. స్వయంవరకాలమున విష్ణుమాయచే వారిరువురికి వానరముఖములు కలిగెను. శ్రీమతి వారిని వరింపక వారినడుమ నిల్చిన విష్ణువునే వరించెను. ఈ యవమానమున కంతకును విష్ణువే కారణమని యెఱింగి యా మునులు-

మాధవా! మాయఁ జొప్పించి మనుజదేహ
ధారివై శ్రీమతిని గొంచుఁ దరలినాఁడ
వాట నంబరీషుని వంశమందు నీవు
దాశరథి వౌము మాయలోఁ దగులుకొనుము. 36-16

అని శపించిరి. ఈ శాపము కారణమున విష్ణువంబరీషవంశము నందుఁ బుట్టిన దశరథునికిఁ గుమారుఁడై జనించెను.

ఇందలి సీతాజననవృత్తాంత మద్భుతమైనది. నారదుఁడు లక్ష్మీనారాయణుల సభలోఁ దనకు జరిగిన యవమానమునకుఁ గోపించి "బెత్తములు వట్టి రాక్షసాభీలవృత్తి దాసదాసీజనంబ యుక్తముగ నన్నుఁ దరుమఁజేసిన యీలక్ష్మి దానవాన్వయమున జన్మించుఁగాక !" యని లక్ష్మిని శపించెను. రావణుని భార్య మండోదరి భర్త యన్యస్త్రీసక్తుఁడై తన్నుపేక్షించుటకు వంతనొంది మరణింప నెంచి విషమను నుద్దేశముతో మునీశ్వర రక్తపూరితమైన కలశము నందలి ద్రవమును ద్రావెను. ఆమె చావలేదు సరిగదా గర్భవతియయ్యెను. భర్త తన్ను శంకించునని భయపడి తీర్థయాత్రామిషమున నామెకురుక్షేత్రమున కరిగి యచ్చట నొక యాఁడశిశువును బ్రసవించెను. తరువాత నా శిశువు నొక మందసలో నుంచి నేలలోఁ బాతి

పెట్టి యేగెను. తరువాత మిథిలాధిపతియైన జనకుఁ డచ్చట యజ్ఞము చేయఁదలంచి భూమి త్రవ్వఁగా నాపెట్టె కనఁబడెను. ఆకాశవాణి యాపెట్టె యందలి కన్యను కూఁతుఁగా గ్రహింపు మని యాతని కుపదేశించెను. అతఁడట్లే చేసెను. తరువాతఁ గొన్నియేండ్లకు శివధనుర్భంగము గావించి రాముఁడామెను బెండ్లాడెను.

ఇందలి కథలో సీతివిస్తృతమైనదియు, సీతారాముల జననమునకుఁ గారణమైనదియు, నారదగానమాత్సర్య వృత్తాంతము. ఆంధ్రప్రబంధములలోఁ గల్పితకథా మయమగుటచేఁ బ్రత్యేక గౌరవమునకుఁ బాత్రమగుచున్న కళాపూర్ణోదయమున నారదగాన మాత్సర్యవృత్తాంత మున్నది. ఈ అద్భుత రామాయణమునకు మూలమైన సంస్కృతాద్భుత రామాయణము ప్రాచీనమును వాల్మీకికృతమునునగు పింగళిసూరన్న యాకథ నందుండి గ్రహించెనని చెప్పవలసివచ్చును. ఇందలి కథకును కళాపూర్ణోదయ మందలి కథకును గొంత భేద మున్నను సాదృశ్య మధికముగా నున్నది. అందుచే పింగళి సూరన్న కళాపూర్ణోదయమున కద్భుతరామాయణ మొక మూలమని భావింపవచ్చును. కౌశికాభ్యుదయము, భువనేశ్వరుని చరిత్ర అనునవి యిందలి యుపాఖ్యానములు.

వాల్మీకిరామాయణమున లేకుండ నిందుఁ గల మఱి యొక వృత్తాంతము సహస్రకంఠరావణచరిత్రము. అతనితో యుద్ధ మొనరించు సమయమున శ్రీరాముఁడు మూర్ఛిల్లఁగా సీత పరాశక్తిరూపిణియయి సహస్రకంఠ రావణుని సంహరించెను. బ్రహ్మకృత దేవీస్తోత్రము పఠించిన సీతాదేవి యతి

లోక శక్తిసామర్థ్యములు గోచరించును. ఈ రామాయణము నందలి చివరిభాగము లద్భుతరసమయములై యా మహాదేవి మహత్త్వమును వివరించుచున్నవి. "అంబరీషచరిత్ర మాధారముగఁజేసి శ్రీమతి విష్ణుల ప్రేమగాథ"(268-26) అను పద్యమునుండి రెండు మూఁడు పద్యములలో నీ గ్రంథమందలి కథ సంగ్రహముగాఁ జెప్పఁబడినది. ఇందు వాల్మీకి రామాయణము నందలి కథావిధానముకూడ లేకపోలేదు. కవి దాని నతి సంగ్రహముగా సూచించుచు నందులేని యద్భుతవృత్తాంతములను విపులముగా వర్ణించెను.

శ్రీ వేంకటశాస్త్రిగారు దీనిని సంస్కృతమునుండి యనువదించినట్లు తోఁచుచున్నది. మూలము నీ గ్రంథముతో బోల్చిచూచు నవకాశము నాకు లేకపోయినది. అనువాదమయ్యును కవిగారి రచన ధారాళమును, సరసమునై హృద్యముగా నున్నది. వారికథాకథనము ప్రశంసింపఁ దగియున్నది. ఇందలి ధారాశుద్ధితోఁ గూడిన పద్యములను బఠింప నిది యెచ్చటను అనువాదమను భావమును గలిగింపదు. రచన క్రమక్రమముగాఁ బ్రౌఢమును, రసవత్తరమునై చదివినకొలంది చదువవలె నను నుత్సాహమును రేకెత్తించుచున్నది. ఇందచ్చటచ్చట దొరలిన స్వల్పవ్యాకరణ స్ఖాలిత్యములను రెండవముద్రణమున సులభముగా సవరించుకొనవచ్చును. కవిగారింకను రసవత్తరములైన రచనలు కావించి యాంధ్ర సరస్వతి కభినవాలంకృతులు సమకూర్తురని కోరుచున్నాను.

27—11—71 హైదరాబాదు

దివాకర్ల వేంకటావధాని

శ్రీరామశ్శరణంమమ

ఓం నమః కామేశ్వర్యై

కృతిప్రశంస

కవిసార్వభౌమ, స్వరాజ్యకవి, శ్రీవడ్డాది సీతారామాంజనేయకవి

1. తే॥ గీ॥ శ్రీ నలరు వేదులాన్వయ ! మాననీయ !
సజ్జనవిధేయ ! వేంకటశాస్త్రి ! నీకు
నాయురారోగ్య భాగ్య సౌఖ్యముల నొసఁగి
బాలరాముఁడు నిన్ను గాపాడుఁగాక !

2. సీ॥ నడక పెంపడర నున్నతిఁ గూర్చుపదముల
యందునన్ లాలిత్యమందగింప
నకలంకమగు వృత్తి సకలార్థ సంసిద్ధి
కరగౌరవ మ్మొసఁగంగఁజేయ
నవరసోచిత కళౌన్నత్యమ్ము నిత్యమ్ము
సంస్తుత్యగతిఁ బ్రకాశమ్ముఁబెంప
కాలానుసారియే గణనీయభావ సం
పద యభివ్యక్తమై పరిఢవిల్ల

తే॥ గీ॥ సకల మానవ హృదయ రంజకముగాఁగ
సాగు వాల్మీకి కవితాను సారియగుచు
నిరుపమాన ప్రభావమున్ నెఱపుచున్న
బాలరాముఁడు నిన్ను గాపాడుఁగాక !

3. కం॥ పరితోషముతో సారెకు
నరసితి నీబాలరాముఁ డను కావ్యంబున్
సరసము నపూర్వ మట్టిది
యరుదు సుమా! వేంకటకవి! యాంధ్రమునందున్

4. సీ॥ వ్యంగ్యబటంచును బచ్చిబూతులువాగి
శృంగార రసమని పొంగువారు
కట్టుదుము సమాధిగట్టిగా సంస్కృతాం
ధ్రములకు నని తృళ్ళిరాలువారు
తత్త్వచింతనము సుంతయు లేక యైహిక
భోగరక్తిని విఱ్ఱవీఁగువారు
పరులనే యనుకరింపఁగఁ బూనియాత్మీయ
సరణి విసర్జించి మురియువారు
తే॥ గీ॥ నిండియున్నట్టి యీనాఁడు, నీవు బాల
రామ మహిమను సోదరస్తోమమునకుఁ
దెనుఁగు బద్యకావ్యముగ నందించినావు
వేంకటకవీంద్ర ! నీకృతి విశ్వనుతము.

5. కం. కవిహంసా ! వేంకటకవి !
కవిభూషణ ! బాలరామ కావ్యమలరు నా
రవిచంద్ర తారకముగా
శ్రవణానంద మిడి బాలరాముని కరుణన్.

5-7-1985
విశాఖపట్టణము

ఇట్లు
నీ శ్రేయోభిలాషి
వడ్డాది సీతారామాంజనేయ కవి

అభినందనము

శ్లో॥ భర్జనం భవబీజానాం మార్జనం గుణసంపదాం,
తర్జనం యమదూతానాం రామరామేతి గర్జనం.

జననమరణరూపమైన సంసారాంబుధిలోఁబడి పార మెఱుఁగరాక యుక్కిరిబిక్కిరి యయి కొట్టుమిట్టాడు జీవలోక మెవని పేరెత్తి పిలిచినంతనే యిడుములు గడచి గట్టెక్కు చున్నదో యాతడే రాముఁడు. సర్వలోకములకు నుత్పత్తి విలయములను ఉన్మేష నిమిషములతో గల్పింప సమర్థుఁడైన యాభగవంతుని శ్రీచరితమే రామాయణము.

భారతావనియం దన్నికళలు, అన్ని విద్యలు భగవచ్చరణ రాజీవములకు నివేదితములు. కవిత్వము. సంగీతము, శిల్పము, అభినయము- ఇట్లున్న విద్యలన్నియు భగవదభిముఖములుగా పరువెత్తుట భారతీయమైన సంప్రదాయము.

అందువలననే సంస్కృతమున వాల్మీకివిరచితమైన దొక్క రామాయణమే కాదు, ఎన్నో వెలసినవి. తెనుఁగుననో కవియై కలముబట్టినవాఁడు భక్తిరసధారచేనార్ద్రమైన హృదయ క్షేత్రము కలవాఁడు భగవత్కథాకీర్తనమునకై తనకవితా శక్తిని వినియోగింపక యూరకొనుట పూర్వము లేదు వర్త మానమున గన్పింపదు; భావియందు గోచరింపదు. అందుచే ఒకేరామచరిత్రమున కెన్నియో అనువాదములు తెనుఁగున వెల్వడినవి.

ఇటీవల శ్రీమద్రామాయణకల్పవృక్షమును రచించిన శ్రీవిశ్వనాథవారు- ఎవరో "వ్రాసిన రామాయణమునే ఏల తెనుఁగున మరల వ్రాయవలె నన్నమాటకు" సమాధానముగా

సీ॥ మఱల నిదేల రామాయణమన్నచో
　　　　నీ ప్రపంచక మెల్ల యెల్లవేళ
తినుచున్న యన్నమే తినుచున్న దిన్నాళ్ళు
　　　　తనరుచి బ్రదుకులు తనవికాన
చేసిన సంసారమే సేయుచు నున్నది
　　　　తనదైన అనుభూతి తనదిగాన
తలఁచిన రామునే తలఁచెద నేనును
　　　　నాభక్తి రచనలు నావిగాన....

అనినారు. అందుచే రామకథారచనమునుగూర్చి పునరుక్తి యనుకొనుట దోషము. అన్యవిషయములందు పునరుక్తి దోషము. భగవద్విషయమునఁ బునరుక్తిశోభ అలంకారము. పునరుక్తి లేకపోవుటయే దోషము.

ఈ "జానకీరామము" అను గ్రంథమున మూడు భాగములు (గ్రంథ)న్నవి. 1. బాలరాముడు, 2. జానకీత్రిశతి, 3. అద్భుతరామాయణము గలవు.

ఈ మూడు గ్రంథములను రచించిన కవివర్యులు శ్రీ వేదుల వేంకటశాస్త్రిగారు. శ్రీ సీతారాములయందేకాంతమైన భక్తిగలవారు. వారు భక్తిరసభరితమైన హృదయమున దోచిన ప్రేరణగా నీవఱకే విష్ణుసహస్ర నామస్తోత్రము (పద్యము) నురచించి ప్రకటించియున్నారు. సహజముగా సంస్కృతాంధ్రములందుఁ బండితులై, ఆంధ్రోపాధ్యాయులుగా మనుగడ సాగించుచున్నవారి పాండిత్యము శ్రీరామభక్తి రస ధారాసించితమై కవితా పరిమళములను వెదజల్లుట యందాశ్చర్యమేమున్నది.

1) బాలరాముడు:- రాముని బాల్యము, క్రీడలు, విద్యాభ్యాసము, కౌసల్యా దశరథుల పుత్రప్రేమ, రాముని సోదరుల యెడగల అనురాగము మొదలైన విషయములు చక్కగ వర్ణించిరి.

2) జానకీత్రిశతి :- జానకీత్రిశతి సీతాస్తుతికి ప్రధానమైనది. సీతపరాశక్తిగా వర్ణింపబడినది. ఇది తొమ్మిది భాగములుగా వర్ణింపబడినది.

3) అద్భుత రామాయణము:- ఈమూడు రచనలు సరస లలితపదబంధురములు. శ్రీరామభక్తి సందీపితములు. లోకము కుత్సితకావ్యములను జదివిన చెడును. ఉత్తమకావ్యములను బఠించిన మేలొందును. శ్రీ శాస్త్రిగారి యీ కావ్యములు, ఇహమునం బ్రహ్మానందసహోదరమైన కావ్యానందమును, బరమున శ్రీరామచరణసాయుజ్యరూప బ్రహ్మానందమును బ్రసాదింప సమర్థమైనది.

వారు సహజముగా నార్ద్రమైన హృదయమందలి నెయ్యముచేఁ బ్రేరితులై యీ గ్రంథము మామండలియం దచ్చువేయించ్చిరి. మండలియందు వారికిఁగల సద్భావమునకుఁ గృతజ్ఞుడను. శ్రీసీతారాముల యనుకంపావిశేషము వారియందు ఫలింపవలెనని యాశీర్వదించుచున్నాను.

అక్షయ - మార్గశిరము
తెనాలి
1986

ఇట్లు
బులుసు సూర్యప్రకాశశాస్త్రి
వ్యవస్థాపకుడు : సాధన గ్రంథ మండలి



సద్గురుమాత :

శ్రీ దేవీ పద్మావతీమాయీ పరమహంస

కల్యాణగిరి - బలిఘట్టము.

జానకీరామము



ధన గ్రంథ మండలి

తెనాలి

పీఠిక

శా॥ శ్రీభూనీళలు పాదపద్మయుగళీ సేవారతిన్ గొల్వఁగా
నాభానుండును జంద్రుఁడున్ నయనయుగ్మారంభులై వెల్గఁగ
న్నాభీపద్మభవాది దేవతలు నానందాప్తిఁ గీర్తింపఁగా
నాభోగీంద్రశయానుఁడౌ హరి నెదన్ బ్రార్థింతు శ్రీరంగనిన్.

చ॥ తనయుని జొజ్జఁజూచి కడుదచ్చనలాడె నితండటంచుఁ, జం
ద్రునిపయిఁ గిన్కఁ గొన్న యుమ, తోరపుభక్తిని
విఘ్ననాయకున్
ఘనతర పూజనాదిక మొనర్చిన వారల కాయురాది శో
భనము లొసంగునంచుఁ దొల్లిఁ బ్రార్థనఁ
జేసెద శ్రీగణేశ్వరున్.

శా॥ శ్రీరామా ! యను తారకాఖ్యరసనా
శ్రీమంతుఁడై తన్మను
శ్రీరాజమ్మును బార్వతీసతికి వాసిన్ బోధఁగావించి, సా
కారబ్రహ్మముఁ గొల్వమది నాకాంక్షించి, యాయంజనా
నారీపుత్త్రుఁడునై చరించిన యుమానాథున్
శివున్ గొల్చెదన్.

శా॥ క్షీరాంభోనిధి నాదిశేషువు మహాశ్వేత ప్రభన్ జిమ్మ, ల
క్ష్మీరామామణి రాగరంజితరుచిన్ సేవింపఁ దద్దేహశో
భారమ్యంబది యింద్రనీలమణియై భాసిల్లఁ ద్రైగుణ్యాలో
కారాధ్యుండయి వెల్గు శ్రీహరి నెదన్ బ్రార్థింతు
నశ్రాంతమున్.

శా॥ శ్రీవాణీ ! కమలా ! భవాని ! లలితా !
శ్రీరాజ రాజేశ్వరీ !
దేవి ! శ్యామల ! సర్వమంగళ ! సుగాత్రీ !
బాల ! కామేశ్వరీ !
శ్రీవిద్యేశ్వరి ! యన్ననామములతో సేవించి,
యాయా స్వరూ
పా వేద్యంబగు నాదిశక్తి నెపుడున్ ప్రార్థింతు
రామాకృతిన్.

మ॥ అలవాల్మీకియు నన్నపార్యుఁడును దామక్షిద్వయంబైన, ని
శ్చలతేజో మహిమాతిరేకమున భాస్వత్సంస్కృ
తాంధ్రమ్ములన్
గలకావ్యమ్ములు రత్నభూషణములై
కైసేయ, రాయంచపై
బలుకీవిన్ విహరించువాణి నెపుడు భావించి సేవించెదన్.

శా॥ ఆరామద్రవిడాఖ్య విప్రజనముఖ్యావాస, మైశ్వర్యశో
భారమ్యంబును, వేదశాస్త్రఖని, విద్వత్సత్కవిప్రౌఢ గో
ష్ఠీరూపమ్మగు కారవేల్లపురభాసిన్ రామశాస్త్రీ సుధీ
సారున్ మ్రొక్కెద వేదులాన్వయుని
భాషాశేషభూషా గురున్.

కం॥ ఘనవద్దాది శుభాన్వయ
జనితున్ గవిసార్వభౌము సద్గురువర్యున్
మనమున సీతారామాం
జనేయ సౌశీల్యగుణ విశారదుఁ గొలుతున్.



కృతికర్త:

కవిహంస:

నేమలి వేంకటశాస్త్రి

శ్రీరామ శ్శరణమమ

జానకీరామము



కృతికర్త :

భాషాప్రవీణ, కవిహంస, కవిభూషణ

వేదుల వేంకటశాస్త్రి

శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థాన పండితుడు, అనకాపల్లి



ప్రకాశకులు :

సాధన గ్రంథమండలి, తెనాలి

వెల రూ. 25-00



పరోపకారమె తమ జీవిత లక్ష్యముగా

మనుగడ సాగించుచున్న

బ్ర. శ్రీ. మండ చినగురునాథ శాస్త్రిగారు, **B. Com, B. L.**

వీరి ధర్మపత్ని

మ. ల. స. రాలగు లక్ష్మీదేవిగారు,



THIS BOOK IS

PUBLISHED WITH THE FINANCIAL ASSISTANCE OF

TIRUMALA TIRUPATI DEVASTHANAMS

UNDER THEIR SCHEME

AID TO PUBLISH RELIGIOUS BOOKS.



శ్రీమతి ముప్పిడి లక్ష్మీదేవమ్మగారు

కీ. శే. శ్రీ ముప్పిడి జగన్నాధముగారి భార్య

దేవాలయ ప్రతిష్ఠలు, యజ్ఞములు, గృహనిర్మాణములు,
గ్రంథప్రచురణలు మొదలగు అనేకానేక ధర్మకార్యములకు
భూరివిరాళముల నిచ్చిన ఉదారశీలి.

అల్లిపురము – విశాఖపట్నము.

శ్రీ విద్యా శంకర ప్రసన్న

శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య

పుష్పగిరి మహాసంస్థానం, పుష్పగిరి

క్యాంపు - తెనాలి

1-11-86

అస్మదత్యంత ప్రియశిష్యులు, శ్రీ వేదుల వేంకటశాస్త్రి వారికి
ఆశీః పరంపరాపూర్వకముగా వ్రాయించిపంపు
నారాయణ స్మరణ పత్రిక

తాము పంపిన "జానకీరామ" మను గ్రంథమును జూచితిమి. అది కవి ముఖోద్గతములైన వాఙ్మయత్రివేణుల సంగమరూపము. త్రివేణి సంగమ మెల్లవారికి నెట్లాదరణీయమో శ్రీ సీతారామభక్తి సుధాస్రవంతీరూప త్రివేణీ సంగమాత్మకమైన ఈ గ్రంథముకూడా భక్తి సాహితీపరుల కారామస్థానము కాగలదు.

ఇది బాలరాముడు, జానకీ త్రిశతి, అద్భుత రామాయణము- అను మూడు పద్యకృతుల సంపుటి. ఇందు బాలరామునిది తొలిజన్మ. జానకీత్రిశతి, అద్భుతరామాయణము- అను ఈరెండును ద్విజన్ములు.

బాలరాముని లీలలు శ్రీకృష్ణలీలల స్ఫురణకు తెచ్చి యాలీలల వర్ణించు పట్టులలో పోతన భవ్యకవితావేశము ఈ కవి హృదంసలో చోటుచేసుకొనినదా యనిపించును. జానకీ త్రిశతిలో పరాదేవతయైన సీత సాధకజనానుగ్రహార్థమై

ఉ॥ శ్రీయుత రామతారక విశేషము నాకుపదేశమిచ్చె, నా
రాయణుఁడా సమర్థమహారాజ గురూత్తముఁడా
మహాత్మునిన్
బాయక యెల్లవేళలను భక్తినమస్కృతు లాచరింతు నా
ప్యాయిత రామచంద్రుఁడు కృపారసమున్
జిలికించి ప్రోవఁగన్.

కం॥ శ్రీ పరమహంస, శ్రీదే
వీ పద్మావతి, గురుత్వ విద్యాతేజో
రూపిణి, మద్గురు మాతన్
బ్రాపయి నన్నుద్ధరింప భక్తి భజింతున్.

స్వ వి ష య ము

చ॥ పటుతర ధర్మతత్పరుఁడు, భారత సంస్కృతి దేశమెల్లను
త్కటముగ వ్యాప్తిఁ జెందఁ దన కాలము
నంకితముం బొనర్చె, ని
ష్కుటిలుఁడు పార్వతీశ్వరుఁడు గోముగ నన్
గనినట్టి తండ్రి; వేం
కట రమణమ్మ నాజనని, గాటపుభక్తి నమస్కరించెదన్.

శా॥ భారద్వాజ పవిత్ర గోత్రజుఁడనై,
బాల్యాది శ్రీరామ ! రా
మా ! రామా ! యని తారకస్మరణ
కర్మంబే స్వధర్మంబుగా

నేరూపంబును రామరూపముగనే వీక్షించి సేవింతు నే
నారామ్రద విదుండ నాంధ్రుఁడను నే డనాకపురీ
వాసుఁడన్.

సీ॥ వేదులాన్వయవార్ధి విధుమూర్తి దైవజ్ఞ
తరణి వేంకటశాస్త్రి దాతనాకు
ఆకొండి వేంకన ఖ్యాతుండు సత్కవి
తావిలాసుండు మాతామహుండు
చెల్లెంద్రు వరహాలు, శ్రీమహాలక్ష్మి నా
రాయణమ్మలు సాధ్వులో చునుంద్రు
వేంకటరాయఁడు శంకరనారాయ
ణుండు, కోదండరాముండనంగ

తే॥ గీ॥ మువురు తమ్ములు నన్ను సమ్మోదమలర
నరయుచుందురు, జ్యేష్ఠత్వగరిగ మిగుల
నందరును ధార్మికోదారు, లమితభక్తి
చిత్తులయి, దైవసేవలఁ జేయువారె.

సీ॥ వేంకటరమణ సాధ్వియును ధర్మావతీ
సతియు నాదుహితలై పతులఁగొల్వ
వినయ విధేయతన్ వేంకటపార్వతీ
శ్వరధర్మ రాయఁడు భక్తిపరుఁడు
చతురుఁడు వేంకట జానకీశ్వరుఁడును
బుత్రులై శ్రీరామమూర్తి విభుని
మహిమా కటాక్ష సంప్రాప్తులై యలరాతు
శ్వశురుండు నోవేటిసత్కులుండు

తే॥ గీ॥ సత్యనారాయణాఖ్యుండు సౌహృదుండు
సేతుమాధవ కల్యాణి సీతనువున
కర్ధభాగినిగాఁజేయు, ననవరతము
విమలమతి రామచంద్రుఁ సేవించుకొందు.

—: o :—

శ్రీరామశ్శరణంమమ

కృతజ్ఞతాభినందనలు

శ్లో॥ అష్టాదశపురాణానాం సార మిత్యభిధీయతే।
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్ ॥

తమ ప్రయోజనాలను భంగము వాటిల్లినా పరార్థ ప్రాపకులైన సజ్జను లీకాలంలో దుర్లభులు, తమ కార్యము ఘటింప జేసికొనుచు పరార్థ ప్రాపకులైన మహాత్ములు కూడా మనకు తెలిసినంతలో, కొన్ని వేలజనాభా గలిగిన గ్రామంలో ఏ ఒక్కరో ఇద్దరో కనబడుదురు. నిస్వార్థముగా నిర్వ్యాజమైన భ్రాతృవాత్సల్యముతో బ్ర. శ్రీ. బులుసు సూర్యప్రకాశశాస్త్రి గారు తమ సాధన గ్రంథ మండలి ద్వారా ఈగ్రంథమును ముద్రించుటలో పడిన శ్రమ దమాదులు చెప్పతరముగానివి. వార్థక్యములో నాకొరకై అపరిమిత శ్రమల నంది సర్వాంగ సుందరముగా గ్రంథ ముద్రణమును పూర్తిచేయించిన నా ఆత్మీయ సోదరులు.


మరియు నా జీవితములో స్వానుభవపూర్వకముగా నేను తెలిసికొనగలిగిన మహాత్ములను పేర్కొని యిందుమూలముగా వారికి నాకృతజ్ఞతలను వెల్లడిజేసి కొందును.

కీ॥ శే॥ డా॥ శ్రీ బెండపూడి పేర్రాజుగారు. తెలిసిన వారుగాని, తెలియనివారుగాని "దేహి - పాహి" అనుచు తనను ఆశ్రయించగనే వెనుక ముందుల చూడకుండగా అభయ మిచ్చి మహోపకార మొనర్చు మహనీయులు. నాకు జీవనోపాధి కలిగించి, జీవితమునకు బంగారు బాటను నిర్మించిన ప్రాతస్మరణీయులు.

కీ॥ శే॥ డా॥ శ్రీ జి. వి. యల్. నరసింహముగారు, కైజర్ హింద్, నన్ను సోదరప్రేమతో చూచుచు, వారొనరించు ధార్మిక కార్యక్రమము లన్నిటియందును నన్ను ముఖ్య భాగస్వామిని గావించిన ఆత్మీయులు.

కీ॥ శే॥ శ్రీ వుప్పల శ్రీరామమూర్తిగారు. నాకు బాల్య మిత్రులు. అనకాపల్లిలోగల ప్రముఖ ధార్మికసంస్థ లన్నిటి యందును సామాన్య సభ్యులేగాక అధ్యక్షస్థానముల నలంకరించిన వారు. శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థాన సంఘాధ్యక్షులుగా సుమారు నలువది సంవత్సరములు సేవచేసినవారు.

కీ॥ శే॥ శ్రీ పైండా శ్రీరామకృష్ణయ్యగారు, జమీందార్. నాకు అత్యంత ఆత్మీయమిత్రులు. శ్రీ పైండా చలమయ్య ధర్మసంస్థకు ట్రస్టీగా నుండి కల్యాణమండప నిర్మాణము గావించిరి. దివ్యజ్ఞాన సమాజాది అనేక ధార్మిక సంస్థలలో ప్రముఖ పాత్రల నిర్వహించినవారు.



కీ. శే. డా. గండికోట లక్ష్మీనరసింహముగారు

భార్య : కీ. శే. నారాయణమ్మగారు

కామితార్థ ప్రదాయినీ- శ్రీరామశరణా- భక్తార్తిహారిణీ- జ్ఞాన ప్రదాయినీ ఇత్యాది నవవిధ రూపములతో దర్శనమిచ్చునటుల వర్ణించుట విశేషము.

అద్భుత రామాయణము అనువాద గ్రంథమయ్యును కవి ప్రతిభావిశేషముచే స్వతంత్ర గ్రంథముగా చదువరులకు గోచరింపక మానదు. వాల్మీకి రామాయణమున గానరాని సీతాజననాది వృత్తాంతములు, సీతయే పరాప్రకృతి, జగన్మాత- యని వర్ణించెడి ఘట్టముల బరిశీలింప- "రామాయాః సీతాయాః అయనం చరితమ్ రామాయణం"- అను రామాయణశబ్ద నిర్వచనము స్ఫూర్తికివచ్చి- "సీతాయాశ్చరితమ్ మహత్" అను వాల్మీకి వచనమును అన్వర్థము చేయుచుండును.

ఈ గ్రంథమం దడుగడుగున రమణీయ భక్త్యావేశముతో పెనవేసుకొనిన కమనీయ భవ్యకవితావేశము ప్రస్ఫుటమగుచుండును. ఈ 'కవిహంస' యొక్క భవ్యతపఃఫలముగా రూపుదాల్చిన ఈ 'జానకీరాముడు' ఈ కవినేగాక నిఖిలలోకాభిరాముడై వెలసి యందఱ దనించుగాతమని యాశించుచున్నాము.

ఇతి నారాయణస్మృతిః

శ్రీ విద్యాశంకర ప్రసన్నః

2-11-86


శ్రీ విద్యానృసింహ భారతీస్వామినః



శ్రీ కొయ్యా అప్పలరాజురెడ్డిగారు

[illegible] గ్రామ పంచాయతీబోర్డు మాజీ ప్రెసిడెంటు,

అగనంపూడి.



గుప్తదానపరులు :

శ్రీ కొడూర్తి సత్యనారాయణరెడ్డిగారు

భార్య : చి. సౌ. విజయలక్ష్మీకాంతమ్మగారు

బగనంపూడి.



కీ. శే. శ్రీ బచ్చు సత్యానందముగారు

మాజీ మ్యునిసిపల్ ఛైర్మన్, రాజమండ్రి.

మహారాజశ్రీ సుంకు సుబ్బలక్ష్మయ్య మహాశయులు, సాంప్రదాయమైన పండితకవి పోషకులై నా గ్రంథమాత్ర పరిచయముతో భూరివిరాళము నొసంగిన వదాన్యులు. వారికి శ్రీరామచంద్రమూర్తి సర్వశ్రేయములను ఆయురారోగ్యైశ్వర్యముల నొసంగి రక్షించుగాక.

శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి సమానురాలగు శ్రీదేవి పద్మావతీ పరమహంస మాసద్గురు మాతృశ్రీవారు. కల్యాణగిరి, బలిఘట్టము. నర్సీపట్నంతాలూకా.

అనేక సహస్ర చండీయాగ, కోటికుంకుమార్చనాదులను లోకకల్యాణార్థమై నిర్వహించి, నిర్వహించ నున్న ఆదర్శ మాతృమూర్తి.

బ్ర. శ్రీ. మండ చినగురునాధశాస్త్రిగారు. B. Com. డిప్యూటీకమీషనర్ ఆఫ్ సేల్సుటేక్సు, కాకినాడ. వీరు నాయందు అనిర్వ్యాజకరుణగలిగిన ఆత్మీయ మిత్రులు.

బ్ర. శ్రీ. డా॥ భైరవభట్ల వేంకటవిశ్వనాధముగారు. నేటి డాక్టర్లలో ఇంతటిదయార్ద్ర హృదయులు ఎక్కడో కనుపించుదురు.

సంగీత సాహిత్య ప్రియులు మరియు మాకు బంధువర్గములోని వారు. సుమారు 30 సం. ల నుండి నన్ను నా కుటుంబమును ప్రాణభిక్షలతో నిలిపిన చిరస్మరణీయులు.

శ్రీ కొయ్యా అప్పలరాజురెడ్డిగారు, అగనంపూడి. జననం 1916 మార్చి అగనంపూడి గ్రామపంచాయతీ ప్రసిడెం

టుగా, పరవాడ పంచాయతీసమితి ప్రసిడెంటుగా, ప్రజాసేవ చేసి, ప్రస్తుతం విశాఖజిల్లాపరిషత్ కోఆప్ట్ మెంబరుగా నున్నారు. లంకెలపాలెం కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టరుగా ఎన్నోరకాలుగా ప్రజాసేవ చేయుచున్నవారు. నాకు అత్యంతాత్మీయులు.

శ్రీకొయ్యా సత్యనారాయణరెడ్డి గారు. ఈ చిరంజీవి నాప్రియశిష్యుడు. వీరిదంపతులకు అపారమైన గురుభక్తి. P. W. D. స్టీల్ ప్లాంటక్ వగైరా, కాంట్రాక్టరు, లాండ్ లార్డ్, మరియు బ్యాంకర్, శ్రీకొయ్యా అప్పలరాజుగారి ఏకైక పుత్రుడు. ఒక్కమాటలో పేదప్రజలకు పెన్నిధి.

కీ॥ శే॥ శ్రీ బచ్చు సత్యానందముగారు. లాండ్ లార్డ్, అండ్ బ్యాంకర్, నాయెడల అవ్యాజమైన గురుభక్తి కల వారు, వీరేగాక వీరికుటుంబము అందరున్నూ నాయందు భక్తి కలవారు, ఈయన రాజమండ్రి ప్రిన్సిపాల్ ఛైర్ మేన్‌గా, రోటరీక్లబ్ ప్రసిడెంటుగా ఖ్యాతినందినవారు.

నేను యీ గ్రంథములో నాజీవితమును మరువరాని వ్యక్తులను శాశ్వతముగా నిలుపుకొనుటకై వారి ఛాయా చిత్రములను ప్రకటించుటకు కోరిన వెంటనే అనుమతి నిచ్చిన ఆయాకుటుంబ సభ్యులందరకును నాహృదయ పూర్వక కృతజ్ఞతాభినందలు.


నా జీవితములో అత్యంతాత్మీయమైన ఒక్క మిత్రుణ్ణైన నిస్వార్థపరుణ్ణి సంపాదించలేకపోతినే, అను చింతను



కీ. శే. శ్రీ వుప్పల శ్రీరామమూర్తిగారు

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థాన సంఘాధ్యక్షులు,

అనకాపల్లి.



కీ. శే. పైండా శ్రీరామకృష్ణయ్యగారు

కాకినాడ.

ప్రక్కిలంక - అన్నదేవరపేట - జమీందారులు.

మాన్ని నాయందు అవ్యాజమైన గౌరవాదరములతో ఈ గ్రంథ ముద్రణకు ఆర్థికసహాయము చేయించిన దశగుణిత, షోడశ గుణిత, అష్టావధానము, శతావధానముల నిర్వహించి అఖండ సన్మానముల నందిన శ్రీ మాడుగుల నాగఫణిశర్మగారికి సర్వదా నాకృతజ్ఞతపూర్వక శుభాకాంక్షలు.

నేను కోరినతోడనే నామీది వాత్సల్యముతో శ్రీముఖము ననుగ్రహించి ఆశీర్వదించిన జగద్గురువులు పుష్పగిరి పీఠాధీశ్వరులు శ్రీ శ్రీ శ్రీ శ్రీ మదభినవోద్దండ విద్యానృసింహ భారతీస్వామివారికి సప్రశ్రయ ప్రణామశతము లర్పించు చున్నాను.

కోరినతోడనే నాయందలి వాత్సల్యముతో నన్ను ఆశీర్వదించుచు అమూల్య అభిప్రాయము నొసగిన "గీతా వాణి" సంపాదకులు, పూజ్యులు శ్రీరామకృష్ణానందస్వామి వారికి అనేక ప్రణామశతములర్పించుచున్నాను-

నాయందభిమానముతో నన్నాశీర్వదించి తమ అభిప్రాయము ననుగ్రహించిన సద్గురు శ్రీఅవధూతేంద్ర సరస్వతీ స్వామివారికి సహస్ర నమస్కారము లర్పించుచున్నాను.

ఈ గ్రంథ ముద్రణకు శ్రీ తిరుమలతిరుపతి దేవస్థానము వారు ఉదారముగా ఆర్థిక సహాయమునొసంగి సహకరించిరి. వారికి శతశః కృతజ్ఞతాపూర్వక నమస్కారములు చేయు చున్నాను.

నా గ్రంథము ఆమూలచూడము పరిశీలించి తమ అమూల్యాభిప్రాయముల నొసగిన, కళాప్రపూర్ణ బ్ర. శ్రీ. మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారికి, స్వర్ణకంకణ విభూషిత, శతావధాని, బ్ర. శ్రీ మాడుగుల నాగఫణిశర్మ గారికి, కవిసమ్రాట్, కళాప్రపూర్ణ, పద్మభూషణ, డా. బ్ర. శ్రీ. విశ్వనాథ సత్యనారాయణగారికి, ఆచార్య డా. బ్ర. శ్రీ. దివాకర్ల వెంకటావధానిగారికి, ఆర్షవిద్యావిభూషణ! బ్ర. శ్రీ. జటావల్లభుల పురుషోత్తముగారికి, కవిసార్వభౌమ, స్వారాజ్య కవి, శ్రీ వడ్డాది సీతారామాంజనేయకవిగారికిని హృదయ పూర్వక నమస్కారములు చేయుచున్నాను. ఈ గ్రంథమును సర్వాంగ సుందరముగా ముద్రించిన "రాయల్ ప్రింటర్సు, తెనాలి వారికి నా అభినందనలు.

అనకాపల్లి
10 11-86

ఇట్లు
కృతికర్త
కవిహంస, వేదుల వేంకటశాస్త్రి



ఈ గ్రంథ ప్రచురణకు సహకరించినవదాన్యులు

1. అనకాపల్లి వర్తక సంఘమువారు
2. అనకాపల్లి శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థాన సంఘమువారు
3. శ్రీ కంచినాధం శ్రీరామచంద్రమూర్తిగారు అనకాపల్లి
4. శ్రీ దక్షిణామూర్తిగారు, వైశ్యాబ్యాంకు మేనేజరు ,,
5. శ్రీ శ్రీ ధరాల మాణిక్యంగారు ,,
6. ,, సన్యాసయ్యశెట్టిగారు ,,
7. శ్రీ బుద్దా సింహాచలముగారు ,,
8. శ్రీ గోగుల వెంకటరాజుగారు ,,
9. శ్రీమతి గొల్లకోట లలితాంబగారు ,,
10. శ్రీ ముత్యం రామమూర్తిగారు, ల్యాండులార్డు చోడవరం
11. శ్రీ ఈదర శ్రీకృష్ణుడుగారు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చోడవరం
12. శ్రీ మంధా సుందరరామా రావుగారు B.A.B.L. చోడవరం
13. శ్రీ కొయ్యా అప్పలరాజురెడ్డిగారు అగనంపూడి
14. శ్రీ కొయ్యా సత్యనారాయణరెడ్డిగారు ,,
15. శ్రీమాన్ చిలకమర్జి లక్ష్మణాచార్యులుగారు గుంటూరు
16. శ్రీ బచ్చు వెంకటసత్యనారాయణగారు రాజమండ్రి
17. శ్రీ బచ్చు కమలాకరరావుగారు ,,
18. శ్రీ చిలుకూరి తిరుమలరావుగారు ఏటికొప్పాక
19. శ్రీ కందాళం శ్రీరామమూర్తిగారు విశాఖపట్నం





కృతిసమర్పణ

కం. నీవే వ్రాయించితి విటు
నీవే వ్రాసితివి, యిద్ది నీరూపంబే
యీవిధి వెలయించిన కృతి
నీవై గైకొనుము రామ! నేనీవాఁడన్.

శా॥ నీనే మామక బుద్ధిమత్త్వయి నిన్నే భక్తిభావంబునన్
సేవింపన్ గమనించి కర్మచయమెంతే రూపుమాయంగ, నీ
భావాతీత విలాస బాల్యచరితన్ బల్కించినావయ్య! తం
డ్రీ! వేగన్ గయికొమ్ము! నీదుసుకృతిన్
శ్రీరామచంద్రప్రభూ!

ఉ॥ మామక భక్తిభావసుమమాకర
దీపికఁబట్టి, నీచరి
త్రామృతబిందు సంతతిని, నాదిమ
బిందువు బాల్యమెంచి, నీ
వే మతినిల్పి, యూహలను వెల్వడఁ
జేయఁగఁ జిన్నికబ్బ, మెం
తో మృదుభాషఁ బల్కితివిదో!
కయికోగదె! రాఘువేశ్వరా!





అంకితము

కొందఱు పద్యకావ్యములఁ, గొందఱు పాటల నాటకమ్ములన్
గొందఱు గద్యకావ్యములఁ గోట్లు రచించిరి నీచరిత్ర; నా
పొందిక నేనుగూడ నొక పొత్తము నీ మహిమాన్వితంబుఁ బెం
పొందఁగఁ గూర్చుచుంటి నిదె యొద్దికగాఁ గయికొమ్ము జానకీ!

శ్రీమాత్రే నమః
శ్రీరామ శ్శరణం మమ.

శ్రీ జానకీరామము

బాలరాముడు

శ్రీమంతంబయి భక్తపాలనకళాక్రీడాత్మకంబై మునీం
ద్రామోదాత్మకరాజదేహమయి విశ్వాంతశ్చరత్తేజమై
సామస్త్యాయపరాత్పరంబునయి సాక్షాద్ధర్మదేహంబునా
రామబ్రహ్మము నాత్మలోనెఱిఁగి యారాధింతు
నశ్రాంతమున్.

అది ప్రాతస్స్మరణీయపట్టణములం దాద్యంబు స్వర్గాపవ
ర్గద మిక్ష్వాకుల కాదిరాజ్యరమ ధర్మశ్రీల జన్మస్థలం
బు దురూహ్యప్రతిభావిభాసితబుధామోదంబు దివ్యత్కళా
స్పదమైనట్టి యయోధ్యనాఁ బరగు విశ్వశ్రేయమానప్పురిన్.
దశరథసార్థకాఖ్య సముదారగుణాఢ్యుఁడు సత్యసంధుఁడై
కుశలత రాజ్యపాలన మకుంఠితశాసనుఁడై యొ[illegible]వ్వఁగా
వశులయి శత్రువర్గములు వర్తిల ధార్మికచక్రవర్తియై
దశదిశలన్ యశఃప్రభలు దార్కొన నేడెనతర్కపద్ధతిన్.
ఆరాజన్యసతీత్రయంబునకు నాత్మాంశన్ సుతుల్ నల్వు రొ
ప్పారన్ జ్యేష్ఠుఁడు రామచంద్రుఁ డనఁగా భాసిల్లుఁ
కౌసల్యకా
త్మారాముండగుపుత్త్రిణౌచు భరతాఖ్యన్ ద్వితీయుండుకై
కారామామణికిన్ సుతుండు, గురుదీక్షాదక్షుఁ డక్షీణతన్.

అల్ల సుమిత్రకు గుణగణ
సల్లలితులు లక్ష్మణుండు శత్రుఘ్నుఁడు, రా
జిల్లిరి సుతులై వారా
త్మోల్లసితులు భక్తిభావనోర్జితమతులై.

లేక లేక జనించిన రాకుమారు
లీనగరికెల్ల నగలుగా నింపుసొంపు
లొలుకవెలుగంగ దశరథుఁ డుర్వి నేలె
నిరుపమానమహానందభరితుఁ డగుచు.

రవివంశోద్భవుఁడై రవిప్రభలతో రాజిల్ల శ్రీరామమూ
ర్తి విశేషంబునె గాంచు వీడఁడు ధరిత్రీభర్త తత్త్వార్థద
ర్శి వసిష్ఠుండును రాగబద్ధుపగిదిన్ జేసాచి తా నక్కునన్
గదియం జేయుచుఁ దన్మయత్వగరిమన్ గన్పించు నాత్మోన్నతిన్.

అది ధనుర్మాస మఖిలపుణ్యప్రదంబు
మాధవునియాత్మకుం గూర్చు మహిమనొప్పు
ఘనతవై కుంఠసంజ్ఞకై కాదశీది
వసము హరిభక్తులకు మహాపర్వదినము.

ప్రత్యూషమ్మున వామనస్తుతిపవిత్రస్వాంతకౌసల్య శ
య్యాత్యాగంబొనరించి భర్తృపదపద్మాక్రాంతశీర్షంబుగా
నిత్యంబైన ప్రణామమున్ సలిపియున్ శ్రీరామచంద్రాహ్వయా
పత్యానందముఖారవిందమధుపవ్యాపారపారీణయై.

లేపి తన వెంట నిడుకొన్న లేఁతనిసుఁగు
చలికెటుల నోర్వఁగలఁడంచు సందియపడఁ
జిన్ని రాముఁడు పజ్జ లేకున్న దేవ
తార్చనలఁ జిత్త మెటుబోర్చ్చనని కలంగు.

స్వార్థముకంటె బాలకునిసౌఖ్యమె ముఖ్యముగాఁదలంచి సం
వర్ధకరాశిషంబులిడి వైష్ణవభక్తిపరాత్మయై పతిన్
బ్రార్థనఁజేయ నాదశరథావనినాథుఁడు నిద్రలేచినన్
మూర్ధము పాదసన్నిధినిమోపి నమస్కృతిఁజేసె వెండియున్.

మ్రోగెనగార వందులు ప్రమోదరసాత్మకరాఘువాన్వయ
ప్రాగుదితప్రబంధములఁ బాడిరి తీయనికంఠమెత్తియున్
బాగు బళీ! యటంచు సురవర్గములున్ దలలూప గానవి
ద్యాగరిమంబుతో వివిధతాళలయాన్వితవాద్యసంపదన్.

రామా! రవివంశాంబుధి
సోమా! నుతనామ! సుగుణసుందరధామా!
గోముగ నలే లె మ్మనుచు సు
ధామధురోక్తులను శుకవితానము వలికెన్.

తొందరతోడ మానమునఁ దోయజనేత్రలు దాదులందఱున్
సందడిగాఁగ లేచి యుపచారపరంపరలాచరింపఁ బా
రందరభవ్యసుందరపురప్రభలన్ బురుడించిమించె నా
చందము నిత్యనూతనము సాధుమనస్థితభక్తికై వడిన్.

ఆకమనీయదుర్గభవనాంతరవాసిను లాయుషస్సునన్
కేకయరాజపుత్త్రి వరకీర్తిసుమిత్త్రయు, నిద్రలేచి మున్
శ్రీకరభర్తృపాదములఁ జేరి నమస్కృతులాచరించి శో
భాకరపుత్త్రిరత్నములనారసి భూపతినాశ్రయించినన్.

భాస్కరప్రథితాన్వయవర్ధనుండు
పంక్తిరథరాజచంద్రుండు భక్తియుక్త
చిత్తమున రంగనాయక శ్రీపదాబ్జ
ములను గీలించి కీర్తించె లలితగతిని.

ముప్వురుభార్య లాపరమపుణ్యచరిత్రు గుణత్రయంబటుల్
మవ్వపుఁబ్రేమభావసవిలాసినులై గవగూడి, రత్నపున్
దివ్వియలట్లు నివ్వటిలి, నిర్మలభావములన్ రమాపతిన్
బువ్వులుధూపదీపఫలముల్ గయిసేసిరి రంగనాయకున్.

ఆకాకుత్సకులాబ్ధిచంద్రుఁ డిలువేల్పౌ రంగనాథాహ్వయున్
లోకక్షేమము వంశవృద్ధియు మదిన్ గోరంగఁ గౌసల్యయుఁ
గైకాదేవి సుమిత్త్రయున్ గలియ దీక్షన్ జేసె వేదోక్త పూ
జాకైంకర్యము లవ్వసిష్ఠుల మహాత్సాన్నిధ్యమొప్పారగన్.

శ్రీయుతదేవతార్చనలఁ జేసెడుపట్లఁ బ్రశాంతతన్మయ
త్వాయతచిత్తవృత్తి గలదయ్యును గోసలరాజపుత్త్రి లేఁ
బ్రాయపు రామచంద్రముఖపద్మవసద్ధృదయార్ద్రభావనన్
ధ్యేయము విస్మరించియును ధ్యేయమునందె విలీనతన్ గనెన్.

మేదినీభర్త భార్యాసమేతుఁడగుచు
నవ్వసిష్ఠుని వేదోక్తమౌ శుభాశి
షములఁగైకొని గురుపూజఁ జలుప, సతులు
బిడ్డలను మేలుకొలుపంగ వెడలినారు.
అంతఁగౌసల్య శ్రీరాము చెంతఁజేరి
హాయిగా నిద్రవోవుముఖారవింద
మరసి మురిపెంపుమాటల నతనిమేలు
కొలుపఁదొడఁగెను గూర్మి యగ్గలముగాఁగ.
రామా! లేవఁగదయ్య! యెత్తుకొనఁగారమ్మందువా! యల్ల దే
రామయ్యా! యని పంజరానఁగల చిల్కల్ నిద్రలేపంగ నెం
తో మర్యాదగఁబల్కరించినవి, నన్నుంజూడుమన్నందు; రా
రా! మమ్మేలినతండ్రి! లెమ్మిఁక! కుమారా! ముద్దు
లందీయఁగా!

లాలిత్యంబున వందిమాగధులపిల్లల్ వచ్చి మేల్కొల్పులన్
జాలన్ బాడిరి చిన్నిగొంతులను వత్సా! లేవవే! వారితో
మేలంబాడుదుఁగాని. చూడుమట! లెమ్మా! లక్ష్మణుండప్పుడే
వేలందప్పక లేచి, నీకొఱ కిటే వేంచేయుచున్నాఁడదే!
పెద్దలఁబోలిదుస్తులను వేసికొనందగి, పాగ లెంతయో
పెద్దగఁజుట్టి, తాళిములు వింతగఁబట్టి, కరంబులెత్తి, వా
రద్దిర! నీవుచేయుపనులన్నియుఁ బాటలఁగూర్చిపాడరే!
ముద్దుల చిన్నిమాగధులపోడుములన్ గనలెమ్ము! రాఘవా!

నిద్రాముద్రితమందహాససుషమానిష్యందపీయూషసం
పద్రాజిన్ నయనోత్సవంబునొనరింపన్ రాజమార్తాండుఁడో
భద్రా! లెమ్మని పిల్చుచుండె, వినుమప్పా! వేగఁ దత్పాదని
ర్నిద్రాబ్జంబుల మ్రొక్కఁగా వలయునర్థిన్, లెమ్ము!
శ్రీరాఘవా!

మనకై యిక్ష్వాకులకున్ బురాణగురువుల్ మౌనీంద్రసందోహ కీ
ర్తనలన్ వెల్గు తపఃప్రభావవిలసత్ జ్ఞానైకచక్షుల్ చిదా
త్మను నానందముపొంగ నిన్నిపుడు నిద్రాముద్రితున్ జూడవ
చ్చెను, లేవయ్య! వసిష్ఠదేశికనతుల్ చేయంగ రామప్రభూ!

బ్రహ్మమానసపుత్త్రుఁడౌ వరవసిష్ఠ
మౌని, శ్రీరామతత్త్వసమగ్రవేత్త
యాట నుదయాన యోగనిద్రాప్తి వెలుఁగు
రామచంద్రునిదర్శించి ప్రేమఁబలికె.

స్వామీ! నన్ను వసిష్ఠునిన్ గనుము! కౌసల్యాంబనున్,
రాజసు
త్రామున్ గాంచి, నమస్కరింపఁగదె! శ్రీరామా! యదే
లక్ష్మణ
స్వామిన్ జూడుము! తెల్లవారకయె నీశయ్యన్ సుఖా
సీనుఁడై
నీమంబొప్పిన యోగిపుంగవుగతిన్ వీక్షించుచున్నాఁడయా!

నల్లనిచిన్నిమబ్బులఁగనంబడు చల్లనిచందమామ, యీ
పిల్లనిమోము, నేడుకనువిందుగఁ దోఁచెడు దీనికోసమే
యల్లనసీయుషస్సమయమందున సార్థకముంబొనర్చుకోఁ
జెల్లితిజీవితంబు, రఘుసింధుసుధాకర! ధార్మికప్రభూ!
అవనీరాజ్యమెకాదు విశ్వమున బాహ్యాభ్యంతరోదార స
ర్వవిధానంతధురంధరుండగును శ్రీరాముండు, మీదంపతీ
భవసాఫల్యముగూర్చు, సీతనిమహత్వస్తోత్రముల్ సేయఁగాఁ
గవితల్ నేర్చెద.రా చరిత్రమదె తొల్కబ్బంబగున్ భూవరా!
కౌసల్యాసుప్రజ! రా
మా! సంధ్యాకాలమయ్యె. మన్ననతో నీ
దాసులగుపిల్లలన్ గనఁ
గా సమయంబయ్యె లెమ్మ! కనువిచ్చిప్రభూ!
జననంబందిరియెందరో ప్రభువులిక్ష్వాకుల్, మహేంద్రోపముల్
మనుచున్నాఁడను నాఁటినుండి యిట, రామా! లెమ్మ, కన్విచ్చినన్
గనుమా! నీకు గురుత్వమున్ నెఱపుభాగ్యంబబ్బె నీనాటికిన్
జననంబియ్యది సార్థకంబుగనెఁ బ్రజ్ఞానప్రభావోన్నతిన్.
గురువులు తన్మయతను దన
పరమరహస్యంబుఁదెలియఁ బలుకుదురో? నే
విరమింతు నిద్ర! ననునటుఁ
బరమాత్మ్మఁడు కన్నువిచ్చె భక్తసులభుఁడై.

దాసవర! చూడుము మారఘు
వంశదీపె మీమాటవినినభంగిని దానై
నరనాసుల ముడిచి, కన్నులఁ
దెరచెన్ దనమాతృభక్తి తెలియన్ గనుచున్.

అమ్మా! తూర్పునఁ జందమామవలె శయ్యనో లేచు మారామచం
ద్రుఁడు, పన్నీటిని దేగదే! సకియ! ముమ్మందాముఖప్రక్షాళనన్
గడు వేగంబొనరింపఁగావలయు, నో కంజాక్షి! యంచున్ ముదం
బెసరన్ బల్కెడు రాణిఁగాంచియు గురుండానందచేతస్కుఁడై.

ఇట్టిపురాణికిందగిన పట్టినిగంటిగదమ్మ! చూడుమి
ట్టిట్టున నిద్రలేచెనని బద్ధకమింతయుఁ గానరాదు, క్రొం
బట్టున వోలు నాకురులవై భవమున్ గనుమమ్మ! కన్నులన్
బట్టదనంబుఁగల్గి నళినీపతి తేజముగా గానవచ్చెడిన్.

అమ్మ! కౌసల్య! యెన్ని జన్మములందు
నోములెన్నెన్ని యెంతగా నోచినావొ?
ప్రాపయోరాశి వెలసిన వజ్రమూర్తి
రాజమాత్రుండె యితఁడు శ్రీరామమూర్తి.

అని మహాసద్గురుమూర్తి రామునటఁబాయన్ లేక మూర్తీభవిం
చిన బ్రహ్మంబని, తన్మయుండగుచుఁ దాఁ జిత్తంబునన్ బొంగుచున్
జననాథున్ జయశబ్దముల్ వలికి, స్వస్థానంబునన్ జేరె; నం
తనఁ గౌసల్యయు రాముఁ జంకనిడి మోదంబొప్ప ముద్దాడుచున్.

చయ్యనవేఁగి తెమ్ము సఖ! సంపఁగినూనెయు నల్గుఁబిండి, రా
మయ్యకు నేఁదలంటవలె, నప్పుడె మాభరతుండు లక్ష్మణుం
డొయ్యనఁ జిన్నితమ్ముఁడును నొప్పుగఁ బిల్లలు, కొంద
అయ్యదే
నెయ్యము దియ్యమై వరలనిల్చిరి, రామునితోడ నాడఁగన్.

'సిద్ధమిదె రాముఁ డో' చిరంజీవులార!
చిటికలోవచ్చి, మిమ్ములఁ జేరఁగలఁడ
టంచుఁ గౌసల్య వేగ నభ్యంగనంబుఁ
గడవఁగాఁజేసి దుస్తులఁగట్టఁబెట్టె.

ఈవారాన ధరించిమించుటకునై యేర్పడ్డ యీసొమ్ములన్
రావోయీ! గయిసేయఁగావలయు, భద్రా! కాకపక్షంబులన్
శీవిన్ దువ్వెద, బువ్వఁబెట్టెదను, బండింపంగదే! కోర్కులన్
వేవేగన్ జెలికాండ్రతోఁగలిసి రావే! భక్ష్యముల్ వెట్టెదన్.

పాత్రన్ బందమువట్టి గోగణములన్ బాల్దీయ, గొల్లండ దే
వేత్రంబూపుచువచ్చె, రామ! భరతున్ వేవేగ
నాలక్ష్మణున్
శత్రుఘ్నున్ బ్రియమారఁగూడి, చెలులున్ సంతృప్తులై
తోడ రా
నాత్రంబొప్పఁగ గుమ్మపాలు గొనుమయ్యా! యియ్యెడన్
ముందుగాన్.

శ్రీరామాదులు గోష్ఠముఁ
జేరఁగ నావెంట సకియ చేయూతఁగ రా
జ్ఞీ రమణి కోసలాత్మజ
వారలపోడుములు గనెడువాంఛన్ జనియెన్.

అమ్మా! చూడుము! యాలదూడలవిగో, యాతల్లులన్ జేర కే
యిమ్మైఁ బిల్లలఁజేరి, యాతనువులాహ్లాదంబుగాదాకి, వా
లమ్ముల్ పై కెగయంగఁ గ్రేళ్ళురుకుచున్ లాలిత్య మింపారఁ జి
త్తమ్ముల్ పొంగులువారఁగా మెలఁగెడిన్ దర్పోన్నతుల్ చూపుచున్.

ఆమూలన్ గనుమమ్మ! యాకపిల "యంబా!" యంటకున్ మారుగా
"రామా!" యంచును మీకుమారుని విచిత్రంబొప్పఁగాఁ బిల్చి, మీ
రాముం డచ్చటఁజేర, మోకరిలి, సర్వస్వార్పణన్ జేయున
ట్లామో మవ్విధి రామపాదములపై నానించెఁ గన్గొంటిరే!
అదివాత్సల్యము, ప్రేమతత్త్వము, పురావ్యాపార శేషంబొ? యా
పొదుగుం జేరినదూడనైనఁగన దాముందున్న లేఁబచ్చికల్
మొదలేముట్టదు; తన్మయత్వమనియేమో? రామచంద్ర ప్రభున్
ముదమూరన్ జవులూర, నాకఁదొడఁగెన్ ముద్దారఁ తద్దేహమున్

రామచంద్రుఁడుఁ గపిలను బ్రేమమీర
నట్టునట్టునఁ జేర్చియు హాయిగొలుపు
లీలఁ గొనగోళ్ళ నాగంగడోలుమెడయుఁ
గొమ్ములకుమధ్య గోకుచు గోముఁజూపె.

రామన్నా! యిటనుంటివా! పిలువవేలా! నన్ను. నీకోసమై
యేమేమో వెదకంగఁబోయితిని, రావే!యన్న యాలక్ష్మణ
స్వామిన్ జల్లనినవ్వుపువ్వులను రువ్వంజేయ; నా వెంబడిన్
రామున్ జేరిరి, సోదరాదిహితవర్గం బాలులేదూడలున్.

ఆవులమేపఁ బచ్చికబయళ్ళకుఁ దోడ్కొనిపోవఁ గొందఱా
గోవులశాల శుభ్రతనుగూర్పఁగఁ గొందఱు, శ్రద్ధమీఱ నా
తావునుజేరి, దూడలను దాశరథిప్రముఖాళిఁ గాంచుచున్
జేవలఁదక్క సేవలనుజేయఁగ విస్మృతిఁజెంది రత్తఱిన్.

"రామచంద్రుఁడు గుమ్మలఁ ద్రావఁబోయి
చాలఁ దడవాయె" నంచు గోశాలఁజేరి
కాంచె దశరథుఁ డచ్చోట మించువేడ్క
సుతులఁగని యచ్చెనిలచిన సుదతి నప్పుడు.

జనవిభుఁడు వచ్చియుండుటఁ
దనపజ్జనె నిలుచుటయును దానెఱుఁగక, య
వ్వనజాక్షి కోసలాత్మజ,
వినయమ్ముఁ గనీసధర్మవిధిఁ జూపక యే.

లేఁగలంగూడియాడు నా లేఁతనిసుఁగు
లందుమునిగిన తనరాణి నట్టెచూచి
శాలలోఁగల సేవకాసమితిఁ జూచి
యందుగల దోగ్ధతో నిట్టులనియె రాజు.

ఆవులదూడలఁ గలిసియాడెడు పిల్లలఁజూచుచుంటి, వో
రా! వినవేల! రమ్మిటకుఁ గ్రన్ననగోవులగుమ్మలన్ జిరం
జీవులకిచ్చిపంపుమని, జీరెడు భూపతిఁగాంచి, దోగ్ధయా
సేవకుఁ డంతఁ ద్రుళ్ళిపడి; చిత్తము! చిత్త" మటంచు
నమ్రుఁడై.

జనవర! మీసమక్షమున సత్యము దాపఁగనేల? వత్సలె
ల్లను దమతల్లి పాలుగొన లక్ష్యముఁజూపవు, వానిపైన గో
గణమున కించుకంతయును గౌతుకముంగనుపట్ట దన్నియున్
గనుఁగవ లప్పఁజెప్పి, రఘుకాంతుని రామునిలో విలీనమై.

అదియేమో "యిదియిట్టు" లంచన ననూహ్యంబైన
తేజంబు పొం
పుదలిర్పంగను గోష్ఠమెల్ల నొకసమ్మోహాబ్ధిలో మున్గితే
లదె? వహ్వా! భరతుండు తోడిసఖు లాలంగూడి
మిత్రులున్
గుమరై రామునితోడ నాడుటలు, మాకున్ జెప్పఁగా
శక్యమే ?

భయభక్తుల్ మమునావరింపఁ బ్రభుసేవామగ్నులౌ మాకు, ని
ర్భయనిస్సంశయవాగతీతమది, స్వర్గంబైన సామ్యంబుగా
దు యథార్థంబు, క్షమింపవేడెదము, మాదోసమ్ములన్
సైచి, దే
వ! యిదే! మీముదలన్ మెలంగెదము! కోపంబాపి,
శాంతింపుడీ!

జనవరేణ్యులు రాణివాసంబుతోడ
నిటఁ గనంబడునంత మాభటగణంబు
మేలుకొంటిమి, యీదివ్యలీలనుండి
యాజ్ఞ మీరిన మమ్మేలుమయ్య! దేవ!
అని జనపతిపాదములన్
గొని, దండమువెట్టిలేచి, గొబ్బున నాలన్
గని, పాలుదీయఁదొడఁగెను
గునగున రాముడు లచటఁ గోర్కులుమీరన్.

గుమ్మపాలను ద్రావఁగా కొసరి కొసరి
తృప్తిఁగనిరెల్ల పిల్లలదేమిచిత్ర
మో? కపిలగోవుకంటె సంపూర్ణదుగ్ధ
మీయఁజాలెను నెల్లరు హాయిగొనఁగ.
పాలన్ ద్రావినపిల్లల
కోలాహలమధ్య వెలుఁగు కులదీపకుఁ దే
జోల్లలితు రాముఁగని య
వ్వేలన్ గౌసల్య హర్షవివశాత్మకయై.

రావోయీ! ననుగన్నతండ్రి! రవిగోత్రా! రామచంద్ర
ప్రభూ!
ఇగావే కోర్కెలుదీరముద్దుల! నటంచేమేమొ వాకొంచుఁ బ్రే
మావేశంబున రెండుచేతులను బాహాటంబుగాఁ జాపి, యాం
దోళాంతరవర్తి పుత్త్రుఁగొని యక్కుంజేర్చి
నొక్కుమ్మడిన్.

దశరథుండంత శ్రీరాముతనువు నిమిరి
చెక్కులనునొక్కి ముద్దాడి, చేతులార
రాణిగొడినుండి గైకొనె రామచంద్రు,
నంత లక్ష్మణస్వామి యల్లంతఁ జూచి.

తడబడు నడుగులతో నా
బుడుతం డడలేని తల్లి ముందర నిలువన్
గడుముదమునఁ గౌసల్యయుఁ
గొడుకున్ జేసాచి యెత్తికొని ముద్దాడెన్.

అంత సుమిత్రయున్ గయికయాత్మజులన్ గనఁబోయి;
భర్తృపా
దాంతికమందు, దూడలను నాలనుగూడిన పిల్లలందఱున్
గంతులువేయు చొండొరుల నర్మిలిఁజీరుచు; దూడ
కొమ్ములిం
తింతలటంచుఁ జూపుచు, మహింబడిలేచుచు నాటలాడఁగన్.

పశ్చిమంబునఁ దూర్పునఁ బంకజాప్త
కువలయాప్తులు పూర్ణిమాదివససాయ
మున వెలిఁగెనన వెలిఁగిరి ముద్దుబిడ్డ
లామహారాజరాజ్ఞుల యండనుండి.

చూచి యాతల్లులిర్వురుఁ జోద్యమంది
పట్టువడకుండ నటునిటు పరుగులిడెడు
భరతశత్రుఘ్నులను బిల్చి, పట్టరాని
సంతసంబునఁబల్కి రీచందమునను.

అన్నలార! మిమ్మగ్రగన్నన రామన్న
చేరజీరెనన్న చిన్నిమాట
వినినయంత నటకు వేంచేసె శత్రుఘ్న
సహితుఁ డగుచు, భరతసాధుమూర్తి.

ఏదీ! రమ్మిటు! కన్నతండ్రి! తడవాయెన్ గ్రీడలందుండి, యే
దేదీ! ముద్దులమోముఁ జూపఁగదవోయీ! చేతులందీయవే!
ప్రోదిన్ రమ్మిటులంచుఁ దల్లు లటులాపుత్రద్వయిన్ బట్టి స
మ్మోదాశ్రుల్ గయిసేయ నెత్తికొనుచున్ ముద్దాడి
రాప్రోడిమిన్.

సుత కుసుమంబుల రాజ్ఞీ
లత లాదశరథరసాలరాజాశ్రయలై
చతురత లాలించుచు హిత
మతులై సర్వమ్ము నచట మరచినయంతన్.

ప్రాతఃకాలసభాప్రవేశవిభుకార్యజ్ఞాపకార్థంబుగా
సూతుల్ మాగధులున్ బరాబరులతోఁ జొక్కింప, వాద్యంబులున్
జేతఃప్రీతినొనర్చ వారికి మహాజీమూతవర్షంబనన్
ధ్యాతృ ధ్యేయములొక్క మాఱుగ రసాంతర్వ్యాప్తులై మించఁగన్.

రామునిజంకఁబెట్టుకొని రాజవరేణ్యుఁడు, సర్వసభ్యశో
భామహనీయమౌ సభకువచ్చిన, "జై జయ! రామచంద్ర! సాం
ద్రామితసద్యశా! దశరథావనినాథ!" యటంచు, నెల్లరున్
వేమరు సన్నుతించి, విభునిన్ దనరించిరి, స్వాగతోక్తులన్.

భరతలక్ష్మణశత్రుఘ్న వరకుమారు
లంతలోఁదల్లులనువీడి యాత్మసఖులఁ
గూడి, రామునివీడి తా మాడలేక
అచటకొలువున ముంగిలి వాగి యాగి.

రామునిఁజేరఁబిల్చుటకు రాజసభాంగణమందు నిట్టటుల్
వేమఱు సంచరించుదురు, విందుగ రామునిగాంచుచుందు, రా
రాముని దమ్ములున్ సఖులు రావ మొనర్పరు, చేతిసంజ్ఞలన్
గోమునఁ గంటిసంజ్ఞలను గోర్కులఁదెల్పుచుఁ బిల్తు రత్తఱిన్.

ఆసమయంబునన్ దశరథావనినాథుఁడు, రాజకార్యవి
న్యాసితచిత్తవృత్తిఁ గలఁడౌటను రాముని స్వాంకపీఠవి
న్యాసకుఁడయ్యుఁ బ్రాంగణమునంగల బాలురచేష్టలెవ్వియున్
వీసమునైనఁగానఁ డటు విశ్వజనీనవిశుద్ధబుద్ధియై.

శ్రీమద్రాజ్యసభావిభాసితమహాసింహాసనారూఢమా
భూమీశాంకమునన్ వెలుంగు రఘురామున్ క్షీరవారాశిలోఁ
బ్రేమన్ శేషునలంకరించు హరిఠీవిన్ వెల్ల నీక్షించి, యెం
తే, మాటల్ వివరింపరాని యనుభూతిన్ జెందిరబ్బాలురున్.

మరల నగారమ్రోగినది, మంజులవాక్కుల వందిమాగధుల్
సురుచిరవాద్యఘోషపరిశోభితగాత్రములన్, వసుంధరా
వరునురు కీర్తిచంద్రిక నభంగురవృత్తి దిగంతభిత్తికాం
తరములవెల్లఁ బాడిరి, ముదంబునఁ బొంగిరి పిల్లలెల్లరున్.

పితరునియాజ్ఞఁ గైకొని, యభిన్నమనస్కుల దోడిపిల్లలన్
దతికుతుకమ్మునన్ గలియ నందఱు రామునిజుట్టుఁ జేరియా
తతబహుకాలసంగమవిధంబున, నిట్టటు లేవియేవియోఁ
దతిబితిమాటన్ నగుచుఁ దన్మయులై చరియించి రత్తఱిన్.

'ఇంతవరకును రావేల నీవ'ని చన
వలరగాఁ నిలఁదీసి యడుగు నొకఁడు
నినువీడి యెచటకో, చనినామటంచు నీ
వెంచితే! యనుచు గద్దించు నొకఁడు

కిమ్మనకుండ నిన్ రమ్మను, చేసన్న
లరసియు రావేల? యను నొకండు
మముఁజూచి, యిటురాక, మానివైతివె! యెంత
దిట్టరి! వని కేలువట్టు నొకఁడు
నుంచి గిలిగింత వెట్టి నవ్వించు నొకఁడు
కాలమేటికి నీరీతిఁ గడుపఁ? బూల
తోటలో నాడుదము రండు! మాటలేల?
యని యొకండొండఱను బిల్చు చనవుమీర.

తోడిబాలుర నందఱఁగూడి రామ
చంద్రుఁ డానందుఁడౌచు "మాజనకునాజ్ఞ
వలయుఁగద!" యంచుఁ జిఱునవ్వులొలుక నొక్క-
పలుకుననె యుత్తర మిడెః నిశ్చలత నిలిచి.

అంతట బాలురందఱకు నాత్మలలోఁ దమతల్లిఁదండ్రు లొ
క్కింతఁదలంపునన్ జొరఁగ నింకను వేళనతిక్రమింప, వా
రెంతటి కిన్కఁబూనుదురొ! యేమను వారొ!"యటన్న శంకతోఁ
గొంతయడంగి, రాము విడఁగోరనివారయి యుండి రాడనే.

చెలులారా! యని ప్రేమముట్టిపడఁగా శ్రీరాముడున్ వారితో
"తలిదండ్రుల్ గడు సంతసింపఁ జనుఁ డాతర్వాత సాయంతనం
బలపూఁదోటను నాటలాడుదము, మీరవ్వారికిన్ జెప్పి రా
వలెఁ జుండీ!" యని తమ్ములన్, గనుచు సంభాషించె నీరీతిగన్.

తమ్ములారా ! మనము కిమ్మనకుండఁగ
వరవసిష్ఠగురులు వచ్చునరికి
వేగ మేడపైని విశ్రాంతిగృహమున
కేగవలయు ననియె హితమితోక్తి.

అది యిక్ష్వాకుల రాజబాలక విహారార్థంబుగా శిల్పసం
పదతో నిర్మితమైనసౌధము కళాభాసంబు, వాణీనట
త్పదనంబై, సుమకోమనోజ్ఞవిలసత్స్వర్ణాసనారూఢమై
హృదయాహ్లాదవిశాలభావజనకంబై, నేత్రపర్వంబగున్.

రత్నపంజరశుకారావంబు లొకచోటఁ
బలుకుల లాలిత్యమొలుకఁజేయ
శారికామధురవాగ్జాలంబు నొకచోట
ప్రౌఢభావస్ఫూర్తి పరిఢవింప
కేకికాక్రేంకారవాకు లింకొకచోట
ఘనశరస్వాగతస్వనములొప్ప
జీవకళాభాసచిత్రమై యొకచోట
భ్రమఁగొల్పు హరిణవిభ్రమములొలుక

పూర్వసామ్రాట్చరిత్ర విస్ఫూర్తిమెఱయు
వివిధవీరప్రతాపశోభితములైన
కుడ్యచిత్రంబులెల్లెడఁ గొమరుమిగులు
భవనమున కేగె శ్రీరామభద్రుఁ డపుడు.

అంతనొక్కట భవనంబునందు తాను
నున్న తాసనుఁడై గురుఁడున్న యెడల
నేలఁగూర్చున్న యా రాజబాలురఁగని
ప్రణవ మొనరించి ధ్యానతత్పరతనొంది.

మౌనంబూని, తదాత్మలో క్షణము రామబ్రహ్మమున్ నిల్పి, ప్ర
జ్ఞానుండై, నయనమ్ములన్ దెఱచి, విశ్వామిత్రుఁ డీ రాముఁడే
తానై శిష్యపథమ్మునన్ నిలువ, నత్యంతంబుఁ జిత్పూర్ణబా
ష్పానందాస్యుఁడు మౌని, యాత్మవిలసత్సామ్రాజ్య మేలెన్ దృటిన్.

విందుమనంబు దివ్యము పునీతము నై యలరంగ. "రాఘవా!
కొండొకగాథ వింటకును గోరిక యే?" యన, రామభద్రమా
ర్తాండమరీచితుల్యుఁడు, మహామహితాత్ముఁడాత్మలోనఁ దా
మెండుగనుబ్బి, "చిత్తమిటు మీ దయగల్గె" నటంచుఁ బల్కెనన్.

రాముని వినయవిధేయత
లాముని చంద్రుని వసిష్ఠునలరింపఁగ లో
సోముని యమృతకరంబులు
నా మెయి స్పృశియించినట్టులై యిటువల్కెన్

పాయక వేళకున్ వినయభావము లుట్టిపడంగఁ దత్సహో
ధ్యాయులు కొందఱచ్చటికిఁ దారగు దేరఁగ, సత్యమానియో
పాధ్యాయిత మీఱ వేదఘనపాఠము సంతలఁ జెప్పు, సూర్యనా
రాయణుఁ డభ్రమధ్యమున నట్టె నిలంబడు దాక దీక్షతోన్,

ఆమాధ్యాహ్నికకార్యనిర్వహణ దీక్షాయుక్తులై, తద్గురు
స్వామిన్ శీర్షములంటఁ బాదనతులన్ సంభావితున్ జేసి, యెం
తో మోదమ్మున శిష్యులున్ జనఁగ నందున్ ధర్మశర్మాఖ్యుఁడా
గ్రామాంతర్గతుఁ డయ్యెఁ దా మధుకరార్థం బంతలో
నొక్కచోన్.

బంధువు యువకుఁడౌ వాఁడు వయసునందుఁ
దనకు నధికుండునౌ విప్రతనయుఁ డొకఁడు
గ్రామమునఁ గానుపించి సంభ్రమముదోడ
దగ్గరన్ జేరి యీరీతి నుగ్గడించె.

నెమకంబోయిన తీఁగె కాల్దగిలె, నిన్నే చూడఁగా వచ్చి, య
శ్రమమైఁ గాంచితినోయి! శర్మ! బహుకాలం బయ్యె నిన్
జూచి, సం
భ్రమమున్ జెంచితి, వేదశాస్త్రముల నభ్యాసంబుఁ గావించి, స
త్క్రమమహాపాండితి నందినాఁడవు గదా! ప్రజ్ఞావిశేషంబునన్.

తల్లిందండ్రియటన్నన్ నీకెపుడుఁ బ్రత్యక్షంబులౌ దేవతల్
చెల్లుంబో, నినుబోటివాని కనుచున్ జెప్పంగ నౌమున్న నే

గురువుల్ స్వానుభవమ్మునన్ బలుకరే !
గోప్యంబులౌ శాస్త్రముల్
పరమార్థంబిల నాస్తియంచును
వచింపన్ లేదె! యీ దేహ సం
స్మరణంబుల్ దిరమైనవౌనొకో !
పరమాత్మ జ్ఞానసానందసు
స్థిరతావాప్తిని గోరువారలకు నిన్నీ !
మోహబంధంబులౌ ?॥

నశ్వరమైన దేహమున 'నాది' యనందగు వస్తువేది ? యీ
విశ్వమే మిథ్యగాఁదెలుపు వేదశిరంబుల నాదినుండియున్
శాశ్వతమైన యాత్మకుఁ బ్రశాంతిని గూర్చెడు జ్ఞానమొక్కడే
యీశ్వర తత్త్వమై నిలుచు నిట్టిమహోన్నతినే గనన్‌వలెన్॥

పరమంబైన రహస్యమై వెలుఁగు, నా బ్రహ్మను సంధాన సు
స్థిర సామ్రాజ్యమె కోరఁగావలె, నదే సిద్ధింప వాత్సల్యతా
పరిపూర్ణుండగు సద్గురూత్తముని సేవాభాగ్యమే సాధనం
బరయన్ వేరొక మార్గమున్నదొకో ? యీ
వ్యామోహముల్ తుచ్ఛముల్॥

రాఘువా ! ధర్మశర్మ నిర్వచన సరణి
వింటివేగద ! యింతయు విన్న బంధు
వతని దృఢమైఖరి నెఱింగి, హితముగోరి
మనసు మార్పఁ దరంబు గాదనితలంచి॥

ఓయీ ! శర్మ ! మహోన్నతంబుగద
నీ యూహా ప్రపంచంబు, నీ
ధ్యేయంబెంతయు సిద్ధినొందుటయె,
నేనిచ్చింతు, నట్లయ్యు నా
ప్యాయంబొప్పఁగ ధర్మసూక్ష్మమును
దెల్పన్ వేడుమా సద్గురున్
శ్రేయంబయ్యది, చేయు మవ్విధిని,
నేఁజెప్పంగ వేయేటికిన్॥

అన విని ధర్మశర్మయును నాతనిఁ జిత్తమునందు మెచ్చుచున్
వినయ విధేయతల్ గలిగి, వేగమ తద్గురుమూర్తి సన్నిధిన్
జని, శిరమొగ్గి మ్రొక్కఁగని, సాత్వికభావ శుభాశిషంబులన్
వినిచియుఁ గూరుచుండుడని, నేర్పున సర్వమెరింగి యిట్లనెన్॥

శర్మ ! నీ పినతండ్రి భాస్కరుని జ్యేష్ఠ
పుత్త్రుఁడే గద ! యీతండు, పూజ్యులైన
నీ పితరులు వృద్ధులు దేహదీపకళిక
లారుననుభీతి నీ కోసమంపినారు ॥

మోక్షసాధన సోపానములను నీవు
మొదటిమెట్టునె వీడినా, వదియుఁగాక
దానిపై మెట్టు నెక్క నీ తరము గాదు
హితమహితముగఁ దలఁచి నీ వితని తోడ॥

వైరాగ్యంబు గణించి పల్కుటయు,
నీ ప్రాజ్ఞుండు నా చేత గం
భీరంబైన స్వధర్మమున్ దెలియఁ
జెప్పింపంగ, నా సన్నిధిన్
జేరంగోరిన వచ్చినారలు గదా!
శ్రేయంబునో మిీ, కనన్
వారున్ సద్గురు దివ్యవాణికిఁ
బరిభ్రాంతాత్మలై రెంతయున్॥

సత్యముని మూల నుభయులు సాగిలఁబడి
యతని పాదాలకు శిరస్సులంట మ్రొక్కి
"సద్గురూత్తమునాజ్ఞ కాసంతయైన
దాటరానిది మాక"౦చుఁ దేటపడఁగ॥

పలికిన సత్యహానియును వత్సలతా పరిపూర్ణభావ హృ
ద్విలసిత మూర్తియై యనియె విశ్వమునందిటు తల్లిదండ్రులన్
గలిగినవాఁడె ధన్యుఁడు, సుఖంబుగ సర్వము సిద్ధినంది, ని
ర్మల హృదయుండు నౌను, బితృమాతృ
శుభాశిషముల్ లభింపఁగన్॥

సమ్యగైహిక కర్మసంఘ సత్ఫలములన్
శాశ్వత కీర్తి నొసంగుటకును
వైదికకర్మసంపదల స్వర్గాదిక
గురుతర భోగముల్ గూర్చుటకును

అణిమాదికములైన యష్టసిద్ధులనంది
యాస్తికత్వము నిల్పియలరుటకును
భవబంధరహిత కైవల్యంబు ప్రాపించు
ప్రజ్ఞానదీప్తిని బడయుటకును।

నాదిమూలము పితరుల పాదసేవ
యదిలభించుట సామాన్యమనఁగరాదు
జన్మజన్మాల సుకృత విస్తారపటిమ
వరలఁగావలె జన్మ సాఫల్యమునకు॥

కావున నోయిశర్మ! యిఁకఁ గాలముపుచ్చక వేగనేగి, నీ
దేవతలౌచు, వృద్ధులయి దీనతనుండిన తల్లిదండ్రులన్
నీవును భక్తి బంధుర వి నిర్మలభావము వెల్లిగొల్పఁగా
సేవఁగొనన్వచ్చు, మాపయిని శ్రీ గురుతత్త్వ విచారమందుమా॥

ఇంతకును జెంతఁగల నీ యుదంత మింత
మాత్రము నెఱింగి, ప్రథమ ధర్మంబె నీకు
నెన్నఁగా, చెప్పిపంపించి, కన్నవారు
తృప్తిగనఁ జేయనైతి, నాదే దోసంబు॥

ఇప్పటికైన జ్ఞాతియగు నీతఁడు నీ యెడ దేవదూతగాఁ
జెప్పనవచ్చియుండుటనే సర్వము మంగళమయ్యె నింకనేఁ

జెప్పెడి మాటకున్ దివిరి చేసెడిచేతకుఁ బొంతనంబు మీ
రిప్పుడే చూడఁగావలయు, నెంతయు;
రండని సత్యమానియున్॥

వారి లోనికేఁ గొనిపోవ నారసిరటఁ
దూఁగుటుయ్యెలలో హాయినూఁగుచున్న
వృద్ధ పితరుల;టు వారు విస్తుపోయి
శిరములను వంచి ప్రణతులు సేసినారు॥

అగరుల్ చందనముల్ సుమంబులు,
మహార్ఘ శ్రీ దుకూలంబులున్
సొగసుల్ జిందెడు రత్నహారములు సంశోభింప, నా వృద్ధులే
యగజా శంకరులట్లు దోఁచిరి, మహాహ్లాదంబుతో శర్మయున్
దగు ధర్మాచరణప్రబోధ విలసత్ జ్ఞానోదయోత్తేజుఁడై॥

ఇంతకాలంబు గడచినన్ సుంతయేని
దేశికుల ధర్మమెఱుఁగని ధిషణనాది
శిష్య దోషంబుఁగొనక యాశీర్వదించి,
పంపుఁడీ! పితరులకు సేవలనొనర్ప॥

అని పాదాబ్జంబుల కెఱఁ
గిన తనసచ్ఛిష్యుఁజూచి, గృపఁబలికె గురుం
డును, "మనుము ! తల్లిఁదండ్రుల
ననుమతి సేవించి శుభములందుము, చిరమున్"॥

'అరుగుము ! నీ గృహంబునకు' నంచు
వచించిన యంతఁబొంగి, సం
బరమునఁ దన్నుఁగొంచుఁ జనవచ్చిన
బంధువు వెంటనంటి, స
త్వర గమన ప్రయాస మొకపాటియుఁ
గానక యేగె శర్మయున్
గురుకృప నాత్మలోఁ దలఁచికొంచుఁ
బ్రశాంత మనః ప్రపూర్ణుఁడై॥

శ్రీరామా ! యిది వింటివే గద జనశ్రేయస్కరాదర్శమా
సారాంశంబును వేరఁజెప్పఁబనియే ? సౌజన్య సమ్యక్సుధీ
సారోదారులు మీరు సోదరులు, నా సంధ్యాగ్నిహోత్రాది కా
ర్యారంభంబుల కేగఁ గావలయు,
మధ్యాహ్నంబు గావచ్చెడిన్॥

అదిగో, యిక మ్రోగఁ గలదు మధ్యాహ్న వేళ
గడచుచుండుట, దెలుపునగార, నగరిఁ
జక్రవర్తియు నట నిరీక్షణ మొనర్చు
భారమతనికి మీ యెడబాటు క్షణము॥

అనిన గురూత్తమాంఘ్రి యుగళానతులన్
రఘురామచంద్రుఁడున్
దన సహజన్ములున్ దరలి,
తద్గురు వర్ణిత ధర్మశర్మ గా

ధనుగల సారమున్ విపులతా
　　　　గరిమంబున జెప్పికొంచు, నె
మ్మనముల ధర్మసూక్ష్మమును మన్ననఁ
　　　　జేయుచునేగి రందఱున్॥

గునగున వచ్చుచున్న తనకూరిమి
　　　　పిల్లల శీవిఁగాంచి, "యీ
యినకుల రాజచంద్రులట, యీ
　　　　మహినేలుదురంట, మాని స
జ్జన నుతిపాత్రులౌదురట, శత్రు
　　　　భయంకరులంట, రండు! మా
ధనముల మూట"లంచు, వసుధాపతి
　　　　పంక్తిరథుండు పల్కుచున్॥

గబగబ ముందుగాఁజని యెకాయెకి
　　　　రాముని జంక వెట్టి, యా
సొబగులరాసులౌ సుతులఁజొక్కుచుఁ
　　　　దక్కొన ముప్పిరన్ మనంబు
బహుకృతార్థతన్ దనర ముద్దులు
　　　　వోయుచునుండ, నంతలో
దబదబ వ్రేలాగె తూర్యము, లెదన్
　　　　ముదమెంతయు మిన్నుముట్టఁగన్॥

అది మాధ్యాహ్నిక కాల్యకృత్యముల
చిహ్నంబైన వాయిద్యమ్మాఁ
గద! యంచున్ రఘువంశ వర్ధనుఁడు,
దతార్యక్రమాసక్తుఁడై
హృదయాహ్లాది సుధారసోక్తులయి
తండ్రిన్ దేల్చు పుత్రాళితోఁ
గదలెన్ భావన కందరానిది
యలౌక్యస్ఫూర్తి నిండారఁగన్॥

గురుశుశ్రూష సమాప్తియయ్యె;
నిఁకమాకుట్టిల్ భుజింపంగనౌ
తరుణం బియ్యది, యంచు, రాణులటులా
దారిన్ సమీక్షింప, భూ
వరుఁడున్ బుత్త్రిలు, దోఁచె; సంభ్రమమునన్
వారిన్ వడిన్ జేరి, ము
వ్వురు నాముప్పురఁజంక వెట్టికొనిరా,
మోదంబు పొంగారఁగన్॥

అది యపరాహ్ణవేళ, కమలాప్తుని వేడిమి తగ్గుచుండెఁ, గో
విదులగు సభ్యపుంగవులు విశ్వజనీన సమస్తయోజనల్
సదమల బుద్ధిఁజేయఁదగు చల్లనివేళ నగారమ్రోగె నం
త, దశరథుండు నిర్మల మనఃపరిపూర్ణ ముదాన్వితుండునై॥

రాజసభా విభూషితులు రాజవరేణ్యులు, దండనాథులున్
ధీజితులా బృహస్పతులు, దివ్యమునీంద్ర పురోహితాది వి
భ్రాజితమా మహాసభను, రాముని కోమల హస్తపద్మ మ
వ్యాజముదంబునన్ గొనుచు వచ్చిన,
సంభ్రమమంది రందరున్॥

పున్నమ చందురున్ గనుచు. బొంగిన సంద్రమనంగ, సభ్యు లె
ల్ల న్నిజరాజచంద్రుఁడగు రాముని గూడిన రాజుఁగాంచి, స్వ
స్వోన్నత పీఠముల్ విడిచి, యొక్క పరిన్ జయశబ్ద ఘోషలన్
మిన్నులు ముట్టఁజేసిరట, మేదిని వార్త దివంబుఁ జేరఁగన్॥

అంకముఁ జేర్చి పుత్త్రునిముఖాంబుజ దివ్యమరందపాన మ
త్తాంక మనస్కుఁడయ్యు, మహిమాన్విత
యోగి విధానఁ, దత్సభన్
శంకలకెల్లఁ జిక్కక ప్రశాంత సదుత్తరముల్ ఘటించి, యా
వంక వసిష్ఠమౌని గురువర్యులతోఁ బలుకున్ గృతజ్ఞతల్॥

దేవా! తావక సత్తపోజనిత మూర్తీభూత భాగ్యోన్నతా
దైవీశక్తియె యీ రఘూద్వహుఁడు, నిత్యంబైన సత్యంబునై
యీ విశ్వాంధతమః ప్రదీపమగు తండ్రీ! మీ విశ్వాత్మలోకున్
భావస్ఫూర్తియె యీ కిశోరము; సదా వర్ధిల్ల దీవింపుఁడీ!॥

సభఁ జాలించిరి మంత్రిపుంగవులు,
రాజన్యుండు నా రాజ కే
యభవార్థంబుల మంత్రముల్ సలుప, నే
కాంతంబుగా నేగె, ప్రబ

హ్మాభవుండా రఘురామచంద్రుఁగాని
విద్యాశాలకే తెంచె, సా
ధుభవాప్తుల్ భరతుండు లక్ష్మణుఁడు
శత్రుఘ్నుండు రానత్తఱిన్॥

నలుగురు శిష్యులున్ మిగుల నమ్రత శీర్షములంట మ్రొక్కి నిశ్చల గురుభక్తిభావమున సద్గురు నంటి గమింప, విష్ణు వెంబడుఁజను నాయుధంబుల చతుష్టయమా తనువెంట నేగు నట్టులఁగను పట్టెనత్తఱిఁ గన్గొనుఁడు సంభ్రమ విభ్రమంబులన్॥

పాదములు నాల్గు నాల్గురూపముల నంది
నడచు ధర్మాధిదేవత నా, వెలుంగు
నలుగురున్ శిష్యులా వెంట నడవ, రాజ
సత్కళా నిలయముఁ జేరె సద్గురుండు॥

నవరత్నఖచిత నేత్రో
త్సవ కర గురుపీఠి గురులు జ్ఞానైకధనుల్
సువిమల సాత్త్విక సుషమా
రచణ సుఖాసీనులగుచుఁ బ్రణవముఁ జేయన్॥

శిష్యులా వెంటఁ బ్రణవమ్ముసేసి గురుని
యడుగులకు మ్రొక్కి కూర్చుండ, నంతరాత్మ
నలరి యుపొంగి, వాక్రుచ్చె నవ్వసిష్ఠ
మునియు నీరీతి శిష్యసమ్మోహితుఁడయి॥

రామా! నే డుదయానఁ జెప్పినది స్మర్తవ్యంబె? నీ జ్ఞప్తియందే మాత్రంబది యున్నదో, తెలుగనౌనే? దానిసారాంశ మే

మో? మాకున్ వినిపింపఁగల్గుదు వె,
సమ్మోదంబుగా ? నన్న శ్రీ
రాముం డెంతయు భక్తి భావ వినయప్రాజ్ఞుండునై యిట్లనున్॥

శిష్యులము మేము, మమ్ము శాసించి, ప్రశ్న
లడుగ దేశికులొక్క-రేయర్థులట్టు
లుత్తరంబిడిచో శిక్షనొందఁ జేయఁ
గలుగునవ్వారె; మమ్మేలనలయు వినుఁడు॥

ఈ దేహేంద్రియ జన్మ కర్మలను మాకీయంగ నేగాక స
మ్మోదంబొప్పఁగ రక్షణంబున, సదా పోషింపఁగా నోర్మిమైఁ
దాదాత్మ్యంబును జూపునట్టి పితృ వాత్సల్యంబుతో సాటి యా
నే? దైవంబును, నిట్టి ధర్మమెఱుఁగన్
శ్రీ సద్గురుల్ దెల్పరే! ॥

ఎన్నోపర్వము లెన్ని యో వ్రతము, లెన్నెన్నో కఠోరంబులౌ
జన్మంబుల్ పడ దైవదర్శనము లభ్యంబై వరంబబ్బుఁగా,
కెన్నన్ గంటికి ఱెప్పవో లెఁదము
తామెక్కాలమున్ బుత్త్రిలన్
జెన్నారన్ గను తల్లిఁదండ్రులకు నా శ్రీశుండునున్ సాటియే ॥

ఆపై నంతటి వత్సలత్వమున శిష్యవ్రాతమున్ దేల్చి మే
ధా పారీణతఁ గల్గఁజేసి, యమితోత్సాహంబు పుట్టించి ప్ర
జ్ఞా పూర్ణంబగు ధర్మవిగ్రహులుగాఁ జక్కన్ వినిర్మించి, మా
ప్రాపౌ సద్గురు పాదులే జగతి నారాధ్య ప్రధానామరుల్॥

[illegible] దమకుంగల విద్యల శిష్యమ_స్త కో
[illegible], మానవుఁ డై వ సమాను నొనర్చు సద్గురుం
[illegible] మూర్తియును, నాపరమాత్మ [illegible]యతండె, రుణం
[illegible] గలరే? యిటు
(ప్రొయుతుబగాక భక్తిమెన్॥

[illegible] చెప్పిన నీతి యిదియె
[illegible], [illegible]గు లేమైన నున్న
[illegible] జేయుమనవి యిదియే!
[illegible] దేహ [illegible] మాన్పఁగాలతు॥

[illegible] లనితావర మొప్పఁగ "రామచంద్ర! నీ
[illegible] వినఁగోరెద" నన్న, రఘూద్వహుండు, ని
[illegible] యయ్యకు నమ్మకు వేరొకండు చే
[illegible], వారలకుఁ
గూర్చునె పూరుషధర్మవర్తనల్॥

[illegible] విని, [illegible] రఘు పుంగవు లాలకింప ని
[illegible] మలంగవలె నా తలి
దం[illegible]ల యాజ్ఞ బాల్య మం
[illegible] మొండ్లియయి తోరపుభక్తిని భర్తృసేవలన్
[illegible] శాస్త్రధర్మము, ముదంబున లౌకిక మింకఁజెప్పెదన్॥

[illegible] సోదరుల్ [illegible]మైన
[illegible] యాయఁబోరు;

తనను గోరకయున్న నవ్వనీత హృదయ
మెఱిఁగి నాథుఁడమితముగాఁ నిచ్చియేలు॥

తనసంపాదన శక్తియుక్తులును విద్యాగౌరవౌన్నత్యముల్
జను లెందెందెటు మెచ్చుకొన్న, నది భాస్వద్ధర్మపత్ని మహా
ఘ్నన పూజాఫలమంచు నాత్మకును నాత్మన్ జేర్చి వర్తించు, భ
ర్తను మీఱందగు దేవుఁడెందుఁగలఁడే ?
తన్వంగి కెబ్బంగులన్॥

రామూ! వింటివిగద! నీ
కామోదమె? సందియంబు నటువాసినదే?
యేమైన శాస్త్రవిధిగా
మోమోటమి లేక మెలఁగఁబోలున్ జుమ్మా! ॥

ఇంకను గాలములగుఱించి యిప్పుడె
చెప్పఁగనుంటిఁ, గాని యా
పంకను బశ్చిమంబుగఁ బ్రభాకరుఁడేగుచు నుండె, సంధ్యకే
యంకిలిఁ గల్గరాదుగద! యంచు వచించుచునుండ నంత వే
ళాంకిత తూర్యనాదములు నట్టె వినంబడ, రాజపుత్రిలున్॥

వినయమున గురుపాదవందన మొనర్చి
యొకటఁ దమరాకకై వేచియున్న తోడి
బాలకులతోడ నుద్యానవనముఁ జొచ్చి
యాటలాడిరి, వారా దినాంతమందు॥

తడవు శ్రీరామచంద్రుని విడిచియుంటి
ననుచు నిటునటుఁ దవలి యుద్యానవీధి

తేఱి క్రీడించు కొమరులవీక్షఁ జేయు
చుండె దశరథరాజమార్తాండుఁ డచట॥

అదిగో బాలుఁడు, పంటవై చుకొనినా, రవ్వారిలో రాముఁడున్
భరతుండున్ మఱి లక్ష్మణుండును
నిగర్వ స్వామిశత్రుఘ్నుఁడున్
సరసంపద్స్పృక పండినారలటు లావర్గంబు నందందఱున్
గురుతింపంబడె దొంగఁగా నొకఁడు, దీనుండైన బాలుండొగిన్॥

పాపలనూపునఁ జెట్లనీడలఁ బోయి డాగిరి బాలకుల్
పసనుగా పురకత్తులంబలెఁ బైకి క్రిందికి దాటుచున్
గసబిఁబట్టిరి దొంగ బాలుఁడు కాదుకూడదటంచు న
య్యపసునన్ జెలికాండ్రఁబట్టఁగ
నాతురత్వము చూపెడిన్॥

పరుగుపరుగున వెంబడింపబడియు బాల
కుఁడను నొక్కఁడినైనఁ దాఁ జలముపట్టి
ముట్టుకొనలేక యాయాసమునను నొక్క
యెడ నిలువఁదన్ను నుడికించు బుడుతలఁగని॥

వెసవెస నవ్వుచు నటఁ గను
బడియమునన్ శిరమువంచి వెంగలియై, నె
వ్వడి వచ్చు కంటినీటిన్
వెడలంగానీక గుటకవేయుచు నుండెన్॥

ఎంత యమాయకుండొ, యిపుడిచ్చట
దొంగగనున్న వీడు తాఁ
జెంతనెయున్న బాలకులఁ జేతనుముట్ట నశక్తుఁడట్టిటుల్
వింతగఁ జూచుచు న్నిలిచె, వేమరు రామునె గోరునట్లు వగా
సంతయు శక్తిలేని తదార్తికి దిక్కగుమన్న కై పడిన్॥
భక్తుల యార్తి విన్న భగవంతుఁడు తొందరఁజూపునట్టు లా
సక్తిని మా రఘూద్వహుఁడు జాలిగఁ
జూచుచుఁ దానె చయ్యనన్
శక్తివిహీన బాలకుని సన్నిధికిన్ జనుదేర, వెన్కగా
యుక్తిని జూపినట్లతఁడు నొక్కక్షణంబునఁ గౌఁగిలించినన్॥
"కొందఱు దొంగరాముడని,
కొందరు వీని నశక్తుఁగాంచి, చ
క్కం దయఁజూచె రాముఁడటు
గాదని" పల్కుచు వాదులాడి, వా
రందఱు నాటనింకొకటి యూహంద
మంచును నిశ్చయించి, రా
యందము చందమున్ దశరథావని
నాథుఁడుగాంచి, పొంగఁగన్॥
మనము వేఱొండు కోతికొమ్మచ్చి యాట
నాడుదము ప్రొద్దుగుంకు నయ్యంతలోనఁ;
బ్రభువుగా నుండవలె నిందు బాలుఁడొక్కఁ
డందరీ చెట్లపై దాగి యాడవలయు॥

నేఁ నేఁ కోతులమంటు మా
రాముఁడు భాసించుఁ బ్రభువు; రండో! యనుచున్
భూమిజ శాఖల మాటునఁ
దామోదరి, కొంకరికొకరు తరుముచు నచటన్॥

అంతయుఁ జూచుచున్న వసుధాధిపుఁడా పసిపిల్లలందు, ర
స్వాంతమున భేదభావము, నబద్ధములాటల యందుఁగూడ, లే
కెంతయు సఖ్యభావములె యేర్పడి
యుండుటకు సంతసించుచున్
వింతగఁ జంద్రకాంతమణి వేదికపై సుఖముండె నంతలో॥

గుసగుస బాలురందఱును
గూళ్లకు బక్షులు నేగునట్టు ల
ద్వాసమునఁ బూలచెట్ల కెగఁబ్రాకిరి,
కొందఱశోకుత్తలై, యటన్
మునుకొని గుజ్జుఁగాఁ బెరుగు పూఁ బొదలందు
మునింగియుండి, ర
య్యనువున రాముఁడొక్క సుఫలాయత
వృక్షము నెక్కఁబోయినన్ ॥

అన్నా! యన్నా! యని యా
సన్నుతులఁ బిలిచె భరతబాలుఁడు రామున్
గ్రన్నన రాముండెంతో
మన్ననతో నిలిచె, చెట్టుమాటున నంతన్ ॥

భరతుఁడువచ్చి, "నీవుప్రభువర్యుఁడ వవ్విధి రాజదండమున్
గరమునఁబట్టి యొకొ్కకనిగా నటుతాకుచు నొక్కచోట, స
త్వరమున గుంపుగానునిచి, దాటుచు గంతులు వైచువారలన్
గురుతుగ నాల్గుభాగములు గూరిచి దిక్కులఁబంపఁగావలెన్॥

దూరముగ వారుపోవుట దోచినంత
నిదిగో! యీ గంటఁబట్టి వాయించవలయుఁ
బరుగుపరుగున వారెల్లవచ్చి నిన్ను
ముందుగాఁ జేరుకొనఁ గోరుచుందురయ్య॥

అవ్వారిన్ మునుజేరిన
ముప్వురె యీ యాటలందు పుణ్యులు, వారే
మవ్వంపు మంత్రిపుంగవు
లివ్విధి నాడంగరమ్మ ! కృపసేయుమయా! ॥

ఆ రీతిఁ గడుముద్దులొలుక, భరతుండా రాముతోఁ బల్క నా
యా రామాంతరభూజ, మా ప్రభు మనోజ్ఞానంద సంస్పర్శనో
దార స్ఫూర్తినిబొంగి, పుష్పనికరోత్తాల ప్రభాసౌరభ
త్వా రమ్యంబగు నాత్మశాఖలను
క్రిందై యుండఁగా వ్రేల్చుచున్॥

చివురుల వ్రేళ్లను రాముని
నివురుచుఁ, దన్మయతఁ, బుష్పనికరము విభుపై
మివులంగఁ గురిసి, సార్థక
భవియయ్యె ననంగఁదోచెఁ బ్రభువర్యునకున్॥

తమ్మునివాక్యముల్ విని ముదంబునఁ జేత బుజంబుపట్టి, నీ॥
యిమ్ముగనాడు, మారుగను నేగుము క్రీతగ మిత్రబృందమున్
నెమ్మదిగా స్పృశించి, యిటునిల్వఁగఁ
బంపుము, నేనె వారలన్
సమ్మతి నాల్గుమూలలకుఁ జయ్యనఁ బంపెదఁగాక! యింతకున్
చూడు మీ వృక్షశాఖలసొంపు పెంపు
నావరించినదిది నన్ను నాత్మనలతి.
పేషనెంతటు, దీనినే వినువఁజాల
ననుచు, భరతునిబంపిన యంతలోన॥

ఇంచుక సేపెపబాటు స
హించని యీ ముగురుతల్లులెంతయు, సంకో
చించక యుద్యానమునకుఁ
జం చల్లతలట్లు భర్తృసన్నిధిఁ జేరన్॥
భార్యలుపచ్చి నిలచివన్ బ్రభువరేణ్యుఁ
డపయమకుండెను గొమరుల యాటలందు
మాటలందును మునిఁగి తన్మయతఁ జెంది
మానసికముగా వారితో మసలుచుంట॥

కౌసల్యాసతి యంత, దృష్టి నలువంకల్ బారఁగాఁజూచి, "తా
నాసీనుండయి చెట్టుక్రింద నడుగో! మా రాముఁ డే
లా సంఘుంబును వీడియుండె?" నని, దీర్ఘాలోచనన్ జెంది, యా
లో, సంతృప్తినిజెందె, లక్ష్మణుఁడు
బాలున్ రామునిన్ జేరఁగన్ ॥

కాంతలార! మీరు కండ్లారఁ జూడుఁడీ
వింతఁగొలుపు రామువిధమ దేమొ?
యింతవరకు నెఱుఁగ విట్టి విశేషంబు
లెంత లెంతలొ ననంతజగతి॥

జ్ఞానముగల్గు మానవ్రులెగాక, చరాచర జీవకోటియున్
మానవిశేషసంజ్ఞలను మా రఘురాముని దివ్యమంగళం
బైన స్వరూపదర్శన సుఖావహ భావముఁ జూపునన్నచో
దీనికి సాక్ష్యమీకు జముతియ్యని పాలిడినట్టి ధేనువున్॥

అడిగో! చూడుము! కైకయీ సుతుఁ డ
దే యా మిత్రబృందంబు వెం
బడి యొక్కొక్కని రామసన్నిధికిఁ
బంపన్, వారలున్ వేగ మ
య్యెడు వర్గంబది చంద్రుఁజేరునటు
లెంతోఁ బ్రీతితో గంతుచున్
బడుచున్ లేచుచు, రామచంద్రుని
సమీపక్షోణి కేతెంచెడిన్॥

కైకారాజ్ఞియు, రామచంద్ర వదనోత్కర్ష ప్రకాశాత్మ కా
స్తోకాత్మానుజ వత్సలత్వమది యెందున్ స్పష్టమెత్తోప, సు
శ్రీకల్యాణ గుణాకరుండనఁగ, మైత్రిన్ దోడి యా బాలురన్
వాకుర్ తీవినిబల్కుచుంటఁ గని,
వహ్వా! యంచు నుప్పొంగుచున్॥

అక్కా! కౌసల్యా! మనభాగ్య మరయ
నెట్టిసతులకైనను గలదె? యే చక్కినైనఁ?
జూడుమిా! రామమూర్తిని, సూర్యవంశ
మునకు నా సూర్యుఁడే పుట్టెననఁగ వలదె॥

ఆ సాయంతనవేళ దైవత సమర్చామ్నాయ ఘోషంబు, లా
యా సంగీతవిశేష వాద్యరవముల్ ప్రారబ్ధమై, శ్రావ్యమై
భాసిల్లఁ బ్రభువాలకించి, సుతులుఁ భార్యామణుల్ గూడిరా
నాసల్ మోసులునెత్త విష్ణుపద సేవార్థంబు తానేగుచోఁ॥

రాముఁడు, తమ్ములుఁ సఖులు
రానటనున్న సరంబు డిగ్గియుఁ
మోమును బాదముల్ గడుగఁ
బోయిన వేళను, సంభ్రమంబుతో
భామలఁగూడి రాజు, రఘువర్యుని
బిల్చి, పరాకుఁజెప్పుచుఁ
సేమము సేమమోయి! యటఁ జేరకుఁడోయి!
యటంచు వెండియుఁ॥

చెఱువున నీరటులోఁతుగఁ
బరగున్ దిగరాదటంచుఁ బలుకుచునుండన్
జెఱువునఁగల జలచరములు
పరుగునఁ జనుదెంచె, రామపద సన్నిధికిన్॥

అడుగునకు నేగి రాముని యడుగులంటి
పైకి చెంగుననెగిరి, తద్వదన కమల

మంజుశోభలఁ గాంచి, తన్మయత నగ్లై
యప్పాలం దేలియాడు మీనాదు లహాహా ! ॥

ఎరలున్ వలలును లేకపోయనను
నెంతేఁ ప్రేమభావమ్ముతో
నురుకుల్ వేయుచుఁ జెంగుచెంగునను
దా మొండొంటినిన్ మీరగా
బరుగుల్ వారుచు రామచంద్రుని
కరాబ్జ ద్వంద్వమున్ జేరి యా
పరమానంద రసానుభూతి మహిమా
పారంబుగాఁ జొక్కెడిన్ ॥

రామచంద్రుండు వాని యార్భాట సరణి
నట్టెతిలకించి పులకించి, రట్టుసేయ
కుండ సుస్మిత వదనుఁడై యుండు, లక్ష్మ
ణుండు దోలినుండి పరికించుచుండి తలఁచె॥

ఆ మీనంబులకే తెలియును
రామునకే తెలియు నచటి రమణీయ మనః
ప్రేమానందం బయ్యది
యేమో? యితరుల కొకింత యెఱుఁగన్ దరమే? ॥

తక్కఁగలవారి కేరికిఁ జిక్కకుండఁ
దుప్పుతుప్పున నీటిపైఁ దృళ్లిపడుచు
రంగురంగులఁ జూపి యా రాము నెదుటఁ
దళుకుదళుకున మెరసె నత్తటిని మీలు॥

రామయ్యా! యని పుత్త్రినిన్ బిలుచుచున్,
"రావోయి! వేళాయె, నే
నీ మాపిచ్చట సంధ్యవార్చుకొని",
యిట్టె వత్తునంచింక నే
మేమో పల్కుచునుండ, రాణులును
దామే తెంచి రా చెర్వు నం
దా మీనుల్ రఘురామతోఁ గలసి
క్రీడాయత్తమహా నత్తటిన్.॥

ముకుళించుటకు సిద్ధముగనున్న పద్మాల
నుండి ఝుమ్మని తేటిపిండు వెడల
నిండు కరస్పర్శ మందుకొనం జూచు
కలువలకాంతి క్రేవలను వెలుఁగ
నందాక దీరంబు నందొంటికాలిపై
నిలిచిన బకములు నింగికెగయఁ
జక్రవాకంబులజంట లొండొంట వీ
డక యుండఁగాఁదగు డాలుసూపఁ॥

తీరమున నున్న తరులతావారమందు
సందముగఁ బక్షిబృందము నాలపింప
నపర సంధ్యామహాలక్ష్మి యచటఁ దోచె
తాము నలరింప వచ్చినదేమొ? యనఁగ ॥

సాయంసంధ్యను బూర్తిఁ జేసికొని రాజన్యుండు సత్పుత్త్రి భా
ర్యా యుక్తుండయి, రాము వెంట
నటు మిత్రవ్రాతమున్ రాఁగ, నా
త్మా యత్తంబగు రంగనాథుని సమత్పాదుల్ వడిన్ దీర్పఁగాఁ
బోయెన్ వందులు సూర్యవంశ చరితంబుల్ పాడి కీర్తింపఁగన్॥

అట శ్రీ వైష్ణవపూజ నా విధుల
శ్రద్ధాసక్తులన్ జూపి, ది
క్తటముల్ మ్రోయఁగ మంత్రపుష్పమును
నా ధాత్రీసురుల్ స్వస్తిగాఁ
బటు కంఠస్వర యుక్తపాఠానటు
పఠింపన్ స్వర్ణ రత్నద్యుతి
చ్ఛటలన్ వెల్గెడు భూషలర్పణము
రాజన్యుండు గావించియున్ ॥

ఆనందంబున కాలవాలమగు పుత్త్రావాప్తిఁ గల్గించి, చి
త్తానన్ గల్గిన చింతఁదీర్చితి వసంతా! యింకతత్పుత్త్రి స
ర్వానర్థంబులఁ బాపి, సౌఖ్యమును దీర్ఘాయుష్య భాగ్యంబులన్
శ్రీ నిత్యోత్సవమిచ్చి ప్రోవఁగదవే! శ్రీ కామినీవల్లభా!॥

మా చిరంజీవులందు మున్మలసిన యఘ
సంతతి యదెంతయైనఁ గానంతయైన
మిగులకుండగ నాకు సంప్రీతి నొసఁగి
నా సుకృతములఁ బుత్త్రిసంతతి కొసంగి
నిసువులను బ్రోవుమా! హరీ! నీరజాక్ష! ॥

అని మనసారఁగఁ బ్రార్థిం
చిన మను జేసుండు భక్తి చిగురింపంగాఁ
జన సర్వ స్వార్పణమతి
జనార్దను హృదయ మలరగ సాష్టాంగపడెన్ ॥

ఆ పరాత్పరు పతని సంప్రార్థనంబు
నాలకించెనొ ? యన, మందహాస మొకటి
తన్ముఖాబ్జమునన్ దోఁచె దశరథునకు
జగతి హరిమించు సులభ ప్రసన్ను లెవరు ? ॥

ఆ లోనొక కన్య విలా
సాలోకానంత కాంతులలము కొనంగా
వాలిన జడ మడమలపైఁ
దూలించుచు, నగు మొగంబుతో నేతేరన్॥

నీలమణి చ్ఛవుల్ నింపు మంజీరముల్
పాద పద్మంబులఁ బలుకరింప
బంగారు రంగారు లంగా విలుంతనల్
చెంగావి కాంతులఁ జిమ్ముచుండ
కరకంకణ క్వణ క్వణిత నిస్వనములు
చెవుల నింపులనించి చెలఁగుచుండ
జిగిబిగి కాంతి సంజీవ సౌందర్యమై
కంచు కారుణిమ వక్షమున మెరయ॥

వజ్రవైడూర్య మౌక్తికా భాసమాన
కర్ణ నాసికా భూషణ కాంతులెల్ల
నందఱను బల్కరింప, దేవాలయమున
లలిత బాలామణీ సముల్లాస మలరె ॥

సోగలఁదీరు కన్నుగవ సొంపును, మున్నని నిగ్గుటద్దముల్
గాఁ గనుపట్టు చెక్కిళులుఁ గమ్మని బింబ ఫలాధరోష్ఠమున్
ద్రాగెడిపాలు గన్పడఁగ రాజిలు కంఠము, ముద్దులొల్క నం
తో గికురించు నా చిబుక నూత్న విలాసము నెన్నశక్యమే?॥

ఎవ్వరి దానవమ్మ ? నిను నేమని పిల్తురు ? విప్రకన్యవో ?
మవ్వపు రాజకన్యకవో? మా కెఱిఁగింపు మటంచుఁ గోరఁగా
నెవ్వరికేని దావిడక, యింతులమధ్య ననంతు గీర్తనల్
రువ్వుచుఁ గోకిల స్వనము ప్రోదిగ నవ్వుల బండియై యిటుల్ ॥

వేమరు బాలరాముఁ గనువేదురునన్
గనుచుండి, నూత్న క
న్యామణి, "నాయనా! రఘుకులోదయ!
తాపక నామధేయ మే
మో, మృదుభాషఁ బల్కదవె?
ముద్దులబాల!" యటన్న, లక్ష్మణ
స్వామియు, "రాముఁడ"ంచుఁ బిలువంబడు
నమ్మ!" యటన్న నామెయున్ ॥

"నే సీతన నటించితి నే
లా? నీ మాటలివి ?" యంచు నటుసని రామున్
డా నెప్పుకొనుచుఁ జంకన్
బూనికతో ముద్దలిడుచు మురియుచుఁ బలికెన్॥

వనితలు మీా ముప్వురిలోఁ
గనయుండును సతని సుకృతి కౌసల్యయె, యో
జననీ! పంక్తోద్ధారకుఁ
డెననేలా! యితఁడె విశ్వమంతయు నేలున్॥

పుణుకుచు రామదేహమును ముద్దుల
మూటగ మాటలాడుచున్
ప్రణయముఁ జూపి రామునోసలన్
దిలకంబిడి, రంగనాథునిన్
బ్రణుతులొనర్ప నేగి యట బాలుని
డించియు నందు సేవకా
గణమును రాజు, రాణులును
గాంచుచునుండ నదృశ్యమై చనన్॥

ఆ దృశ్యంబు విచిత్రమా చలనచిత్రాదర్శ మాత్రైక వే
ద్యా ధారంబగుఁ గాని, యొండొకరితో నట్టిట్టు వాకొంట యే
లా? పైపై మహిమాన్వితం బయిన మాయాశక్తి
నూహింప, బ్ర
హ్మాదుల్ నేరరటన్న, మర్త్యులకు శక్యంబౌనె కన్గొంటకున్ ॥

లీలగ రామచంద్రుడు గు చలింపని మానసుఁడౌట నిట్టటుల్
బాలురఁ దమ్ములన్ గలిసి పాడుచు నాడఁగ నాలయంబునన్
జాలఁగఁ గాంతిపుంజముల సౌరు చెలంగెను; సర్వదేవతా
జాలము చేరి, యందుఁ దమసంతసమున్ వెలిపుచ్చిరో?
యనన్॥

ఆలయమంతయు నొక క్షణ
కాలం బత్యంత దివ్యకాంతిఁ బ్రశాంతిన్
జాల వెలుంగఁగఁ గొన
ల్వాలలనయు రాజచంద్రు నరయుచుఁ బలికెన్॥

దేవా! నాఁడటు గర్భభారనయి, శ్రీదేవీ సమర్చన్ ధరా
దేవాశీస్సుల నందుచున్, సుతునికై దివ్య వ్రతోద్యాపనల్
గావింపందగి కాలమ్ముఁ గడుప, జాగ్రత్స్వప్నమై దోఁచె, శ్రీ
దేవీమూర్తి యొకప్డు; నే శయనమందే యుంటి నప్పట్టునన్॥

ఆ నవయౌవనాంగి హృదయంగమ దివ్యముఖాబ్జ శో
భా నవ దృగ్విలాసముల నస్తికి నాస్తికి మధ్యమధ్యమై
తేనియ లొల్కు పల్కులను దేటుల పెక్కులమించు నీల వే
ణీ నటనంబులన్ గలిగి నిల్చిన, లేచితి సంభ్రమంబుగన్॥

ఆ పద పద్మరాజి నరుణారుణి మోచ్చనఖాళి దీధితి
వ్యాపిత రాజసౌధయయి, యా నవరత్న సువర్ణ భూషణో
ద్దీపిత గాత్రయై, నను సుదీర్ఘ కరంబులఁ గౌఁగిలించి, నా
ప్రాపయి నిల్చె నా లనన లక్ష్మియొ నీళయొ
భూమిదేవి **యో**?॥

ఆ మాతృత్వ రసానుభూతి
హృదయాహ్లాదైక వేద్యంబుగా
సామాన్యంబగు ప్రేమభావమునఁ
"గౌసల్యా?" యనన్ బిల్చి, ప్రేమం
తో ముద్దాడెను హస్తపద్మముల,
నా తోరంపు గర్భంబు నే
దో, మంత్రంబు ఫలించుచున్ నిమిరె,
సంతోషంబు నిండారఁగన్॥

"దుర్భర వార్ధక్యంబున
గర్భం, బిదియెట్లొ?" యనుచుఁ గనలకు మమ్మా!
నిర్భయముగ నుండుము! యా
విర్భావ మగాధమాను, విశ్వోన్నతమా॥

అని యీరీతి వచించి, శ్రీ జనని
మాయంబైన, నేఁ దెల్వి మైఁ
గనుచో, నాల్గవజాము రాత్రిగడచెన్
"బద్మాంబికా రూప ద
ర్శన, భాగ్యంబు లభించెనా" కనుచు,
నుత్సాహంబు పెల్లుబ్బె; నై
నను, బాలామణి పుట్టునేమొ?
యను చింతన్ గొంత వాపోయితిన్॥

నను మన్నింపఁగ వేడికొందుఁ బ్రభులన్!
నా చింతయే మూల మ
య్యెను, మీ కియ్యది చెప్పకుండుటకు,
నెంతే నాత్మవిశ్వాసు లా
చును, వంశోద్ధరణంబు నా కడుపునన్
శోభిల్లు నంచున్, మనం
బునఁ గొండంతగ నుత్సహించు మిము,
మీ మోదంబు నెల్లాపుదున్?॥

నిండు మనంబు నవ్యసనపీత, మొకించుక దాపమేర్పడన్
మెండుగ నొప్పకుండు నొకొ? మించిన దేమిట? నంచుఁజెప్ప కే
నుండితి, నా పయిన్ దెలుపకుండితివి స్మృతినంది భూవరా!
కొండొక భావమున్ విడిచి, కూరిమినన్ క్షమియింప వేడెదన్॥

తనపుత్త్రిన్ గరుణించి, యందఱకుఁ
బ్రత్యక్షంబుగాఁ శ్రీసతిన్
దన హృత్సీమను నిల్పి, మ్రొక్క,
ధరణీనాథుండు, కౌసల్య చె
ప్పిన స్వప్నంబును వించుఁ దన్మయత
నీ విశ్వంబునే విస్మరిం
చెను; దక్కంగల రాణివాసమును
నిశ్చేష్టాత్మలై యుండఁగన్

కని వినియు రాముఁడే మెఱుంగని విధమున
సోదరుల మిత్రులన్ గూడి స్తోత్రములను

ఋషికృతంబుల, బాడుచు నిందునందు
నాలయంబున దిరుగుచు నాడుచుండె॥

అర్చకులు నంత దేవ సమర్చనంబుఁ
బూర్తిగావించి, బంగారుపూల పళ్లె
రమున దేవీపదాంకిత విమల హేమ
రత్న శఠగోప పాదతీర్థములఁ దెచ్చి॥

పాదుకలు శిరమునందిడి
వేదోక్త శుభాశిషముల వెలయించుచుఁ, దీ
ర్థోదక మందఱకొసఁగి, ప్ర
సాదములన్ బంచి రచటిశౌరి విధేయుల్॥

రాతిరి వేళ భోజన విరామము దెల్పెడు తూర్యనాద
ఘాతము నంతలోనె విని కాంతలు పుత్త్రిలు
వెంటరాఁగఁ దాఁ
జేతము పల్లవింపఁగను, శ్రీ రఘురాముఁ జరాచర
వ్రాతము ప్రేమతత్త్వ వరివస్య లొనర్చుటలున్ రస
పూత విలాసదర్శనము, ముగ్ధునిగా నొనరింప భూష
ఆ విషయాలె యొండొరుల
స్వానుభవంబులుఁ జెప్పికొ
శ్రీ విభుఁగూడి మోదమునఁ దేలుచు,
రాణులు పుత్త్రిరత్న సం

భావిత కక్షభాగలయి భాస్వరు
దంచిత రాజవేశ్మమున్
సేవక సేవకీజనము సేవలొనర్పఁగఁ
జేరిరందఱున్.॥

పిల్లలు పెద్దలున్ గలిసి పెచ్చుగనుండు మహానసంబు నం
దుల్లము లుల్లసిల్ల రుచిరోదనముల్ భుజియించి, భక్తిమై
నల్లన రాణులా విభు పదాబ్జములన్ నతిఁజేసి, యాత్మ గే
హోల్లసిత ప్రదేశముల నొప్పుగఁజేరి శయించిరందఱున్॥

కౌసల్యాసతి శాంత సౌహృదయ, సాక్షాద్విష్ణు తేజస్కుఁడై
భాసిల్లన్ బతి, భక్తితత్పరత సేవల్ చేసి, యీ మానవా
భాసుండై, సుతుఁడంచుఁబిల్చుకొను సౌభాగ్యంబు గల్పించె దే
వీ సౌందర్యుఁడు రామమూర్తి ;
యనుచున్ వేనూరు లుప్పొంగుచున్॥

చిక్కనిపాలపై మిసిమిఁ జెందిన మీగడఁ; గండచక్కెరన్
గ్రుక్కియుఁ బచ్చకప్పురము గుంకుమపువ్వును మేళవించి యా
ఫక్కిని నేలకుల్ పొడి గుబాళిదలిర్పఁగ హేమపాత్రలన్
జక్కగనుంచి రామునకు నాథునకున్ బ్రియమార నిచ్చినన్॥

గబగబ రామచంద్రుఁడు నెకాయెకి,
లక్ష్మణుఁడున్న యట్టి యా
సొబగులమేడకున్ జనియు,
సోదరమూర్తిని గాంచి, పిల్చి, స్వా

మా బహుళ దుగ్ధమిచ్చి, యటుదోకొని
వచ్చియుఁ బ్రేమమీరఁగా
శుభకర శయ్యపై నిదురఁజొక్కి-రి,
చిత్తము లేకరూపుగాన్ ॥

సోదరు లిర్వురున్ హృదయ
సూనము లొక్క-టిగాఁగ, శయ్యపై
నూదిశయింప, మాతయు సముత్సుకతన్
దనశయ్యపై సుతున్
బ్రోదిగఁ బండఁబెట్టుకొనఁ,
బొల్పున లక్ష్మణమూర్తి యేదియో
బాధనుబొందెనా, నులికిపాటున
లేచియుఁ జూచె నట్టిటుల్॥

ఆ కౌసల్యయు లక్ష్మణు
నాకృతిఁగని, యతని గూడనండనునిచి తా
జోకొట్టిన దైన్యమాతురుఁ
డై కూర్కె-న్ రామునంటి యాజనని కడన్॥

వేకువనే సుమిత్ర తనబిడ్డఁడు నిద్దురవోవుచున్న యా
శ్రీ కమనీయ రామ గృహసీమను జేరి, స్వఫాలభాగముం
సోకఁగ భర్తృపాద నతిఁజొక్కి-యు,లక్ష్మణమూర్తి నక్కు-నన్
దాకఁగఁ బట్టియెత్తె, సముదంబున నాత్మవికాస భాసియై॥

రఘువంశ గాథా విరాజిత గేయముల్
వందిమాగధులుబ్బి పాడుచుండ
భేరీ మృదంగాది వివిధ వాయిద్యముల్
నాగస్వరంబుతోఁ దూగి మ్రోయఁ
జిలుకలు గోరువంకలును దేవీస్తోత్ర
పాఠముల్ సుస్పష్ట ఫణితిఁబలుక
గోశాలలన్ గ్రొత్తకోడమ యా దూడలు
తల్లుల పాల్ గ్రోలఁ దల్లడిలఁగ॥

భక్తితో దాసదాసీలు వారివారి
పనులు నిశ్శబ్దముగఁ జేసికొనుచు నుండఁ
గోసల తనూజ మున్ముందు కోడకు పజ్జ
వీడి; పతిపదాబ్జముల కర్పించె నతులు॥

ఆ పురిఁగల్గు దేవళములన్నిఁట నర్చక భూసురోత్తముల్
రేపకడన్ శ్రుతిధ్వనులు రింగులువెట్ట, సహస్రనామ పూ
జా పరికల్పనంబులఁ, బ్రసాద సముజ్జ్వల దివ్యవాసనా
ధూపసుగంధముల్ దిశలఁదోపఁగఁ జేసిరి, భక్తియుక్తులై॥

రమ్యమైనట్టి యా ధనుర్మాస వేళ
రంగనాథార్చనలకునై రాజభవన
మునకు వేంచేసినట్టి యమ్ముని వసిష్ఠుఁ
డచట నిద్రించు శ్రీరాము నరయుచుండె॥

లెమ్మ! లేలెమ్మ! శ్రీరామ! లేతకనుల
విప్పి, నీ పజ్జనిలచిన వినుత చరితు
రాజమార్తాండునకు, గురుతైజసుఁడగు
నివ్వసిష్ఠునకున్ నతులిమ్మటంచు॥

పలికిన కౌసల్యా వా
క్కులవిని, గురుమూర్తులం దకుంఠిత భక్తిన్
వెలయించుచు శ్రీరాముఁడు
పొలుపుగ నొత్తిగిలె, శాంత ముఖకమలుండై॥

అరుణారుణ ప్రభాకిరణ వికసిత ప
ద్మములట్లు నేత్రయుగ్మమ్ము దోఁప
క్ష్మా రమాకాంతల మరపించు శ్రీ వత్స
మణిహారములు వక్షమున వెలుంగ
నమృతాంశు బింబాస్యహాస చంద్రికలెల్ల
శుద్ధాంతమున నూత్నశోభఁగూర్చ
నవనవ వికసితానన పద్మమునన నల
కాళులల్లల్లన నందగింప॥

నిదుర మేల్కాంచి, యెదురుగా నిలిచిచూచు
తల్లియొడిఁ జేరి, యూపెముదలను జేసి
తండ్రికిన్ గురువులకుఁ బాదముల కెరఁగె
మత్యగుణవర్తి శ్రీ బాలరామమూర్తి॥


వాసిష్ఠ హస్తపద్మం
బా సుందరబాల మస్తకా రోహితమై
భాసిలఁ దద్గురు ముఖమున
బాసల్ వినవచ్చె సత్య భరితార్థములై॥

అంతరదృష్టినే నరసిన నీ నామ
మది లోకతారకమ్మాను గాక!
తరణి సద్వంశ సంతారకుండవెగాక
యఖిల సముద్ధర్త వౌదుగాక!
'రామ రాజ్య'మ్ము 'రామరక్ష' యటన్న
ఖ్యాతి యాచంద్రార్క మలరుఁగాక!
ఒకమాట యొకబాణ మొకసతియే యంచు
ముల్లోకములు నిన్ను బొగడుఁగాక॥


మఱియు జగమెల్ల శ్రీ రామమయము, రాముఁ
డే జగంబౌను గాక! యంచిటు వసిష్ఠ
దేశికాగ్రణి యాశీర్వదించి మించె
తత్తథాస్తని దశరథుండొత్తి పలుక॥

సర్వము శ్రీ రామార్పణము

—0—



శ్రీ జానకీ త్రిశతి



ఓం నమః కామేశ్వర్యై
శ్రీరామ శ్శరణం మమ

శ్రీ జా న కీ త్రి శ తి

కామితార్థప్రదాయిని

శ్రీ జనకాత్మజాతయను జీవమయా నిను, యోగదృష్టి నా
రాజకులావతంసుఁడు పరాత్పరుఁడౌ నల రాముతోడ, వి
భ్రాజిత తత్త్వనిత్యపథవర్తి భవజ్జనకుండు మేళనో
త్తేజముగూర్చి, తత్త్వమును దీపిలఁజేసె జగాన; జానకీ!

శ్రీ పరదేవతాప్రకృతి సేవితమాతవు నీవు; నీమనో
వ్యాపకశక్తియుక్త భువనావనదీక్ష ఘనంబు; సర్వవే
దోపనిషద్వివేక భవదుత్తమతత్త్వమ నీవు; దివ్యవి
ద్యాపరిపూర్ణ పూర్ణిమవహో! జగదంబవునీవె! జానకీ!

శ్రీ రఘురామచిత్త సరసీరుహభృంగి! విదేహరాజ వి
స్తారతపఃప యోఽబ్ధి నమృతంబుగ సంభవమైన దేవి! మం
దారమరందపూరిత పదద్వయ దివ్యపరీమళార్భటీ
సారదిగంతవాసిని! ప్రసన్నమతిఁ నను జూడు జానకీ!

శ్రీమాతా! సకలాగమోదిత లసత్తేజోమాత్మ! మహాసింద్రహ్రా
ద్భామిత్రాభవ సత్కళాంతరిత బిందుఖ్యాత! విఖ్యాత భ
క్తామోదామృతవర్ష దాన విలసద్వ్యాపారచిత్తా! భవా
నీ! మావాగుపసేవితాంఘ్రియుగళా! నిత్యోత్సుకా! జానకీ!

శ్రీ కాత్యాయని, శంకరుండు, రసనోత్సేకంబుగా నిష్ఠతోన్
మాకందంబుగ 'రామరామ జయరామా రామ శ్రీరామ'యం
చేకాలంబు నటింపఁజేతురట, తల్లీ! యామహత్త్వమే
మో! కాసంత యెఱుంగఁజేయఁగదె! ధన్యుఁ జేసి; శ్రీజానకీ!

శ్రీరఘురామపాద సరసీరుహయుగ్మ సుగంధసార వి
స్తార తరాత్మమందిర విశాల వినిర్మల సింహపీఠిపై
వారని భక్తియుక్తిని, శుభంబగు నీ తరుణారుణ ప్రభా
పూరిత దివ్యరూపమును బొందుగఁ గొల్చి తరింతు జానకీ!

శ్రీయని మాటిమాటికిని జిత్తమునన్ దలపోయుచుండు; నం
బా! యనికాళ్ళలోఁబడుచుఁ బాయఁడు, తత్త్వమెఱుంగఁ
జెప్పవె
ట్లో? యని పల్కఁ డేమొ? యిలలో భవవారిధి నీదలేని లేఁ
బ్రాయమువాఁడఁ జేర్పఁగదె పార మపారదయాప్తి; జానకీ!

శ్రీయుత రామనామ జపసిద్ధికి, సుస్థిర దేశకాల ని
ష్ఠాయతబంధముల్ గలవె? యప్పుఁడనప్పుటంచు నెన్నికల్
సేయుదురొక్కొ? యెంకెపుడుఁ జేతులు మోడ్చి జపించి మ్రొక్కినన్
బాయక నీవు రాముఁడును భక్తులఁ బ్రోతురుగాక, జానకీ!

శ్రీమన్మోక్షఫలార్థియైనతఁడు నేసిద్ధుండో యాఁగాక, నిన్
రామున్ దివ్యపరాత్పరాత్ముల మదిన్ భావించి, మీమూర్తులన్
వ్యామోహప్రశమాంతరంగుఁడగుచున్ ధ్యానింపలేకున్నచో
ామోక్షంబు లభించుటెట్టులగు? వేదాంతంబిదే, జానకీ!

శ్రీమద్వాయుసుతుండు, భక్తు లెటువాసిన్ మిమ్ముఁ గీ
ర్తింతు? ర
భూమిన్ శీర్షగతాంజలిప్రథితసమ్మోదాశ్రువుల్ రాల్చుచ
రోమాంచంబునుగల్గి, భక్తిఁ జరితార్థుండై, నతుండౌచు,
రామున్ నిన్ను భజించి గంతులిడఁడే! రాగోన్నతిన్, జానకీ

శ్రీరామా! రఘురామ! రామ! యనుచున్ సేవించువారిన్ ముఁ
జారన్ గంటికి ఱెప్పవోలె సకలవ్యాపార సంరక్షణా
ధారం బీవయి సౌఖ్యమిచ్చుచును, నిత్యశ్రీకరానందమా
స్వారాజ్యస్థితులన్ బొనర్తువట, ప్రజ్ఞామూర్తివై జానకీ!
“శ్రీరామశ్శరణం మమా”ఖ్యజపమున్ జేయంగ నాజిహ్వకా
ధారం బీవయి రక్షసేయవలె; నాత్మజ్ఞాన మద్దానఁ జే
కూరున్, నాఁడటు హానిబృందములుఁదక్కంగల్గు సద్భక్తులున్
బారంబందిరహా! భవాంబునిధిఁ గ్రన్నన్ దాటి; శ్రీజానకీ!

శ్రీమద్రామసమాఖ్య ముజ్జగములున్ జేజేలు వెట్టంగ నీ
వేమై దీక్షనుబూనితో యెఱుఁగ; నాయీబుద్ధికిన్ నీదు నం
శామాత్రంబల 'కైక' యొండనెపు విశ్వాసంబు కన్పట్టు, శే
కామాతన్ దయఁజూచునే రఘువరుండారీతి; శ్రీజానకీ!

శ్రీరఘురామచంద్రుని భజించుట నీకును, నిన్ భజింపఁగా
శ్రీరఘురామమూర్తికిని జేకుఱు మోదమటంచుఁ దొల్తనే
నారసి 'రాఘవేశ్వర!' యటంచు నుతించితి, నేఁడు భక్తి శో
భారమణీయమౌ 'త్రిశతిఁ' బాడుదు నిన్నుఁదలంచి, జానకీ!

శ్రీజగదంబవై సుజనసేవక సంగతులైనవారి, ని
ర్వ్యాజ భవత్కృపామహిమ నాత్మవికాసులఁ జేసి, జ్ఞానవి
భ్రాజిత రామనామమున బాహ్యమునన్ హృదయమ్మునన్ నవో
త్తేజములొప్పఁ బ్రోచెదు, సుధీయుతభక్తులుగాఁగ; జానకీ!

శ్రీవాణీ గిరిజాపురంధ్రులు భవత్సేవానుసంధానలై
యా విష్ణుఁ విధి శంకరున్ దనిపి, భక్త్యావేశ జీవావళీ
భావాతీత ఫలప్రదాత్రులగుచున్, వర్తింతురే వేళ; నీ
దైవీశక్తి యనంత మవ్యయ మనాద్యంబౌఁగదా! జానకీ!

శ్రీరఘురామకింకరులు చెల్మిని రమ్మని నన్నుఁ బిల్వ, వి
స్తారముదంబునన్ మిము నెదన్ దలపోసి తరించువాఁడ; నా
తీరునఁగాక కాలభట ధిక్కృతులన్ విని నంతఁ జిత్తసం
స్కారము మాయమై యెటులఁ గ్రాలునొ? రక్షణమిమ్ము! జానకీ!

శ్రీకాళీ! జననీ! చరాచర జగజ్జీవాత్మ సంబోధినీ!
నీకున్ మ్రొక్కెద నీవొసంగు ధిషణన్ సుస్థైర్య సర్వేంద్రియా
స్తోకారోగ్యము, నాత్మనిశ్చలత నెందున్ గూర్పవే! మాతృభా
వాకల్పంబగు నీకృపారసము నాపై నింపవే! జానకీ!

శ్రీరామా! హరి! జానకీరమణ! శ్రీసీతాపతే! యంచు, సం
సారాంభోనిధిదాటు, మీస్మరణ దీక్షాతత్త్వపోతంబె, యా
ధారంబౌనని నమ్మినాఁడ, జగదుద్ధారంబు గావించుచున్
మీరీదాసునిఁ బ్రోవఁబూనుట ఘనంబే! యంబ! శ్రీజానకీ!

శ్రీరామ జయరామ జయజయరామ.

శ్రీరామ స్మరణం మమ

'శ్రీ' రఘువంశవార్ధి భవశీతకరార్ధశరీరివై, సుధా
పూరముతారకంబు, బుధపూజ్యము, శ్రీదముఁగాఁగ,
రామమం
త్రారభటిన్ ద్రిలోకములునర్చనసేయ నొనర్చినావు; జో
హారులు, నీపవిత్రమగునట్టి చరిత్రకుఁ దల్లి! జానకీ!॥
'రా'మా! యంచును, జానకీ! యనుచు, సంప్రార్థించుభక్తాళికిన్
ప్రేమానంద హృదంతరాళమున భావిన్ వృద్ధిఁ జేకూర్చుచుఁ
గామాద్యంబులు షడ్వికారములు దగ్ధంబౌనటుల్ చేసి, ప్ర
జ్ఞామాత్రంబున నిల్పి కాతువుగదా ! సద్రూపిణీ! జానకీ!॥
'మ'నుజుండందును బ్రాహ్మణుండుఁగవి తామాన్యుండునై;
జానకీ!
యని,'రామా!' యనిసంస్తుతింపకవృథావ్యాపారమేలా?
యిటుల్
తనువుల్ శాశ్వతమైనవొక్కొ? పరమార్థంబైన మీపాద సే
వనమేఁ గోరెద, నన్యచింతనలు వోవన్ జేయుమా! జానకీ!॥
'శ'రణము నందితిన్, బరమశాంతహృదంతరరామచింతనా
పరునిగ నన్నొనర్పఁగదె, ప్రాజ్ఞమహోదయమున్ ఘటింపవే!
భరమగునట్టి సంసరణబాధలనెల్లఁ దొలంగఁజేయవే!
కరములమోడ్చి మ్రొక్కెదఁ బ్రగాఢపుభక్తిని దల్లి జానకీ!॥
'ర'మణ దలిర్ప రాఘవకులంబు సముద్ధరణం బొనర్చి, సం
తమసవిమూఢ మానవమనంబులయందును, రామనామ దీ

[illegible] సేసితివి; ప్రాజ్ఞత విజ్ఞతఁ గూర్చు నీచరి
[illegible] దరమె, తాత్త్వికమూర్తివి నీవు జానకీ!!

[illegible] రామ్యమగు నామముగల్గునెసంస్కృతాంధ్రకా
[illegible] గానఁగలేనుగదమ్మ! భక్తిమై
[illegible] శరణమేర్పడఁబల్కఁ గడంగినాఁడఁగా
[illegible] సమస్కృతులు కొల్చెదరాముని నిన్ను జానకీ!!

[illegible] పదాంబుజ రమావిలసన్మహనీయ దివ్యశో
[illegible] నాతఁడొక ప్రాజ్ఞతఁగల్గిన పండితోత్తముం
[illegible]; బరమార్థమె సుస్థిరమమ్మ! దాని ని
[illegible] నీచరణసన్నిధి గూర్పఁగదమ్మ! జానకీ!!

[illegible] మ్మ! మామక నృధామహార్ఘ్యప్రసంగాదు; లే
[illegible] సంస్మృతిని రామా! జానకీ! యంటయే
[illegible] గదమ్మ! సత్యమగు నిర్భకత్వమున్ మోక్షసం
[illegible] బొసంగ ప్రోచునుగదా! మాంపాహి! శ్రీజానకీ!!

శ్రీరామ జయరామ జయజయరామ

భక్తార్తిహారిణి

[illegible] నాకుదిక్కు, రఘురాముఁడె నాకు గురుండు, జానకీ
[illegible] తల్లి తండ్రి యని, రమ్యకవిత్వహితత్వవైభవ
[illegible] వినుతిఁజేయుదు నిన్ను, ద్వదీయసేవక
[illegible] నొక్కనిగఁజూతుము నన్ గరుణించి, జానకీ!!

శ్రీయుత కావ్యవేల్లనగరీబుధులన్ బొగడొందువాఁడు, లేఁ
బ్రాయమునందె యీడయినవారికిఁగూడ గురుండు, ధీప్రతి
ష్ఠాయత సత్కవీశ్వరుఁడు, శాంతుఁడు 'వేదుల రామశాస్త్రి' నేఁ
బ్రాయనిభక్తి నాగురుని, భావమునన్ భజియింతు, జానకీ!॥

పండిన కల్పవృక్షమయి పాలనఁ జేయఁడె శిష్యసంతతిన్,
బండిత సత్కవీశ్వర విభాసుఁడు, 'వేంకటశాస్త్రివర్యుఁ, డా
కుండి' కుల ప్రదీపకుఁ డకుంఠితవత్సలభావమొప్ప, న
న్నండను జేర్చి విద్యనిడె, నాగురుమూర్తి భజింతు జానకీ!

ధర 'వడ్డాది' కులాబ్ధి చంద్రుఁడగు సీతారామ పూర్వాంజనే
యు, రసజ్ఞున్ గవిసార్వభౌముని, స్వరాజ్యోదాత్త యోధాగ్రణిన్
గురువర్యున్ బ్రణుతింతు; నాదు కవితాంకూర
ప్రబోధాంకునిన్
వరసత్కావ్యకళా ప్రవీణు, నవధానప్రజ్ఞునిన్; జానకీ!॥

శ్రీయుత రామతారక విశేషమహామహిమార్థబోధకున్
బాయనిభక్తి మ్రొక్కెద, సనాతనమైన సమర్థ మారుతి
స్తోయపరంపరాగత విశుద్ధచరిత్రుని శ్రీసమర్థనా
రాయణ సద్గురుప్రభు, నిహంబుఁ బరంబును గోరి; జానకీ!॥

'వేదుల' వంశసంభవుఁడ, వేంకటశాస్త్రికవీంద్ర పౌత్రుఁడన్
వైదికమార్గ నైష్ఠిక శివంకర భారత ధర్మబోధనో
త్పాద దిగంత కీర్తనుఁడు, తండ్రి, మహాత్ముఁడు
'పార్వతీశ్వరుం
డై', దయఁజూడ వర్ధిలితి, నాప్యులభక్తులసేవ జానకీ!॥

పటుతర సత్కవీశ్వరుఁడు, ప్రాజ్ఞుఁడు, 'వేంకన'కున్ గుమార్తెయై
యెటనెటులున్న భక్తిమెయి నెంతయు శ్రీరఘురాము, జిహ్వపై
నటనమొనర్పఁ జూచుచునె, నన్ గనుపారఁగఁ గన్నతల్లి, 'వేం
కటరమణమ్మ', యామె పదకంజములన్ భజియింతు జానకీ!॥

ఆ పంచాక్షరి, రామతారకము, గాయత్రీమహామంత్రమున్
నా పుణ్యంబు ఫలింప సద్గురువులై నాకిచ్చి, యీబామునన్
బ్రాపై ప్రోచిన తల్లిదండ్రులఁ దొలిన్ భావింతుఁ; దద్వంద్వమే
మీ పూజ్యద్వయమన్న భావన మతిన్ మేల్ భక్తితో జానకీ!

సీతారామపదాబ్జయుగ్మములనే సేవించి, భావింతు, మ
చ్చేతో వృత్తిని నన్యదైవముల ద్వేషింపన్ రవంతేని, నా
మాతృశ్రీ జనకాత్మతత్త్వమిదె, తన్మార్గంబునన్ వారికిన్
బ్రీతిన్ గొల్పుచుఁ దత్పథంబుననె జీవింతున్ సదా, జానకీ!॥

భారతభూమినాంధ్రుఁడను బ్రాహ్మణుఁడన్,
సురవాణినాంధ్రమున్
నేర్చినాఁడ, సత్కవిని, నీకును రామునకున్ హితుండనన్
గూరిచి నాదుజన్మ కొక గొప్పదనంబును, సార్థకత్వ వి
స్తారత నీ కృపన్ గలుగ సాకితి పంతియచాలు జానకీ!॥

వ్రాసితి రాఘవేశ్వరునిపై శతకంబును బాల్యమందె, నేఁ
జేసితి 'శ్రీహరా!' యని ప్రసిద్ధిగ శ్రీహరనాథ సంస్తుతిన్
దాసుఁడనౌచు నాంధ్రము నొనర్చితి విష్ణుసహస్రనామ, మ
ట్లా సవితృస్తుతిన్ దెలుఁగునందు రచించితినమ్మ! జానకీ!

నవ్యకవిత్వపద్ధతులనఁ దలకెక్కవు, నిత్యసత్యమా
దివ్యకవిత్వమున్ బలుక, ధీ విభవంబునఁ బాండితిన్ సుసం
భావ్యత నందఁజాల, నిను భక్తి మెయిన్ వినుతింప వాంఛయే
సవ్యముగాఁ గనంబడిన సాహసమూనినవాఁడ జానకీ!॥

శ్రీలక్ష్మి కరుణాకటాక్షవిభవార్థిన్ గాదె! యట్లయ్యు, నే
లీలన్ భోగములందఁ గోరను, లసద్రీతిన్ బుణాస్తోమమున్
ద్రోలన్ జేయుచు నీపదార్చనల నెందున్ నిర్విచారంబుగాఁ
గాలంబున్ గడుపంగఁ గోరెద, ననున్ గాపాడుమా! జానకీ!॥

చిత్తముసాత్వికోదయ విశేషముఁ గోర, శరీరమన్యథా
యత్తముగాఁగ, బుద్ధియు సమన్వయభావ విహీనమైన, నే
నుత్తలమంది నీశరణమందితిసమ్మ! యెటైన నీవె నా
తత్తరపాటుమాన్పి, పరతత్త్వముఁ దెల్పఁగదమ్మ! జానకీ!

శ్రీరాముండె పరాత్పరుండనుచు, నాజీవంబ వీవంచు, ని
మ్మారాధించెడి నే దరిద్రతమెయిన్ హైన్యంబుగా, దైన్య వి
స్తారంబందుట నీకుఁ దుష్టియయినన్ తల్లీ! యికంగూడ నా
దారిద్ర్యంబు నెనిల్పి, యెట్లయిన మోదంబందుమా! జానకీ!

సీతారామపవిత్రనామ మధువున్ సేవించు భాగ్యంబు, వి
ఖ్యాతానంత భవమ్ములన్ గలుగు పుణ్యావాప్తి చేఁగాక, యెం
దే తన్మాత్రులకబ్బునే? సకల మానీంద్రాత్మ దివ్యప్రభా
జ్యోతుల్ తత్స్మరణ ప్రకాశములుగావో! దేవి! శ్రీజానకీ!

ధనమా శౌర్యము, దేహదార్ఢ్యమును నంతన్ దోఁచు,
నాజీవసా
ధనమా నీపదసేవకంటెఁ బరమార్థం బేదియుంగాన, నెం
దును గల్యాణపరంపరల్ గలుగు టేదో మాయఁగాఁదోఁచు, ని
న్నును శ్రీరామునిఁగొల్వఁ జేయుమదె యెందున్ శ్రేయమా జానకీ!

ఈ జగతిన్ మహాత్ములగు నెందఱో నీపయి రామమూర్తిపై
సాజములో కృతుల్ రచనసల్పి, భవత్కరుణామయ ప్రభా
రాజిత రూపదర్శన విరాజితులై తరియించి; రట్లు నా
కోజమొసంగి మీపదము లొక్కటఁ జూపఁగ రాదె, జానకీ!

పరమానందకరీ! జగజ్జనని నీపాదంబులే దిక్కు, స
త్వర మీయల్పుని భావదుర్బలత పోవంజేసి, యేకార్యమున్
బరమోదారము, సర్వసమ్మతము, నీపై భక్తియున్ వృద్ధిఁగా
వరలన్ జేయుము, నీ మహచ్చరితలన్ వర్ణింపఁగా; జానకీ !

నీపాదాబ్జయుగంబె నిశ్చలమతిన్ సేవింప, నాచిత్తమం
దే పాపంబును జేరనీయకుము, నేనేవేళ భావోన్నతిన్
నీపూజల్ సలుపంగనిమ్ము, నుతులన్ జేయంగనిమ్మెప్పుడున్;
నీపై చూపులనిమ్ము, నీవెఱుఁగవే! నీపుత్రినిన్ జానకీ!

కరుణాసాగరుఁ డాశ్రితావనుఁడుఁ బ్రజ్ఞానస్వరూపుండు, బం
ధుర భక్తార్తిహరుండు, రాముఁడన నేదో చోద్యమే? తన్మనో
హర తేజోనిధి వీవెయౌట, యొకడే యంతస్సులోనమ్మ! నీ
చరణాబ్జంబులె గొల్తు రాముని కృపన్ సాధింపఁగా; జానకీ!

జననీ! తావక చిత్కళామయ సమస్త స్త్రీస్వరూపంబులం
దును, స్వాభావికమౌ విలాసములకున్ మోహంబురానీక, నీ
ఘనమాయావృత దివ్యలీలలని సంస్కారాత్మద్వైతతత్త్వమున్
గను నెవ్వం డతఁడే ఘనుండగు చిదానందుండు; శ్రీజానకీ!

కోరను భోగభాగ్యముల, గోర మహార్థ నరాధికారముల్,
గోర మహేంద్రధామమును, గోరెద నీ పదపద్మసేవ నేఁ
గోరెద రామనామ మధుగుంఫిత దివ్యఫలానుభూతి, సాం
సారిక దుఃఖమోచనము, సజ్జనసంగతినిమ్ము! జానకీ!

బాహువు లెత్తి బిగ్గరగఁ బాడుచుఁ జాటెద, "ముజ్జగాల వై
దేహిత రామచంద్రునకు దీటగు దేవత లెందులేరు, లే
రీహితమున్ వినుండు! తమయిచ్ఛ మెయిన్ భజియించిమించుఁడో
యైహికజీవులార!" యని యాత్మవికాసముఁగోరి; జానకీ!

భవవారాన్నిధి మున్గి తేలిపడుచున్ బ్రారబ్ధదుష్కర్మ జం
తువితానంబులు పెట్టు బాధలకు నంతుఁ బొంతు గాన్పింప న
ట్టి వృథాజీవికి నీచరిత్ర మొకథాటిన్ బాడుటే నావ, త
త్కవితాధారయె శాశ్వతామృత రసోద్యానంబు శ్రీజానకీ!

నీ పదపద్మయుగ్మమును, నీయభయాత్మక దివ్యహస్తమున్,
నీ పరతత్త్వబోధక వినిర్మలదృక్కులు, నీదు భక్తర
క్షాపరదీక్షతో వెలుఁగు సాత్త్వికభావ ముఖేందుబింబముం
జూపఁగదమ్మ! నాహృదయశుద్ధిని ధన్యుఁడనౌదు జానకీ!

[illegible] ఉనిలజుం డిచ్ఛాప్రభావంబునన్
[illegible] దీవ్యత్ప్రతిష్ఠాత్ములై
[illegible] కళాక్షేత్రంబులై భద్రశై
[illegible] విభజనమే నర్థింతు శ్రీజానకీ!

[illegible] జపసంసేవాపరుండన్న చోఁ
[illegible] నిరోధ్మహాప్రభావుండనౌ,
[illegible] యాతీరు, మీ నామ వి
[illegible] ? స్వానుభవ వేద్యం బేరికిన్, జానకీ!

[illegible] కర్మములు, నేను వచించెడి వాక్కులెల్ల, నా
[illegible] సమస్త శుభాశుభ భావసంతతుల్
[illegible] గల్గుఫలంబులు నీవెగాఁగ, నిన్
[illegible] నను ధన్యునిఁగా నొనరింపు జానకీ!

[illegible] యెన్నె వేసముల్ వేసినన్
[illegible] వేఱొకటి గానన్ రాదు, సద్భక్తి వి
[illegible] నీ స్మరణసేవల్ మా శరణ్యంబు; ల
[illegible] యిహపరార్థావాప్తికిన్ జానకీ!

[illegible] నిస్తులమ్మై, సకలాగమాంత స
[illegible] సుకవి పుణ్యఫలప్రదమ్మై, జగత్త్రయా
[illegible] సాధుమునీశ్వర భక్తపాలనం
[illegible] నతనంత వికాసమునొందు; జానకీ!

అప్పులు వేనవేలయిన నాత్మకు శాంతి లభించుటెట్లు? నా
తిప్పలు నీవె చూడవలె, దిక్కుల నెట్టిమొగంబు వైచి; తీ
ముప్పును దాటఁగాఁదగిన పూరుషుఁ డెవ్వఁడు? నీయడుంగులే
తెప్పగ నన్ను దేల్పవలె, దీనజనుంపఁగదమ్మ! జానకీ!।

పాలకులైనవారు కవివర్యకృతిప్రజమున్ గ్రహించి, గ్రం
థాలయ ధామముల్ నిలిపి, ధన్యతగూర్చిరి నాఁడు;
; నేఁడు భూ
పాలురులేరు, సత్కృవులపాల దరిద్రత తాండవించె, నె
క్కాలము మత్కృతత్రిశతిఁ గావఁగ దిక్కిక నీవే, జానకీ!

రూపాతీత విలాసభాసురము, కారుణ్యామృతాధారమున్,
దాపోన్మాదహరంబు, కోటిరవిదీప్త శ్రీనఖోత్తేజమున్,
పాపాగ్ని ప్రశమాంబుదంబును, లసద్భక్తావళీ ధ్యేయమౌ
నీపాదంబులు నా మనఃపథమునన్ నిల్పంగదే! జానకీ!

కేవల భక్తిభావమునఁ గీర్తనఁజేయుచు, సర్వమీవుగా
భావనఁ జేయుచుండు నొక పద్ధతిగాక; యశాస్త్రరీతి నే
వేవిధమొనర్చితో యెఱుఁగ; నింతకు సద్గురుమూర్తి వీసమై
త్రోపను దప్పకుండ నెటుత్రోలెవో? భారమునీదె, జానకీ!

నాకానందమె గూర్చినన్. బరులచే నన్ గాసి నొందించినన్
నీకల్యాణగుణాను కీర్తనములున్ శ్రీరామనామామృతం
భాకంఠంబుగఁ గ్రోలుటల్ విడువ, నంబా! నీవె నన్నెట్టి య
ప్లాకల్ వెట్టిన; దిక్కునాకుఁ గలదా; రక్షింపుమా! జానకీ!

నిను గీర్తించుచు, నీ పదాంబుజములన్ సేవింపుచున్, నీకథల్
వినుచున్, జెప్పుచు, నీవిలాస మహిమావిఖ్యాతమాయాజగ
ఘనవైచిత్ర్యము లెన్ని యోగనుచు, మోదంబందఁ
గానిమ్మ! దా
రుణమైనట్టి పరీక్షఁ జేయకుము! కారుణ్యంబుతో జానకీ!

నాకన్నన్ మఱి భాగ్యశాలి యెట్లైనన్ గల్గునే యంచు, సు
శ్లోకున్ రాము, నినున్ భజించుతఱి నాలో నేను మోదింతు; మీ
యాకారంబులఁ జూడలేకునికి నాయట్టింత దౌర్భాగ్యం బే
లోకానన్ 'నహి' యంచు సిగ్గిలెద నాలో నేనె శ్రీ జానకీ!

ఎప్పుడో వచ్చు నాపద లవెంతటి ఘోరములో! యటంచు న
న్నిప్పటినుండియున్ గొలువ నేటికిరా ! యనరాదు; నాటి కే
ముప్పగునో, యీ శరీరమునకున్ భవచ్చరణాబ్జ సేవలన్
దప్పఁగఁ జేయునో! మనసుఁ దప్పక నేనె భజింతు జానకీ!

కొందలమంది యందు, నీకఁ గోపము మానకుమమ్మ! రామునా
నందమయున్ నినున్ దలఁచి నామజపం బొనరించుచుందు మీ
సుందర దివ్యరూపములఁ జూడఁగ నోచుకొనంగలేదె? యం
బం దిలకింపకుండిన భవంబది వ్యర్థముగాదె! జానకీ!

నీవే యిచ్చిన యీకవిత్వరసవన్నీరేజపుష్పంబులన్
నీవే దైవము, తల్లి, తండ్రి, గురుఁడున్ నీవే సమస్తంబుగా
భావస్ఫూర్తి భవత్పదాంబుజములన్ వర్తింప నర్చింతు, నా
యీవైదుష్య మహాత్మ్యమై వెలయఁగా నేలంగదే! జానకీ!

దాన జపాగ్నిహోత్ర పరతంత్రుఁడగాను, విమూఢభక్తి నిన్
బూని భజింపలేను; బుధపుంగవులన్ గని యాత్మతత్త్వమున్
గానఁగలేదు నేను రఘుకాంతుని నిన్నును నమ్మినాఁడ, నె
ట్లైన సముద్ధరించు పరమార్థముఁ గూర్పఁగదమ్మ! జానకీ!

ఎన్ని మహాపరాధములనేని యొనర్చితి మూఢబుద్ధినై
యెన్నఁగ నవ్వి కొంపలటు లెంతయుఁ బైఁబడి భీతిఁ గాల్పఁ డీ
జెన్నున నిన్ను రాముని భజించెద; నయ్యవి దూరదేశం దైలె
క్రన్నన్ఁ ద్రుళ్ళిపోయెడు తెఱంగు ననుగ్రహింపఁగదమ్మ! జానకీ!

పరిపూర్ణంబగు నాయువిచ్చి, నిను సంప్రార్థించి మెప్పింప సా
దరతన్ రోగములేని దార్ఢ్యమిడి, చిత్తంబెప్పుడున్ హాయినై
పరలన్ గన్నులు మూసినన్ దెఱచినన్ స్పష్టంబుగా నీవు, నీ
వరుఁడౌ రాముఁడు గానుపింపఁ గృపతోఁ బాలింపుమా! జానకీ

శరణత్రాణమహోద్యమప్రవణుఁడై, శాంతాత్ముఁడై,
సత్యుఁడై,
పరమానందమయస్వరూపుఁడయి, సద్భక్తావనోద్యోగియై,
పరమాత్ముండగు రామచంద్రుఁడు ననున్ బాలించువాఁడంచు, నే
గరుసంబందుచు, నిన్ను నాతని నె దీక్షం గొల్తు శ్రీజానకీ!

వారల వీరలన్ గనుచు భ్రాంతుఁడనై, భవవార్ధియందు నేఁ
జేరితి నందు సౌఖ్యములు చేతికి నందినయట్లు దోఁచి నన్
దూరముగాఁగ లాగఁబడి, దోర్బలమొప్పఁగ నీదియీది, వే
సారితి; దిక్కునీవె యని చాగిలితిన్; దయఁజూడు జానకీ!

పోతన సత్కవీశ్వరునిఁబోలెఁ గృషీవలవృత్తిఁగాక, సం
ప్రీతిగ రామదాసకవిరీతిని త్యాగమయుండఁగాక, వి
ఖ్యాతుఁడు త్యాగరాజ కవిగాయకుఁబోలె విరాగిఁగాక, న
న్నీతటి రిక్తజన్మునిగ నేటికొనర్చితివమ్మ! జానకీ!

కేవల దుష్టసంహరణకే యవతారములెత్తి రాముఁడున్
నీవును మీదు భక్తుల, ననిందిత ధర్మపథానువర్తులన్
బ్రోవఁగలేనొకో మునుపు; పూర్వకృతంబులు దుష్కృ
తంబులున్
బోవఁగ నీ కటాక్షబలమున్ దయఁజేసినఁ జాలు జానకీ!

కంటికి ఱెప్పవోలె నాఁడుఁగల్గిన బిడ్డకుఁ దల్లివోలె వె
న్నంటి పురాకృతంబు లగువట్టి దోసంగులు నన్నొకింతయే
నంటఁగనీకఁ గాచితివటంచును, నీవయినట్లు కావఁగా
నుంటివటంచు, నీ శరణమొంది భజించుచునుంటి జానకీ !

జాతకచక్రమందు గ్రహాసంతతి వక్రముగాఁగఁదోఁచి, న
న్నీతటి నెన్నిరీతులుగ నేఁచినఁగాని, భవత్కృపాబ్ధిలో
నీఁతలు గొట్టుచుండెదను, నింతలు నంతలు జ్యోతిరింగణ
వ్రాతము సూర్యకాంతి నడఁపఁగలవెట్లు జగాన? జానకీ!

జ్ఞానాజ్ఞానకృతోదయంబులగు దుష్కర్మప్రభావంబు లెం
తైనంగాని నశింప 'రామ' చరణధ్యానంబె మార్గంబు, త
ద్ధ్యానానంద ఫలాప్తి నీదు కరుణాధారంబు, పుత్త్రుం డెవం
డైనన్ మాతృ వరప్రసాదమునఁగాదా, ధన్యుఁడౌ జానకీ!

అష్టైశ్వర్యములంది, భౌతికసుఖవ్యాపారమందుండఁగా
నిష్టం బింతయు లేదు; కోరనది తల్లీ! నీవు శ్రీరాముఁడున్
గష్టం బించుక లేక నా యెదను సౌఖ్యంబందుచున్ నిల్చి, సు
స్పష్టాకారముఁ జూపఁగోరెదను భాస్వల్లీల, శ్రీజానకీ!

ఆదిత్యాది నవగ్రహమ్ములును నా యారాసులందుండి, స
మ్మోదావాప్తిని ఖేదభావమును జూపున్; వాని మాన్పింప, నీ
పాదాంభోరుహ చింతనంబెగతి, యంబా! వ్యోమయానంబునన్
గాదే, యెల్ల గిరీంద్ర దుర్గముల పైకన్ దాటుటల్, జానకీ!

లోపం బెయ్యదియైనఁ గల్గినను గల్గుంగాక యేవానికిన్
దాపం బయ్యది కొంతకాలమెగదా! దారిద్ర్యమో! ఘోరమహా
రూపంబున్ ధరియించి, భక్తులను నేచ్చెన్గాదె! తన్ముక్తికిన్
నీ పాదార్చనదక్క మార్గమిక లేనే లేదు, శ్రీజానకీ!

కేవల భక్తిమార్గమునఁ గేలుమొగిడ్చి నమస్కరించుచున్
పావనమై, యనంతమయి, పాపవినాశకమై, సమస్త శో
భావహమై, వినిర్మల గుణాకరమైన భవత్పవిత్ర నా
మావళి నే జపింతునిఁక నాపయి భారము నీదె, జానకీ!

జలజాతాక్షుని రామచంద్రుని నినున్ సర్వంబుగా నమ్మి, వి
లలిత శ్రీయుత తారకస్మరణమే లక్ష్యంబుగానున్న నా
కలనైనన్ భవదీయ దర్శనము గల్గన్ నిన్నుఁ బూజించు ని
స్తుల భాగ్యంబు లభింపఁజేయ వినుతింతున్ నిన్ను శ్రీజానకీ!

అమ్మా మామక దేహదార్ఢ్యము, మనోవ్యాపార ధీరత్వమున్
వమ్ముం జేయ పరీక్షఁ బూనకుము! నీపాదాబ్జపీయూష లే
శమ్మున్ గ్రోలఁగనిమ్ము! తారకమహాసామ్రాజ్యసంచార భా
గ్యమ్మున్ గూర్పుము! నిండుభక్తి నెద నిన్ ధ్యానింతు
శ్రీజానకీ!

దారిద్ర్యమ్మది గల్గనిమ్ము, మెయి బాధల్ గూడ రానిమ్ము, సం
సారాంభోనిధిఁ జేరనిమ్ము, రసనాసౌలభ్య మెప్పారఁగా
శ్రీరామా! యని జానకీ! యని పవల్ రేలున్ మిముంబాడి, నా
ప్రారబ్ధంబు నశించిపోవుటకునై ప్రార్థించెదన్ జానకీ!

కొందఱు పద్యకావ్యములఁ, గొందఱు పాటల నాటకమ్ములన్
గొందఱు గద్యకావ్యములఁ గోట్లు రచించిరి నీచరిత్ర; నా
పొందిక నేనుగూడ నొక పొత్తము నీ మహిమాన్వితంబుఁ బెం
పొందఁగఁ గూర్చుచుంటి, నిదె యొద్దికగాఁ గయికొమ్ము
జానకీ!

ఈ సంసార గభీరసాగరమునం దీ జీవనౌకార్భకం
బే సీమన్ ననుముంచివైచునో? గతంబేమో? పరంబేమొ? నే
విసంబైన నెఱుంగఁజాలనుగదా! వేమారు సంపూర్ణ వి
శ్వాసాత్మన్ నిను రాము నిన్ గొలుతునన్ సాకంగదే! జానకీ!
మాతృత్వంబుఁ గలట్టి జీవతతి నీమాయాంశమంచెంచి, సం
పూతంబయ్యదిగాఁ దలంచుచును నేఁబూజింతు నాయాత్మలోఁ
జేతుల్ మోడ్చి నమస్కరించెదను; గొంచెంబైన నాబుద్ధికిఁ
బాతం బేర్పడకుండఁ గానఁదగు నంబా! బిడ్డఁడన్ జానకీ!

నే నీ జన్మమునం దొనర్చిన యఘూస్తకంబు సైరించి, నా
కీ నైర్మల్యముఁ గూర్మితో నొసఁగి, రక్షింపంగనౌ దైవమున్
దీనోద్ధారకు రామచంద్రు సుమనోధీయుక్ స్వభక్తావనున్
ధ్యానింతున్ నిరతంబుఁ దాపక మనోజ్ఞాదిత్యునిన్ జానకీ!

ఏకాలంబున నేశుభంబులకునై యేకష్టముల్ గూర్తువో?
యేకాసంత యెఱుంగలేక దయలేకీరీతి నన్నచితం
చాకాలంబున నెంచుచుండెదను సత్యంబాపయిన్ దోప న
స్తోకాశ్చర్యమునంది నీకొసఁగెదన్ జోహార్లు శ్రీజానకీ!

సీతారామ సమాఖ్య నొక్కపరియే చిత్తంబునం దెంచినన్
భూత ప్రేతపిశాచ దుష్టగణముల్ పూతంబులై, దివ్య వి
ఖ్యాతిన్ శాశ్వత సౌఖ్యముల్ గలుగ నాహ్లాదింపగాఁ జేయు, నీ
వే త్రాతాప్యజ్ఞులమైన మాకు నభయం బీకుందువే! జానకీ!

కవియై పుట్టిన దానికిన్ ఫలము విజ్ఞాన ప్రభాభావ వీ
థి విహారంబుల భక్తికావ్య రచనోత్సేకంబుఁ జూపించుటే
యవుఁగాఁ యిఁ తగఁగూడుగుడ్డలకునై యారాటమున్ జెందఁగా
నవునే? యీధనికప్రజాశ్రయము లేలా? చాలు, శ్రీజానకీ!

తల్లికిఁ దండ్రికిన్ ఋణము దప్పక దీర్పఁగలట్టి డేడి? మా
తల్లుల తల్లి నీవుగద! తండ్రుల తండ్రి రఘూద్వహుండు, మ
మ్మెల్లపు డెంతయేనియు శుభేక్షణరక్షదీక్ష నొప్పు, మీ
కెల్ల ఋణంబు దీర్పఁగలమే! యిటు మ్రొక్కుటగాక జానకీ!

ఎప్పటి కెట్టిసౌఖ్యము లభించునొ? యెంతటి కష్టమబ్బునో ?
చెప్పఁగలేనుగాని, యిటు చెప్పెద నంతయు నీదులీలఁగా;
నిప్పుడు నీదు సేవల కొకింతయు భంగములేనిరీతి నా
తప్పిదముల్ క్షమించుచు సదా దయనేలఁగదమ్మ! జానకీ!

నీవే నన్ను బరీక్షసేయఁ దలపన్ నిల్వంగలేనమ్మ! నా
చేవన్ సేవల నీవెఱుంగుదుగదా! చిత్తంబునన్ శాంతి నీ
వే! వేయేటికి నెట్టి బాధలును నీవే తీర్చుకోఁజాను, నీ
సేవల్ మానను, తల్లిఁబాయు శిశువుల్ జీవింతురే? జానకీ!

అరయన్ బోతన నొట్టి సత్కవివరేణ్యశ్రేణి దారిద్ర్యపున్
బరువుల్ మోసియు, శాశ్వతంబగు కవిత్వస్వాదు
పీయూషముల్
సురుచిత్వానుభవమ్ముతో డసుకృతుల్ గూర్పంగనై
యొప్పి; రె
వ్వారికేనాటికి నిత్యమాత్నములుగావా! సత్కృతుల్ జానకీ!

నే మహిమాతిశేషముల నిండిన నాదు కవిత్వ సంపదన్
వేమరు నీకు రామునకు విన్చుచు నప్పన మేనొనర్చెదన్
ప్రేమను జిల్కరించి పటునిర్మలతన్ వెలయించి, భక్తహృ
త్సీమల నెట్లు నిల్పెదవొ? శ్రేయము నాకొనగూర్చి జానకీ!

ఎఱిఁగి యెఱింగి చేతికి నొకించుక చిక్కనయంతఁ బాపముల్
గొఱగొఱఁజేయువారలకుఁ గోట్లకొలందిగ నీతివాక్యముల్
గఱపుట కంఠశోషణముగాదె! యఘుంబనినంత భీతులౌ
పురుషుల కేకదా, వలయుఁ బుణ్యకథాకథనంబు జానకీ!

తప్పిది చేయరాదనెడి ధర్మ మెఱింగియు నప్పుడప్పుడేఁ
దప్పులు సేయుచుంటయుఁ దత్ఫలముల్ గనికుందుచుంటల్
దప్పకయుండె, నీ చరణ తామరసంబులె నాకుదిక్కు, న
న్నెప్పటికప్పు డీవె దయనేలుము దీనుఁడనమ్మ! జానకీ!

ఘన తేజఃపరిపూర్ణ దేహుఁడు, పదాగ్రవ్యాప్త రాగుండు, మో
హన కల్యాణగుణుండు, సింహతనుమధ్య శ్రీ విలాసుండు, శో
భన రత్నాభరణోజ్జ్వలోరస్కుఁడు, దివ్యద్విజవ్యూహాసోదయా
ననుఁడౌ రాముఁడు నామదిన్ నిరతమున్ వర్తించెడున్
జానకీ!

రామబ్రహ్మ మదాత్మలో నిలుప జాగ్రన్నిద్రలన్ గూడ శ్రీ
రామా! జానకీ! యంచు సంస్తుతుల నారంభించితిన్ భక్తితోఁ
బ్రేమన్ భారతివై, మదీయ రచనాపీయూషమున్ బట్టి, భ
క్తామోదంబుగఁ బంచి, చేయఁగదె నన్ ధన్యాత్ముఁగా జానకీ!

కరచరణాదులన్ సలుపు కార్యములందు, వచోవిధానమం
దరయ హృదంతరాళ సముదగ్ర సముద్భవ భావవీచికా
వరణమునందు, నీభజన, భద్రజపంబును, నీదుభావనన్
గరుణయెలర్పఁ గూర్పఁగల కాలముఁ గోరెదనమ్మ! జానకీ!

నిన్నే నమ్ముచు, నీ పదాబ్జయుగళిన్ సేవించుచున్ నీ శుభా
ఖ్య న్నిత్యంబు జపించుచున్, నిజభవవ్యాపార భారంబు, తె
ల్ల న్నీపై బడి నిర్వికారుఁడయి కాలంబెల్ల సాగించు వాఁ
డన్నన్ భక్తుఁడువాఁడె ధన్యుఁడును, నిత్యానందుఁడున్ జానకీ!

[illegible] సాధ్వి యహల్యపై, శబరిపై, నామానిబృందంబుపై
[illegible] విభీషణాఖ్యుపయి; నేసర్వేశుఁ డంచత్కృపా
[illegible] రక్షణఁజూపె, నాతఁడు నను న్గారుణ్యవాత్సల్య సు
[illegible] గాఁ బ్రోవఁజెప్పఁగదె! మాతా! పుత్త్రిఁడ న్జానకీ!
[illegible] ద్వితీయమును భవ్యముఁ దారక రామనామమున్
[illegible] యంబయిన 'సీత' యనంబడు పేరఁగూర్చి, నా
[illegible] సార్థకంబుగ దివంబుల రాత్రుల భక్తియుక్తిమైఁ
[illegible] హృదయకిల్బిషమెల్ల నశింప జానకీ!
[illegible] నెన్నిజన్మముల నైనిన్ నీమహత్తత్త్వ మే
[illegible] సేయ, నన్యమగు సిద్ధుల్ వేయి నాకబ్బినన్
[illegible] భవబంధముల్ బిగియు, వానిన్ గోరఁగాఁ
బోవ, నే
[illegible] భక్తుఁడను భృత్యుండను న్సుమా! జానకీ!
[illegible] పదాంబుజయుగ్మము సంస్మరించి, స
[illegible] నాప్తులయి, ప్రాక్తనకర్మ నశించిపోవ, నే
[illegible] పరితుష్టిని బుష్టిని జిత్తశుద్ధి, నీ
[illegible] రక్షించన మోక్షముగోరి; జానకీ!
[illegible] దేవతాప్రకృతి భాస్వద్దివ్య తేజోలవం
[illegible] గనుభాగ్యమెన్నఁగఁ గదా! బోధాత్మవై! నాదుకో
[illegible] నీజన్మమునందుఁ జెప్పఁగదె! నాశ్రేయంబుఁగాం
క్షించెదీ
[illegible] వేడెద, నసాధ్యంబా? శ్రీజానకీ!

దివినైనన్ భువినైన నా నరకమందేయైన, నేజాతి నే
భవముఁ జెందిన, రామపాదయుగ భవ్యశ్రీస్వరూపంబె నా
కు వరేణ్యంబు, తదర్ధభంగసమితుల్ గోటానకోట్లన్నిటిన్
భవదీయాప్రతిమాన తేజమున మాన్పన్ బూనుమా! జానకీ!

విశ్వాసంబన లేని పన్నగులు, దుర్విద్యాత్తమూర్ఖాధముల్
శశ్వన్నిశ్చయ శూన్యవానరము, లజ్ఞానాంధతామిస్రముల్
విశ్వవ్యాపక భోగలాలసము లుర్విన్ నామనోబుద్ధులై
యీ శ్వాసంబులఁ బీల్చుచున్నయవి, రావే! కావవే! జానకీ!

నీవే తల్లివి రాముఁడే జనకుఁడున్ మీ నామ పీయూషమే
నీవై యిచ్చిన భోజ్యవస్తువని, నిర్నిద్రస్థితిన్ మిమ్ము స
ద్భావంబొప్ప భజించు భక్తులె సుహృద్బంధుప్రజంబందు,నా
కీవే సద్గురుమూర్తివై తెలుపరావే! తత్త్వముఁ జానకీ!

మామిడిపండ్లు చక్కెరయు మంచియనంటులు తేనెసోన లీ
భూమిని దీపి వస్తువులెపో! మితిమీరినఁ జేదువుట్టు, శ్రీ
రామ! యటన్న నామసుధ రమ్యముఁ గ్రోలుకొలంది
తద్రుచుల్
వేమరు నంతకంతలయి వేడ్కలనించుఁగదమ్మ! జానకీ!

రాముఁడు నీవు మారుతియు బ్రహ్మపదార్థ విశేష చిత్కళాం
శా మహిమాన్వితోదయులు, సన్మునివర్యులె తన్మహత్త్వత
త్త్వామృతపాయులైరి; పరమార్థ మెఱింగిన భక్తులెల్ల మీ
నామసుధారసోల్బణమునన్ దరియించినవారె, జానకీ!

ఏ కార్యం బెపు నట్లు కూర్పవలెనో? యీ కంటికిన్ ఱెప్పవై
సాకంగావలెనో? పూరాకృతములన్ బాపంగ నేశిషు లే
యేకాలంబులఁ జేయఁగావలెనో? నీవే భక్తులా వారికీ
లోకంబందు ఘటింపఁజేయుదువు. శ్రీలోకేశ్వరి! జానకీ!

ఆనందాత్మక బాష్పబిందువులతో హాయిన్ గనన్; దక్షిణం
బే నిర్వేదమహాబ్ధిలో మునుఁగఁ దోపించున్ భవన్మాయ; యా
హా! నేర్పొప్పఁగ నేక కాలముననే యీ నంద దుఃఖాంబులన్
గానంజేయు త్వదీయశక్తికి నమస్కారంబు శ్రీజానకీ!

ఏనామంబది యుచ్చరించినను, నే నేరూపమున్ గాంచినన్
నీనామంబుగ నీదురూపముగ ధ్యానింతుఁ, సమస్తైహికా
ధీనప్రాకృత కార్యముల్ సలుపుచో, ధీయుక్తి సద్భక్తితో
నీ నీరేజ సదృక్పదార్చయనుచున్ జీవించెదన్ జానకీ!

వాత్సల్యంబు ఘటించినావుగద, మద్వాంఛాఫలంబైన యీ
వత్సన్ నాకు నొసంగి, సత్కరుణతో వంశంబు నిల్పంగఁ బు
త్రోత్సాహం బిదియంచుఁ దెల్పితివిగాదో! యింక నవ్వానికిన్
బ్రోత్సాహంబిడి నన్నురాముఁ గొలువన్ బ్రోవంగదే!
జానకీ!

ముద్దులమూటు పున్నెములప్రోవు సిరుల్ వెలయించు తావు, నే
సద్దుర లేని దివ్వె చెవినిండిన కోయిలపాట గల్ గలన్
నిద్దులకొంప నాఁగు పటుసౌరుల మించిన వేల్పు దోటయౌ
సద్దిరి పుట్టఁ బుట్టువుని యాకయితఁగల సొంపు జానకీ!

శ్రీరామ జయ రామ జయజయ రామ

జ్ఞానప్రదాయిని

సీతారామ! యటంచు నొక్కపరి నా చిత్తంబు యుష్మత్పద
శ్రీతత్త్వామృత బిందుసేవన విధిన్ జీవించి యూపైని సం
జాతంబౌ మృతిలేని మోక్షపదవీసామ్రాజ్యమందా పరం
జ్యోతిన్ నేనగుచున్ వెలింగెద ననన్యోపాస్తినై జానకీ!

జ్ఞానానందము సత్పదార్థమగు నోంకార స్వరూపంబవై
మౌనీంద్రార్చిత పాదపద్మయుగళీ మాహాత్మ్యమున్ గల్గియు
ధ్యానాయత్త విశాల హృద్విహరణోద్యద్దివ్య తేజంబవై
గానంగా వెలుఁగొందుచుందువు జగత్కల్యాణి! శ్రీజానకీ!

సర్వవ్యాపకశక్తి నేన యనుచున్ జాటింపఁగా నెల్లెడన్
సర్వాకారములన్ దదంతర మనస్తత్త్వంబవై యుండఁగా
గర్వాటోపము లేల? మానవులు నీ కల్యాణగాథారతిన్
సర్వార్థంబుల నైహికంబుఁ బరమున్ సాధింపరే? జానకీ!

ఐదౌ కోశములన్ మనోమయము మధ్యన్ నిల్వఁగాఁదోల్తన
న్నాదుల్ బల్మిని ప్రోఁగొనంగడఁగె; నా జ్ఞానాదు లత్యంత మా
మోదంబొప్పఁగఁబట్టియుండఁదొడఁగెన్ బూరించి;
యిప్పట్టునన్
నీ దాక్షిణ్యమె కోరి నిన్ శరణమంటిన్ బ్రోవవే! జానకీ!

సిద్ధాంతంబొకడే వచించెదను, నిశ్చింతాత్ముఁ డెవ్వండు స
ద్బుద్ధిన్ దావకభవ్యపాదయుగ సంప్రాప్తుండొ? యాతండె సం
సిద్ధిన్ మోక్షరమాపథంబుఁ దృటిలోఁ జేపట్టు సత్యంబుగా
శుద్ధబ్రహ్మవిచారగోచరపరంజ్యోతీశ్వరీ! జానకీ!

నీ పాదాబ్జమెగాదు తద్రజమయేనిన్ దానియర్థాంశమేన్
ప్రాపై మాదృశ జీవసంఘముల పాపవ్రాతమున్ ద్రోలి, స
న్మాహాత్ముల జేయు; ధన్యులకె సంప్రాప్తించునా పెంపు,నీ
నా పాదాబ్జ మహత్వమూహ్యమగునె యెన్నమ్మ! శ్రీజానకీ!

బ్రహ్మాండోపరి సంస్థితంబయిన నీ పాదాబ్జయుగ్మంబు, నే
బ్రహ్మజ్ఞుండో భవత్కృపాంజనమహత్వ ప్రాప్తి చేఁ
గాంచి, త
ద్బ్రహ్మానందము తానయై వెలుఁగునంబా! మాదృశాజ్ఞానులా
జిహ్మాత్ముల్ గనుటెట్లు? నా కృపకునై చేమోడ్చెదన్ జానకీ!

నీ కల్యాణము నీదు మంగళములున్ నీ నిత్యపూజాది లో
కైక ప్రక్రియ, లామహోమహిమలా హేలావిలాసప్రభా
వాకీర్ణంబులెగా, జగత్ప్రకృతి కావ్యార్థభావోచితుల్
నీ కంటెన్ బరమైన సత్కళయనన్ లేదమ్మ! శ్రీజానకీ:

రాముఁడె యాత్మ, నీవె మతి, ప్రాణము లేచెలు, లీ శరీరమే
యీ మురిపెంపుమేడ, సుఖమే భవదర్చన, మాటలేనుతుల్
దా మిల సంచరించుట ప్రదక్షిణ, నిద్ర సమాధిగా, సుధా
ధాములు భక్తులెల్ల భవతారణ మందినవారు జానకీ!

కరముల్ పాదములాదిగాఁగలుగు నాకర్మేంద్రియగ్రామమున్
పరనేత్రాదికమై వెలుంగు నిశితజ్ఞానేంద్రియస్తోమమున్
స్థిరచిత్తాది మదంతరింద్రియములున్ నీవేగదా! యట్టిచో
ధరఁ దత్కర్మలుమాత్ర మెట్టులగు మాతా! నావియై;జానకీ!

జపముల్ పూజలు నీ చరిత్రపఠనల్ సద్భక్తసాంగత్యముల్
విపులస్తోత్రములే నొనర్చుకొనుచున్ విశ్వంబునం దీ సమ
స్తపదార్థంబులు నీవెగా నెఱిఁగి, నే ధన్యుండనై యుండ, న
న్నెపుడున్ దుఃఖము లేక నిల్వఁగఁ గృపన్ వీక్షింపుమా!
జానకీ!

జ్ఞానికి మందబుద్ధికిని గష్టసుఖంబులు గల్గుపట్ల నే
మేనిఁ గొఱంతయుండ, దిఁక నేమన? జ్ఞానిపురాకృత క్షయం
బౌనని తృప్తిఁజెందు, వికృతాత్ముఁ డహంకృతిఁ గల్గియల్గి యెం
తేనియుఁ గర్మలక్ష్ బెనిచి యెవ్వియొ బాధలనొందు జానకీ!

ఇనచంద్రాగ్నులలో మహోజ్వలముగా నేర్పడ్డదై, యిజ్జగం
బును వెల్గించెడు తేజమెయ్యదియొ, తత్పూర్ణప్రభాసారమే
కనఁగాఁ దానక దివ్యమూర్తియని ప్రజ్ఞానాత్ములామహాను లా
వనవాసుల్ నినుగాంచి పొందిరట కైవల్యంబు శ్రీజానకీ!
పరమోల్లాసము భక్తపాలనకళాప్రావీణ్య మానంద సుం
దర సామ్రాజ్య ఫలోదయంబు, జనితాత్మజ్ఞానసౌభాగ్య, ము
ద్ధుర వేదాంత విచారసారము భవత్పాదాబ్జాంఘ్రి పద్మద్వయం
బు, రమాకాంతవు నీవు, విష్ణువని రామున్ జెప్పరే!జానకీ!
ఏకాలంబున నాదికానిది యొకండే నిన్ గనన్ రాదు, ము
ల్లోకాలందును నాది యిద్దియని యాలోకింపఁగాలేదు, మా
యాకూపారము నందు నే నెవఁడనో యర్థంబుగాఁబోదు, నా
కేకైకంబగు తత్త్వమందెఱుక నీవేసుమ్మ! శ్రీజానకీ!

అపరిచ్ఛిన్నమదాహ్యమై, యమితమై, యచ్ఛేద్యమై యొప్పు, నా
త్మపదార్థంబు నెఱింగి, నీకృపను మత్ప్రారబ్ధ కర్మానుసా
ర పరీతంబగు సంసృతీజలధి తీరంబందు భాసించి, నే
నపరోక్షానుభవంబు నొందుటకు నిన్ బ్రార్థింతు శ్రీజానకీ!

సంసారంబుఁ బరిత్యజించి, విగతాశాపాశసంరంభుఁడై
హంసధ్యానమునన్ మహావిపినమం దావాసముం జేసి; యే
హింసల్ సేయక నిల్చియుండుట ఘనంబే? తృప్తుఁడై త్యాగియై
సంసారాపగహంసయై మెలఁగ నాశ్చర్యంబదే! జానకీ!

ఏ కార్థ ప్రతిపాదకంబులయి లోకైకోపయోగ్యంబులై
వాక్కుల్ పెక్కులుగాఁ గనంబడిన నవ్వానిన్ పృథావాదనల్
వీకన్ జేయఁగనేల? నిత్యమగు నీ లీలాపరంజ్యోతులన్
లోకాతీత భవత్పదాబ్జముల నాలోకింపనా జానకీ!

నీ మాయామయ నాట్యరంగమున నెంతే జీవితస్వార్థ మి
థ్యామోహాత్మక పాత్రధారినయి, 'నిత్యంబౌనిదే' యంచు నే
నేమేమో యొనరించుచుండినను దల్లీ! నిన్ను శ్రీరాముఁ గా
నామోచ్చారణతో భజింతుఁ గరుణన్ బాలింపుమా! జానకీ!

పారములేని సంసరణవారిధి నీది తరించి, మోక్షమున్
జేరఁగఁజాలు నెంతటి ప్రసిద్ధసుధీయుతులైన లేరు; త
ద్భారము నీ పదాబ్జములపై నిడి శాశ్వత మోక్షరాజ్యమున్
జేరనివారులేరు, కరుణింపుము దాసుని నన్ను జానకీ!

అలవాల్మీకియు, రామచంద్రుడుగను నీవావాయుసూనుండును, మూ
ర్తుల నామంబుల వేఱువేఱుగ గనఁగాఁ దోపింతువేగాని, ని
శ్చల భవ్యాత్మ నఖండ తేజముగఁ బ్రజ్ఞాశాలి ధ్యానించునను
జ్వాలమైమెఱపౌను బ్రహ్మమయ్యదియె మోక్షస్థానమున్
జానకీ!

ఈవే సత్యము నీదు నామమె శివం బీదృశ్య సీతాసతీ
శ్రీవేషంబది సుందరంబుగద, దూరీకృత్య మాయాజగ
ద్భానంబై, నిగమాంతగోచరమహత్త్వంబై ప్రకాశించు నీ
వైపీశక్తి యనంత మవ్యయ మనాద్యంబౌను శ్రీజానకీ!

నీ కిష్టంబగు తోలుబొమ్మల నిలన్ సృష్టించి, యందందు నీ
వేకైకాత్మ వెలింగి మించెదవు, తల్లీ! హాసిలో నజ్ఞ తా
లోకానీకము 'నేను నేన'ని యొనర్చున్ గర్మసందోహ, మా
త్మైకప్రాజ్ఞులకు తాను నీవయయి, యెంతే నిల్చు శ్రీజానకీ!

చినిఁగిన దుస్తులన్ విడచి, చిత్తము రంజిలు క్రొత్తదుస్తులన్
గాని యొకరీతి, బాల్యమును గోల్పడి దేహ మవస్థలందు, మా
ర్పును గనురీతి శీర్ణతను బొందిన కాయమునూడ్చి నూతనం
బనఁబడు చేనుపొందు, స్థిరుఁడాతఁడు జీవుఁడనంగ; జానకీ!

భ్రూమధ్యంబున నిశ్చలంబయిన చూపున్ నిల్పి, శ్రీరామ పా
దామోదాంబుజయుగ్మతిగ్మసుధనాత్మన్ గ్రోలి, యానందసౌ
దామిన్యాంతరదీపితుండగుచు నద్వైతాత్మతత్త్వాన, హృ
ద్వ్యోమాంతశ్చరుఁ డెవ్వఁడో, యతఁడె ధన్యుండన్న శ్రీజానకీ!

నాకుఁ గల్గిన కామభోగమనమున్ నాశంబు గావించి, యే
యేకాలంబులఁగాని నాహృదయ మన్యేచ్ఛారతిం బోక, ని
న్నేకై కావిమశక్తినిన్ గొలుపఁగా నేరీతి రక్షించెదో!
నాకర్మంబు లవెల్ల నీయనుఁగులన్ వర్తింపఁగా జానకీ!

మాయన్ మర్మములేని భక్తజనమమ్మా! యంచు నీకాళ్ళక
త్తై, యిందందుఁ జరింపనీయదుగదా! ధ్యానోద్ధతిన్ యోగు లా
త్మాయత్తంబగు నాదిశక్తినని యంతస్సీమ నర్చింప రే!
బ్రహ్మానందమ వీవెయం చెఱుఁగరుఁగాదా! జ్ఞాని; శ్రీ జానకీ!

కాయంబియ్యది పాంచభౌతికము, మృత్కాంతాది సంసారమే
మాయాయోగాత్మక రూపకంబగు, జగద్వ్యాపారముల్ మిథ్యగా
నానామ్నాయములెల్లఁ జెప్పునుగదా! యీరీతి శ్రీ రామనా
మాయత్తంబగు సుస్థిరాత్మ యొకడే యధ్యాత్మమౌ; జానకీ!

అమలజ్ఞానముఁ జిత్తశుద్ధియును నాత్మానాత్మ తత్త్వార్థ భా
వముఁ గాంక్షించు నతండు భక్తిమెయినంబా! యంచు నీ
పాదప
ద్మములే దిక్కుఁగ నాశ్రయింపవలె;సీతారామ నామామృత
ప్రమదాస్వాదనఁ జేయఁగావలె, స్థితప్రజ్ఞుండునై జానకీ!

సూర్యోద్భాసిత దివ్యవంశవిభవక్షోణీధవుం డాద్యుఁడున్
గార్యాకార్య వివేకమూర్తియును బ్రజ్ఞానాత్మ తేజోబలుం
డార్యానార్య విచార్యమాణ సుమతివ్యాపారుఁ డా రాముఁడే
వర్యుండై గురుదేవుఁడై పరముఁడై పాలించు నన్ జానకీ!

నీపాదాబ్జము నాహృదంతరమునన్ నిత్యానుసంధానమై
ప్రాపై నిశ్చల నిర్వికార పరమార్థవ్యాపకంబై, యవి
ద్యాపాథోనిధి పోతమై, పరమలక్ష్యంబై, యహంబ్రహ్మ త
త్త్వాపూర్ణంబయి మత్సముద్ధరణఁ జేయం గాల్తు, శ్రీజానకీ!
నీవె నిజమ్ముగా నెదురనిల్చినదైన నెఱుంగలేని మా
యావరణమ్ము నామతి, యనంత మహోమహిమాస్పదంబు నీ
భావము, జ్ఞానరూపక విభాకరదీప్తి నొసంగి నాకుఁ ద
ద్భావము, 'త్వంపదార్థ' మని'నర్తు'నఁ జూపఁగదమ్మ! జానకీ!
అంబా! నీదు పదాంబుజాళినయి సత్యాన్వేషినై, రామనా
మంబే నా రసనాగ్రమై వెలయఁ గర్మల్ వాసియున్ స్వస్వరూ
పంబున్ గాంచుచు శాశ్వతంబయిన తద్బ్రహ్మానుసంధాన సౌ
ఖ్యంబున్ బొందెడు భాగ్యమీవె యిడఁగా నర్థించెదన్
జానకీ!
కోటిదివాకరప్రభలఁ గూడిన యొక్కయఖండదీప్తి; లో
కాటనఁజేయు, నందలి మహత్తర చేతనశక్తి వీవుగాఁ
గోటికొకండు గాంచఁగలుగున్ భవవార్థినిదాటి నిల్చి; నా
బోటులకౌన యాస్థితిని బొందఁగ నీ కృపలేక; జానకీ!
ఒకచోటంబడి యొక్క దారువుగను, వేఱొక్కండు వేఱేట; వా
రక సంద్రమ్మును జొచ్చి యొండొకటి చేరంగూడి
కొన్నాళ్ళకే
యొకటైనన్ విడిపోవుచుండుఁగద, నోహో! దంపతుల్ సంపద
ప్రకరంబుల్ భవవార్థి నిట్లియగుచున్ భాసించు శ్రీజానకీ!

మనమానిల్వఁగఁబోదు, బుద్ధిగుణమానావమానము మో
ద్వేగమా
సనమా యస్థిర, మింద్రియప్రకృతులా చంచత్తులా, ధ్యానసా
ధనమానాగదు, మోహపాశతతిమానా ర్భాగ్యమున్ జూపు, నే
మని చెప్పంగలవాఁడ? నీపగతిసుమ్మా! యార్తుఁడన్ జానకీ!
అరిషడ్వర్గ మహేంద్రజాలనిపులతో నారాటమున్ జెంది, య
స్థిరమౌ మామక చిత్తవృత్తిని నినున్ సేవించి భావింపఁగాఁ
దరమే! నా మొఱ నాలకించి, స్థిరచిత్తంబిచ్చి రక్షింపుమా!
గురునైన బరమైన నీవె యనుచున్ గొల్తున్ నినుఁ జానకీ!
నీ కృపయున్నచోఁ గదలి నింగిఁజరించు నినుండుఁ జంద్రుఁడున్
నీ కృపలేనిచోఁ గదలనేరదుగా తృణమాత్రమైన, ము
ల్లోకములున్ ద్వదీయ శుభలోకవుఁగాంచు నిరీక్షసేయు, నం
శా! కటణింపఁ ద్రుంపఁ బరమాద్భుతశక్తివి నీవు జానకీ!

తాపక దివ్యమై జనవిధానము కోటిదివాకర ప్రభా
ప్రాపరణమ్ముగాఁ గ్రుతివాక్యములుఁ స్మృతులుఁ వచించుఁద
ద్భానము యోగులే యెఱిఁగి ధన్యతఁగాంతురు,
నీదు సత్కృపఁ
గానలె నంను గోరుటయెగాని యెఱుంగ మజ్ఞోంశు, జానకీ!
జీవుఁడు దేహధారణము చేసినయంతనె శత్రులార్గురున్
గావని మెప్పఁ జుట్టెదరు, కష్టసుఖాదికమైన ద్వంద్వముల్
దావలమొప్ప నాపహీలుఁ దాత్త్వికు లీభవభార మెంతయున్
దావక పాదమందిడి గదా! సుఖియింతురు, తల్లి! జానకీ!

మానముపోవనిమ్ము, ఘనమాన్యతలందఁగనిమ్ము, లోకులున్
దీనుఁడనంగనిమ్ము, కడునిశ్చలుఁడంచు వచింపనిమ్ము, నే
మానక రామనామమునె మానసమందు స్మరించుకొందు, నా
త్మానుభవంబునొంది చరితార్థుఁగాఁ గరుణింపు జానకీ!

కలికాలమ్మున మంత్రయంత్ర జపదీక్షాసక్తి యెవ్వారికిన్
గలుగంబోవదు, సాహసించి యెవఁడైనన్ సిద్ధమే సన్న[illegible]
నిలువన్నేరఁడు. సర్వభూతగణముల్ నీమూర్తులే యంచు ని
శ్చలభక్తిన్ నినుఁగొల్చు సాత్వికునకే సౌఖ్యంబు శ్రీజానకీ!

రూపకలక్షణంబుల నిరూపణఁజేసిరి శాస్త్రవేత్త, లా
రూపకముల్ భవత్కపటరూపక రూపక రూపసంతతిన్
జూడఁగలేవు లేశమును, సూరిజనంబులు లక్ష్యలక్షణా
వ్యాపృతిఁ గూర్పలేకయె జోహారు లొనర్తురు నీకు; జానకీ!

ఎప్పటికైన నీతనువు నీడ్వకపోవరు కాటిలోనికిన్
దప్పదు నేను నీదనెడి తత్త్వమెఱింగిననాఁడె నీపదం
బొప్పుగఁజేరి. శాశ్వత మహోన్నతి నందెద, నింతమాత్రము [illegible]
జెప్పఁగదమ్మ! తాత్త్వికవిశేషరహస్యము నీవు; జానకీ!

మును నేఁజేసినదానికిన్ సరిసుఖంబుల్ దుఃఖమున్గల్గ, నే
నునకున్ గల్పనఁజేయు దీవనుచు నెందెన్ జ్ఞాని నిర్లిప్తుఁ డా
దిని కర్మంబులఁ దత్ఫలంబులను నెంతే నీకు నర్పించి, సా
ధనలోనన్ గృతకృత్యుఁ డాపయునగున్, ధాత్రీసుతా! జానకీ!

తరమే సన్నుతిఁ జేయ నీదు పదతత్త్వజ్యోతి, నాత్మైక గో
చరమై, కోటిరవి ప్రకాశమును మించన్, సర్వజీవాత్మలన్
స్థిరమై, దేవమునీంద్ర భక్తగణ సంసేవ్యంబునై, బ్రహ్మమై
పరలున్ సర్వచరాచరాంతర బహిర్వ్యాప్తంబుగా జానకీ!

నాదుష్కర్మ ఋజార్తినాశమది యైనన్‌గాని యీ సంసృతిన్
ఖేదంబంతయుఁబోప, దాపయినిగానీ నీ పదాబ్జంబు, లా
మోదావాప్తిగ నామనఃఫలకమున్ బొందంగ రావేమొ? నీ
వీ దీనున్ శుభపథంబుసూపి దయతో నేలంగదే! జానకీ!

కామములేక జీవితనికాసమె లేదు, స్వధర్మ దీక్షలో
నేమముపాటులేక, తనయిచ్ఛను నౌచితిఁగల్గి పొందుమన్
నీమముతోడ నన్నిఁటిని నీకు సమర్పణసేయువాఁడె, ని
ష్కాముఁడు భక్తితత్పరుఁడు శాంతుఁడు ప్రాజ్ఞుఁడువాఁడె
జానకీ!

కామము కర్మమున్ గలియఁగల్గును జన్మము, పాపపుణ్యముల్
గామముచే జనించుఁగద! కామము నే విడుపంగ నిచ్ఛలున్
సేమముగల్గి, నిశ్చలతఁ జెందిన నిస్తులచిత్తశుద్ధిమే
ధామహిమాన్వితుండనఁగ తత్త్వమెఱింగి తరించు జాకకీ!

మాతవు నీ వొసంగితివి మానవదేహము, దీని జన్మకున్
బూతమొనర్పఁగాఁదగిన పుణ్యము తారకనాము, ము
ద్ద్యోతముగాఁగఁ దత్స్మరణమొప్ప వెలింగెడువాఁడె కర్మసం
జాతమువాసి ముక్తుఁడయి శాశ్వతుఁడౌ నినుజేరి, జానకీ!

వేదార్థంబులు శాస్త్రవాదములు భావింపంగ నీతత్త్వసం
వేదిత్వంబునకెల్ల మూలములుగా వెల్గొందుఁ, దథ్యంబు, త
త్సాధనప్రక్రియ నాదు మందమతికిన్ స్ఫురింపఁగాఁబోదు, నీ
పాదంబుల్ భజియించు భక్తుఁడ నెటుల్ పాలింతువో! జానకీ!

సలలిత రామనామ మధుసౌరభ పల్లజగంబులందు, ని
ర్మలముగ భక్తహృత్కుసుమ సుందరగంధముగాఁగ నీచరి
త్రలె నెమొసరించుఁ; దత్పరమతత్త్వ మెఱుంగుటనాంజనేయుఁ డీ
కుల్మలవిడంవంగు మిమ్ములను బూజ్యుఁడు ధన్యుఁడు తాంగా,
జానకీ!

నీపాదాబ్జమరందబిందువయినన్ శ్రీకందు నేభాగమేన్
బ్రాప్తింప, నాహృదయంబునన్ జిలుకుముంబా! దాననాయాత్మసం
సేవింపన్ బరతత్త్వమున్ దెలిసి, నేనే నీవుగా నయ్యెదన్
బాంపాపశోప విపాటనాపటిమ సత్త్వాప్తుండనై జానకీ!

హృత్పద్మాక్షేత్రమునందు నీలతను బ్రాంచిస్తభవ్యదివ్యాకృతిం
[illegible]నుప్, శ్రీరఘురామభక్తి పరమానందాబ్ధిగంభీరతద్దోహాబ్ధా
[illegible], [illegible] [illegible]మస్త్రాతంబు సౌంపార, నీ
[illegible] [illegible]ర్త్యగ్చ్చన వానిపు[illegible] బలిపెదన్ బాలింపవే! జానకీ!

[illegible] సంపదలు నేలఁగోరుటలు? నాయుష్థార్జనన్ [illegible]
[illegible] [illegible] [illegible]గనేల, బరిపూనందప్రదంబ్జన నీ
[illegible] [illegible] నిన్ను నిల్పియు సుదార్గ్యగింతు, సద్గాని స్వ
[illegible] [illegible] సంపదల నిచ్చిల్ గుట్టువుమా! జానకీ!

నిను నిత్యంబు ననుష్ఠానంబును మదిన్ సేవించి, ప్రార్థించుచే
పనిగానున్న మహాత్మ నిశ్చలతమన్ వైరాగ్యమున్ గల్గ నీ
ఘన సర్వాంతర దీప్త తేజముఁ గనంగాఁగల్గు బ్రహ్మానుభూ
తిని నేనందఁగఁదగ్గ యోగ్యతఁ బ్రసాదింపఁగదే! జానకీ!

శ్రీరామ జయరామ జయజయరామ

ధర్మ బోధిని

ఈ జగతీస్థలిన్ జనన మెన్నఁడుఁ గల్గెనొ, నాఁడె నిర్ణయం
బై, జతఁగూడి, కాలమునకై తఱివేచి చరించు మృత్యువు; ప
వ్యాజ భసత్కృపావిలసితాత్మ నెడన్ గడు దూరమౌను, నీ
రాజనమిచ్చి, యంతమున రాముని జేర్చునుగాదె! జానకీ!

రమణీరత్నమవీవు, రాజకుల సద్రత్నంబు రాముండు, మి
మ్ము మనఃపీఠిని నాంజనేయుఁడు సదాపూజించు సద్భక్త ర
త్నము, మీమువ్వుర నాత్మరూపులుగఁదత్త్వానందుఁడై మీచరి
త్రను కావ్యమ్ముగఁ బాడె నాదికవి రత్నంబీ భువిన్ జానకీ!

కుటిలాత్ముండు కుమారుఁడై జననికిన్ ఘోరాపచారంబు, నె
చ్చటనేనిన్ జరిపించువాఁడొకఁడుతో చన్వచ్చు, నవ్వానికిన్
గటువై హానిఁదలంచు క్రూరజననిన్ గాంచంగలేమమ్మ! నీ
పటుతేజోంశమె సర్వమాతృహృదయోద్భాసంబుగా!

జానకీ!

కోటికి నొక్కరుండయినఁ గుత్సితపుత్త్రుఁడు పుట్టవచ్చు నే
కోటియుఁ గుత్సితాంబయయి పుట్టదు, పుట్టఁగ లేదటంచు,నా
ర్భాటములేని శంకరుని పల్కు లసత్యములౌనె? స్త్రీస్వభా
పాటన చేయు నీ మహిమ నాత్మ నెఱుంగఁ దరంబె! జానకీ!

తనయుల్ గళత్రవర్గాదులన్ నలిపి, 'స్వాత్మ శ్రీయె యీ పుత్త్రుఁడం
చును సర్వస్వసమర్పణన్ గులుకుచుం శుద్ధాత్ములై యొప్పుఁ త
ద్ధన్య మాతాపితృ దివ్యమూర్తులకు సత్యంబైన సామ్యంబు లే
దనఁగాఁ జెల్పదె రామగాథ భవదీయాధారమై; జానకీ!

జనకుఁడు కోపగించినఁ బ్రసాదముతో నొడిఁ జేర్చి, మించు భీ
తినిఁ గడుఁ బ్రోలి, వాంఛలను దీర్చియుఁ దజ్జనకున్ బ్రశాంతుఁగా
నొనరుచు తల్లి కీఁడయిన నొక్కటిగల్గునె? కుత్సితున్ సుపు
త్త్రునిఁ గనవచ్చుఁ గాంచుదుమె తుచ్ఛమతిన్ జనయిత్రి; జానకీ!

దాసినిబోలె తల్లిని నెదన్ దలపోసి, యసహ్యమైన యే
బాసలనైన నాడఁజగువాఁడును, జంపఁగనైన సిద్ధమై
మోసమొనర్చు కుత్సితుఁడు పుట్టఁగవచ్చు జగాన; నెందుఁ బే
రాసలనైనఁ గుత్సితపుటంబ జనింపదుగాదె! జానకీ!

జననంబందినదానికిన్ ఫలము విశ్వాసంబు సంధిల్లఁగా
జననిన్ దండ్రిని సేవలన్ దనుపుటే సర్వార్థసంసిద్ధియౌ
నని సూర్యుల్ వచియింప, రాముఁడమలాత్మానంద చిద్రూపుఁడై
యున్నను, దత్సేవలఁ జేసె ధార్మికులకుం బ్రోత్సాహమై; జానకీ!

శ్రుతులన్ శాస్త్రములన్ బురాణములసంశోధించు
ధీమంతుఁడై
సుతపస్సాధ్యమహత్వ శక్తియుతుఁడై, సూరాగ్రగణ్యుండునై
ప్రతనిస్తాపకుఁడయ్యు రావణుఁడు జారత్వంబునన్ నాశమై
గతిఁగోల్పోవఁడె! నేటి మానవు లెఱుంగన్ రాదె శ్రీజానకీ!

వినయవిధేయతల్ గలిగి, విజ్ఞతఁ గల్గి, సుమేధఁ గల్గినన్
ధనము సుఖంబులేకునికి, ధర్మవిరోధికి మందబుద్ధికిన్
గానకొని సర్వసంపదలు గోరకయే నొసఁగేయుచుండుటల్
గనఁ గడువింత; యిట్టిదియెగాదె పురాకృతమన్న; జానకీ!

ఒక్కటిరెండుగా నెటులనో సమకూరిచి తృప్తిఁజేయఁగాఁ
బెక్కువరాలఁ గోరెదరు వేమరు మ్రొక్కులు దీర్పఁజూతు, రా
షక్కి పణోస్విధానముల భక్తియు రక్తియు ముక్తియబ్బునే
చిక్కని రామనామ మధుసేవ నొనర్చనఁగాక; జానకీ!

జగతీవీరపరాగ్రగణ్యుఁడగు రాజన్యుం బరీక్షించి, శ్రీ
విగ సర్వార్పణబుద్ధి భర్తృమతివై పెండ్లాడి శ్రీరామునిన్
మగుఁటల్ నేఁడు భవత్కథామహిమమున్ బారాయణన్
జేయఁగాఁ
దగుఁగాదే! యదిమొక్కుటేయిడు జగత్కల్యాణముల్;
జానకీ!

సేవకవృత్తిమాత్రమున జీవనమున్ నడిపించుకొంటకే
యీవివిధార్థవిద్యలుఁ బరీక్షలు వీనిఁ దరింపఁగా, నహం
భావము లేల? రాఘవుని వర్తనమున్ భయుకీయ శీల గ
ఱావిధులెల్ల మానవులు గాంచి తరింపఁగ రాదె? జానకీ!

మానవజీవితమ్మునకు మానముదక్క మఱొండులేదు; స
న్మానము నిల్పఁగాఁదగిన మానవతీ జనతా శిరోమణీ
ప్రాణమవీవు; నీ చరిత భవ్యసతీస్మృతిగాదె! స్వేచ్ఛకై
పూనినెనంగు స్త్రీజనము పొందునె సౌఖ్యము నేఁడు? జానకీ!

ఎంతటి మూఢమానవున కేనియు జారగుణం బసత్య మ
త్యంత మదప్రవర్తనము, స్వార్థపరత్వము, హింసయున్ సదా
సంత మహాఘమూలములటంచు మనంబునఁ దోపకుండునే
యింత యెఱింగియున్ విడఁడు హీనగుణంబు నరుండు; జానకీ!

అనయము నిన్ను రాము నెదయందిడి, భద్రగిరీంద్రమందు మీ
ఘనతర దివ్యమూర్తులను గాంచి, ప్రతిష్ఠనొనర్చి, రత్నభూ
షణము లొసంగి మిమ్ము తుల సత్కవితన్ వెలయంగఁజేసి, గో
పనకవి 'రామదా'సనెడి సార్థకనామముఁగాంచె జానకీ!

నీ పదపద్మ దర్శనము నిర్మల భక్తునకే లభించు, నే
యోపదలేని దేహికి మహత్తర భక్తి లభించుఁ, జిత్తసం
తాపము లేనివారలకు దైహికపుష్టి లభించుఁ, ద్వత్కృపో
ద్దీపిత భాగ్యవంతులకుఁ దేనికి కొరికయున్నె? జానకీ!

సాత్త్వికుఁడైన ప్రాణహిత సజ్జనుఁడొండు లభింపలేదు, నీ
తత్త్వమెఱుంగు సద్గురుఁడు దారిని జూప లభింపలేదు ప్రబ
హ్మత్వము నొందునాశయును మానసమున్ విడువంగఁ

బోదు, నా

స్వత్వము సర్వమున్ భవదుపాత్తముగాఁగ భజింతు జానకీ!

లౌకిక భోగసంపద, విలాసములున్ మది బట్టి యూపినన్
వీఁక నెదిర్చి తృప్తి మెయి విశ్వమదెల్ల భగన్మనోహరా
స్తోకవిలాసమే యనుచు, సొంపుగ భర్తకు శాంతిఁ గూర్పుచున్
గాఁకలులేని కాంత గలుగవలె భర్తకు నెన్న జానకీ!

జారత్వంబును జోరభావమును హింసాతత్త్వ మూర్ఖాళికై
గ్రూరత్వంబు నసత్యవర్తనము, విజ్ఞుల్ మెత్తురే? యే మహా
చారంబైన సహించునే? సుచరితా సాధింపవే! ధర్మపున్
సారం బివ్విధియందు లోకములకున్ జాటింపవే జానకీ!

కవితల్ నేర్చిన దానికిన్ ఫలము భక్తిశ్రేణియో యోషా! యనన్
విసరింపందగు నీ మహచ్చరితముల్ వేమారు; తత్సారసం
భవపీయూషముఁ గ్రోలఁగావలయు, శశ్వత్సౌధ
సాంగత్యమున్
భవసార్థక్యము నందఁజేయవలె, నంబా! భక్తుఁడై జానకీ!

తల్లియుఁ దండ్రి యన్నలును దమ్ములు నెచ్చెలులాలుబిడ్డ లిం
కిల్లును ధామములున్ బదవులెంతయు నామరణాంత సత్యముల్
సల్లలిత ప్రకాశయుత శాశ్వతసత్యము నీ స్వరూపమే
యెల్లర కెల్లవేళలను ధ్యేయము మోక్షదమౌను జానకీ!

అద్వైతైశ్వర్యసమృద్ధి, యా నిగమశాస్త్రార్థాళి బోధంబు, వి
స్పష్టప్రక్రియ నుపాసనమ్ము, నటు లేశంబైన లేకుండినన్
గష్టం బింతయుఁ గల్గఁబోదు; దిక నిష్కామ్య ప్రకాశాత్మలో
దృష్టిం గల్గిన నీ పదార్చకుఁడనై యుందున్ బాల్యంబిదే జానకీ!

శ్రీరామ జయరామ జయజయరామ

కలిధ్వంసిని

రామునికంటెఁ బూర్వము పరంబునసైనను సర్వమానవ
స్తోమము నోముపాలసనిఁజూపము; కాని, కలిప్రభుత్వ దు
ర్నాములు పాములై ద్విజులఁ గారియవెట్టుచు, వేదనిందలన్
గాముకులై నవారలనె గాంచుచునుంటిమి నేఁడు జానకీ!

ఋణములఁ గోటికిన్ బడగలెత్తినవాఁడె కుబేరమూర్తి, దు
ర్గుణముల వేశ్యకున్ భరముఁగొల్పు పతిఘ్న సతీమతల్లి; మా
తను జనకున్ దృణంబులుగఁ దాకినవాఁడె సుధర్మవేత్త, నే
గణుతి యొనర్పఁజాలఁ గలికాలవిశేషము లింక; జానకీ!

ధనమే ప్రేమ, ధనంబె ప్రజ్ఞ, ధనమే తత్త్వార్థనిష్ఠతఁగా
ధనమే ధార్మికచక్రవర్తి, ధనమే దైవంబుగా. స్వార్థజీ
వనమే శక్తిగ. హింసయే మనువుగా వర్తించు నీ కాలమం
దున సాధుప్రజజీవితంపుగతి వెందున్ నీవె! శ్రీజానకీ!

జాతిమత ప్రభేదములు సజ్జనభావములుల్ నశించె, దు
ర్నీతి దురన్నపానములె ప్రీతినిఁగొల్పెడి. వ్యక్తిభేదముల్
పూతములయ్యె, సాధుగుణపుంజములెల్ల నిరాశ్రయంబులై
ఏతటి నున్నవో యెఱుఁగ మీకలికాలములోన; జానకీ!

పెద్దలు పిన్నలుల్ బుధులు విజ్ఞులు ప్రాజ్ఞులు నావిచక్షణల్
రద్దయిపోయె. సత్యము విరాగముచే వనవాసియయ్యె, నా
సుద్దుల కర్థభాసములె శూన్యములయ్యె, కలిప్రభావ మి
ట్లద్దిర! సేవ లార్థికమె యైనది నేటి జగాన; జానకీ!

అవతారమందగు రాముఁడే యటుల నాయాకష్టముల్
పొం

నవమూర్తియంపగువాఁడు ధార్మికపథానన్ బోవుచున్
భవనాశాన్నిధి నీ కలిప్రకట దుర్వారంబులో కష్టప
చవిఁజూచందగు నెట్లు? నీ కరుణయే సర్వంబు శ్రీజ

జాతికి విప్రులయ్యుఁ, గటా! సంధ్యలవాప్పుటఁగూడ
ర్జాతి దుర్వన్న పానముల సంగతి నొప్పుచు, ప్రాణాం
పూతములంచు నేర్చి, యటువోపక మూర్ఖత వేదశా
ఖ్యాతిని పెట్టుచుంద్రు, కలికాల నిశాచరులౌచు; జా

మానము గల్గినట్టి బుధమాన్యుల కీ భువిలోన శక్తి
గాని ఋణంబుకంటె నధికంబగు నారకమొందు గల్గ
దీనుల రక్షణంబునకు దీక్షవహించిన నీవు రాముఁడున్
గానకయున్న నీ కలియుగంబున దిక్కెవరమ్మ! జాన

అచ్చపు రామభక్తుఁ డితఁడౌనని చిత్తము పల్లవింపఁ
మెచ్చిన నీవె మెచ్చవలె, మిక్కుటమై తగులేమిఁ
నిచ్చిన నీవె యీయవలె; నీకలి నీచుల వేడఁజాల,
సచ్చరితంబుఁ బాడుకొని సంతస మొందుచు నుందు,

అంబా! తాపకశక్తిఁజూప సమయంబై యుండె, సత
ర్మంబున్ మూలలడించి, కాంతయును నర్థంబె ప్రధా
డంబంబుల్ మితిమీఱె మ్లేచ్ఛతలె చూపన్ గౌరసం
చంబౌ దుష్టజనంబు నెవ్విధిని సంహారింతువో? జాన

నీ మహిమం బెఱుంగని వినీతుల దానవులన్ వధింపఁగా
రాముని ప్రోత్సహించుట కరంబు ఘనంబె? త్వదీయభక్తులన్
వేమరు బాధలన్ జొనుపు నీచుల మాయ లడంచి మించఁగా
నీమముఁబూనుటే ఘనము; నీకిటు జాలమ దేల? జానకీ!

మాయలు గారడీలుఁ గనుమాపులుఁ జల్లని గొంతుకోఁతలున్
మాయమ! చిట్టితల్లి! యనుమానము లేలనె? కన్నతల్లి! రా
వే! యని చెట్టఁబట్టుటలు, విజ్ఞునిబోలిక విరాగిరై వడిఁ
దీయని మాటలున్ గలివిధేయుల చేష్టలు నేఁడు, జానకీ!

పామరవర్గతోషణము, పండితపేళన, మాతృవాణిపైఁ
బ్రేముడి లేకపోవుటయు, భేషజయా నల పాషాణజారిణీ
ప్రేమకు లొట్టలేయుటయు; విజ్ఞత శూన్యవచఃప్రసంగముల్
కామధనప్రధాన కలికాలవిశేషము లివ్వి, జానకీ!

ఒక బాణం బొకమాట యొక్కసతి తా నొక్కండె వీరుండునై
సకలార్థంబుల మానవావళికి దృష్టాంతంబుగానైన స
ర్వకళాపూర్ణుఁడు ధర్మమూర్తియల శ్రీరాముండె, సద్భక్తస
త్వరులన్ గావఁగఁబూనుఁగాక! కలిభీతిన్ మాన్పి; శ్రీజానకీ

'సడిసేఁకంటె మేలగును చావ'ని యందురుగాని, నీచుఁడై
స్వార్థపరుండైన లోకమున భక్తులఁదిట్టి ప్రసిద్ధుఁడౌటకే
గణకోరి భ్రష్టమార్గమునఁ గావరమెక్కి చరించు, వాని నీ
వసుగుసఁద్రొక్కి, 'ధర్మమె జయంబ'ని చాటఁగరాదె జానకీ

ఐహికసౌఖ్య మందఁగల యట్టిదె వాంఛితమంచు నాస్తికుల్
మోహముఁబుట్టఁ జెప్పుదురు. మూర్ఖుల నమ్ముదు
రట్టివాక్కుల; లా
ద్రోహుల బారినుండి పడిదూరముగా నను నెట్టుమమ్మ! నీ
వే హృదయాన నిల్చి కలిభీతుల మాన్పఁగదమ్మ! జానకీ!

పదుగురు బాగుఁగోరిన శుభంబగు నొక్కెడ నీకటంచుఁ గో
విదులు వచించు మాటలవి వింతగ నిక్కలికాలమందు, నే
పదుగురకైన హింసలిడువాఁడె ఘనుండయి వెల్గుచుండె, న
య్యది క్షణభంగురంబయి యిహంబుఁ బరంబున నేస్చ జానకీ!

అమ్మా! క్రూరపిశాచ మానవుల దౌష్ట్యమ్ముల్ మతభ్రష్టవా
దమ్ముల్ గాంచి వినంగలేక యరరే! 'ధర్మమ్ము వేదమ్ము లో
కమ్మున్ నిల్పఁగఁజాలురా!' యనుచు, నెక్కాలంబు
సంప్రదంబై
యిమ్మై ఘోషలు వెట్టుచున్నను వినం డెవ్వాఁడు; శ్రీజానకీ!
అరయన్ భారతవేషభాషలును నాహారంబు లాచారముల్
భరమైపోయెను భారతీయులకుఁ, బూర్వప్రక్రియల్ హేళనా
కరమైపోయిన నవ్యనాగరికతాకౌటిల్య ముత్కృష్టతన్
పరఁగెంబో! కలిలోన జాతిమతముల్ భ్రష్టంబులై జానకీ!

కాలంబెన్నఁ గలిప్రభావజనితాజ్ఞాన ప్రభూతంబు, ధ
ర్మాళిన్ జెప్పుదు రర్థకామ పరతంత్రవ్యాప్తదుర్నీతి నే
మాలన్ వీడరు, దేశభక్తులును దేవున్ గొల్చువారున్ బ్రభు
త్వాలన్ గల్గినవారు వారె యటవహ్వా! చిత్రమా! జానకీ!

ఒక ధర్మాత్ము నధర్ము(గాఁ దెలుప నెన్నో మాయలం

గూర్చుచున్
వికటంబైన యసత్యముల్ వలుకుచున్ వేధించు నీచావళీ
క్రకచుల్ తామె సమున్నతాధికృతులన్ రాణించు

చున్నారు, నీ
వె, కలిప్రాభవనాశమున్ జెలుపరావే! కావవే! జానకీ!

తల్లికిఁ దండ్రికి మీఁదయిన దైవము లెందును లేరు లేరటం
చెల్లెడ వేదమాత వచియింపదె! వారల భవ్యసేవలం
దుల్లము నిల్పి, తృప్తులుగ నోగిరమైన నొసంగనట్టి, యీ
క్షుల్లక దుష్కలిప్రజలకున్ సుగతుల్ గలవా కొ(? జానకీ!

సత్యము ధర్మమంచు సువిశాల సభాంతర వేదికావళిఁ
నిత్యము ఘుర్ఘురించు నవినీతి జనంబులు; సాధుహింసలన్
దైత్యులువారె, స్వార్థపరతంత్రులు; నేటి కలిప్రభుత్వ దు
ష్కృత్యము లిన్నియన్నియని చెప్ప(గనోపు నెవండుఁ? జానకీ!

భారతదేశ మెన్న(డు నుపద్రవమన్నది లేక, ధర్మసం
స్కారము తాత్త్వికోన్నతియు(గల్గి వెలుంగ, మహాపతివ్రతా
వారమె కారణంబు. కలివర్తన లీపయి నెట్టి దుస్థితిన్
గూరుచునో? యెవండెఱు(గు? కుత్సితపాలురుగల్గ; జానకీ!

పాతివ్రత్యమె భారతీయతను నిల్పన్ మూల, మా ధర్మము
ద్ధూతంబై చన, నీ కలిప్రభులు స్వార్థుల్ కామమోహాత్మ దు
శ్చేతోవృత్తులు, స్త్రీ పవిత్రతకు నిస్తేజంబుగా, వారికిన్
స్వాతంత్ర్యంబని జాతినాశ మొనరింపన్ జూచిరో జానకీ!

మాయ నెఱుంగనట్టి గుణమాన్యులుఁ గోవిదులైనవారలున్
న్యాయము సత్యమున్ విడక నమ్రతనొప్పు మహాత్ములీ కలిన్
బాయని కష్టపాట్లు గలవారగుచుండిరి ర[illegible], జాతికిన్
మాయనిమచ్చగా నెఱుఁగు మానవుఁడే కరవాయె, జానకీ!

అరయఁగ ధార్మికులైనవారలకు నెందైనన్ మహాత్కష్టముల్
పరుసన్ జిత్తమునుల్కఁజేయు; ధనమే సర్వంబుగాఁ జూచుచున్
బరహింసాపరులైనవారలకు సర్వంబున్ సుఖంబట్టులై
వరలున్, జిత్రముతోర! యిక్కలియుగ వ్యాపారముల్; జానకీ!

నీతియు ధర్మమున్ గలిగి, నిర్మలభావముగల్గు పాండితీ
నేతకుఁ దగ్గ గౌరవము నిల్పఁగ నెవ్వఁడుఁగానిలేఁడు, దు
ర్నీతిపరుం డధర్ముఁడును నీచమనస్కుఁడు డాంబికుండె, స
త్త్వాతిశయుండుగా నెగడి యర్హతనొందఁడె నేఁడు జానకీ!

'ఆయుర్దాయమె యన్నమిచ్చు'నను వాక్యార్థంబు
వమ్మయ్యె, దీ
ర్ఘాయుష్మంతుఁడు దిండిలేక చనిపోనా కాలమైయుండె, నే
ఛాయన్ జూచిన మాయలే గలిగి మోసంబుల్ ఘనంబయ్యె, హా
రా! యీజంతుగుణంబు లెట్లురుఁ? బ్రజారాజ్యంబునన్
జానకీ!

కనకముఁ జూచిగాని, యధికారముఁ జూచియుఁగాని, మాయలన్
జొనుపుటఁ జూచిగాని, కడుసొంపుగ గౌరవముల్ ఘటింత్రు; భ
క్తుని నయమార్గవర్తనుని గోరి తిరస్కృతులాడుచుందు, రీ
చెనటుల నేమనంగల? నిసీ! కలికాలపుచర్య, జానకీ!

కాలము మారియుండుటనో, కర్మము మార్పులఁ
జెందియుంటనో
చాలఁగ మాయమానవులు సజ్జనహింసకులై, యహంకృతీ
శాలిశులై నవారె కనుపట్టుచు నుండిరి, నీతిబోధలన్
జాలరు పండితోత్తములు సైతము వారలతోడ జానకీ!

ఈశారీరక తుచ్ఛభోగములకై యీ యింద్రియవ్రాత మా
ర్చాచ్ఛైథిల్యములన్ దురాశలఁ బరేచ్ఛావృత్తులన్ బాంధవా
వేశాపూరిత రాగ : వముల జీవింపంగనౌ వార, లే
దేశంబందును శాంతిఁ బొందుదురొకో! ధీయుక్తులన్; జానకీ!

పరమార్థంబును దేశకాలవిధులన్ బాటింపఁగాఁబోక, యా
పరదేశీయ కుమార్గవర్తులగుచున్ భ్రష్టాత్ములై, నవ్య నా
గరకాఖ్యన్ దగి, భారతీయ గరిమన్ గాల్పంగ వేదమ్ములన్
గురులన్ నిందలఁజేయు నీచజనులన్ గోపింపవా! జానకీ!

అల భద్రాచల రామచంద్ర హృదయాబ్జావాసినై, సన్మనో
త్పల విస్ఫార శశిప్రభాకలితవై, భక్తావనోద్యోగివై,
కలిదోషాపహృత స్వరూపివయి, ప్రజ్ఞానంద చిన్మూర్తివై,
విలయాంతస్థిర దివ్యశక్తివయి నీవే నిల్వవే! జానకీ!

శ్రీరామ జయరామ జయజయరామ

చరిత్ర బోధిని

మాతా! నీయవతారతత్త్వమును దన్మాహాత్మ్యమూ శేషుఁడున్
జేతఃప్రీతిగ వేయిమోములను వర్ణింపంగ లేఁడన్నచో
నేతన్మాత్రుఁడనయ్యు, నాఁడు దధిబంధింపంగఁ జిక్కోఁడమెం
తో తాపత్రయ మందినట్లు వినుతింతున్ నిత్యమో జానకీ!

సుమతిక్షేత్రముగాఁగ, నిర్మలమనస్సున్ నాఁగలింజేసి, ధ్యా
నమె బీజంబుగ, జ్ఞానమూర్తివసునిన్ దాఁగాంచుటే పంటఁగాఁ
దమినద్దానిని రామచంద్రుఁడను తత్త్వబ్రహ్మమున్ గూర్చుచే
క్రమహా మోక్షముగా నొనర్చె మిథిలాకాంతుండు శ్రీజానకీ!

నీ కల్యాణము లోకసంగ్రహశుభానీక ప్రకాశంబు, స్వ
ర్లోకాధీశపథావనంబు, మునిరాడ్లోకాత్మ సంభావనం,
బౌ కైలాసనివాస దంపతులకున్ వ్యాఖ్యానయోగ్యంబు, సు
శ్లోకానందకరం బనశ్వరము నస్తోకంబు శ్రీజానకీ!

జనకుని మాటఁదప్పినను, సర్వమహీవలయంబు నేలినన్
మునుకొని రాముపద్దఁగల పూరుషుఁ డెవ్వఁడు? నీవునాతఁడున్
వనముల లక్ష్మణున్ గలిసి వర్తిలు టెంతయు భారతీయతా
ఘనతర సత్యధర్మములఁ గాచుటకోసము గాదె! జానకీ!

శత్రుఘ్నుండను బుద్ధి యాభరత సుజ్ఞానంబునందుండ, సౌ
మిత్రుండన్న సహామ్మునెంతయును బేర్మిన్ రామసద్బ్రహ్మతో
మైత్రిన్ గూర్చి, విదేహముక్తిఁ గనెనమ్మా!
యాసుమిత్రమ్మ; చా
రిత్రం బిట్టిదిగాఁగఁ దోఁచును ధరిత్రిన్ సత్యమై; జానకీ!

త్రైమూర్త్యాత్మక శక్తియుక్తుఁడగుచున్ త్రైలోక్య సత్కర్మ సా
క్షీమార్తాండగు సూర్యునన్వయమునన్ జన్మొంది నా శ్రీపరం
ధామున్ రాముని జిత్కళాత్వనియతిన్ గామించి ప్రేమింపవే
నీమాహాత్మ్య మెఱింగెనాహనుమయే నిత్యాత్మ్యఁడై; జానకీ!
జననంబందిన కొన్ని యేండ్లకటు విశ్వామిత్రమౌనీంద్ర సే
వనలో నాత్మకళాకృతిన్ జరగు నీ భాగ్యంబు పండించె, రా
ముని చిద్రూపము; కాన మీ కుశలవుల్ బోధాత్మలా గర్భస
న్మునిపాదార్చకులౌటఁ గోరితివి సంతోషంబుగా; జానకీ!
కేవల రామసేవకొఱకే యరుఁదెంచెను లక్ష్మణుండు, తా
నా విమలాత్మ నేని హృదయంబున నమ్మక, నిన్ను రామునిన్
సేవలఁదన్పి, యాగుహుఁడు స్నేహహృదంతర బాష్పవారితో
నావను జేర్చి మిమ్మనిపినాఁడు, మహాత్ముఁ డతండె జానకీ!
నాఁగటిచాలులోన జననంబును బొందిన నీకు మానుషీ
భోగములన్న లెక్కయొకొ? మోదము గూర్చెడు దేవదేవ తే
జోగరిమంబు రామపదశోభయె శోభనమౌచు శాశ్వత
స్వాగతమీయఁ, గానలకు సాగిన సాధ్వివి నీవు జానకీ!
వేదసతీ సతీ విమలవేషమునందిన నిన్ను లంకలో
నా దశకంఠరాక్షసుఁ డహో! యని యంత, రమింపఁగోరినన్
గాదని, వానివంశము వినాశమొనర్పఁ బ్రతిజ్ఞఁబూని, యి
మ్మేదినిఁబుట్టి రామునిలఁ మెట్టియుఁ దీర్చవె పూన్కి! జానకీ!

పాయసగర్భసూతి రఘువర్యుఁడు, నాఁగటిచాలు
వైయలకోతులాయెలుఁగులన్నియుఁగొల్వుడు
కాం

సాయపడెన్ ఖగం బుడుతసైతము; దీనిరహస్య
మాయణకర్త కే యెఱుక, మాదృశు లెన్నఁదరం

జగదానందసముద్భవంబు సుజనోత్సాహప్రకాశం
మ్యగ పూర్వార్థవిశేషపాప విలసద్వ్యాఖ్యాసమ
నిగమాంతోద్భవ తత్త్వసారము భవానీ శంకరస
జగదంచద్భవదీయ భవ్యచరితాశ్వాసంబు శ్రీజా

శైవధనుస్సు, బట్టుకొని శైశవమందున నాటలా
చేవకొలంది 'యింత'యని చెప్పఁదరంబె? మదాంధ
రావణు నొక్క వేలను గిరాటొనరింపఁగఁజాలె,
నీవటు రామపౌరుషము నిల్పిన సాధ్వివిగాదె! జ

ముల్లోకంబుల నేలఁగల్గు రఘురామున్ బిల్చి నిన్న
యుల్లాసంబును బొందెనో జనకుఁ, డా యుల్లాస
వల్లంతక ప్రియుఁగూడి కారషవులం దట్లుండ; యే
జెల్లుం బో? యతఁడెంత తాత్త్వికమహాసిద్ధుండో!

పచ్చని నిండుజవ్వనము పండిన రాజ్యసుఖాను భు
లోచ్చగ నాత్మలోఁదలఁచి, లోలతఁజెందక తంత్ర
సచ్చరితాత్మఁజేసి భువనంబుల నెల్లెడ సత్యధర్మ
నిచ్చలునిల్పె, రామధరణీపతి నీపతియౌట; జా

ఆలిన్ దల్లిని దవ్వులన్ విడచి, శుద్ధాత్మన్ సదా మీపద
శ్రీలన్ లక్ష్మణమూర్తి గొల్చుటది, హెచ్చైయెనఁ
గావచ్చుఁ, దా
నాలిన్ దల్లిని రాజ్యభోగములఁ బ్రత్యక్షంబుగాఁ జూచువాఁ
డై లేశంబుఁ జలించనట్టి భరతుండో ధన్యుఁడో జానకీ!

భరతుఁడు శాశ్వతంబయిన పద్ధతి యోజన జేసియే, మహ
త్తర పరరామపాదుకలఁదాల్చి శిరంబున; నిమ్మహామహీ
భరమును సర్వకర్మములు వానికి నర్పణసేసె, నాతఁడే
యరయ విరాగి తాత్త్వికుఁడు త్యాగియుధార్మికుఁడౌను
జానకీ!

నీకు ననిష్టమున్ దలఁచు నీమఁదుఁగూడ క్షమార్థియైనచో
సాఁకుదువంట, దానికొక సాక్ష్యము కాకసురారిగాథయే
వాకులు వేయునేల? శుభవర్తనులే సుహృదాళి, దుర్గుణ
స్తోకమె నీకు శాత్రవులు, శోభనదేవత వీవు జానకీ!

పురుషార్థత్రయ మెన్నఁడో విడుపఁగా మోక్షార్థులై చిద్విలా
సరతిన్ గాలముపుచ్చుమౌనులె జగత్సమ్మోహనున్
రాము సుం
దరుపై మోహముఁ జూపినారలట, త్వత్సౌందర్యమా రామునే
పరమానందపరీతమోహమున ముంపన్ జాలెనో జానకీ!

వ్యాజమొకండుసూపి వనవాసములన్ బ్రకృతి ప్రశాంతమా
హాజముఁ జిద్విలాసులగు దివ్యముని ప్రవరానురాగమున్
నైజసుఖానుభూతియు, ఘనంబుగ నందిరి నీవు రాముఁడున్;
మీ జతఁగొల్చు లక్ష్మణుని మేదుర భాగ్యమదెంతో ? జానకీ!

[illegible] యుత లోపాముద్ర యుష్మత్సతీ
[illegible] సంతసిలి, భాస్వత్సౌరభోపేత వి
[illegible] పుష్పముల నిన్నర్చించె, సాక్షాజ్జగ
[illegible] యటులన్ గావింపదే! జానకీ!

[illegible] రక్షశ్రేణి
యొకుమ్మడిన్
[illegible] లక్ష్మణుని నంతన్ దవ్వులన్
నిల్పి, రామ
[illegible] విశ్వరూపుడగుచున్ ఖండించె నవ్వారి స
[illegible] దెల్పన్ సత్యమో జానకీ!

[illegible] రాతిని నాతినిజేసె, నాపరం
[illegible] వినంగ దార్క్ష్యకులోద్వహ పక్ష
యుగ్మమున్
[illegible] రాముని నామ సంస్మృతిన్
[illegible] దాటె మహోదధి నెల్ల; జానకీ!

[illegible] శతకోటులు, రాముని సేవ జేయగా
[illegible] యేం భవత్పద దర్శనాత్త వి
[illegible] నారయ నాతని బ్రహ్మచర్య దీ
[illegible] యాత్మబలంబె గదమ్మ! జానకీ!

[illegible] విసర్మల పాదసరోజవందనో
[illegible] లక్ష్మణమూర్తి, నీదు న
[illegible] భావవిసర్గత నిత్యసత్యవా
[illegible] గాదె! జానకీ!

ఉపదేశం బొనరించె 'సీత' యను మంత్రోదారమున్

రాముఁడా

కపిసత్తంబగు నాంజనేయునకు; దీక్షన్ నీవు 'శ్రీరామ!' యం
చుపదేశింప నతండు తన్మహిమచే నొక్కుమ్మడిన్ సాగరం
బప్పుఁడారీతిని దాటిరాఁగలిగె విఖ్యాతంబుగా జానకీ!

రావణుఁ డంతవాఁడు తనప్రాణములెల్లను రాణిఁజేసి, నీ
సేవలొనర్పఁ బ్రార్థనలుసేయఁడె కేవల కామ్యమూర్తియై;
నీవును వాని నొక్క తృణనీరసనీచునిఁగాఁ దలంపవే!
భావవిశుద్ధిమై వెలుఁగు ప్రాజ్ఞులె నీ హితులమ్మ! జానకీ!

వాయుసుతుండు, రామపదభక్తశిఖామణి, వార్థిదాటి నీ
చాయ నటించి, రామసరసన్నిధికిన్ నిను జేర్తునంచుఁ దా
నాయతదేహుఁడై చను నిను బ్రార్థనఁ జేయఁ బతివ్రతాత్వదీ
ప్తాయుత వీరపత్నివయి సమ్మతిఁ జేయవుగాదె! జానకీ!

ప్రకృతిని నిన్నులోఁగొనుట రామవిభుండు పరాత్పరుండనన్
సకలచరాచరాత్మ విలసన్మహిమాతిశయంబుఁగాంచె, దా
నికి ప్రతిరేకమున్ జరుప, నిన్ జెఱవెట్టిన రావణుండు పూ
నిక చెడి వంశనాశమున నీఱయిపోయెఁగదమ్మ! జానకీ!

అంతటి రావణాసురుఁ డహంకృతిరూపము దాల్చినట్లు, నీ
చెంతను జేరి నిల్వఁగ 'సతీ!' యని యొక్కతృణంబుదీసి, య
భ్యంతరవర్తిఁగా నునిచి భాషణసేయవె! నీతిలేనిచో
నెంతటి భౌతికోన్నతియు నింతియె సుమ్మని తెల్ప, జానకీ!

శ్రీరఘురామపాద సరసీరుహ సమ్మిళితాత్మ **యోగియై**
నీరధిదాటి లంకిణిగణింపక వాయుసుతుండు భీకరా
కార నిశాచరాధములఁ గాలునిపాలొనరించి, యాపరా
ధారమవైన నిన్నుఁగనె, తాత్త్వికవేత్త యతండె, జానకీ!
రావణరాక్షసుం బ్రథమరాగ మనోగతుఁడయ్యె, నైహిక
ప్రావృత దివ్యమంగళకరంబగు తావకసుస్వరూప వి
ద్యావిధి దీక్షణించుట, నెకాయెకి రాముని జూచుచున్ స్వదే
హావరణమ్ము దాటి చనె నంతట మోక్షపథాన; జానకీ!

నీ సరియౌ పతివ్రతలు నేల నెగాదు జగత్త్రయంబులన్
భాసిలఁబోరటంచుమునిపందముఁడు రాముఁడెటింగి
యుండియున్
నీసుచరిత్ర లోకముల నిల్పు ముదంబునఁగాదె యగ్నికిన్
జేసెఁ బరీక్ష; నీకె యదిచేసినయట్లు నటించి జానకీ!

ఆదిత్యాది నవగ్రహస్థితుల నాహా! మార్చి, నీభక్తస
మోద్దావాప్తిగ నాయురాది సుఫలంబుల్ గూర్పఁగాఁ
జాలవే!
యాదిన వాయుసుతుండు నీచరణసేవానంత భాగ్యమ్మునన్
గాదే! తాఁ జిరజీవి భావినజుఁడున్ గాఁగల్గె, శ్రీజానకీ!

తారకరామసేవలను ధన్యతఁ గాంచిన యాంజనేయ వి
ద్యారవి, రాక్షసాధమ మహాతమసంబు నెదిర్చి, చిత్కళో
దారము నీ పదాబ్జయుగతత్త్వము సత్యపదార్థమున్ గనెన్
వీరుఁడు భావిధాతృపదవిన్ గొన దక్షుఁడునయ్యె జానకీ!

ముక్తిప్రదంబనీకొసఁగె మోహనమూర్తి రఘూద్వహుండు; నీ
వత్తఱి నాంజనేయునకు నర్పణఁజేయ, నతండు దానియం
దుత్తమ రామనామము మదినొక్కటనైనను గానరామి, నా
ముత్తెములెల్ల మొత్తి కనఁబోపఁడె రామపథంబు; జానకీ!

జగతీనాథు లనేకులుండిరి, మహాసత్వోద్ధతిన్ భూస్థలిన్
దగఁబాలించి, చిరంతన స్థిరయశోధామంబునన్ నిల్చి; రెం
చఁగ నవ్వారికి 'రామరాజ్య' సమవిశ్వఖ్యాతి ప్రాప్తించెనే?
సగపాలీనయియుంట రాముఁ డటులన్ సాధించె, శ్రీజానకీ!

నాఁటికినేఁటికిన్ నకుమ జ్ఞానులు భక్తులు యోగసిద్ధులున్
గోటులు నర్బుదంబు లటుకోరి భజించి తరించిమించి, రే
వీటను నాంజనేయ నటువేషకుఁ జిరాయువులౌచు భావిలోఁ
బాటవమొప్ప బ్రహ్మపథభాగ్యము నందిరె వారు? జానకీ!

ధర నిన్నున్ భరియించె, సేవసలిపెన్ దా, వాయుసూనుండుఁ దత్
త్పరిరక్షన్ శిఖ లంకలో నెగడె, నీవాఁడై సముద్రుండుఁ దా
శిరమున్ దాల్చె శిలోచ్చయంబు; నభమున్ బాలించె
సర్వత్ర; త్వ
త్కరుణార్థిత్వమె పంచభూతములకున్ ధర్మంబు శ్రీజానకీ!

కులభాషామత దేశరాశియును సంకోచంబు లేకుండఁగా
నిల శ్రీరాముని మందిర ప్రభలు లేకే గ్రామమున్ లేదు, ని
స్తుల రామాఖ్యము లేనివంశ మదియెందున్ గానఁగారాదు, ని
చ్చలు లోకైకవిభుం డతండయిన సాక్ష్యంబా నివే; జానకీ!

శ్రీరామ జయరామ జయజయరామ

జగజ్జనని

'ఓం'కారం బొకడే యనాదియు ననంతో ద్భాసితంబంచు, ని
శ్శంకన్ వేదములెల్ల నెల్లెడల ఘోషల్ పెట్టు, నద్దాని కా
త్మాంకంబైన భవత్స్వరూపమది వేదాతీతమౌఁగాదె! యే
వంకన్ దాని నెఱుంగఁజెప్పెదవొ? నీవాఁడన్ గదా! జానకీ!

'ఐం'ద్ర ప్రాభవమున్, విధాతృసృజనవ్యాపారముల్, విష్ణుని
స్తంద్రశ్రీకర రక్షణక్రమము, నీశానప్రభావోల్లస
త్సాంద్రత్వంబును, రేఁబవల్లనాగిజ్యోత్స్నాతాపముల్
గూర్చు
నాచంద్రాదిత్యుల పేర్మియున్ వెలయు నీశక్తిన్ సదా; జానకీ!

'హ్రీం'కారంబొక బీజమై వెలయ, నార్తిన్ నిన్ను 'శ్రీదేవి! ని
శ్శంకన్ నీకృపఁజూపుమా!' యనఁగ, హాసంబీవు గావించి, యా
వంకన్ భక్తులఁ గాచుచుండెదవు, నీవాత్సల్యపారమ్యమున్
జంకున్ లేక నుతింప నాతరమె? యజ్ఞానిన్ గదా! జానకీ!

'శ్రీ'కామేశ్వరి! కాళికాంబ! లలితా! 'శ్రీం'కార! దుర్గాంబికా!
శ్రీకల్యాణి! పరాపరప్రకృతి! దాసీభూతభూతాంచితా!
శ్రీకాత్యాయని! లోకపావని! సతీ! శ్రీమజ్జగన్మోహినీ!
నీకై ప్రేమకెక్కుడ సేవలన్ సలిపెదన్ గీర్తించెదన్ జానకీ!

లోకాలోక చరాచరప్రకృతి నీలో నింత సృష్టిస్థితుల్
సాఁకంగాఁదగు నాదిశక్తివిగదా! సాంసారికానంద దుః
ఖాకారంబులు నీకును గలవె? మాతా! మాయకున్ సత్యతా
ప్రాకారంబు ఘటింతు విల్లెయుఁగఁడే! ప్రాజ్ఞుండు శ్రీజానకీ!

తల్లుల కెల్లఁ దల్లివయి, తల్లజలందునఁ దల్లజంబవై
సల్లలితాంతరంగులగు సాధుల యోగుల చిత్ప్రకాశివై
కొల్లలుగాని హార్థములఁ గోరిన యంతనెయిచ్చి, భక్తులన్
జల్లఁగఁ జూచి, వత్సలత సాఁకెద వీవెగదమ్మ! జానకీ!

దాశరథి క్షమావరకథాసుధ యెల్లజగాల భావనా
వేశముతో మహామహిమ వెల్గుట, నీదగు శ్రీసతీత్వ దీ
క్షాశయధర్మవర్తన మహత్త్వము కారణమమ్మ! సర్వ పా
పాశనికోట్లు నీ స్మరణమందు నశించును గాదె! జానకీ!

జానకిపేరునన్ వెలుఁగు సత్యపదార్థము వీవ, నీ పద
ధ్యానరతిన్ మహామునులె హాయినిబొంది తరించిరంట, శ్రీ
మానిని పార్వతీ సతియు మంజులవాణియు నీదు నంశ నే
పూనిరటంచు విందు, నిను మ్రొక్కక యన్యమికేల! జానకీ!

తావకపాదపద్మ చలితంబగు రేణువొకండు, పంచభూ
తావరణ ప్రపంచమును నాజ్ఞల నెట్టుచు, జీవకోటికిన్
జీవమువోయు రక్షణము సేయు సమస్తలయం బొనర్చెడున్
బావనమైన నీ మహిమ పారము నెవ్వఁడెఱుంగు జానకీ!

నీవే సర్వము నీ పదాబ్జయుగమే నిత్యంబు సత్యంబు, స
ద్భావం బేర్పడ రామతారక జపధ్యానాత్ముఁ డెవ్వండొ, నీ
దైవశక్తి విలాసభాసురుఁడుగాడా వాఁడు లోకోత్తరుం;
డా, వైమష్యము నాకొసంగఁ గదవమ్మా! దాసుఁడన్
జానకీ!

జ్ఞానానందము సత్పదార్థమగు నోంకార స్వరూపంబవై
మానీంద్రార్చిత పాదపద్మయుగళీ మాహాత్మ్య తత్త్వంబవై
ధ్యానాయత్త విశాలహృద్విహరణోద్య ద్దివ్య తేజంబవై
యానందామృతవార్ధివైన నినునే బ్రార్థించెదన్ జానకీ!

ప్రత్యక్షంబగు ధర్మవిగ్రహుడు నాఁ బ్రఖ్యాతుఁడై, నిత్యుఁడై
సత్యాత్ముండగు రామచంద్రుఁడు భవత్సాన్నిధ్య
మందుండ, నీ
సత్యాంతంబును ధర్మపత్నివనగా నవ్యాని కాత్మంబవై
సత్యంబున్ మముఁగాచు దేవతవు నిన్నేఁగొల్తు శ్రీజానకీ!

అలశాక్తేయులు శక్తిపీఠనరే, వేదాంతజ్ఞులౌ వారు ని
శ్చలచిద్రూపిణి వంచు నెంత్రు, కవితాసాహిత్య యోగీంద్రుల
వ్వల నిత్యోదయ సత్కళామయినిగా భావించి పూజింతు రిం
దలి సత్యంబది రామచంద్రునకె వేద్యంబమ్మ! శ్రీజానకీ!

దానవమానవ ప్రముఖదారుణ వీరవిహారు లందఱుఁ
దేసినిముట్టఁగా నయినఁ దేకువమాలిరో! యట్టిశాంకరం
బైన ధనుస్సు పట్టుకొని యాటల నాడెడి దానవంట, యే
మైనను నాదిశక్తివిగదా! సరి యెవ్వరు నీకు జానకీ!

నీవే లోకములన్ సృజింప మనుపన్ నిర్మూలమున్ జేయ, దీ
ప్తావైదుష్యముఁ జూపుచుందువు, మహేశ
శ్రీహృషీకేశ వా
గ్దేవీశాదిసుపర్వులెల్లరు నినున్ గీర్తించి భావించి, స్వే
చ్ఛాప్రవర్ధిష్ణుత మించువారలె పరాశక్తీ! సతీ! జానకీ!

జయజగదంబ! సాత్త్వికవిశాల మనస్సరసీజవాసినీ!
జయరఘురామ దివ్యపదసారసభృంగి! సమస్తపావనీ!
జయజనకేశతత్త్వగుణసంజనితా! జయధర్మదేవతా!
జయజయ రాక్షసాంతకి! ప్రశాంతలతాంత శుభాంగి! జానకీ!

శ్రీరామ జయరామ జయజయరామ

ఓమ్ నమః కామేశ్వర్యై

శ్రీరామ శ్శరణం మమ

అర్చనానందిని

కుంకుమ పంకిలాస్పదము గుంఫితమైన ప్రవాళపంక్తి, ర
త్నాంకుర రాగరంజితమహో. భవదీయ పదాబ్జయుగ్మ, మా
తంకములేని భక్తిమెయి ధ్యానమొనర్చెద దాని, నీదు సే
వాంకుఁడనౌచు శాశ్వత సుఖానుభవంబునుగోరి జానకీ!

సోఽహమటంచు నాహృదయశోభన దేవతవీవటంచు, దా
సోఽహమటంచు భక్తినివిశుద్ధ భవత్పదముల్ దలంచి, నా
దైహిక భావమున్ విడచి, తత్త్వరహస్య మెఱుంగ నిన్ను నా
వాహనఁ జేయువాఁడ, ననుఁబాలనఁ జేయఁగదమ్మ! జానకీ!

భాసురభక్తి హైమమయి, పావన మాంత్రిక యంత్రరాజితం
బై, సువిభక్తమై సురుచిరాద్భుత సద్గుణరత్న దివ్యభూ
షా సమకాంతి వెల్గునదియైన మదీయ హృదంతరాళ సిం
హాసనమిద్ది ఠీవిమెయి హాయిగ నిందువసింపు! జానకీ!

శక్తికొలంది నిర్మలరసంబులనే సమకూర్చి తెచ్చి. శ్రీ
సూక్తమునంగలట్టి మధుసూక్తులఁ గొన్ని పఠించి మించి, స
ద్భక్తిపయః ప్రపూరములఁ దన్మయతన్ వెలయించినించి,
యా
సక్తిని నర్ఘ్యపాద్యము లొసఁగెదఁ గైకొనుమమ్మ! జానకీ!

రమణీయంబగు రామనామ జపసారవ్యాప్తపీయూషమం
దు, మహానంద మధుద్రవంబునిడి, నిత్యానంద సంపూర్ణ స
త్యము యుష్మస్మక్షిపద్మమున్ దలఁచి వేదప్రోక్త
మంత్రాళి, నా
చమన ప్రక్రియఁగూర్తుఁ గైకొనుము భాస్వల్లీల శ్రీజానకీ!

ధ్యానానంద హృదంతరాళమున సత్యజ్ఞాన తేజోమయం
బై, నిత్యంబగు నీ స్వరూపమున భక్త్యావేశసంభూత భా
వానీకస్తుత సత్కవిత్వరస మర్యాదన్ ప్రశాంతంబుగా
స్నానప్రక్రియఁ గూర్తుఁ గైకొను, మనంత శ్రీప్రదా! జానకీ!

విమలంబై ఫలపుష్ప సంజనితమై, ప్రీతిప్రదంబై, సుధా
సమమై దివ్యపరీమళార్భటిని సుస్వాదు ప్రపూర్ణంబునై
సుమనోహ్లాదకమైన భక్తిరసమున్ శోధించి యర్పింతు నా
చమనీయంబుగ; నీవు గైకొనఁగదే! జ్ఞానప్రదా! జానకీ!

శుకపక్ష ప్రతిమాన వర్ణమయి, ప్రాంశుస్ఫార సౌవర్ణతం
తు కళాసృష్టి విచిత్రచిత్రతమునై, నూత్నప్రభా భాసకం
చుకయుక్తంబగు వస్త్రయుగ్మమును నిస్తులాత్మసద్భక్తిఁదా
వక పాదాబ్జములందు నుంతుఁగొనుమంబా! ప్రీతితో; జానకీ!

శ్రీరామాకృతి వెల్గి భక్తజన సంసేవ్యంబవై, దీన మం
దార ఖ్యాతివహించి, మానిజన హృద్వైశాల్య సౌందర్య సీ
మారామోదయదీప్తివైన జననీ! యజ్ఞోపవీతంబిదే
శ్రీరంజిల్లఁగఁ గైకొనంగదె! సమర్పింతున్ సతీ! జానకీ!

అశ్రాంతాత్మవికాసభాసురగుణవ్యాపారభవ్యాకృతిన్
విశ్రాంతాభ్యుదయ ప్రకాశయుత సద్విద్యా స్వరూపంబవై
సుశ్రావ్యాత్మ చరిత్రవై, వెలయునిన్ శుద్ధాత్మకర్పూర ది
వ్యశ్రీగంధ మొసంగుచుఁ గొలుతు నిత్యానంది! శ్రీజానకీ!

వారని భక్తితో నొసఁగువాఁడను బంగరు తారహారముల్
నీరధి నూత్నరత్నమయ నిస్తులమై యలరారు శ్రీయలం
కార సమూహమర్పణముగా నొనరింతును, రామచంద్రుఁ డిం
పారఁగ నిన్నుఁగాంచి హృదయంబున సంతసిలంగ; జానకీ!

పసుపున్ గూర్చిన యక్షతల్ సకల సౌభాగ్యార్థ మీ
కుంకుమం
బు, సరోజాది పవిత్ర నవ్యకుసుమంబుల్ దూర్వలున్ శ్రీరమా
వసితంబౌ తులసీ దళంబులును, సంపాదించితిఁ బూజలన్
వెసఁ గావింతు సహస్రనామములవే వేఁగొమ్మ! శ్రీజానకీ!

సాజంబైన పరీమళానిలము లాశాంతంబులన్ నిండ, జ
వ్వాజిన్ మేలిపునుంగుదొట్టి యగరుల్ వర్ధిల్ల ధూపంబులన్
నైజార్థంబుల నీ కొసంగెదను విన్నాణంబుగా; నీవు ని
ర్వ్యాజప్రేమను గైకొనంగఁదగు నాఘ్రాణింప; శ్రీజానకీ!

కమ్మనితావు లెల్లెడల 'గమ్మ' ని మెండుకొనంగ, నాయెదన్
గ్రిమ్మరు నంధకార సమితిన్ గడుదూరము సేయ, నీదు పా
దమ్ముల దీప్తినింప, సతతమ్ముఁ బ్రదీప్తియుతమ్ముగాఁగ దీ
పమ్మిదె గోఘృతోజ్జ్వలిత భాసురమున్ గయికొమ్ము! జానకీ!

సద్యఃపక్వ రసప్రపూర్ణ మధురాస్వాద్యంబులౌ పండ్లతో
హృద్యంబై తగు పంచభక్ష్యములతో నేర్పడ్డశాల్యన్న నై
వేద్యంబాజ్య సమేతమై వెలుఁగ నర్పింతుగా, మదీయాత్మ సం
వేద్యంబై, యలరారు విద్యనిడుమా! విద్వన్నుతా! జానకీ!

పోఁకలు పచ్చకప్పురము ముత్తెపుసున్నము చాలలేఁతవౌ
నాకులు జాజికాయలును, నాపఁ గుంకుమపువ్వు దొట్టి యె
న్నో కలియంగ బరిమళము నూతన ఫక్కిని విస్తరింపఁగా
నీ కిడువాఁడఁ దమ్ములము నీవు కృపన్ గయికొమ్ము! జానకీ!


తేజము లెల్ల దిక్కులకుఁ దేజమొసంగఁ బరిమళంబు వి
భ్రాజితమై మనోహరశుభ ప్రతిపాదకమైన నీ పదాం
భోజయుగమ్ము నెంచి సిరుఁబూజలఁ దన్పఁగఁ గప్పురంపు నీ
రాజనమే నొసంగెదను రమ్ము! గ్రహింపుము! నెమ్మి; జానకీ!

మానాతీత పరాపరప్రకృతివై, మమ్మేలఁగా సీతవై
మానామేయ సమస్తసృష్టి పరిణామ ప్రక్రియన్ విశ్వమం
దానానామూర్తుల యాత్మలన్ వెలుఁగుసత్యజ్ఞానతేజోమయీ!
యీయన్నిల్చితిమంత్ర! పుష్పమిదె;తల్లీ! కొమ్ము! శ్రీజానకీ!

రమణీయంబగు నీ చరాచర జగత్ప్రారంభ సంరక్షణో
ద్యమ సంహార విహారివై, సకల భూతాంతస్థవౌ నీకు, ని
త్యముఁగావింతుఁ బ్రదక్షిణంబులును, సాష్టాంగ
ప్రణామంబులున్
రమణన్ గైకొనుమమ్మ! సంతసము మీరన్; దాసుఁడన్
జానకీ!

శ్వేతచ్ఛత్రము చామరంబులును, నిన్ సేవింపఁగా నాట్య వి
ఖ్యాతిన్ జెందిన యందగత్తియల నృత్యం కర్పించి, యెల్లెత్తి నే
గీతాలాపనఁ జేసి పాడుచును, భక్తిన్ నీకు నాందోళిక
వ్రాతంబుల్ సమకూర్చితిన్ గొనుము! శ్రీరామప్రియా! జానకీ!
కవితామానసపూజ నిట్లు దనుపంగాఁ గావించియున్నాఁడ నిం
దవివేకమ్ము లనేకమున్నను, ననన్యంబైన మద్భక్తి భా
వవిధిన్ మాత్రమె గైకొనంగదగు నంబా! పుత్త్రుడన్ నీకు, నెం
దువిదల్ సైపరె సంతసించి సుతులెట్లో పల్కినన్; జానకీ!
భవదీయార్చన మిట్టివిధిన్ సలుపు నెవ్వండాత్మ, నాతండు పు
త్రవిశేషోత్సవమంది, యైహిక సమస్త శ్రీలఁబెంపొంది, యీ
భవవారాన్నిధి దాటి తారకపథోద్భాసుండునై, మోక్షరా
జ్యవరుండై పరమం; దనశ్వర చిదానందుండౌ జానకీ!
మంగళమమ్మ! నీకు, శుభమంగళమమ్మ! భవత్ప్రశస్తికిన్
మంగళమమ్మ! సంస్తుత సనాతనకోటికి! వేదమాతకున్
మంగళమమ్మ! రామ శుభమంత్రనట న్మహనీయజిహ్వకున్
మంగళమమ్మ? భక్తకవిమాన్య చరిత్రుల కెల్ల; జానకీ!
శ్రీరామ జయరామ జయజయరామ

— ॰ —



అద్భుత రామాయణము



శ్రీరామశ్శరణంమమ

అద్భుత రామాయణము

(ఆంధ్రపద్యానువాదము)

కావ్య ప్రశస్తి

శ్రీ జానకీమనోహర !
రాజిత సుగుణాలవాల ! రామనృపాలా !
రాజా ! రవికులతేజా !
ధీజనమునినుత విచిత్రదివ్యచరిత్రా ! 1

వ. ఒకానొక దివసంబునఁ దమసానదీతీరంబున సుఖాసీనుం డైన వాల్మీకిగురువర్యుంగని శిష్యుండైన భరద్వాజ మహర్షి వినయ వినమిత శీర్ష గత బద్ధాంజలిుండై యిట్లనియె.

విజ్ఞులై తాము శతకోటివిస్తృతంబు
గాఁగ, రామాయణం బను కావ్యమొకటి
చెప్పియుంటయు నయ్యది సృష్టికర్త
లోకమున నిల్చుటయు విందుమే కదయ్య ! 3

వ. మఱియు నోగురుదేవా ! భూలోకంబున నిరువది నాలుగువేల శ్లోకపరిమితంబైన రామాయణంబు, దేవ బ్రాహ్మణ ఋషిగణంబులచేతను, పితృదేవతలచేతను, జక్కగా గానంబు సేయంబడుచున్నయది. అట్టియీకావ్యంబు నం జెప్పఁబడనిదియు బ్రహ్మలోక రామాయణంబున విస్తృ తంబైనదియు నగు విశేష విషయం బెయ్యది ? యట్టి

యపూర్వ కథాశ్రవణంబునం గుతూహలుండనగు నాకద్దానిని
సవిస్తరంబుగాఁ బ్రసాదింపవే! యని ప్రార్థించిన-

శిష్యవాంఛను వినిన ప్రాచేతసుండు
నంత, శతకోటివిస్తరం బైన రామ
చరిత హస్తామలకముగా సంస్మరించి
ప్రణవ మొనరించి యిటులఁ జెప్పందొడంగె. 5

భారద్వాజ! చిరంజీ
వా! రామాయణచరిత మపారంబగుఁ, ద
త్సారం బడిగితివి సుధీ
ధారణ! శతకోటివిస్తృతం బదివినుమా! 6

శ్రీజనకాత్మజాచరిత జెప్పితి నాదిని బ్రహ్మలోకసం
పూజిత రామకావ్యమున; భూమిని నిర్వదియైదు వేలసం
ఖ్యాజనితమైన గ్రంథమున నవ్విషయంబుగనంగరాదు; వి
భ్రాజిత మద్భుతం బదిశుభప్రదమౌఁగద! యెట్టివారికిన్. 7
ప్రకృతికి మూలభూతమయి పావనమైనదిసీత, తన్మహ
త్ప్రకటిత సత్కథాకథన తత్పరతన్ వినుపింతునీకు; ఛా
త్రకలన నాకుఁగూర్చు హితతత్త్వఁడవీవు; విధాతృనింటగో
ప్యకము నపూర్వమైనదిది; యోగమతుల్యము
విస్మయంబునౌ. 8

సృష్ట్యాదినుండిన సీతయె మూలప్ర
కృతియు మహాగుణాన్వితయుఁ గాఁగ
సకలతపస్సిద్ధి సద్రూపిణియు, స్వర్గ
సిద్ధిస్వరూపిణి శ్రీయుఁ గాఁగ

నైశ్వర్యవంతుల కైశ్వర్యరూపిణి
శీలవంతులకు సౌశీల్యగాఁగ
విద్యాస్వరూప మవిద్యాస్వరూపంబు
నైన బ్రహ్మణ్య కీర్త్యాత్మ గాఁగ
బుద్ధియును వృద్ధియును గుణసిద్ధియు, నటు
త్రిగుణరూపిణియును గుణాతీత గాఁగఁ
ద్రిగుణములు నాత్మఁగాఁ గల్గు దేవిగాఁగ
వినుతులొనరింతు రామెను విబుధవరులు! 9

బ్రహ్మసంబంధమా బ్రహ్మాండమును నిల్పి
కారణంబుల కెల్లఁ గారణమయి
ప్రకృతివికృతులు రూపములుగాఁ గలదయి
చిన్మూర్తి చిద్విలాసినియును నయి
యొనర మహాకుండలిని సత్త్వమున, నను
స్యూతయై యున్నత శోభినియయి
యిమ్మహాదేవి సీతమ్మయె యీచరా
చరజగద్రూపాన వరలుచుండు
తత్త్వదర్శులును మోక్షధనులు, హృదయ
మందు నీమెను నిల్పియే యందుమిగుల
బిగిసియున్నట్టి గ్రంథినిఁ బిడులఁజేసి
యలమహానంద సామ్రాజ్య మందుచుంద్రు. 10
ధర్మమున కెప్పుడెప్పుడు దైన్యబాధ
లొప్పునో, యప్పుడే పుట్టుచుండుఁ బ్రకృతి;
ధర్మమున కప్పుడే సముద్ధరణ గలుగు
జానకీరామచంద్రుల జన్మమిల్లె. 11

రామచంద్రుఁడె సాక్షాత్పరాత్పరుండు
రాముఁడే పరంధాముఁడు, రాముఁడే ప
రమపురుషుఁ డన జానకీరాముల కొక
సుంతయైనను భేదంబు సూడఁబడదు. 12
రాముఁడే సీత; సీతయే రాముఁ డనుచు
నెఱుకఁగల్గు మహాత్ము లెంతేని మృత్యు
బాధలను దాటి, భవవార్ధి పారము గని
వరలుదురు సువ్రతా! భరద్వాజ! వినుము! 13
శ్రీరఘురామచంద్రుఁడె యచింత్యుఁడు నిత్యుఁడు
జిత్స్వరూపుఁడున్
వారక సర్వమందిమిడి వర్తిలువాఁడును, సర్వసాక్షి వి
స్తారసమస్తసృష్టికిఁ బ్రధానుఁడుఁ, బెంపలయింపగల్గు, సీ
తారమణీసమేతుఁ డని ధార్మికు లెల్లభజింతు రెంతయున్. 14
కాలు సేతులు లేక గమనవేగముఁ గల్గి
సర్వగ్రహణమునఁ జతురుఁ డెవఁడొ
కన్నులు లేకుండగానె యీ యఖిలంబుఁ
గాంచఁ గల్గిన మహాఘనుఁ డెవండొ
కర్ణయుగ్మంబు లేకనె యెల్లధ్వని విశే
షముల నాలింపఁగాఁ జాలు నెవఁడొ
యీ విశ్వ మెల్లఁ దానెఱిఁగియు నొరులచే
నెఱుఁగఁబడక యుండు పరముఁ డెవ్వఁ
డట్టి శ్రీరాముఁడే శ్రేష్ఠుఁ డఖిలమునకు
రాముఁడే సర్వలోకపురాణపురుషుఁ
డనఁగ వెలుఁగొందు సీతాలలనను గూడి;
యాతనికి నతులొనరింతు నాత్మ నెపుడు. 15

రూపములేని యట్టి పరరూపము లోకమునుద్ధరింపఁగా
భూపతి రామచంద్రుఁడన. భూమిజసీతయనంగ దివ్యమా
రూపములందఁ, దజ్జననరూపకమైన చరిత్రఁ దెల్పెదన్
పాపము లెల్లవాయఁగ, వినందగు నీవవధానవై ఖరీ. 16

బ్రాహ్మణుఁడు దీనిఁబఠియింపఁ బండితుఁడగు,
రాజుదీనిబఠించిన రాజ్యలాభ
మొదవు; వైశ్యుఁడు బఠియింప నొందుఁబుణ్య;
మపరవర్ణుఁడు వినినమహాత్వమబ్బు. 17

స్వాగతము:- శ్రీరఘూద్వహా! సురప్రభుపూజ్యా!
వీరవర్య! రణభీకరమూర్తి!
సారభక్తజన సన్మనిపాలా!
మారసుందర! రమాధవ! రామా! 18

—0—

అంబరీష చరిత్ర

శ్రీపతి! భూపతి! వైదే
హీపతి! రఘుపతి! స్వభక్తహృదయాధిపతీ!
నాపతి! మునితతి వినుత! సు
ధాపృథులచరిత్ర జైత్ర! తారకరామా! 1

వ. వాల్మీకి మహర్షి, స్వశిష్యుండును, నిర్మలాంతఃకరణుండునైన భారద్వాజ మహర్షిం గాంచి మఱియు నిట్లనియె. 2

ఓ భరద్వాజ! యిక్ష్వాకు శోభనాన్వ
యాబ్ధిచంద్రుని రామ భద్రాఖ్యు జన్మ
కారణము, జానకీ జన్మకారణంబుఁ
బూని చెప్పెద విను మవధానపరత. 3

పురుషోత్తమ మాహాత్మ్యము
నరయుము పాపౌఘనాశ మందును విశ్వం
భరు నంబరీషచరితము
పరమాద్భుత విష్ణుకథల వరలుచునుండున్. 4

అల త్రిశంకునికొమరుఁడౌ నంబరీషుఁ
డను మహారాజు గలఁడు; తజ్జననియనఁగ
సర్వశుభలక్షణాన్విత సత్యశౌచ్య
యుతయునై హరిభక్తితో నుండునెపుడు. 5

వ. అట్టి పరమసాధ్వీలలామంబు
బ్రహ్మాండమనియెడు పద్మంబునన్ బుట్టి
యాదిశేషాఖ్య పర్యంకశయనుఁ
డై; యోగనిద్రాసమారూఢుఁడై మహా
త్ముండయి నారాయణుండనంగఁ
గడఁగి, తమంబుచేఁ గాలరుద్రుండునా,
రజముచేత కనకాండజుఁడనంగ
సత్త్వముచే సమస్త స్థలవ్యాపకుఁ
డన, నిర్జర నమస్కృతాంఘ్రుఁడగుచు

వెలుగుచున్నట్టి శ్రీమహావిష్ణుమూర్తి
నెపుడు మనమున వాకుల నిచ్ఛ మీరఁ
గాయ కర్మలచేత, సంస్కారవిధుల
సతతమర్చించుచుండుఁ ద్రిశంకురాజ్ఞి. 7

అరయ, మురారిపూజలకునై, సుమదామములున్ ఫలంబులున్
గరము, సుగంధ పేషణముఁ, గప్పురదీపము, ధూపముల్ మనో
హర పరిధాన మాదివివిధార్థములన్ సమకూర్చుఁదానె, సా
దరపరిశోభితంబులను దత్పరతామతి నెల్లప్రొద్దులన్. 8

శుభకరియుఁ బద్మవతియైన శోభనాంగి
యనవరతమాత్మ నలరి, జిహ్వాగ్రసీమఁ
దనుపు, "నారాయణా! యనంతా!" యటంచు
నియమిత వ్రత సుస్వభావయుత యామె. 9

వ. ఇవ్విధంబున నాత్రిశంకురాణి సంకీర్తనంబులను నానావిధ సుగంధపుష్పాక్షతాదులచే శ్రీమహావిష్ణు పూజనంబులను గాలంబు పుచ్చుచుండు. 10

దానముచేత, గౌరవవిధానములన్ ధనరత్నరాసులన్
మానసతృప్తిగల్గ, సుగమంబుగ శ్రీహరిభక్తపూజలన్
మానకచేయునామె, తనమందిరమందుఁ బవిత్రశీలయై
మానితవర్తనంబుల రమాపతినాత్మను నిల్పి శ్రద్ధతోన్. 11

వ. ఇట్లనేక వర్షంబులు గతింపఁ గొండొకదివసంబున. 12

ద్వాదశిపర్వంబనియును
మోదంబున, నుపవసించి, పుణ్యవ్రతకా
ర్యాదులఁగావించి, హరి
స్వాదుపదనికటమునందు భర్తయుఁదానున్. 13

హరిచరణారవిందముల నారయుచున్ దదధీనచిత్తులై
పరలఁగ, నాత్రిశంకుపరపత్నికి నిద్దురపట్టె; శ్రీరమా
వరుఁడు నిజస్వరూపమున స్వప్నమునన్ గనుపట్టి యిట్లనెన్
దరుణి! త్వదీప్సితంబయినదానిని వేడుము నేనొసంగెదన్.

నావుఁడు నాసతీమణి మనంబలరన్ హరిసన్నుతించి, యో
దేవ! మహాత్వతేజుఁడు, విధేయుఁడు, భక్తుఁడు సార్వభౌముడున్
శ్రీవిమలాత్మశుద్ధుఁడు, ప్రసిద్ధిగన్న స్వధర్మకర్మ దీ
క్షావిభవుండు నాఁదగినసత్సుతునాకునొసంగవే! యనన్.

నీకోరిన వరమొసఁగితిఁ
గైకొను మీఫలమటన్న ఘనతరసంతో

పాకలన మేలుకొని, ఫల
మాకరణిం గాంచి, మగని కంతయుఁ దెలిపెన్. 16

వ. తదనంతరం బద్దేవియు హర్షోల్లసిత హృదయార
విందయై కొంతకాలంబునకు. 17

సారశుభాంగలక్షణుని, శంఖసుదర్శనచిహ్నితున్, సదా
చారుని, వాసుదేవ పదసారసభక్తుని, వంశవర్ధనున్
ధీరునిబుత్రరత్నమును దీయనిభావము లుల్లసిల్లఁగా
నారమణీమతల్లిగనె నాహరిదత్త ఫలానుభోక్త్రయై. 18

అట్టిపుత్త్రునకుఁ ద్రిశంకుఁ డాత్మనలరి
జాతకర్మాదులైన సంస్కారములను
బూర్తిఁగావించె; నట్టి ప్రభుండె వెలిఁగె
నంబరీష సమాహ్వాయ మందిజగతి. 19

ఆత్రిశంకు ననంతర మంబరీషుఁ
డంత రాజ్యాభిషిక్తుఁడై కొంతకాల
మునకు మంత్రులపై భారమునిచి యడవిఁ
దపముసేయఁ బోడంగె నుదగ్రస్ఫూర్తి. 20

హృదయాబ్జ సంస్థితుం డినమధ్య సంచారుఁ
డల చతుర్భుజుఁడు ధర్మాభ దేహ
కాంతుఁడు శంఖచక్రగదాంబుజ ధరుండు
హరిహారబహ్మాత్ముఁ డఖిలభూష
ణుండును, బీతాంబరుండు, శ్రీవత్స చి
హ్నిత వక్షముగలాఁడు సతత భక్త
పోషణరతుఁడును, బురుషోత్తముఁడు నైన
పురుషు నాత్మను నిల్పి హరిని బరుని

సరిసి, "ఓంనమోనారాయణా!" యటంచు
నమితదీక్షను జపము సేయంగ నైన
వత్సరసహస్ర మెలమిఁ దపంబుసేసె
శమదమ యుతుఁడౌ నంబరీష మునిరాజు. 21

వ. ఇట్లుండ నొకానొక సమయంబున. 22

హరి విశ్వాత్ముఁడు సురగణ
పరిసేవ్యుఁడు నిఖిలభువన వంద్యుఁడు శీఘ్రన్
గరుడారూఢుండై యం
బరీషుఁ గనబోయి యొక్కమాయను బన్నన్. 23

వ. అదియు నెట్లనిన. 24

ఆగరుత్మంతుఁ డైరావతాభుఁ డగుచు
నలరఁ; దానటు దేవేంద్రుఁ డగుచు దాని
పై నధిష్ఠించి యుండి దేవతలుగొలువ
వచ్చి యయ్యంబరీషుని బలికె హరియు. 25

నేనింద్రుఁడ సర్వజగ
జ్జానిని నిమరక్షసేయు సమ్మతి నిటు నేఁ
గానఁగవచ్చితి వైళమ
దేనింగోరెదవు యెఱుఁగఁ దెల్పుము వత్సా! 26

అటు దేవేంద్రుఁడుపల్కు మాటలనెటో యూలించి,
యైరావతా
ర్ఛటు నీక్షించి, హృదంతరాళవిలస త్పద్మాక్షసద్భక్తిలం

పటుఁడై, యిట్లను నంబరీషుఁడు 'భవద్భక్తిన్'దపంబేను జే
యుటలే; దీవిఁడు కోర్కెలొల్లఁ; జను మోహహో! యింక
స్వేచ్ఛాగతిన్. 27

నీపలుకుల నాతపము వి
లోపంబగుచుండె, నిన్ను లోనెన్నండున్
దోపింపఁ; గోపపడకుము;
నాపతియుం గతియు నొక్క నారాయణుఁడే. 28

అనినన్ దత్క్షణమింద్రరూపుఁడుఁ జతుర్హస్తంబులన్ శంఖముం
ఘనచక్రంబు, గదాంబుజంబులలరంగా, వైనతేయుండు వా
హనమైయుండఁగ, వేఱొకండయిన నీలాద్రీంద్రమే మోయనన్
గనుపట్టెన్ హరి దేవతావినుతుఁడై గంధర్వగానంబులన్.

కన్నులపండువై హృదయకాంతుఁడు గన్పడ నంబరీషుఁడా
వెన్నుని ఱెప్పవాల్పకయె వీక్షణసేయుచుఁ, బేదవానికిన్
బెన్నిధియబ్బినట్లతఁడు విభ్రమ మందుచు, మోదబాష్పసం
పన్నత నిల్చికొంతపడి; ప్రాంజలిపట్టి నుతించె నాపయిన్.

శ్రీజగన్నాథా! హరీ! జనార్దన! విశ్వ!
శ్రీనాథ! విష్ణుమూర్తీ! నమోఽస్తు!
ప్రణుతసమస్త విశ్వా! దేవదేవా! య
నంతా! యనాదిదేవా! నమోఽస్తు!
నారసింహా! యనాథనాథా! త్రివిక్రమా!
గానకళాత్మ! భవ్యా! నమోఽస్తు!
శ్రీయుత పద్మపత్రాయతనేత్ర! మో
హావ్యక్తధరాత్మకా! నమోఽస్తు!

ఆదిదేవ! నమఃపరమాత్మరూప!
వాసుదేవ! నమోనమో! భక్తవరద!
హరి! క్రియానందమూర్తి! సహస్రనామ!
చిత్స్వరూప! నమోఽస్తు! లక్ష్మీసమేత! 31

సాక్షాత్కారుఁడ వోకమ
లాక్షా! రక్షింపుమయ్య!యనన్యమెఱుంగన్
దీక్షమెయి నిన్నెగాలిచితి
సాక్షివిగద! సర్వమునకు; శరణంబుహరీ! 32

వ. అని యనేక ప్రకారంబుల సాష్టాంగదండప్రణామంబులఁ దన్మయత్వంబున వినుతించునంబరీషుంగని శ్రీహరి యిట్లనియె,

నీవిమలవ్రతదీక్షా
భావమ్ముల కలరినాఁడ భక్తాత్మకుఁడన్
గావున నీకాంక్షించిన
యేవరములనైన నిడెద నెఱిఁగింపఁగదే!

నారాయణుఁడు పరాత్పరుఁ
డారీతిపచింప గద్గదాత్మకగాత్రుం
డై, రాజపాళి సాత్త్విక
ధీరపరేణ్యుఁడు నుదారతేజుఁడువలికెన్. 33

నిత్యంబు నాబుద్ధి నీదుసేవాకార్య
ములఁ దెల్వినంది నిన్ బొందవలయుఁ
గాయమ్ము వాక్కులు గర్మముల్ నీయందె
నిర్మలసద్భక్తి నిలుపవలయు

వరవిష్ణుభక్తి తత్పరులతో నిండఁగా
నిలఁ బ్రేమతోడనే నేలవలయు
యజ్ఞ హోమంబుల నర్చనంబులచేత
దేవతాతృప్తి నందింపవలయు
విష్ణుభక్తులు శుభముల వెలుఁగవలయు
నాస్తికులు శత్రువర్గంబు నాశనంబు
గావలయు; నీదుసత్కటాక్షమున నిడెడు
వరములివి, దేవ! వేరొండు వలదు నాకు. 36

నావుఁడు గోవిందుఁడు, ధర
ణీవల్లభ! నీయభీష్ట నియతినిఁగొనుమా!
నీవరముల కనుకూలం
బై వరలెడు చక్రమిది, మహత్త్వముఁ గనుమా! 37

ఆదిని రుద్రదేవుని మహత్త్వమునన్ లభియించెఁ గష్ట సం
పాదిత మిద్ది; శత్రుగుజనవర్గములన్ బరిమార్చు, ఘోరశా
పాదిక సర్వదుఃఖములు నంతముసేయు, నిరంతరంబు స
మ్మోదముగూర్చు,నొండుసరిపోల్పఁగ లేదుతదీయశక్తికిన్.

ఇట్టిచక్రము నీ కిపు డిచ్చుచుంటిఁ
బ్రియమలరఁ దీనిఁగొను మంబరీషభూప!
యనుచు సద్దాని నొసఁగి శ్రీహరియు, ఱెప్ప
పాటులో మాయమయ్యె దిగ్భ్రాంతిఁగొలిపి. 39

కోరికకుమీరి వరముల
నారాయణుఁ డొసఁగ నతనినామస్మరణో

దారాంతరుఁడగుచు, నమ
స్కారంబు లొనర్చి భక్తి గానము సేసెన్. 40

వ. అట్టి యంబరీషుండును మహదానంద భరిత హృద
యాంతరంగుండై, నిజరాజధానీనగరంబైన యయోధ్యా
పురంబుఁ బ్రవేశించి, 41

భూసురు లాదిగాఁగలుగు భూజనులెల్ల. స్వధర్మమార్గ దీ
క్షాసముపేతులై వెలయఁగాఁ బరిపూర్ణవిశాలభావశో
భాసహితాత్ములైన హరిభక్తుల సేవలొనర్చుచుండి, త
ద్దాసులఁ దన్పుచున్ గడుముదంబునఁ బాలన మొప్పఁ
జేయుచున్. 42

ఆగమవిధిగా శ్రద్ధగ
యాగములను వాజపేయ హయమేధములన్
దా గురుదీక్ష నొనర్చును
త్యాగధనుం డంబరీష ధరణీంద్రుఁ డొగిన్. 43

ఏయింటఁ జూచిన నాయింట హరిపూజ
లామహోత్సవములే యరయనయ్యె
నేనోట నాలింప నానోటనే వేద
విద్యారవంబులే వినఁగనయ్యె
నేవీట నిలచిన నావీటనే మహో
త్కటసంభ్రమంబులే గాననయ్యె
నెవ్వానిఁ బరికింప నవ్వాఁడె విష్ణుస
హస్రపఠనమె సేయంగనయ్యె

నయ్యయోధ్యామహారాజ్య మందు సకల
సస్యఫలసంప దభివృద్ధి జరుగనయ్యె
జనము దీర్ఘాయురారోగ్య వివిధభాగ్య
సంతతులతోడఁ దులఁదూగె జనగణంబు. 44

మదికి సుదర్శన మెప్పుడు
సుదర్శనముగాఁగ ధరను శుభతతులను నం
బుధియనధిక భూమిని స
మ్ముదమున నయ్యంబరీషభూపతి యేలెన్. 45

కాంతివృత్తము :- స్వాంతమ్మున రాముని భక్తిని, ని
శ్చింతన్ బరమాత్మవిశేషము, న
త్యంతప్రతిభన్ సతతంబుగనన్
సంతుష్టిఁగ నుండరె సత్కవులై. 46

—0—

శ్రీమతీ స్వయంవరము

శ్రీధర్మవిగ్రహా! స
ర్వాధారా! భక్తపాలనా! విశ్వాత్మా!
బోధానందా! భక్తా
రాధితపాదాబ్జ! చిత్తరంజన రామా! 1

వ. ఓయి భరద్వాజా! మఱియు నయ్యంబరీషమహా
రాజుంగూర్చి యెఱింగించెద నాలింపు మని వాల్మీకి ముని
పుంగవుం డిట్లనియె. 2

అంబరీషునకుం గూర్చునట్టి కన్య
కలదు కోమలిత గుణరత్నఖని యనంగ
సర్వశోభలక్షణాన్విత, సౌమ్యచిత్త
రమణి. 'శ్రీమతి' యనియెడు కమలనయన. 3

వ. ఇట్లుండ నొక్కనాఁడు.

మునివరుఁడు నారదుండును
ఘనతేజుఁడు పర్వతుండుఁ గరుణాయుతులై
చనుదెంచిన, వారలఁగని
ప్రణామము లర్పించి రాజవరు డతిభక్తిన్. 5

పూజలొనర్చి వారలకుఁ బుత్రిక శ్రీమతి మ్రొక్కవచ్చినన్
రాజితరాజబింబముఖ రమ్యగుణాన్విత, సర్వలక్షణో
పేత జితశోభనాంగిఁ గని, నీవర! యీ రాజకదేకసుందరాం
గీజననప్రకారమును, గాంచి చెప్పుంగ వచింపవేయనన్. 6

వ. అమ్మునిపుంగవుల విన్నపంబు నాలించి యంబరీషుం డిట్లనియె. 7

మునివరులార! యీతరుణి ముద్దులకూతగు నాకు, "శ్రీమతీ!"
యనిపిలుతురు గోల్చు; నెపుడాత్మను శ్రీహరినే తలంచు, భ
క్తినిరత, యీ మెకుం దగుసుధీవరుని వరుఁగూర్పఁగావలెన్
వినయము విష్ణుభక్తియును విజ్ఞత నొప్పు రసజ్ఞశేఖరున్. 8

అనిపలికిన నృపవచనము
విని నారదమౌని పెండ్లి వేఁడుకవడె, న
ట్లనె పర్వతమునివరుఁడున్
మనమున నక్కన్యఁగోరె మంజులగాత్రిన్. 9

నారదుఁడంబరీషజననాథుని గోప్యముగాఁగఁబిల్చి, నీ
కూరిమికూతు నాకొసఁగఁగోరెద నంచుపచింప, నంతనా
తీరుననే రహస్యముగఁ దెల్పెను పర్వతమౌనిగూడ; నె
వ్వారికి వారిఁగాదనగవచ్చునె యానని చెప్పఁబోలునే ?

ఇరువురును దివ్యమౌనులు హితులు పూజ్యు
లాకరాకరిమించు తపసులు సకలవిదులు
శ్రీమహావిష్ణుభక్తులు సిద్ధపురుషు
లేమి చేయుదునా? యని యిట్టెనిలచి. 11

పలికెన్ మౌనులఁ గాంచి, నాకొమరితన్ వాంఛింతు మీరిద్దఱున్
విలసత్తేజులు, మిమ్ముఁ గాదనఁ దరంబే యేరికిన్? గాన యీ
లలనారత్నము చిత్త మెవ్వనిపయిన్ లగ్నంబుగానొప్పు, నా
విలసన్మూర్తికొసంగువాఁడ, వినుఁడీ! వేయేల? మన్నింపుఁడీ!

వ. అని యివ్విధంబున భయభక్తి సంభ్రమాంతరంగుండై యంబరీషుండు పలికినంత నమ్మౌని ద్వయంబును వల్లెయని, మఱియు నెల్లి మేమరుదెంచువారము. నీ వచనంబులం బరితుష్టులమైతి మనుచు, వాసుదేవ సేవాపరాయణులై, యవ్వారెవ్వరికి వారై చనిరంత. 13

నారదమానీంద్రుఁడు తాఁ
జేరెన్ వైకుంఠమునకు; శ్రీవిష్ణుపదాం
భోరుహయుగళికిని నమ
స్కారము లొనరించి భక్తి సంపదమిగులన్. 14

పర్వతుఁడుఁ దాను నొక్కజవ్వనినై గోరు
టాది వృత్తాంత మంతయు నతని కెఱుఁగఁ
జేయఁ దలపోసి నారాయణా! యనంత!
వినుము గోప్యంబుగాఁగ నామనవి యనిన. 15

వ. సర్వాత్మకుండును సర్వభోక్తయు నైన గోవిందుండును నక్కర్మఠుండైన నారదుం గాంచి, మందస్మిత వదనారవిందుండై, నీయభీష్టం బెఱింగింపుమనిన, నాతం డిట్లనియె.

శ్రీమంతుఁడగుచు, నీవాఁ
డై, మనుజాధిప వరేణ్యుఁడై, మతిమంతుం
డై, మనఁడె యంబరీషుఁడు
'శ్రీమతి' యనఁగఁ గలదు కొమరిత యాతనికిన్. 17

ఆసౌందర్యము నావిలాసమధురవ్యాపార మానేత్రవి
న్యాసం బాతనుమధ్యమధ్యవిలసద్యానప్రకారంబు, నే

యేసామ్యంబుల నెంతఁజెప్పినను నొక్కింతేనియున్ సత్యతా
భాసంబైనను గానరాదుగద! దేవా! శ్రీమనోనాయకా!

నేనును బర్వతుఁడును, నా
మానినిఁ గని పెండ్లియాడ మనము లలర, నా
భూనాయకుని రహస్యము
గా నర్థించితి మొకం డొకండుగ; నంతన్ 19

వ. మా కోరికలు విన్న యయ్యంబరీషుఁడును నేమను
టకుం దోఁపక కొంతవడి యాలోచించి యిట్లనియె. 20

శ్రీనారాయణ పాదపద్మయుగళీ సేవామృతాస్వాద స
న్మౌనీంద్రుల్ గద, మీరలిర్వురును, మీమాహాత్మ్యముల్ చెప్పఁగా
నానే! యెవ్వని ద్రోసియెవ్వనికినీయంగల్గు? దిత్తన్వియె
వ్వానిన్ గోరునొ వానికే యిది, మీవాదంబులన్ మానుఁడీ! 21

అవిధి నంబరీషుఁ డనినంతనె మేమును 'వల్లె' యంటి మో
దేవ! యనంతరంబిటులఁ దెల్పెమొ, తెపరు డెంతుమంచు; నా
భూవిభుఁ డల్లె యానఁగ ముందుగ నీకృపఁగోరివచ్చితిన్
గేవల మత్ప్రియంబు నిడి గెల్పును గూర్పవె నాకు శ్రీహరీ!

వ. అదియు నెట్లందువేని? 23

ఇరువురు మేము కన్యవరియింపఁగఁ బోయినవేళ, నందుభూ
వరుసుతదృష్టి మార్గమునఁ బర్వతమానిముఖంబు తీరు, వా

నరముఖమట్లు గన్పటిచి, నన్నె వరింపఁగఁజేసి, వెండియుఁ
బరులకు మాత్ర మట్టుల గనంబడకుండ నొనర్ప వేడెదన్.

అని యిటువేడిన నారద
మునిఁ గాంచి మురారి నవ్వుమోమున నీకో
ర్కెను మన్నించితిఁ; జనుమిఁక
ననుమానంబేల యెట్టులైనో గనుమా! 25

అనిన నామాటలాలించి యాత్మ నలరి
శ్రీమహావిష్ణువునకుఁ బ్రణామములను
జేసి, ధన్యుఁడ నేనంచుఁ జిత్తమందుఁ
బొంగుచు, నయోధ్యకుం బోయె మునివరుండు. 26

[illegible] నారదుండు మరలి
నంతనే, [illegible] శ్రీమన్నారాయణుని
దర్శించి [illegible]. 27

[illegible]
[illegible] వతికే
[illegible]
[illegible] 28

[illegible] లువ్రకూటంబు
[illegible] సభయులుం
[illegible] నొకరుగా వేఁకొను
[illegible] శ్రీగోవిందునకు
[illegible]. 29

ఇరువుర క్షేమము కన్యసరి
యింపఁగఁ బోయినవేళ నారదుం
డరయఁగ వానరాస్యుఁడయి
యామెకుమాత్రమె యట్లుదోఁచఁగా
వరలఁగఁ జేయు; మన్యులకు
భావనఁజేయ స్వభావమౌ ముఖం
బు రహిఁ గనంగఁ జేయఁదగుఁ
బొంపిరివోవఁగ నాదుకోర్కెలున్. 30

వ. నావుఁడు మహావిష్ణువు నీ పల్కినయట్ల యౌఁగాక ! యిన్విధం బాకలహాశనుం డెఱుంగకుండం జనుమని వచించె.

ఈరీతిన్ మునివర్యు లొక్కఁడొకఁడై యిచ్ఛారతిన్ బోయి, యా
భూరాజేంద్రుని నంబరీషు భవనంబున్ జేర, నాతండు, న
వ్వారిన్ స్వాగతపూర్వకంబగుశుభాహ్వానంబుగావించి, హే
లారమ్యంబుగ నాత్మమందిర పురాలంకారముల్ సేసినన్.

సితసౌధకుడ్య విస్తృతగవాక్షంబులఁ
గొనలొత్తు ధూపవాసనలు చెలఁగె
గృహబహిర్ద్వార నిర్మితదివ్యమకరతో
రణపంక్తి యింటింట గణనమీఱెఁ
గుంకుమద్రవ మృగపంకసంకలిత జ
లాధిక సిక్తమై వీథు లలరె
ముత్యప్రకల్పితామోద సుందరరంగ
వల్లు లెల్లెడలఁ జూపట్టి వెలిఁగెఁ

గనకకదళీఘనస్తంభ కాంతులెల్ల
ద్వారదేశంబులను ధగద్ధగల మెఱసెఁ
బద్మరాగాది మణులతో ధ్వజము లలరె
నమరపురిఁబోలు నయ్యయోధ్యా పురమున.

తెల్లని పట్టుపుట్టములు దీపిలుచాందినిఁగల్గి, సుందరో
త్ఫుల్ల పరిమళోత్కరసుమ తోరణపంక్తులు వ్రేలుచుండ, ము
ఖ్యల్లులు కంబళంబులుగఁ, గాంచనరత్నమయాసనంబులన్
బెల్లుగ ధూపవాసనల వెల్లువఁదోఁచ నోలగంబునన్. 34

పండితులున్, బురోహితులు, భక్తవరేణ్యులు, మంత్రివర్యులు
గ్రంథకులు, దండనాయకులు, ధార్మికరాజవరేణ్యసంతతుల్,
దండిగవచ్చి, వారిసుచితంబగు, నాసనముల్ గ్రహింప, మా
ర్తాండకులైక భూషణుఁడు, ప్రాజ్ఞశిఖామణి, యంబరీషుఁడున్.

వెలుఁగుల నీనెడు తారల
నలరెడు నమృతాంశుఁబోలె నా రాజసభా
స్థలమధ్య నంబరీషుఁడు
వెలసెన్ సింహాసనము విజ్ఞతవాహమున్. 36

వ. ఆ సమయంబున. 37

సకలదిక్పాలకాది నిర్జరులఁ గూడి
యింద్రుఁడేతెంచె నంత మునీంద్రచంద్రు
లైన నారదపర్వతు లరుగుదెంచి
రుచితపీఠంబులందెల్ల నుండి రపుడు.

ఆవిధి నను వెంచిన యా
దేవేంద్రాదులను, హరినిషేయుల మునులన్
సేవించె నంబరీష ధ
రావల్లభుఁ డమితసాదరస్వాంతుండై, 39
అర్ఘ్యపాద్యాది పూజల నాచరించి
విమలరత్నాసనములఁ జూపింప నచట
స్వర్గవాసులు, నారదపర్వతులును
శ్రీమతీమతులాచు నాసీనులైరి. 40

వ. తదనంతరంబ యంబరీషుండును దనసింహాసనంబున
సుఖాసీనుండై. 41

శ్రీమతిఁ గన్యను సాక్షాత్
శ్రీమానినిబోలు సుందరీమణిని సభా
ధామమునకుఁ గొనిరాఁ దరు
ణీమణులను చెలులఁబంచె నిశ్చలబుద్ధిన్. 42

వ. అంత నా శ్రీమతియు సర్వాభరణభూషితయై, విద్యు
ల్లతా సన్నిభంబగు స్వశరీరకాంతికిరణంబులు మున్ముందు
మార్గముంజూప నందకత్తియలగుఁ జెలికత్తియలు దన్నాన
రించి నడప, నట్టిస్వయంవర సభామధ్యంబునకుం జని, జనక
సింహాసన సమీపంబున లజ్జావినయ వినమితవదనయై నిలువ
నాసమయంబున నంబరీషుండునుదనయంగనుంగాని యిట్లనియె.
రాజసభాంతరాళమున రాజస భాసములొప్పు మానులున్
రాజులు, దేవరాజులును,రాజపురోహితులున్, సుమంత్రులున్

రాజిలు దండనాయకు లనంతమహావిభవంబు నింపుచున్
దేజము మీరనుండిరి, సుధీవరులెల్లరు నిన్ను మెచ్చఁగన్

అమ్మా! శ్రీమతి! యిటుగను
మమ్మా! యీ హానియుగమునం దున నీకున్
గమ్మనఁ జిత్తము వహసిత
సమ్మనిగళసీమఁ గుసుమసరము నొసఁగుమా! 45

వ. అనినఁ జనకునివచనంబుల నాలించి. 46

శ్రీమతి చెప్పనాల్పక ఋషిప్రవరాకృతులట్టె చూచి, నే
నేమొనరింప నేమగునో? యీదృశచిత్రవిచిత్రదృశ్యమెం
తో, మదికింత నచ్చెరువుఁ దోఁపభీతియుఁ గొల్పుచుండె, నిం
దేమని విన్నవింపఁగల? నిట్టె మతిభ్రమణంబు గల్గెడిన్. 47

నిజముఁ జెప్పఁ దండ్రి నిందించునేమొ?
మునులు నీరసపింతురేమో? మదీయ
సఖులు పరిహాస మాడంగ జాలరెట్లు?
హరియె నన్నేలుగాక యీ తరుణమందు. 48

ఇటు చిత్తంబు చలింపరాపడి, యెటో
యేమేమొ యోచించుచున్
నటులంబందున స్వేదబిందువులచే
నల్లాఁగఁ జెల్దోయి ము
చ్చటఁగా మాలికఁ బట్టియుంటఁ, గని,
రాజన్యాంకునౌ తండ్రియుం
కిటులేనేటికి? హానినొక్కనని
నీవెన్నంగదే! శ్రీమతీ! 49

అనిన, జనకునివాక్కుల వినియు, నేమి
చెప్పటకున్నైనఁ దోఁచని చిత్తమునను
విశ్వమయుఁడైన విష్ణుని వివిధగతుల
వినుతు లొనరించి వివరించె జనకునకును. 50

వానరముఖులై మానులు
గానంబడఁచుండినారు; కమలాక్షుఁ డొకం
డానడుమ దివ్యతేజము
తో నిలచినవయసుగాఁడు తోఁచెన్ దండ్రీ! 51

వ. ఆతని రూపలావణ్యాది విశేషంబు లెట్టివనిన. 52

పదియు నారేండ్ల ప్రాయంబుగలవాఁడు
నవపుష్పసారంగు దేహంబువాఁడు
మేల్ నామ్ము లెల్లను మొయినింపఁ గలవాఁడు
పొడవైన భుజముల నడరువాఁడు
నెత్తుగా వెడదయౌ నెదఁగల్గినవాఁడు
బంగారు పట్టుపల్వలు గలాఁడు
మూఁడైనముడుతలఁ బొల్చు పొట్టఁగలాఁడు
సన్ననినడుముతో నున్నవాఁడు

తమ్మిపూ సరిపచ్చుపాదములు, హాస్త
ములును, మోమును, గన్నులుఁ గలుగువాఁడు
మేలుమేలనఁ దగుకుచుల్ వ్రేలువాఁడు
నన్నుఁజూచుచు నవ్వుచున్నాఁడు పతండు. 53

వ. మఱియు నో తండ్రీ! తన దక్షిణకరంబుం జాచి, నన్నుం బిలుచు చున్నట్లు నిలిచియున్న యప్పురుషోత్తము నాశ్చర్యంబున నవలోకించుచుంటి. నావుఁడు నారదుండును నో కన్యకామణీ! యప్పురుషునకు బాహువు లెన్నిగలవో, వచింపుమనిన నవ్వనితయు 'రెండుచేతులు గలవ'ని విన్న వింప, నంతఁ బర్వతుండును నో "సాధ్వీ! నీకుం గానిపించు నవ్వామపక్షంబున నెయ్యదికలదో గుర్తింపఁగలవే!" యన, నామెయుం గని, యమ్మహాత్ముని పక్షంబున సహస్రకిరణ ప్రకాశంబైన యొక్క దివ్యహారంబు గలదని వక్కాణింప, నమ్మునీంద్రులుం దమమనంబుల నియ్యది యంతయును శ్రీమన్నారాయణుని మాయాకృత్యంబుగాఁ దలంచినవారై

నన్ను వానరముఖునిఁగా విన్నఁదనము
దోపఁజేయ, నిమిత్తంబు దోపదయ్యె
శ్రీమహావిష్ణువే యిట్లు చేయఁజాలు
ననుకొనుచు వారు వేర్వేరఁ గనలియుండ. 55

వ. అంత నారదపర్వతులం గాచి యంబరీషుం డిట్లనియె.

ఘనమౌనీంద్రులు మీరు, మీ కిదె న
మస్కారంబు, మా బుద్ధి భా
వనకీరితి భ్రమంబుఁ గొల్పఁదగునే!
ప్రార్థింతు మీ మాయలన్

జొనుపంగాఁ దెలియంగ నెట్లు ? నిజమున్
రూపించి. మత్కన్యకా
మణి భ్రాంతిన్ విడనాడఁజేసి, మము
సమ్మానింపు డిప్పట్టునన్. 57

ఆ మాటల్ విని మునిపుంగవులు,
రాజా! ముందెమాకాళ్ళకీ
వేమో బందములేయఁ జూచెదవు, నీ
కిష్టంబు గాకున్నచో
నీ మాయామయ యుక్తివంచనము లీ
వీరితిఁ జూపింపఁగా
నేమో? వైష్ణవతత్త్వ మిట్టిదియొకో?
యేమందు నీవింతకున్. 58

ఇప్పుడు మాలోన నెవ్వని నేని యొకని
నీమె వరియింపవలెఁగదా! యెట్టులైన
ననఁగ, నామాట లాలించి, యతివ మాధ
వుని మనమున ననన్యచింతనము సేసి. 59

మునిశాపభయము దిగవిడ
చినదై, యవ్వారిమధ్యఁ జెన్నారువరున్
గనుచు, స్వయంవరమాలికఁ
గని. మాతని యఱుతవైవఁ గడఁగినయంతన్. 60

ఆ మహనీయమూర్తి సభనందఱువిభ్రమమంది చూడఁగా
శ్రీమతిఁ గొంచు మాయమయెఁ; జెప్పఁగలేని మహా
ద్భుతంబులోఁ

దామటు చేష్టదక్కి-యు, సదస్యులు, నాపయినిశ్చయించి; రే
భామను మాయనాటకముఁ బన్నిహరించె ముకుందుఁ
డిత్తఱిన్. 61

వ. మఱియు. 62

ఇంతకు ముక్కు మూసికొనియోవనమందునవోపసించుచున్
జింతలు లేని జీవితవిశేషముఁ బొప్ప, వినశ్వరాత్మవి
ద్యాంతరవర్తులై మునులుపోయినిగాంచితరించరాదె; యీ
కాంతల మోహమేల? యిటుగా వగుబోటుల నొంద నేటికిన్.

ఏజన్మంబుల నేమహావ్రతములం దిచ్ఛారతిన్ భక్తివి
భ్రాజ త్పూజల విష్ణునిన్ దనిపెనో? భావింపఁగానౌనె? య
వ్యాజప్రేమ నతండె శ్రీమతిని మాయంగైకొనెంగాక! యే
రాజన్యాత్మజ కబ్బెనిట్టి విభవప్రారంభ మెక్కాలమున్?

వ. అని యివ్విధంబున సభాసదు లెల్లరుం దలపోయుచుండ.

వైకుంఠంబునుజేనెశ్రీహరియు నాభామామణింగూడి; యా
రాకన్ బోకయు నింద్రజాలమునన్ రాగాత్ములై
యామునుల్

శ్రీకాంతుంగని ప్రశ్నజేయుటకునై చేరంగ వైకుంఠమున్
శ్రీకల్యాణుఁ గాంచింగి, ప్రేయసిచెవిన్ జెప్పంగనత్తన్వియున్.

కనుచాౘై భవనాంతర
మున నిలువగనిష్ణుమూర్తి ముదమునఁ దానై

మునివరుల కెదురుగాఁ జన
వినతుల నిడివారు వారు విశ్వాత్మునకున్. 17

వ. అంత లమ్మౌనులం దోడి తెచ్చి శ్రీహరి యుచితాసనం బులం గూర్చుండఁ జేసి, తానును సుఖాసీనుండై యుండ.

శ్రీనారాయణుఁ గాంచి నారదుఁడుఁ దాఁ
జేమోడ్పులన్ నిల్చి, దే
వా! నీవిట్లేడ నన్నుఁ బర్వతుని నే
లా! మోసమున్ జేయ? ధా
త్రీనాథాత్మజ శ్రీమతిన్ ఋజుమతిన్
బ్రేమించి గైకొన్నచో
సానందంబది గాదె యెల్లరును
వహ్వా! యంచుఁ గీర్తింపరే! 60

అని పలికెడు మునిమాటల
విని, వినఁగా నోపనట్లు విష్ణువు చెవులన్
గొనకొని మూసికొనంగా
ఘనఘటన మొనర్చె వింతగాఁ గనుఁగొనుచున్. 70

ఇత్తెఱఁగామపాదమిటు లెంతయు మీరలువల్కనేల? కించిత్తును నేనెఱుంగ నని శ్రీహరివాకొన; నారదుండుఁ దానుత్తలమంది చిత్తమున నో మహిమాన్విత! యట్లులైన నాకుత్తరమిమ్ము, నేనడుగు నొండొక సంగతికంచు వెండియున్.

భక్తి విశ్వాసముల నిన్ను భజనసేసి
శ్రీపతీ! పర్వతుని మోము చెన్నుదఱిఁగి

వానరాస్యంబుగాఁ జేయనలయు నన్న
'వల్లె'యని నన్నుఁ గికురింపఁ బాడియగునె? 72

వ. అన విని నారదునకు నారాయణుం డిట్లనె. 73

ఏయేకోర్కెలుగల్గి భక్తులయిన
న్నేరీతి వాంఛింతురో ?
యాయాకోర్కెల నెల్లఁ దీర్చుటయె నా
యాంతర్యమో నారదా!
యీ యర్థంబున దోషమెవ్వరిది? నే
నీరీతి మీకున్ బ్రియం
బే, యర్థించి యొనర్చియుంటి,ని జమో
యీ! నమ్ము! నామాటలన్. 74

ఆయుధముతోడుగాఁగ సత్యము వచింతు
నమ్ముఁడిక మౌనులార! మంతనము లేల?
చిత్తమున మీహితంబునె చేయఁగోరి
యిటులొనర్చితి మద్భక్తులీరలగుట.

నావుఁడు నారదుండు మునినాయకుఁడిట్లను; సం[illegible]
భావహ సత్సభాంతర శుభాస్తరణంబుల నున్న మా[illegible]
ధ్యాస్పృతసీమ వెల్గెద్విభుజాయతు డెవ్వఁడు? మాకుఁ [illegible]
నావిధి నెవ్వరున్ గననియట్లు హరింపఁగ నేలఁ గన్యకన్. 7[illegible]

అని ప్రశ్నింపఁగ మాధవుండువిని స
హా! మాయలం జూపఁగా
ఘనులౌ వారలనేకులుండుదురుగదా!
కాంతామణిం గాంచుఁ దాఁ

జనె నెవ్వాఁడో? చతుర్భుజుండనుగదా,
చక్రాయుధుండన్ మిమున్
గనుగప్పన్ బనియేమి? మీకు సనుమా
నంబేమి నామాటలన్. 77

అంత శ్రీహరివాక్యంబు లాలకించి
మానులిద్దరు నతనితో "మాయ లెల్ల
నంబరీషుఁడె గావించె" నని వచించి
హరిఁ గీర్తించి యరిగిరి యచటువాసి. 78

ప్రియకాంతా వృత్తము :—
విమలమనంతంబయి పరవిద్యాత్మకమై, భ
క్తమణుల హృద్భాసితమగు తత్త్వంబిటు, లీలో
కమునకు ధర్మప్రకటనఁగావింపఁగ మాయా
మమతలఁ జూపితి రఘుమాన్యా! గుణధామా! 79

—0—

మునిశాపము, శ్రీరామజననము

శ్రీసీతాహృన్నేతా!
కౌసల్యానందవర్ధనా! పూతాత్మా!
దాసజనదోషహరణా!
భాసుర శుభనామ! రామభద్రా! శ్యామా! 1

పరమమునులైన నారదుఁడు
పర్వతుఁడున్ జని తీవ్రకోపబం
ధురతరవక్త్రముల్ వెలుఁగ
"ధూర్తుఁడు భూపతి యంబరీషుఁ డా
దరము నటించి, మమ్మిటులఁ
దానవమానమొనర్చె"నంచు నో
టములయి తెంపుసేయుచు హూ
టాహుటిఁ జేరిరి రాజసౌధమున్. 2

వ. ఇవ్విధంబునఁ బర్వతనారదు లిద్వురుఁ గాలాంతకులంబు చందంబునఁ గోపాగ్నులఁ గ్రక్కుచు నరుదేరం గాంచి, యంబరీషుండును నెదురేగి, యత్యంత వినయ వినమిత గాత్రుండై తోడితెచ్చి, యుచితాసనంబులం గైసేయ, వారును నవ్వానిన్ గ్రహింపనివారై. 3

అతివినయంబు వైష్ణవత యన్నది నేఁడనుభూతమయ్యె; నిం
దిత మతివింతగానని మదిన్ గనకుంటిమి; ముందుగానె "నా
సుతనిడఁజాలమీ"క; నినుఁ జొక్కి మనంబుల మెచ్చు
కొనెమొ? యీ
మతకములేలఁ జూపితివి మాయెడ? నింతటిమాయగాఁడవే!

నిన్ను నజ్ఞానతిమిరంబు నిస్తులముగ
నావరించునుగాక యటంచు, వార
లంబరీషు శపించిన, యంతలోనె
యల్లనల్లఁ దమోరాశియెల్లఁ దోఁచె. 5

ఆతిమిరంబ సహ్యమయి యానరనాథుని నావరింపఁగా
నాతతయత్నమున్ సలుప, నాతని చెంతనెయున్న వైష్ణవ
ఖ్యాత సుదర్శనంబది మహోజ్వలనోజ్వల దహ్యమాన తే
జోతిరయంబునన్ దరుమనయ్యెను నాతిమిరంబునయ్యెడన్.

ఆ తిమిరము మునియుగళిన్
గాతరులం జేయ, వారుఁ గడుసంభ్రములై
యేతన్మాత్రుల పగిదిన్
జేతంబులు సంచలింప సిగలు విరియుచున్. 7

మౌనులు ముందుఁబారఁగఁ దమం
బును వారిని వెంబడించె; న
ద్దానిని విష్ణుచక్రము వి
దారణసేయఁగ వెంటనంటినన్

అద్భుత రామాయణము

దీనత నమ్మునీశ్వరులుఁ
దేకువమాలి, సమస్త లోకముల్
బూని చరించి రెందయినఁ బ్రో
వఁగ నొక్కఁడుఁ గానరామికిన్
భయ మాయాసము దుఃఖమున్ గలిసిపై
పై ముప్పిరిం గొంచు, మా
నియుగం బాత్రముఁ జెందఁ జేయఁగ, మఁ
నిర్ఘాత వాతాహతిన్
బయనంబై చనుపక్షియుగ్మముక్రియన్
వాపోవుచున్, దైవని
శ్చయ మట్లుండుట వారుచేరిరి హరి
స్థానంబు వైకుంఠమున్.
సనకసనందనాది నిలింపమునివరుల్
బ్రహ్మసూత్రార్థముల్ పలుకు
నాల్గువేదమ్ముల నలుమొగమ్ములనుండి
బ్రహ్మదేవుఁడు స్వస్తిఁ బలుక
నింద్రాదిదేవతల్ సాంద్రతసభనిండి
జయజయధ్వానముల్ సలుపు
గంధర్వగాన సంకలితనాట్యమ్ముల
నప్సరసాంగన లాడుచుండ
లీలనారాయణుండు పేరోలగమున
స్వర్ణమయరత్నఖచిత విశాలసింహా

పీఠిఁ గమలాసమేతుఁడై విడిసి యుండ
నటకు నారదపర్వతు లరుగుదెంచి. 10

ఓగోవింద! జనార్దనా! మురహరీ!
వాసుదేవా! ప్రభూ!
నాగేంద్రార్తివినాశ! యీశ! జగదా
నందైక సంభావనా!
మాగోడున్ గనుమయ్య! మాదొసఁగులన్
మన్నింపరావయ్య! మా
కీగండంబును బాపి ప్రోవఁగదవో
యీ! యార్తరక్షామణీ! 11

అని ప్రార్థనఁ జేయుచు, ప్రమొ
క్కిన మునులం గాంచి, వేగఁ గేశవుఁడు జగ
జ్జనకుఁడు భక్తావనుఁ డా
క్షణమునఁ దిమిరమును జక్రగతియున్ నిలిపెన్. 12

హరి తా నంతట నంతరంగమున, 'నా
హా! యంబరీషుండు, ని
వ్వరమౌనీంద్రులు నాకుఁగూర్చిన మహా
భక్తుల్ గదా! వీరు ము
వ్వురు సంతుష్టులుఁగాగ నెంతయు హితం
బున్ గూర్తునే,' నంచు సా
దరతన్ నారదపర్వతుల్ వినఁగనా
తం డిట్లుగా వాకొనెన్. 13

నను మన్నింపుఁడు నా దోస
గున నే చక్రంబు మీకుఁ గూర్చె నశాంతిన్
వినయమున వేఁడుకొన, స
జ్జనులు క్షమించుదురుగాదె శాంతిప్రియులై. 14

వ. ఇట్లు వలికిన నద్దేవదేవు నచనంబులను వినియు, నింతకుం గారకుం డీహరియే యనియెఱింగినవారై, హద్దుమీరిన కోపోద్రేకంబునాపుకొనంజాలక యమ్మునీంద్రులును;

మాధవా! మాయఁజొప్పించి మనుజదేహ
ధారివై, శ్రీమతిని గొంచుఁ దరలినాఁడ
వౌట, నంబరీషుని వంశమందు నీవు
దాశరథివౌచు! మాయలోఁ దగులుకొనుము. 16

పుడమి కడుపున శ్రీమతిపుట్టి జనక
రాజు నొడిలోనఁ బెరుఁగుచు, రమణిమిన్న
యనఁగ నీమెయు రాముఁడవైన నిన్నుఁ
బెండ్లియాడును నెంతయు వినుము మఱియు. 17

రాక్షస కృత్యమాననఁగ రామను నిట్లుహరించినావు, ప
ద్మాక్ష! మునిద్వయంబునకు నార్తినిగూర్చితివీవు; కావునన్
రాక్షసుఁ డొండునాఁడువసుధరాసుతనీప్రియనాహరించి, యా
పక్షమునన్ మనోవ్యథలపాలొనరించునుగాక నిన్నటుల్. 18

వ. ఇవ్విధంబున శపించిన నవ్విబుధముని ద్వయంబుం గాంచి, యెల్లవారు నాలింప నమ్మహావిష్ణుం డిట్లనియె. 19

అంబరీషుని వంశమందు యశస్కుఁడై
 శ్రీమంతుఁడైన ధార్మికుఁ డనంగ
దశరథాహ్వయుఁడు సత్యప్రతిజ్ఞుండౌచు
 నుద్భవించును క్షత్రియుండు; మఱియు
నతనికిఁ జ్యేష్ఠుండనై, నేన యవతార
 మందెద నాజన్మమందు నాదు
దక్షిణబాహు వెంతయు భరతుండునా
 నుదయించు; వామబాహువును బట్టి
యరయ శత్రుఘ్ననామంబునందు; నాది
శేషుఁడే లక్ష్మణుండౌ; ఋషికృత శాప
మిట్లు సార్థకమౌచు నయ్యిలకుఁ గలుగు
భారముం దీర్పఁదోడౌ; విచారమేల ? 20

వ. మఱియు నాహరి, మునివరుల పిఱుందన యేతెంచిన తమంబును జక్రంబునుం గని యిట్లనియె. 21

ఓయి సుదర్శనా! చనఁగ
 దోయి యథేచ్ఛముగాఁగ! నోతమం
బా! యిటువిన్మ, దాశరథినై
 భువిమానవజన్మమంద, నన్
బాయక నాపరించు కొన
 వచ్చును, నేఁటికిఁ బొమ్ము! మౌనులన్
ధీయుతు నంబరీషుని మదిన్
 దలపోయకు మెట్టివేళలన్. 22

హారిపంపునఁ జక్రం, బం
బరీషు సన్నిధికిఁ జేరె మాయాతమ, మ
త్తటి నెటకేనిం జనియెను
బరమాత్మున కమితభక్తిఁ బ్రణుతుల నిడుచున్. 23

వ. అంత నప్పర్వతనారదులును. 24

ధర్మస్థాపక రూపకంబగు జగ
త్కల్యాణమున్ గోరి, దు
ష్కర్మప్రాప్త ఫలానుభూతి కిటులు
త్సాహంబుఁ జూపించి, యీ
శర్మంబుల్ విడనాడి మానవునిగా
జన్మించు విష్ణుండహో !
నైర్మల్యాత్ముల నిత్యకృత్యములు
ధన్యంబుల్ జనోద్ధారముల్. 25

వ. అని వినుతించి, సత్యప్రతిజ్ఞా పూర్వకంబుగా మరల నిట్లనిరి. 26

పెండిలి గాకపోయినను
బెండ్లికియత్నమునందె, యింతపా
షండమనోవ్యథల్ గలిగె;
స్వాంతముఁ గల్మషపూర్ణమయ్యె; నే
యండజమానఁగాని యిఁక
నాత్మఁ దలంప; మితండు సత్కృపన్
దండనఁజేసి బోధన మొనర్చె
నిటుల్ ప్రకృతి ప్రభావమున్. 27

రామా! కృష్ణా! యనిమది
వేమారు భజించికొనుచు విశ్వాత్ముని లీ
లామహిమలఁగని శాశ్వత
ధామేచ్ఛఁ దపంబుసేయఁ దగదే యనుచున్. 28

ఘనపశ్చాత్తప్తమతుల్
మును లటు ధ్యానంబు మౌనముంబూని యథే
చ్ఛను జనిరి; దుఃఖరహితం
బును నిత్యానందమైన ముక్తి నరయుచున్. 29

అంబరీషుండుఁ బెద్దకాలంబు నేల
నేలి, శ్రీహరిభక్తులే యెల్లయెడల
నిండఁగాఁ జేసి, వైకుంఠ నిలయమునకు
శాశ్వతానందుఁడై యేగెఁ జక్రికృపను. 30

పరమపవిత్రులౌచు హరిభక్తికిఁ గేవలతావలంబులై
వరలెడు నంబరీషకులవర్ధను లెందఱో రాజులైరి, యం
దరయఁగఁ బుట్టె నాదశరథాఖ్యుఁడు, ధార్మికచక్రవర్తి శ్రీ
హరి జనియించిమించెఁదగనాతనియందవతారమూర్తియై.

ఆసూర్యాన్వయమందునన్ దశరథక్ష్మానాథరాజ్ఞీ మణీ
కౌసల్యాసతి రామునిన్గనఁగనా కైకేయియున్గాంచె, శో
భాసౌశీల్యుని బుత్రుఁగా భరతునిన్; భద్రంబుగా నాసుమి
త్రాసాధ్వీమణి లక్ష్మణాహ్వయుని నంతన్గాంచె
శత్రుఘ్నునిన్. 32

దిశ లెల్ల నిర్మల ప్రశమనభావసం
పదవహించెను ధాత్రి ముదమునందె,
సర్వర్తుసుమఫల సంపదతో వనం
బులునిండె జీవావళులు చెలంగ
సకలసస్యములతో క్ష్మాదేవి పసుపుకుం
కుమలలందినరీతి కొమరు మిగిలె
కారణంబును జెప్పఁగాఁ జాలకుండియు
జను లెల్ల రానందచకితులైరి
సురగణము పుష్పవృష్టులఁ గురిసినార
లప్సరస లాకసమున నృత్యము లొనర్చి
రమరవాయిద్యములు హృద్యమగుచునింగి
బోరుమని విన్చె రామావతారవేళ. 33

భూమి నవతారుఁడైన శ్రీరామునకును
గార్యవశమున సంస్మృతి గలుగుచుండు
నితరవేళల నతఁడు రాజేంద్రుఁడనఁగ
మసలు మాయావృతుండగు మనుజునట్లు.

హరిపూర్ణాత్ముఁడె మాయఁజూపుటనపూ
ర్ణాత్ముఁడుగానోచు, నీ
నరజన్మంబు వహించె భక్తవరులన్
రక్షింపఁగా; లోకులె
వ్వరు నేపండితులైన మాయలను జూ
పన్ రాదు; వైకుంఠుఁడే
గురియయ్యెన్ గద సెక్కుపాట్ల! కోరులన్
గొండాడఁగా నేటికో! 35

హరి మాయావిత్వము నం
బరీష భక్త్యాత్మచరిత వదలక నిటు సా
దరమతిఁ జెప్పితి వినఁగాఁ
బరమపవిత్రంబగునిది భరద్వాజమునీ !

శ్రీనారాయణ దేవమాయలను, నా
శ్రీరామజన్మంబు, న
న్యానాసక్తిఁ బఠించినన్ వినిన మ
ర్త్యుం డెందు, మాయా విము
క్తానందాత్మకుఁడై, పరాత్పరుఁడు తా
నై, శాశ్వతుండై భవం
బేనాఁడున్ గనకుండు, నొందును
శుభాలీలోకమం దెప్పుడున్.

అంబురుహావృత్తము :—

శ్రీయుత రాఘవసిద్ధ
మనోంబుజభృంగ! జానకిఁగూడి, శో
భాయత భర్మవినిర్మిత
రత్నమయాసనంబుననుండు భూ
నాయక! దాశరథీ! నిగమా
గమ నైజసన్నుత! రామ! నిన్
బాయక నాకవితామణి
పన్నెల వాసి కెక్కిరమింపదే!

....0....

కౌశికాభ్యుదయము

శ్రీరామా! మౌనీంద్రా
త్మారాధ్యా! సకలదానవాంతక! భక్త
ప్రారబ్ధకర్మభంజక!
తారకనామా? యనంతధామోద్ధామా. 1

వ. అవ్వాల్మీకియు, శిష్యుండైన భరద్వాజు నుద్దేశించి, యోయీ! యింక సీతాజన్మకారణంబు వినిపించెద సావధానుండవగు మని యిట్లనియె. 2

కలఁ డొకవిష్ణుభక్తుఁడయి
కౌశికసంజ్ఞ వెలుంగువాఁడు; ని
శ్చలహృదయుండు, నిత్యహరి
సన్నిధిఁ గల్గిభుజింపఁ బోయిసన్
గలిత సుహృత్ప్రసంగములు
గల్గినవేళలనైన; నిద్రలోఁ
గలఁగను నప్పుడైన హరి
గానమువీడఁడు తన్మయంబునన్. 3

ఆత్రేతాయుగమున నతఁ
డాత్రమున ననుక్షణమ్ము హరిగానములన్
బాత్రుఁడన నొప్పి శ్రీశ
క్షేత్రము విష్ణుస్థలమ్ముఁ జేరియు నచటన్. 4

తాలలయానసమన్విత సు
ధామధురోక్తులఁగూడి, మూర్ఛనో
న్మీలితనేత్రుఁడౌచు, నవ
నీరదగాత్రుని వేదవేద్యునిన్
బాలితభక్తకాము, భవ
బంధవిమోచనుఁ బొడుకొంచుఁ, దా
వేళకు బిచ్చమెత్తుచును
వీడఁడు విష్ణుని రూప మాత్మలోన్. 5

వ. ఇట్లుండఁ గొంతకాలంబునకు, 6

అట్టి విష్ణుస్థలంబున హరిమనస్కుఁ
డైన కౌశికుఁబిలచి, పద్మాక్షుఁ డనెడు
విప్రముఖ్యుఁడు తనయింట విందుసేయు
దినదినంబును నౌదార్యదీప్తి మెఱయ. 7

సకుటుంబంబుగఁ గౌశికుం డటసుభిక్షన్
గొంచు, శ్రీవిష్ణుగా
నకళాతన్మయచిత్తుఁడైన యతనిన్,
బద్మాక్షుఁ డారీతి, వా
రక తద్గానరసోల్బణాత్ముఁడయి
చేరన్, గాల మారీతి సా
ర్థకమై సాగెను; నిత్యశోభనముగాదా.
దైవభక్తాళికిన్. 8

వ. ఇట్లుండఁ గొండొకదివసంబునఁ, గౌశికునకుం బ్రియ
శిష్యులును వాసుదేవపరాయణులును, నాత్మజ్ఞానులు నైన

యేగ్గురు బ్రాహ్మణులు వైశ్యులుం గలసి, శ్రీవిష్ణుక్షేత్రం
బున కేతెంచి సద్గురుపాదసందర్శనానందులై యుండ నా
క్షేత్రంబునందు. 9

భక్తుఁడు మాళవాహ్వయుఁడు
వైద్యుఁడు, శ్రీహరిపాదపద్మ సం
సక్తమనస్కుఁడై యలర;
సాధ్వియు భర్తృహితైక భావ స
ద్వ్యక్తియు నైన మాలతి, ముదం
బున నాతని ధర్మపత్నియై
శక్తి కొలంది సేవలను సల్పును,
వైష్ణవభక్తమండలిన్. 10

ఆహరిక్షేత్రమందుఁ దా ననుదినంబు
గోమయానులేపనములఁ గూర్చి, రంగ
వల్లులం దీర్చి భర్తతో భక్తిమీర
వినును గౌశికు హరిగాన విమలమహిమ.
ఆకుశస్థలి నున్న బ్రాహ్మణులు, వ్రతప
రాయణులు గాన విద్యావిరాజమాన
తత్త్వవేదులు, కౌశికోద్భాసమాన
విష్ణుగానంబు వినుచుండ్రు వీనులలర. 12

వ. ఇట్లాకౌశికుం డొనర్చు శ్రీహరిసంకీర్తనానందకంద
ళితహృదయారవిందులైన భక్తసందోహంబు దినదినప్రవర్ధ
మానంబై యుండ, భూమి నెల్లెడలఁ దత్కీర్తి విస్తరించె.
అంతం గళింగాధీశ్వరుండును, కౌశికవృత్తాంతంబంతంతన
యాలకించి, విష్ణుక్షేత్రంబునకు నేగుదెంచి యిట్లనియె. 13

సరసంబై యలరారుఁ, గౌశిక! భవ త్సంగీత సాహిత్యముల్
ధర నవ్యానికి సార్థకంబుగ ననున్ ధాత్రీశుఁ గీర్తింపుమా!
వరభోగంబుల నందుమా! సకలవి ద్వద్గ్రామణీ సత్సభాం
తర దివ్యోన్నతపీఠముం గొని, మహో
త్సాహంబుఁ బాలింపుమా. 14

నీవుఁ నీశిష్యులు, సం
భావన నను బొగడవలయుఁ బరమానందం
బై, వినవలయు జనౌఘము
నావిని కౌశికుఁడు శాంతనయముల ననియెన్. 15

ఓ రాజా! నా నాలుక
నారాయణ గుణకథానునయ కీర్తనలన్
వారని భక్తిఁ గడుపును
వేరొకనిఁ దలంప దెంత విభవోపేతున్. 16

వ. మఱియు నాకౌశికశిష్యులైన, వశిష్ఠగౌతమామణి సారస్వత వైశ్యచిత్రమాల శిశువులనంబడు నేగ్గురుంగూడ గురువాక్యంబులనే యనువదించిరి. అప్పురవాసులై నిరంతర హరినామ సంకీర్తనాపరులై శ్రీకరులైన భక్తులెల్లరును నాగౌతమవాక్యంబు లనే పుసరావృతంబు గావించిన. 17

ఎంతఁ జెప్పినఁగాని తా మిచ్చగించ
నట్టి యాభక్తవిప్రుల నరసి, రాజు

కోపఘూర్ణిత నేత్రుఁడై కుటిలబుద్ధిఁ
గలిగి యిట్లను స్వభట సంఘంబుతోడ. 18

పాయక నాదుశాసనము వ
ర్తిలఁ జేయుఁడు, వీరు బ్రాహ్మణుల్
న్యాయము దప్పిసేయు హరినా
మగుణోన్నత గానశబ్దమే
చాయను నెవ్వరున్ విననిచాయ
మదీయ యశోనుకీర్తనన్
జేయుఁడు ! వాద్యఘోషముల ని
త్యము నీపురి నెల్లతావులన్. 19

అంతట నా కళింగవిభు నాజ్ఞభటావళి యాక్షణంబె య
త్యంతము వాద్యఘోషముల నప్పుర
మందున మూలమూలలన్
బంతముమీరఁ గర్ణపుటవారము గింగురు వెట్ట బోరనం
గంతులునైచుచున్ బ్రభునిగానమొనర్చిరి; విష్ణుభక్తులున్. 20

రాజశాసనమాట, మార్ఖ్యమునుగల్గు
బంటుతోటను వారింపవలనుగాక
నెంతఁగాఁ జెవుల్ మూసినఁ గొంతయైన
వినఁగనయ్యెను మానవవిభుని వినుతి. 21

హరిపదపంకజంబులను
నాత్మలనిల్పియు విష్ణుదేవ నా
మ రహితమర్త్యకీర్తనల,
మానసహైన్యము నొంది, శూలముల్

గరములఁబట్టి దారుణము
గాఁజెవులంటఁగ గ్రుచ్చుకొన్నయా
హరిపరభక్తి నిర్మలమ
హాత్ములు హాయినిగాంచి రత్తఱిన్. 22

ఆరాభజటులు భక్తా
వారము సుఖముంటఁజూచి, వక్రఫణితులన్
మీరును మాతో నాడుచు
మారాజు నుతింపుఁడనుచు మంకుఁదనమునన్. 22

పలుకుచు సంజ్ఞ లొనర్పఁగఁ
దలఁకుచు నవ్వారు విష్ణుతత్పరమతులై
యలయక చురకత్తుల నా
ల్కలు దెగిపడఁ గోసికొనిరి; కను నవలీలన్. 24

ఆకాళింగవిభుండు వైష్ణవ గణ
వ్యాపారముల్ గాంచి, చి
త్తైకాహంక్రియఁ గోపఘూర్ణిత
ముఖుండై, యీర్ష్యతో వారి న
ఱ్ఱాకల్ వెట్టఁదలంచి; 'పోవలయు
మీరల్ రాజవిద్రోహులా
రా! కాలంబు సహించ'నంచుఁ గృత
వైరస్ఫూర్తిఁ దా వెండియున్. 25

వారల సర్వస్వముఁ గొని
యారాజ్యము వీడిపోవ నాజ్ఞాపింపన్

నారాయణైకధనులై
కారడవుల నుత్తరంబుగాఁ బోయిరటుల్. 26

ధనమద మధికారమదం
బునుగల యాభూమిపాల మూర్ఖునివారల్
మనములనైన స్మరింపర
విను సాత్త్వికభక్తవరుల విధమిదియెగదా! 27

ఆవిధినడవులఁ బడి యా
భూవిబుధులు పోయిపోయి మోదాత్మకులై
యావిష్ణునె ధ్యానించుచు
నావల నుత్తరధరిత్రి కరిగిరివారల్. 28

ఉత్తరదేశ మేఁగిన మహోదయు లాహరిభక్తు లెల్లరున్
జిత్తము లాపరాత్పరుని జెందఁగ దేహము లెల్ల వీడఁగా
నిత్తటి వీరికిన్ దగిన దేవథమానొ? యటంచు బ్రహ్మయున్
దత్తఱపాటునన్ సురవితానముఁ బిల్చి వచించె నీగతిన్. 29

దేవతాధిపులార! భక్తిప్రపత్తు
లనుపమానముగా, హరి ననవరతముఁ
గీర్తనాయత్తచిత్త సద్వర్తులైన
కౌశికాదులఁ గానిరండు కలుగుశుభము. 30

ఆవిరించికి దిక్పాలకాది సురలు
శీర్షములవంచి ప్రణుతులఁ జేసి, తక్ష
ణమున నేగియు భయభక్తి నమితులగుచుఁ
గౌశికాదుల వేర్వేరుగాఁ గఁ బిలిచి. 31

వ. వ్యోమయానంబుల నర్థనిమేషంబున నవ్వారిందోడ్కొని బ్రహ్మలోకంబునకుం జనుదేర, నాపితామహుండును నప్పరమభక్తుల కెదురేగి స్వాగతంబుం బలికి, సుఖాసీనులం గావించి యథోక్తంబుగ నర్చించె. 32

ఓభరద్వాజ! బ్రహ్మయే శోభనార్థి
యాచు వారలనర్చింప, నమరగణము
లచ్చెరువు నంది నిశ్చేష్టులౌచు నరసి.
యెల్లవారలు వారి నుతించినారు. 33

దేవగణములతో బ్రహ్మదేవుఁ డప్పు
డాదరము సూపి కౌశికాద్యఖిల విప్ర
భక్తబృందంబుఁ దోడ్కొని పద్మనాభు
సన్నిధికి నేఁగె, సంతోషసారగరిమ.

వ. అవ్వైకుంఠంబున శ్రీమన్నారాయణుండును. 35

జ్ఞానయోగైశ్వర్యఘనులు శ్వేతద్వీప
వాసులు హరిభక్తవర్యు లగుచు
విష్ణుచిహ్నంబుల వెలుఁగుచు, నాల్గుభు
జంబులఁ గలిగి సోత్సాహులౌచు
ననఘులు సిద్ధులు నాత్మస్వయంప్రకా
శులు ననుక్షణము సంశుద్ధు లౌచు
ఘనమనోవేగంబు కంటెనుమించిన
వేగంబు గలిగిన విబుధులౌచు

సభ్యులెల్లరుఁ దనుఁగొల్వ సనకనార
దాది సన్మునిగణములు నఖిలభూత
సంఘమును దేవతాస్త్రీలు సన్నుతింప
నామహాసభమధ్య శ్రీహరి వెలింగె. 36

వ. ఓ భరద్వాజా! అట్టిసమయంబున నా సభాంతరంబున నుండు మహాద్భాగ్యంబు నాకునుం గలిగె. మఱియు వినుము! వేయి యోజనంబుల పొడవును వేయిద్వారంబులుం గలిగి, మణిమయంబై, శుభోదర్కంబై నిర్మలంబైన యొక్కవిమాన మధ్యంబున భద్రసింహాసనారూఢుండై శ్రీమహావిష్ణుండు లోక కార్యప్రసక్తులైన సభ్యభక్తజనంబులఁ గటాక్షించు నవస రంబున. 37

అమ్మహావిష్ణు దర్శించినట్టి బ్రహ్మ
కౌశికాదులు సాష్టాంగకలన మ్రొక్కి
వినయవినమితగాత్రులై వినుతిసేసి
రతులసద్భక్తిఁ దన్మయులౌచు వారు. 38

శ్రీనారాయణ! వాసుదేవ! జయ లక్ష్మీనాథ! సర్వేశ్వరా!
దీనోద్ధారక! సత్యమూర్తి! త్రిగుణాతీతా! జగన్మోహనా!
గానానంద! సనందనాదివినుతా! కాలాత్మకా! శ్రీహరీ!
ధ్యానాయత్త మునీంద్రచిత్త విలస
ద్వ్యాపార! పీతాంబరా! 39

వేయి శిరంబులం గలిగి
విద్యలనెల్ల నెఱింగి, నిన్ సదా
కాయమునన్ భరించు గుణ
గణ్యుఁడు శేషుఁడె నీ మహత్వత

త్త్వాయత కీర్తనల్ సలుప
నంతమెఱుంగఁ జటన్న; మాదృశుల్
ఛాయనిభక్తి ప్రమొక్కుటయె
పండువుగాదె! రమామనోహరా! 40

ఈవిశ్వంబున కెల్లసత్త్వగుణమే యీరీతి నిల్పంగ; నో
దేవా! రక్షణసేయుచున్నది రజోత్తేజంబు; సర్వంబు నీ
లోవర్తిల్లలయంబొనర్చుఁదమ; మోలోకేశ్వరా! నీదునా
జ్ఞావర్తిష్ణుత నీగుణత్రయవిలాసం బొప్పదే! శ్రీహరీ! 41

వ. మఱియు ననేకప్రకారంబుల వినుతించువారలంగాంచి మహావిష్ణుండు. 42

జయజయ! మాధవా! యనెడుశబ్దము
లెల్లెడ మిన్నుముట్ట, న
వ్యయుఁడగు విష్ణుదేవుఁడును
బ్రహ్మనుజేరఁగఁ జీఱి, మానులన్
బ్రియమునఁ గౌశికాదులను
బిల్చి స్వకీయజనంబుమాడ్కి; ని
శ్చయమగురక్తిఁ జూపి ముర
జధ్వనితో హరి యిట్లువాకొనెన్. 43

ఓచతురాననా! యొకమాట వినుమోయి
కౌశికు గార్యమా గానమునకు
సాధ్యసాధకులైన సరసాగ్రగణ్యులు
నాకుశస్థలినుండు నఖిలజనులు

మత్కీర్తి వినుచు నిర్మలచిత్తులౌ వారు
గానవిద్యాతత్త్వ ధీనిరతులు
ననవరతంబు నన్యంబెఱుంగక నన్నె
భజియించు బ్రాహ్మణపదులు వారు
సాధ్యదేవతలౌచు నిచ్చటనె యుండి
నాదుసామీప్య మంది యుండంగవలయుఁ
గాన నీవట్లు వారలఁ గరుణసేయు
మనుచు, నారాయణుండుఁ దా ననియెమఱియు. 44

కౌశికా! నీదుప్రాజ్ఞతఁ గంటి; నీవు
బలుఁడవౌచును, గాణాధిపత్య మంది
యెచ్చటెచ్చట నే వసియించుచుందు
నచ్చటచ్చటనే యుండుమయ్య! నీవు. 45

వ. వెండియు నప్పద్మనాభుండు. 46

'మాలతిఁ' గూడియున్న యల
'మాళవు'నిన్ గని, మీరు భక్తినా
లీలలు శ్రద్ధతో వినుచు,
రేఁబవలున్ నను సేవసేయుచున్
గాలము పుచ్చియుంటఁ గల
కాలము మామకలోకమందు మీ
రాలుమగల్ చరింపఁదగు
హాయిగ నెల్లెడ నెల్లవేళలన్. 47

ఓమహాశయ! పద్మాక్ష! యోయిభక్త!
నీవు ధనసుతవై యుండి నిఖిలధనము
లకును నధిపతివగు మోయి! లలితరక్తి
ననుభవింపుము భోగభాగ్యముల నెపుడు. 48

వ. అని వెండియు బ్రహ్మదేవుంగాంచి నారాయణుం
డిట్లనియె. 49

ఇటుకౌశికుఁడు గణాధీశ్వరుండై యుండెఁ
దా నొనర్చిన సుకృతంబుకతన
సకలజనంబు లీ సన్మూర్తి ననుగొల్వ
ఘనతరమగు సలోకత్వ మంది
న్యాయమార్గమున ననన్యభక్తిని శంకు
వులఁ గర్ణపుటములఁ బొడిచికొనియు
నస్వకీర్తననిన నాత్మఁ గోరనివార
లౌట, దేవత్వంబు నంది, మఱియు
నతుల సాన్నిధ్యభాగ్యంబు నందినారు
మాలతీమాళవులు గానమానములను
నన్ను నర్చించి నాకీర్తనముల వినుట
నాసనాతనలోక నివాసులైరి, 50

ఈపద్మాక్షుండను కౌశికాదులకును తృప్తిన్ ధనంబీయఁగాఁ
బ్రాపై మామక దివ్యకీర్తనలు సద్భక్తిన్ వినన్, వీనికిన్
బ్రాపించెన్ ధనదేశ్వరత్వ సుమహా భాగ్యంబు మత్సన్నిధిన్
నాపాదాబ్జయుగంబె నమ్మిన లస న్మాన్యుల్ గదా! యెల్లరున్.

వ. అనుచు నివ్విధంబున విరించిం దృప్తుఁగావించి, సకల లోక పూజితుండును సర్వేశ్వరుండును నైన శ్రీమహావిష్ణువు రమాసమేతుండై, సమస్త భక్త పరివారపరివృతుండై రత్న ఖచిత కనకసింహాసనారూఢుండై యుండ నెల్లవారు జయ జయ ధ్వానంబు మిన్నుముట్ట వినుతించిరి.

మనోరమావృత్తము :-

హరిహరాత్మకా! యఘౌఘ నా
శ! రఘువంశ! దాసపోష! ని
ర్జరనుతా! నిశాచరాంతకా !
పరమగాన తృప్త! చిన్మయా!

...0....

నారద మాత్సర్యము

శ్రీకర! సుగుణాకర! దే
వా! కరుణారస పయోబ్ధి! భక్తార్తిహరా!
శ్రీకమలాక్షా! రఘుకుల
రాకాశశి! శ్రీకరాఖ్య! రామా! శ్యామా! 1

వ. ఓయి భరద్వాజా! ఒక్కవిశేషంబు నాలింపు మని వాల్మీకి యిట్లనియె.

ఆపరాశక్తిమూర్తులే యాదిలక్ష్మి
శ్రీమతియునాఁగ నుండుట, శ్రీహరికడ
ముందెయున్నట్టి యాలక్ష్మియందు నాఁడు
శ్రీమతియు నైక్యమున్ బొంది చెన్నుమిగిలె. 3

వ. కొండొక సమయంబున వైకుంఠంబునందు శ్రీమన్నారాయణ సభాంతరంబునఁ గౌశికాది భక్తసమాగమంబునకుం బరమానందంబుగా శ్రీమహాలక్ష్మి ప్రీత్యర్థంబై మృదుమధుర రస యుక్తంబై గానరసోల్బణంబైన యొక్క మహోత్సవం బయ్యె నద్దానిం దిలకింప నమ్మహాలక్ష్మిదేవియు.

అడుగుల మడుఁగులన్ దడబడియొత్తుచు
సఖులు గొందఱు ముందు సాగుచుండ
నిరువంకలను మనోహర చామరంబులన్
గాచి, కొందఱుచెలుల్ వీచుచుండ

వేణువీణావాద్య విద్యావిశేష సం
　　　　పదఁ గొందఱబలలు పాడుచుండ
జయజయధ్వను లొక్కసరణి నూటిగ మిన్ను
　　　　ముట్టఁ, గొందఱు సఖుల్ పొగడుచుండ
నరుగుదెంచె మహాలక్ష్మి హరిసభాంత
రమున వర్తిల్లు నుత్సవార్థంబు తాను;
నగణిత పరివారము తన్ను నాదరింప
సరసగుణమణి శ్రీ జగజ్జనని ఠీవి. 5

వ. అట్టి మహా కోలాహల సమయంబున.

ఆచట నాసభను గల మహాత్ములు త్రిలోకీసమాకుచుండ, బ్రహ్మాదుల నెల్లవారలను నాపి, 'యుద్ధము లెందు'టంచు, 'వాగ్వాదములనూని పోరు మిగ వర్తిలుఁ' డంచు వేత్రహస్తులై కాదనువారు లేమి, త్వరగా నొక్కమార్గము సేసి రాభటుల్. 7

అంత బ్రహ్మాదులెల్ల నాశ్చర్యమున
వచ్చు జగదేకమాతృ వైభవము గనుచు
వాద్యఘోషలు గల గానస్వనాలి వినుచు
పద్మనేత్రలఁ గాంచి గాత్రములను నలరి.

వ. అవ్విధంబున నరుదెంచి 9

జ్ఞానాకారులు యోగిహృత్కమల భా
　　　　స్వన్మూర్తియై చిత్స్వరూ
పానందాత్మకులై చరాచర జగ
　　　　ద్వ్యాపారులై, దాసులక్

మానప్రాణ ధనాదులిచ్చి సతమున్
రక్షింపగాఁ బూను, నా
శ్రీనారాయణు వామభాగియయి ల
క్ష్మీదేవి కూర్చుండెనన్. 10

సనకసనందనాది నిలింపమును లెల్ల
వేదఘోషలను సద్వినుతిసేయ
నారదాదులు విపంచీస్వన గాంధర్వ
గానమాధురిని సంగతులఁ గొలువఁ
గాశికాదిక భక్తగణ మెంతయును, దన్మ
యతఁ గీర్తనలతోడ నుతు లొనర్ప
నింద్రాది దిక్పాలు రెల్లను దేవతల్
గొంతెత్తి బహుపరాకులను బలుక
సకల భువనైకమోహన ప్రకట దివ్య
రత్నసింహాసన ప్రభారాజి మధ్య
నీలమేఘమువిద్యు దన్వితమనంగ
విష్ణుదేవుండు లక్ష్మితో వెలసి యలరె. 11
ఆవిధి నలరుచు లక్ష్మీ
దేవియుఁ దుంబురునిఁ బిలువఁ దెల్పినఁ జెలులున్
వేవేగఁ దోడితెచ్చిరి,
యావిష్ణు సభాంతరస్థుఁ డగు నవ్యానిన్. 12
నారదుఁడాది సన్మునిజన ప్రకరమ్ములు, సర్వదేవతా
వారముఁ, గాశికాదులగు భక్తగణంబులు చాల నుండఁగా

శ్రీరమణీసమేతుఁడయి శ్రీహరి తుంబురుగాన మాధురిన్
గోరఁగ నాతఁడున్ వినిచె గుంఫితమౌ రసభావగానమున్. 13

వ. అట్టియెడ సభాస్తారు లిట్లని తలపోసిరి. 14

కొందఱు వేదపాఠులును
గొందఱు గానకళావిశారదుల్
కొందఱు తత్త్వవేత్తలును
గూడిన యీసురమౌని భక్తస
ద్బృందము దవ్వులన్ నిలువఁ
బ్రేముడిఁ దుంబురుఁ బిల్చె నీతఁ డి
య్యందరిలోన నెంతటి య
హీనకళా విభవాత్ముఁడో గదా! 15

అని యచ్చెరువున నెల్లరుఁ
గనుచుండఁగఁ దుంబురుండు ఘనదివ్యవిభూ
షణ రత్నకిరీటుల శో
భనుఁడై బహుమానమంది వచ్చుచునుండెన్. 16

శ్రీనారాయణుఁడే స్వయమ్ముగను ల
క్ష్మీదేవితోఁ గూడి స
న్మానం బింతయొనర్చె; నెంతటి మహో
న్మాన్యుండవో? తుంబురా!
కానంగలమె పూర్వ మిట్లు నిను, నీ
గానంబు నాలింపఁబో
వా నే! యెంతటి వాఁడవౌర! యనుచు నా
హ్లాదంబు చూపించుచున్. 17

శ్రీలక్ష్మీనారాయణ
పాలిత బ్రహ్మాదిదేవ భక్తజనంబా
లీలలఁ గొని చూడుచు జే
జేలన్ సాగిలుచుఁ బ్రణుత శీర్షములలరన్. 19

వ. శ్రీహరి యనుగ్రహింప నెల్లరుం దమతమ నిలయంబులకుం జనిరంత నారదుండు మాత్ర మెటకుం బోక తన మనంబున.

'నారదగాన' మన్నదియెనల్దిశలన్ ఘనకీర్తినందె; నీ
శ్రీరమణుండు నన్నెపుడుఁ జేరఁగఁ జీటి, మదీయ గానవి
ద్యారభటీశ్రుతిన్ మిగుల హాయిని బొందుచు గారవించు, వి
శారమణీయ వాద్యమున నాసముఁ జెప్పఁడు ముజ్జగంబులన్.
ముల్లోకంబులఁగల్గు పండితమునుల్ పూజించి కైసేయఁ నిం
దెల్లన్ భక్తిఁ బితామహాది సురలెంతేఁగొల్వ, నారాయణుం
డుల్లాసంబిడ, లక్ష్మి తుంబురుని నెంతో మెచ్చి పిల్పించి,సం
పల్లాభంబగు దివ్యభూషలను సంభావించె నిప్పట్టునన్. 21
తనకాంతామణి కాత్మతృప్తి కయి,యేతన్మాత్రతః నీతుంబురున్
ఘనసత్కారముఁజేసి పంపె; నటులే గాకున్న సంగీతసా
ధనలోనాకుసమానుఁ డొంటుగలఁడే తానై మహావిష్ణువే
వనితాలాలసుఁడై చలించె నిటు, సభ్యత్వంబు నూహింప కే.
సంగీతసత్కళాచక్రవర్తిని నన్ను
విడచి సామాన్యుని బిలువఁదగునె?
పిలిచెఁబో, యాతని బెద్దగాఁ జేయుచు
వివిధభూషల గారవింపఁదగునె ?

గారవించెనుబో, ప్రకాశంబుగాఁ దాను
విద్వాంసుఁడని విజ్ఞవీగఁదగునె?
విజ్ఞవీగెనుబో, వివేకంబు విడచి, బ్ర
హ్మాదులాతని ఘనుండనఁగ దగునె ?

కన్నులారంగ నిన్నియుఁ గాంచుచుండి
వీనులారంగ నిన్నియు వినుచునుండి
యిట్టి యవమాన మెట్లు సహించువాఁడ?
ననుచు, లోలోనఁ గ్రోధాగ్ని కనలుచుండ. 23

ఒకలు కడు వేఁడిఁ జూపక
దహబడుచును మూర్ఛనంది తదుపరి తెలివిన్
బహసియుఁ గోపోద్రేకం
బుడుఁగనిమతి నారదుండు నొకతీరగుచున్. 24

వ. అంత నెదురనున్న లక్ష్మీనారాయణుల నీక్షించి. 25
పెత్తములుపట్టి రాక్షసాభీలవృత్తి
దాసదాసీజనం బయుక్తముగ నన్ను
దరుమఁజేసిన యీలక్ష్మి దానవాన్వ
యమున జన్మించుఁగాక! యియ్యతివ మఱియు. 26
ఈమె దాసీజనం బవహేళనముల
నన్ను నవమానితుం జేసియున్నవారు
కాన నీలక్ష్మి రాక్షసీగణముచేత
హేళనమ్ములఁ గుములును నిలను బుట్టి. 27

అని శపియించిన నారద
ముని వచనమ్ములకు వడకె భువనత్రితయం
బును; తత్త్వమెఱిఁగి నారా
యణుఁడుం మందస్మితాస్యుఁడై వినుచుండెన్. 28

నాకులు గంధర్వులు హా
హాకారమ్ముల నొనర్చి రబ్బురపడి, తా
మాకర్ణించిన తోడనె
ప్రాకృతుఁ డీనారదుండు బాలిశుఁడనుచున్. 29

వ. మఱియు నారదుండుం దనమనంబున. 30

పాయక సన్నిధానమున వర్తిలునే దవుదవ్వులేగ, న
న్యాయముగాఁగఁ ద్రోలఁబడి నాఁడను; దూరగుఁడైన
తుంబురుం
డాయత గౌరవంబెసఁగ నాహరి సన్నిధిఁ బిల్వఁబోయె; నా
రాయణుఁ డాది లక్ష్మి విని రాతనిగానము నేకతంబునన్.

ఇంతటి మానహీనతను నీవయినేఁ దలయెత్తి కొంచు,వి
శ్వాంతరవర్తినై యెచటనైనను, నెవ్వరిముందు నిల్వఁగా
నెంతయు మోముచెల్లునె? యి సీ! యికజన్మ మిదేల ?
నిట్లు నా
వంతములెల్ల బూదిఁ గలుపంబడు నంచుఁ దలంప నెన్నఁడున్.

గానకళా ప్రభావమునఁ గాదని నన్నెదిరించి నిల్చు వి
ద్యానిధి మూఁడులోకముల యందును లేఁడను
కీర్తిఁగాంచి, సు

జ్ఞానఘనుండు, భక్తజన గమ్యుఁడునా, యశమంది, నేఁటికి
హీనతగల్గ సేవకుల ధిక్కృతి నందితి నేమిచెప్పుదున్? 33

వ. అని యివ్విధంబున లోలో నడుకుచున్న నారదుం
గాంచి. 34

అంతట శ్రీహరి లక్ష్మీ
కాంతయుఁ దన్ననుగమింప, ఘనతరమాయా
నంతవిలాసుఁడు నారదు
చెంతకుఁ దావచ్చినంత, శ్రీయిటులనియెన్. 35

ఓమునిపర్య! తావక మహోజ్వలశాపము తప్పిపోవునే?
నామనవిన్ వినుండగు, వ శోకసరక్తము ద్రోణిఁబట్టి, యే
భామిని జిహ్వనుం జవులు వుట్టఁగఁ గాంచెము కొంచె
మానునో ;
యామెయొకఁ ఘోరరాక్షసికి నాత్మజఁగాజనియింపఁ బోవుమా.

వ. అనవిని బ్రహ్మమానసపుత్త్రుండైన నారదుండును,
బరిత్రిభువనరక్షణాసక్తుండైన మహాలక్ష్మియు వచనంబుల కలరి
సంతోషించిన శ్రీమన్నారాయణుం డిట్లనియె. 37

నీవేలా యీ క్షామము లాచరించినను సం
కల్పించి దానంబులన్
విన్నాణంబుగఁ జేసియుండినను,
మహాత్మ్యమబలభ్యంబు; తాఁ

గన్నుల్ బాష్పములొప్ప నాదుసుగుణో
ద్గానంబుల్ మత్తుఁడై
యున్నన్ నిత్యము నామసంస్మరణ
లో నున్నన్ మదాత్మీయుఁడో. 38

ఇచ్చటఁ గౌశికాదులకు నిచ్చిన సన్నిధిఁ జూచినావుగా!
ముచ్చటదీర గానముల మూర్ఛనలన్ హృదయంబులందు నే
నచ్చుపడంగ నిల్పుకొని యన్నియుపీడి మదీయకీర్తనల్
నిచ్చ లొనర్చుచుండుటనె నిల్చిరి సుమ్మిట దివ్యమూర్తులై.
కేవలమైన నాసుగుణ కీర్తనలన్ దగుమూర్ఛనాదులన్
భావమెలర్ప విణియను బట్టి ఘనంబుగ నన్నుగొల్చు స
ద్భావుకుఁ డోట మాయుగళ భావములందున నిల్చునేడుసం
భావితుఁ డయ్యెఁ దుంబురుఁడు వర్తిలుమీవును
నవ్విధంబునన్. 40

క్రోధముమాను! మానసస
రోవరతీరపు టుత్తరంబునన్
భూధరమం దులూకమది
పొందుగ నున్నది, 'గానబంధు' నాఁ
బోధలొనర్చు సర్వమును;
బొమ్మిక! నాతనినుండి నీమనో
వ్యాధిఁ దొలంగఁజేసికొను
మంతయు నీకు శుభాంతమయ్యెడిన్. 41

వ. అంత నారదుండును బశ్చాత్తప్తుండై 42

తనకోపంబును శాపముఁ
గని వినియును, మాధవుండు కరుణామయుఁడై
యనుమాటలు పరములుగాఁ
గాని, నారదుఁ డరిగె స్పర్ధ గూడినబుద్ధిన్. 43

నారదుండును నారాయణప్రబోధ
మాలకించి 'యులూకుని' నాశ్రమమున
కరిగి, యట దేవగంధర్వయక్షకిన్న
రాప్సరో గణములఁ గాంచె నతని మ్రోల. 44

అచ్చట వారలందఱు మహత్తర శిక్షణలంది, గానసం
పచ్చరితార్థులై, పరమ భక్తులఁ గోమలకంఠనాదులున్
పచ్చని మేల్సువర్ణసమవర్ణ శరీరులునై, యులూకునిన్
బొచ్చెములేని సేవలను బూని యొనర్చుచు నుండిరందఱున్.

దూరమునుండి నారదుఁడుఁ దోఁచినయంతనె, గానబంధువుఞ్
జేరఁగఁజీరి, గౌరవ విశేషములన్ బరితుష్టుఁ జేసి, యో
నారద! యేమి గావలసి నన్ను గృతార్థునిజేయ నివ్విధిన్
భారము నాక, వచ్చితివి? నాపని యేమొ యెఱుంగఁ
బల్కుమా! 46

నావుఁడు నారదుండు ముని నాథుఁ డులూకునిఁ జూచి,
యిట్లనున్

శ్రీనిధిఁ జింతకున్ మనను, బ్రసిద్ధసభాస్థలినుండి, సన్మునీం
ద్రావృతుఁడై, పితామహ ముఖామరవర్గముగొల్వ, గానసం
భావితకౌశికాదులను భాగ్యముపండ ననుగ్రహించినఞ్. 47

చెలికత్తెల్ దనుఁగొల్వ, లక్ష్మియరుదెంచెన్ దత్సభామంటప
స్థలికిన్ శ్రీహరిఁగూడి గానరసమాస్వాదింప, నావేత్రహ
స్తులు బ్రహ్మాదుల నమ్మ దూరగులుగాఁ దోలంగ,
నంతంత, శ్రీ
లలనారత్నము తుంబురాఖ్యునటఁ బిల్వంజేసి తద్గానమున్.

వీనులవిందుగా వినియు
వేయివిధంబుల సంస్తుతించిన
మ్మానము సేసె, భూషలను
మానికముల్ మెఱయంగ; నంతనా
మానసమందు నీసువొడ
మంగఁ బరాభవమంది, లక్ష్మికిన్
బూనిశపింప శ్రీహరి య
మోఘుచచక్కఁడు పల్కెనీగతిన్. 49

నారదా! నీ వులూకునిఁజేరి, గాన
విద్యయందునఁ దత్త్వసంవేదివగుము!
తుంబురుని తోడఁ దులఁ దూగుదువనిన, గుణ
వర్ధ్యునిగ నిన్ను సేవింపవచ్చినాఁడ. 50

గానమునంగల తత్త్వ
జ్ఞానముఁ నుపదేశమిమ్ము! సార్థకమతినై
పూని హరిసేవ సేయఁగ
దీనతఁగనకుండ నన్ను దీవింపఁగదే! 51

అనవినిన గానబంధువు
విను! మునివర! యొక్క-కథను విభ్రమజనకం
బనఁ, గానమహిమఁ దెలియఁగ
ననువగు నఘరాశితొలఁగు నాలించినచోన్. 52

ప్రహరణ కలితము :—

సలలితహరియంశను పరశువృతో
చలమున నెదిరించుఁగ, గబగబచం
చలుఁడయి భృగువంశఘనుఁడు నినుజే
ర, లఘుత జయమున్ రఘువర! గానవే! 53

—0—

భువనేశ్వరుని చరిత్ర

శ్రీ రఘువర! యఘనాశక!
తారకనామా! సమస్త తాపసవంద్యా!
క్రూరాసుర భంజక! ధా
త్రీరమణా! రామచంద్ర! దేవేంద్రనుతా! 1

వ. వాల్మీకి భారద్వాజుంగాంచి, భువనేశ్వరచరిత్రను లూకలు వచనంబుగా నిట్లనియె. 2

భువనేశుఁడను పేర భూమీశుఁడొక్కఁడు
కలఁడు ధార్మికుఁడు సత్కర్మయోగి
యశ్వమేధంబుల, నావాజపేయాది
యాగదీక్షితుఁడు ధన్యాత్ముఁడతఁడు
గోభూసువర్ణాది కోట్యావృదంబులు
విప్రులకిచ్చిన విమలయశుఁడు
వేదశాస్త్రప్రోక్త విధులనేమరక, ని
త్యముఁ గాలముంబుచ్చు ధర్మచిత్తుఁ
డతఁడు తనరాజ్యమందు నెందైనఁ గాని
శ్రీహరిని గాన యోగాన సేవసేయఁ
దగదటంచును శాసించి, తగినభటుల
నెల్లయెడలను నియమించి యేలుచుండె. 3

విప్రులు వేదపాఠముల వెల్గవలెన్; దగ నన్నిజాతులున్
ధీప్రభ నెల్గి భక్తిమెయిఁ దెల్లముగాఁగ మదీయసద్గుణ
శ్రీప్రకటంబుగాఁగఁ గడు ప్రేమనుగానముసేయఁగావలెన్
యీప్రజ నాదుశాసనము నెల్లెడఁదప్పదటంచహంకృతిన్. 4

ఈవిధి సూతమాగధుల కెల్లర కాజ్ఞలుచేసి; దివ్యశో
భావహమై ధరిత్రి వెలయున్ బరిపాలనఁజేసె; నిత్యమున్
దేవతలున్ మునీంద్ర ధరణీ సురవర్గము తృప్తిఁజెంద సం
భావనసేయుచున్, నిగమ మార్గముఁదప్పక కర్మయోగియై. 5

వ. ఇట్లుండఁ గొంతకాలంబునకు. 6

హరిమిత్రుండను బ్రాహ్మణోత్తముఁడు భ
క్త్యావేశభావుండుఁ బ్రే
మ రసోదంచిత చిత్తవృత్తి, హరినా
మం బాగుణోత్కర్షమున్
[illegible] గానమొనరిం
పన్ [illegible] నా[illegible]ల
ల్లిన రాజాజ్ఞకు [illegible]లయ్యె నొకమూలన్
విందునాసక్తితోన్. 7

వ. ఇట్లుండ నాహరిమిత్రుండు.

అది యేకాదశి, జాహ్నవీపులినభాగ్య
మ్మైమెయి, యందెంతయున్
ముదమారన్ హరిమూర్తి నిల్పియు, సుమం
బుల్ ధూపదీపంబులున్

గదళీద్రాక్షఫలాదులున్ వెలయంగాఁ
కర్పూరనీరాజనా
ది దుకూలద్వయిఁగూర్చి, వేదవిధి నెం
తే భక్తిఁ బూజించుచున్. 9

శ్రీమద్విష్ణుని దివ్యనామములతోఁ జెల్వొందు తద్దివ్యలీ
లామాహాత్మ్య విశేషభావములతో లాక్షణ్యలాలిత్యభా
షామాధుర్యముతోడఁ గీర్తనము లప్రశాంతంబుగావింప, నా
త్మామోదంబుగ గానముల్ సలిపె భక్త్యావేశగా
త్రోన్నతిన్. 10

ఆ పర్వదివసమందు, మ
హాపుణ్యుఁడు ద్వంద్వములను సతిదూరముగాఁ
బాపుట, నృత్యంబులతో
దీపించుచుఁ బాడుచుండెఁ దృప్తివిరక్తిన్. 11

హరిమహిమాను కీర్తనలు
హాయిగ తాళలయాన్వితంబువై
పరలఁగ వీణమీటుచు సు
పర్వులు మెచ్చఁగఁ గానసంగతుల్
జరుపుచు, మూర్ఛనాదులఁ బ్ర
శాంతతనొప్పుచు, శ్రీరమేశసుం
దరపరరూప మాహృదయ
ధామమునందున నిల్పియుండఁగన్. 12

భువనేశుండును జారచక్షువుల, సం
పూర్ణంబుగాఁగాంచి, (క్రో
ధవిశాలాక్షుల విస్ఫులింగములు చో
ద్యంబైన, "నాయాజ్ఞకున్
భువి నుల్లంఘనఁ జేయువాఁడుఁగలఁడే
పొండింక; నవ్వానివ
స్తువులన్ ధ్వంసమొనర్చి వాని నిటకున్
దోడ్తెండు పొండో భటుల్." 13

అనుచు ముష్కరులౌవారి నాజ్ఞసేయ,
భటులు యమభటులై, హరిభక్తుఁడగుచు
వెలుఁగు హరిమిత్రుపాలికి వేగనరిఁగి
యతనిపూజోప కరణమ్ములడఁచివైచి. 14

ఎల్లవస్తువులంబట్టి యింతలింత
లగువిధంబునవిఱిచి నెవ్వగలఁగాలపి
వేగహరిమిత్రుబంధించి, విభునికడకుఁ
దోడితెచ్చిన, వాని నాఱేఁడుఁజూచి. 15

క్రోధోద్రేకంబున నా
బాపని సర్వస్వహరణ పాపమునకుఁ దా
నాపోపక తనరాజ్యము
నీపైవిడి పొమ్మనుచు నేలికసేసెన్. 16

ధర్మముతప్పకుండ విబుధప్రకరమ్ములు సంతసింప స
త్కర్మపరాయణుండగుచుఁ, గాలమువుచ్చుచుయంతమాత్రనే

నిర్మలచిత్తమేర్పడునె ? నీతియుతుండగు టెట్లు? భక్తితో
నర్మిలిఁజూపి విష్ణుఁబర మాత్మునిగానము సేయకుండినన్. 17

ఆటేనికర్మలన్నియు
నీటనుఁబన్నీరుపగిది నిస్సారములై
యీటడికిఁ గారణములై
యేటువజనములకునెల్ల నేవముఁగొలిపెన్. 18

కేవలముఁ గర్మఠుండయి యీ విధమున
రాజ్యమేలుచు భువనేశరాజు నొక్క-
కాలమునఁ గాలధర్మముఁగనె; యులూక
ల, భవమందెను. నేనెయూరాజుసుమ్మ. 19

వనమయూర వృత్తము:—

రామరఘురామ జయరామ! యనుచు ని
న్నేమనుజుఁడైన గళమెత్తి వినుతులన్
వేమరునొనర్ప భవభీతివొలఁగు; వి
నామమిహలోక పరసందమొసఁగదే! 20

—0—

కర్మానుభవము

శ్రీకర! సుగుణాకర! ల
క్ష్మీకర! సత్యప్రతిజ్ఞ! శ్రితమందారా!
రాకేందు బింబవదనా!
నాకేశ్వరవినుత! భక్తనాయక! రామా! 1

వ. ఓ భరద్వాజా! గానబంధుండనంబరగు నయ్యులూక
లుండు నారదుంగాంచి, యనంతరంబ స్వకీయచరితంబు నివ్వి
ధంబునం జెప్పందొడంగె. 2

వినుమా! నా దురవస్థను
వినుపించెద, దానిఁబట్టి విష్ణునిగానం
బునఁగలమహిమ మెఱుంగుదు
వనఘా! మునిచంద్ర! నారదా! విమలాత్మా! 3

ఆకలిమంటతోడఁ గడు నార్తుఁడనై సకల ప్రదేశముల్
వీకఁ జరించి, యంతయును వేగనులూకలదేహమంది, య
ఙ్జాకలఁ జెంద, నాయమునిఁ బ్రార్థనఁ జేసితి, నాతఁడంత "నీ
ప్రాకృతదుష్కృతంబె యిటు బాధలఁబెట్టె"నటంచు,
వెండియున్. 4

హరిమిత్రున్ హరిగానకోవిదుని నీ వారీతిఁ బీడించి, ము
ష్కరవృత్తిన్ ధనమెల్లదోచుకొని నాజ్ఞల్ వెట్టి, నీదేశ మం

దరయన్ నిల్వఁగనీక ద్రోలినయఘౌఘావాప్తిచే, నీవు దు
ర్భరకష్టాత్ముఁడవైతి, నీసుకృతముల్ ధ్వంసంబులై
పోవఁగన్. 5

పూర్వజన్మంబునం దీవు భూధవుండ
వౌచు, భువనేశసంజ్ఞ నత్యంతదీక్ష
యాగములఁ జేసినాఁడ వహంకరించి
భక్తిభావములేని సంపత్తితోడ. 6

కేవలకర్మతత్పరతఁ గేవలభక్తియుఁ గాక రెంటిటిన్
జేవకొలంది చూపుచును శ్రీహరిగానమొనర్ప; సాత్త్వమం
దావిభుసన్నిధిన్ బడయ నౌను; ద్వితీయ మొకండె యైన, నా
తావును జేరవచ్చు; నమితంబు విలంబము మాత్రమయ్యెడిన్.

నీవటుగాక. దానములు నిస్తుల వైదిక ధర్మకర్మముల్
తీవిన నేకయజ్ఞములు లీలఁగఁ జేసినవాఁడవయ్యు, సం
భావనమాని భక్తునకు బాధలఁ బెక్కొనరించియుంటటన్
నీవిటు దుఃఖమందితివి; నిష్కృతి లేదనుభోగ్యమంతయున్. 8

మనుజుఁడెవండైన నాత్మ ధర్మమున మెలఁగి
విష్ణుగుణనామకీర్తనాన్వితుఁడునైన
ముక్తుఁడగు; భక్తిలేకున్నఁ బూలఁబత్ర
ములను బంగారుఁ బూజింప ముక్తిగలదె!

అంతటఁ బోవక భక్తునిఁ
జింతలసంతలను జివుకఁ జేసితివౌరా!

యెంతటిపాపమొ? దానికి
నంతయుఁ బరిహారమనఁగఁ జూతుమెయెందున్? 10

విధివిధానముగాఁగ జీవితముగడపి
నట్టియా దేహమున మోహముట్టిపడఁగ
ఖననదహనాదుల నొనర్పకయె, సుతాది
బంధువులు దాని మానసపర్వతమున. 11

వెలసిన కోటరముననిడి
రలఘుమతీ! యాశరీర మారసి తినుమా!
బలుపగునాశవమే నీ
కి లక్షలత్తును దీర్పఁగలుగు నెంతయువినుమా! 12

ఆశవంబది సంపూర్తి నందువరకుఁ
దినుచు, మన్వంతరంబైనఁ దిరిగిశునక
జన్మమందుదు వాపై నీఁజాలకాల
మునకు మానవజన్మంబుఁ బొందఁగలవు. 13

ఇటులవచించి, యాయముఁ డ
దృశ్యతనందె; మదీయదుష్కృతో
త్కటమున గూబరూపమును
గైకొని యీగుహనుండి యింతసం
కటమునఁ బూర్వదేహమును
ఖాదనఁ జేయుచునుంటి, భక్తులన్
గటకటఁ జేయుప్రాకృతుల
కష్టములిట్టివిగావె! నారదా? 14

ఈశరీరమునిలిచెఁ నామృతకళేబ
రమునుదినుచుంట; నట్లయ్యు నమితమైన
యాకలింగల్గి యార్తినేయందుచుంటి
భక్తిహీనుని కర్మలపాట్లుగాఁగ. 15

వ. ఓయీనారదా? వినుము. నేనట్లుండ నొక్క పర్వ
దివసంబున. 16

సూర్యసన్నిభవర్ణ శోభాయమానమై
వరలువిమానంబుపై వెలింగి
యప్సరోగణము లత్యంతంబు నెదురుఁగా
నృత్యవాద్యంబుల నేర్పుసూప
గంధర్వవనితలు గడువేడ్కఁదనకీర్తిఁ
బాడంగ భగవదర్పణమొనర్చి
దేవతాసమితి విధేయత ఛత్రచా
మరముల సేవించి మురియుచుండ
మునుపవజ్ఞతఁ జేసి నేఁబోనడంచి
నట్టి హరిమిత్రుఁడారీతి హరిపథంబు
నరుగుచో; నన్ను నాకళేబరముఁదినెడు
వానిఁ, గనుఁగొనిఁ నిలచియుఁ బలికెనిట్లు 17

ఇది భువనేశుని దేహం
బు, దినంగా నేమికతము? ముదమున దెలుపం
గదె, యోయులూకలంబా!
మదినన్యముఁ దలఁపకుండుమా! మహానీయా! 18

నారద! యీమహామహుఁడు
నన్నటు ప్రశ్నముసేయ, నమ్రతన్
వారనిభక్తి నే వినయ
భావముఁజూపుచుఁ బ్రాంజలుండనై
కారణమెల్లఁ దెల్పితిఁ బ్ర
కాశముగా, యమధర్మరాజు మ
న్నారసి నాకుఁ దెల్పినది
యంతయు, గౌరవభాషణంబులన్. 19

హరిమిత్రా! విను, పూర్వజన్మమున నీ
యందేను ఘోరంబుగాఁ
జరియింపన్, దగ నాత్మశాంతియొకలే
శంబైన లేకుండ, దు
స్తరదుఃఖాంబుధి మున్గియుంటిఁ; బరమో
దారుండవై నన్ను ను
ద్ధరణ జేయఁగదయ్య! యార్తుఁడను నీ
దాసుండ భక్తాగ్రణీ! 20

జ్ఞానాగ్ని ప్రవిదగ్ధచిత్తమునఁ బశ్చాత్తప్తభావుండనై
నే నాకిట్టి విన్నవింప, నతఁడున్ బ్రేమాంతరంగంబునన్
నానందించియు వల్కె నిట్టివిధిని 'రాజా! నీయకృత్యంబులున్
బోనయ్యెన్ గనుపింపదీ శవము నీవున్ నాదువాక్యంబులన్.
నీకింకింబిటనుండి గానమునకున్ నిస్తుల్యమై ప్రాశ్యమై
నాకాసీకముఁ గిన్నరీచయము గంధర్వాదు లెల్లప్పుడున్

నీకున్ సేవలొనర్తు(రి) శిష్యులగుచున్; నీయాకలిందీరు, న
ష్టోకంబై తగు భక్ష్యభోజ్యములు; సంతోషంబుచేకూరెడున్.
నాకరుణాకటాక్షము గనంబడ గానవిశారదుండనై
శ్రీకరవిష్ణుకీర్తనము సేయుచు నుండుము! కుక్కపుట్టువున్
నీకటుతప్పిపోయినది; నిశ్చయమింతయుఁ; గొన్నినాళ్ళకున్
బ్రాకటమద్వితీయమును భవ్యమునౌ పథమందిమించవే! 22

అనివచించినయంతలో నాకళేబ
రమ్ము మటుమాయమయ్యె; చిత్తమ్ము శాంతి
నొందె; నాకష్టములుఁదీరె; నోయి నార
దా! మునీశ్వర! గానవిద్యయుఁలభించె. 24

నారదసంయమీంద్ర! హరి
నామము గానమొనర్చువారి పా
పారట మెల్లచల్లఁబడి,
యన్నిసుఖంబులఁ గూర్చునంచుఁ దా
మీరిన ప్రేమఁబల్కి హరి
మిత్రుఁడు శ్రీహరిఁజేరె; నెంతయున్
గోరకగల్గుభక్తుల య
కుంఠితమౌ దయయిట్టిదేగదా! 25

ఇదియె నాజన్మవృత్తాంత మిట్టి దీని
నెవఁడు చదివిన వినిన లిఖించియైనఁ
గష్టములఁబాసి వాఁడుసౌఖ్యములనందుఁ
బరమునను విష్ణులోకనివాసియౌను. 26

పంచచామరవృత్తము :—

భవత్పదాబ్జసేవకై వివాదమేల యంచు, సం
భవత్ఫలాదు లిచ్చియున్శుభంబుగాఁగ, యానిశా
దివంబులందు నప్రమత్త ధీవిశేష మొప్పఁగా
సువర్తియై గుహుండునిన్ను జూచె భక్తిరాఘవా! 27



నారద గర్వభంగము

శ్రీ భక్తపాలనా! వర
దా! భయహరణా! విభీషణార్చితచరణా!
శోభనకర! హనుమద్హృద
యా! భూభారాసురాంతకా! శ్రీరామా!

వ. ఓభరద్వాజా! మఱియు నాగానబంధువు నారదునితో నిట్లనియె. 2

నారదా! వినుమోయి! కిన్నరచయంబు
నప్సరస్త్రీచయంబు విద్యాధరచయ
మనగ, నను 'గానబంధు' సమాఖ్యఁ బిలచి
గానభిక్షనుగొందు రనూనగతుల. 3

తపమున ధీసామర్థ్యము
నుపయోగించినను గానమొకయింతేనిన్
సఫలంబుగాదు; శ్రమచే
నపురూపాభ్యాసవిధుల నలవడుననఘా. 4

కావునగానవిద్య నటుగైకొనఁగాఁదగు, దీక్షతోడ నీ
చేవకొలంది సర్వమును సిద్ధిలునంచు వచింప, మౌనియున్
బావన 'గానబంధు' పద పంకజయుగ్మముపట్టి మ్రొక్కి, సం
భావనఁజేసి విద్యకు నుపక్రమణంబొనరించె శ్రద్ధతోన్. 5

నారదుఁడాకీర్తిని శ్రీ
నారాయణు సంస్మరించి, నయవినయములన్
ప్రారంభించియు విద్యను
నేరుపుమైనేర్చు మంచి నిశ్చలబుద్ధిన్. 6

వ. అట్టినారదమునీంద్రుఁగాంచి గానబంధుండిట్లనియె.

వనితాసంగమమందు గానకళ న
న్వాఖ్యానయోగంబునన్
ధనధాన్యాదుల నిచ్చిపుచ్చుకొనుటన్
దాతృత్వలీకంబా శ్రుతం
బున; నాయవ్యయరీతులం దెపుడు మో
మోటంబులున్ సిగ్గులున్
గనరానీక చరింపఁగావలయు సౌ
ఖ్యశ్రీయశఃకాములై. 8

బయటకునాల్క వ్రేలుటయుఁ
బ్రావరణాదుల గూఢవృత్తియున్
రయమునఁ జేయిత్రిప్పుటలుఁ
గన్నననోటిని విప్పిచూచుకుటల్
నియతములేక బెక్కుటయు;
నిల్కడదక్కుట కానసైనచో
ప్రియమునుగూర్ప దేరికి,
నికృష్టపుగానముసుమ్ము, నారదా! 9

మఱియు గానమొనర్చెడు మహితయశుఁడు
తనశరీరావయవములఁ గనుచు నెదుటఁ
గలజనంబులఁ గనుచుండవలయు, నూర్ధ్వ
బాహువును నూర్ధ్వదృష్టియై పాడరాదు. 10

హాసంబు భయమును నాఁకలి కంపంబు
నన్యస్మరణము దుఃఖార్తి తృష్ణ
యను నేడు గాయకునందుండరాదు, తా
లమ్మొక్కచేఁ జూపలగ్గుగాదు
క్షుధచేతనార్తుఁడౌచు, భయార్తుఁడై తృషా
ర్తుఁడౌచుఁ బాడఁగాఁ బోఁదరాదు
గానమ్మునెపు డంధకారమ్మునం జేయఁ
దగదిట్టినియమముల్ దత్త్వసరణి.
నెవ్వఁడైనను బాటించి నివ్వటిలఁగ
వానిగానమె యుత్తమత్వమున వెలయు
శాస్త్రమర్యాదలివి జనాసక్తి నరసి
గానయోగంబు నెఱపుము మానిచంద్ర! 11

నారదుఁ డీసర్వమువిని
వారకనొకవేయి దివ్యవర్షంబులు, వి
ద్యారాధకుఁడై, శాస్త్రవి
చారుఁడునై, గానబంధుసన్నిధినుండెన్. 12

చాతుర్యంబున గానవిద్యఁగల ప్రస్తారాదులున్, వీణియన్
జేతన్ బూని విశేషమంజుల రవాశేషంబులన్ మీటుటల్

ఖ్యాతిన్ జెందిన సప్తసుస్వర విభాగప్రక్రియల్ నేర్చె; సం
పూతాత్ముండయి గానబంధునికడన్ మోదంబుసంధిల్లగన్.

కిన్నరులును గంధర్వులు
మున్నగుసురసంఘమెల్లఁ బూజింపఁగ, వి
ద్వన్నుతుఁడై నారదుఁడును
వన్నెలఁగని, యనియె గానబంధునకిట్టులన్. 14

ఓమహనీయమూర్తి! పరమోన్నత గానరహస్యతత్త్వవే
త్తా! మఱినీకుశిష్యుఁడను నై సకలంబును నేర్చినాఁడ, నీ
ప్రేమ మమోఘ మాఋణము విజ్ఞతఁ
దీర్చుకొనంగనౌను, నీ
కేమియభీష్టమో? తెలుపవే! యనికోరిన, గానబంధుపున్.

ముదమయ్యె నారదా! విను!
పదినలువురుమనువులెప్పుడు పంచతనొందున్
బదిలముగ బ్రహ్మకోకపగ
లదియగు; నాపైనిఁ బ్రళయమగు నందాకన్. 16

నాకీర్తి విశ్వమున న
స్తోకముగానిండవలయుఁ జొక్కుచుదానిన్
బ్రాకృతులైనను వినఁగా
శ్రీకాంతునిపరమకరుణఁ జెందగఁవలయున్. 17

అనిగానబంధు వనఁగా
విని నారదుఁడిట్టులనియె, వివరముగనినున్

ఘనముగ జగములు కీర్తిం
చును, నస్మద్గురుఁడవౌటఁ జోద్యం బేలా!

ఆనందంబున సర్వకాలముల
సర్వావస్థలన్ భక్తితో
శ్రీనారాయణనామకీర్తనరతిన్
జెన్నొందెది, కల్పాంతమం
దానారాయణవాహనంబు గరుడా
ఖ్యన్ జెంది, యాపైని బ్ర
జ్ఞానావాప్తినిఁ బొందఁగాఁగలవు భా
స్వద్విష్ణుసాయుజ్యమున్. 19

వ. అనిపలికి యులూకలునకుం బ్రణమిల్లి, విజయోత్సా
హంబునఁ దుంబురునింటికింజనిన నారదుండును తత్ప్రాంగ
ణంబున. 20

కొందఱు చేతులున్ మఱియుఁ
గొందఱు కాళ్ళును గర్ణమూలముల్
కొందఱు, నాసికాగ్రములు
కొందఱు, వక్షములున్ శిరంబులున్
గొందఱు, ద్రుంపివేయఁబడి
ఘోరవికారశరీరులైన, యా
బృందమునందు స్త్రీపురుష
విగ్రహముల్ గని విస్మయాత్ముఁడై. 21

వికృతాకారులు మీర లెవ్వరు ? మిమున్
వీక్షింప నాశ్చర్యమా
నిఁక మిమ్ము గ్లానరించి యేచిన ఘనుం
డెవ్వాఁడో? తత్కారణం
బు కృపాదృష్టి నెఱుంగఁ జెప్పుఁడని సం
బోధింప, నవ్వారు గా
నకళన్ గల్గిన భిన్నరాగముల బృం
దం బేము విన్మింతకున్? 22

ఇటువికలాంగముల్ గలుగ
హేతువు తావక గానమే సుమా !
కుటిలత మాదుసంధులను
గూల్చి వికారులఁ గా నొనర్చె; ని
చ్చటమము దుంబురుండు ఘన
సాహితిఁ జూపి, సురూపయుక్తి సం
కటములఁ బాయఁ జేయఁగల
గానవిశారదుఁ డాతఁ డెంతయున్. 23

మమ్ముల నీగానమ్మునఁ
గ్రుమ్ముచుఁ దనుమాడఁ దుంబురుండును దయతోఁ
గ్రమ్మఱ నెప్పటికప్పుడు
నిమ్ములసరిఁ జేయుచుంట నీతని మేమున్. 24

వ. సర్వకాలంబులను విడువక యాశ్రయించి యుందుము. 25

అనవిని నారదుండుఁ బర
మాద్భుతమందుచు, నోటమాటరా
క, నిలచెఁ జేష్టఁదక్కి; యటు
గ్రమ్మఱనొయ్యనఁ దెల్విఁ నంది, లో
ననుకొనె నిట్లు, 'జన్మమిది
వ్యర్థము; ఛీ! యిటుగానమందు సా
ధనమొనరించి, తుంబురుని
దాటకపోయితి నెంతనీచమో? 26

అనుచుఁ దనుదాననిందించుకొనుచుఁ విష్ణు
సన్నిధికినేగియును నిరుత్సాహుఁడగుచుఁ
బలికె; జరిగినతన గర్వభంగ, మంతఁ
జిఱునగవుతోడ వెన్నుఁడుఁ జెప్పెనిట్లు.

నారద! గానబంధుని ఘనంబుగ సేవలొనర్చి, గానముల్
నేరిచినావహంకృతిని; నీ వల తుంబురుఁ గెల్వలేవు; నే
ద్వారకయందు యాదవుల వంశమునన్ జనియించువాఁడ, నీ
వారిమినుండు మంతకును నొప్పుగఁ జెప్పెద గానతత్త్వమున్.

దేవకియందు నాఁడు వసుదేవునకున్ జననంబునంది, సం
భావితమూర్తినౌచు, ఘన పద్ధతినేర్పుదు గానతత్త్వమున్;
నీపటుతుంబురున్ గెలువనిల్తువు తథ్యము చింతలేల? కా
ర్యావసరంబులెప్పుడు మహత్తరకాలము రాకఁదీరునే? 29

[illegible] త్రైన మహాయుగములు
[illegible] ద్వాపరాఖ్యయుగము నను
[illegible] దాక (బూని నీవు
[illegible] జెలిసిమనుము. 30

[illegible] సముం జెం
[illegible] వలచి మొక్క, తేజోనిధియా
[illegible] వీణా
[illegible] శ్రీవిష్ణుదేవభజనారతుండై. 31

[illegible] వాసుదేవపరాయణుండై దిగంత
[illegible] నందదు గంధర్వాప్సరోగణంబులో నంగీ
[illegible] నొనుచు నొక్కనాండాత్మగురుండైన విరించిని
[illegible] నన్నేడు. 32

[illegible] గానముల్ సలుపు
"హాహాహూహూ"లఁ గాంచి, వి
[illegible] గానవిద్యవహయన్
గాంక్షించి, సేవించి యెం
[illegible] పుణ్యముసంది మించి ఘనసం
[illegible] మంబు మిన్నందఁగా
శ్రీ [illegible] దివ్యనామగుణకీర్తిన్
[illegible] భక్తితోన్.

[illegible] లందఁగఁ జేసి, స్వకీయ వీణతో
[illegible] దేలుచు నెల్లెడ సంచరించుచున్

గోపముదీరఁ దుంబురుని గోరి జయింపఁగవచ్చి చూచెఁద
ద్వ్యాపకమాగృహాంగణమునందుఁ గలట్టి విచిత్రవైఖరిన్.

సురకాంతాకృతులంది ద్వారముకడన్
  సొంపారు షడ్జాది సు
స్వరకాంతల్ దమసన్నిధిం బొలుచు భా
  స్వద్దివ్యమౌనీంద్రునిన్
గర మీక్షింపక, ఘోరమోములిడి
  యున్నన్ గాంచి, యత్యంత దు
ర్భర లజ్జానమితోత్తమాంగుఁడయి
  నిర్భాగ్యంబు భావించుచున్ 35

అచ్చోటు నుండఁజాలకయు
  నాతని గెల్వఁగలేమి నారదుం
డెచ్చటికేనియుం జనియు,
  నిచ్చటనచ్చట గానవిద్యలో
నచ్చులు వోసినట్టి విబు
  ధావళిఁగాంచుచు. శాస్త్రపద్ధతుల్
పొచ్చెములేని పట్టుదలఁ
  బూనుచు నభ్యసనంబొనర్పఁగన్.

అంతటఁ గాలముంగడువ నాహరి నాఁడు వచించినట్టి వృ
త్తాంతముఁబట్టి యానందవసుధానిధిచంద్రుఁడు కృష్ణమూర్తి. ధీ
మంతుఁడు పుట్టియుండునని మానసమందు నెఱింగి, నిర్మల
స్వాంతుఁడు నారదుండు గనవచ్చెను రైవతకాద్రిభూమికిన్.

శ్రీకృష్ణుండును జూడవచ్చిన
మునిశ్రేష్ఠున్, మహద్భక్తిన
స్తోకార్ఘ్యాదు లొసంగి స్వాగతము సం
తోషంబుగాఁ బల్క, వి
ద్యాకాముండగు నారదుండనియెఁ
గృష్ణా! నాడునీవన్న య
ట్లా కారుణ్యముఁజూపి, గానమున ధ
న్యాత్మున్ ననుం జేయవే! 38

అని ప్రార్థించినఁ గృష్ణుఁడు
విని పక్కననవ్వి యంతఁ బ్రియమలరఁగ ని
ట్లనె జాంబవతిన్ గని, యీ
మునివరునకు గానవిద్య బోధింపగదే! 39

వ. తదనంతరంబు.

జాంబవతీదేవి శాస్త్రోక్తముగ నొక్క
సంవత్సరము గానసరణి నేర్పె
నటులె జనార్దను నాజ్ఞను సత్యభా
మయు వత్సరము నేర్పె మహితవిద్య
నారీతి రుక్మిణి యాదరంబున రెండు
వత్సరంబులు గానఫణితి నేర్పె
నాలుగేండ్లిట్లు గానము నేర్చినం గాని
స్వరకాంత లీమునీశ్వరునఁ" జూడ

నైన లేదని యంతఃపురాళి యెల్ల
రనఁగ; షాడ్గుణ్య సంపద నలరువాఁడు
వాసుదేవుండె స్వయముగఁ బట్టిపట్టి
స్వరములను నారదునకు నేర్పంగ దొడఁగె.

ఆ జగద్గురుఁడైన జనార్దనుండు
కృష్ణుఁడే నారదునకు సంగీతశాస్త్ర
పద్ధతుల నేర్పఁ 'సరిగమపదని'యనెడు
స్వర సరసిజాక్షు లపుడు ప్రసన్నలైరి. 42

సాక్షాత్కృష్ణజగద్గురుండె గురుఁడై
సంగీతమున్ నేర్పఁ బ్ర
త్యక్షంబైన స్వరాళిఁ గాంచి, ముని స
త్యానంద బోధాత్మ స
ద్వీక్షాగ్నిన్ దనమత్సరంబు నటు
బూదిన్ జేసె; నెందైన న
గ్నిక్షోభంబున నెందుకట్టియలకున్
నిల్వంగఁ దావుండునే?

అంతట నారదుండు బర
మాద్భుతమందుచు, భక్తిభావ మ
త్యంతమునంది పొంగుచు, న
నంతునిలీలలఁ బ్రస్తుతించుచున్

జెంతనెయున్న కృష్ణపద నీ
రజముల్ శిరసావహించుచున్
జింతలులేక మైమరచి
చెంగున గంతులువైచి యాడుచున్. 44

మనోజ్ఞవృత్తము :—
పరమదయానిధీ! భక్తపాలనపండితా!
నిరుపమ కాంతివిశేష నీరదదేహా! సుం
దరదరహాసవిలాస! తార్క్ష్యవరూప! నీ
వరమహిమంబును జెప్ప వాకులు చాలునే?
నిను దెలియ నంతవరకును
ఘనతర విద్యలను నేర్చి గర్వించిన వాఁ
డును, నిన్నెఱింగినంతనె
వినయముఁ జూపించు నెంతవెఱ్ఱికి నైనన్. 46

వ. అని యింకను నివ్విధంబున వినుతించు నారదుం గని హరి యిట్లనియె. 47

పూర్వము నుండియుం గలదు పుణ్యఫలంబగు భక్తి నీకు నీ
గర్వమె యింతసేసినది; గానమహిమ్నుఁడవైతి; జ్ఞానమున్
సర్వము నీకుదక్కినది; సత్యమెఱింగితి వీవు తుంబురున్
బర్వముగాఁగఁ గూడుకొని పాడుకొనందగునయ్య!
యీపయిన్. 48

నీకుఁగల్గినట్టి నిస్తులమైన ప్రా
చీనయోగమునను, బూని నాదు

సన్నిధి నెప్పుడుండి సంగీతమును బాడు
కొనుము చిత్తశాంతిఁ గాను మనంగ.

వ. నారదుండును మహాప్రసాదంబుగఁ దదాజ్ఞం గైకొని రుక్మిణీసత్యభామాజాంబవతీ సమేతుండైన యాశ్రీకృష్ణ సన్నిధానంబునఁ దన యనన్య సామాన్యగానవిద్యా విశారదత్వంబుం దెలుపు గానంబొనరించి, యవ్వారి యాత్మానందంబుం జూఱఁగొనియె.

ఓ భరద్వాజ నీవొప్పుగవింటివే
గద! గానవిద్యాప్రకార మెల్ల
నారాయణుని గుణనామకీర్తనముల
సర్వజ్ఞుఁడై విష్ణుసన్నిధిఁ గాని
యానందమును బొందు; నటుగానిచోఁ గాఱ
గానివాఁడయి నరకంబు నొందు
హరినామకీర్తన మాలకించినవైన
హరి యనుగ్రహపాత్రుఁడై వెలుంగు

జానకీ జన్మసంవృత్తాంత మేను నీకుఁ
దెలుపుచుఁ బ్రసంగవశమున దివ్యదృష్టి
ముందు రాబోవునవతారమూర్తి యైన
కృష్ణు వీక్షించి తెలియ వచించినాఁడ.

పద్మనాభవృత్తము :—

శ్రీరామనామం బెలెంధ్రైన గానంబు
జేయంగ నావాయుసూనుండు భక్తిన్
జేరంగనై ప్రాంజలింబట్టి తాదాత్మ్య
సిద్ధిఁన్ మహోత్సాహుఁడై పాడుచున్, నా
ట్యారంభుఁడై నేత్రయుగ్మంబునం దప్పు
డానందబాష్పాంబు పూరంబు లొల్కన్
ధీరాత్ముఁడై యుంటఁడే! జానకీనాథ!
నే నెంతవాఁడన్ బ్రశంసింప నిన్నున్.

— 0 —

రావణ విజయము

శ్రీమ ల్లోకాధారా !
భూమిభ రాపహరణా! సురపూజిత చరణా!
ప్రేమానందాభరణా!
ధీమ ద్వాయుసుతహృదయ దీప్తాభరణా!
అంత వాల్మీకి తనశిష్యు నరసి మఱియు
నో భరద్వాజ! నారదుఁ డొక్కనాఁడు
లక్ష్మి కిచ్చిన శాపఫలంబుగాఁగ
నామె రాక్షసికిన్ బుత్రియయ్యె ననఁగ. 2

వ. విని భరద్వాజుండును దద్వృత్తాంతంబు సవిస్తరంబుగా నెఱింగింపు మనిన వాల్మీకి యిట్లు చెప్పందొడంగె. 3

వినుము దశాస్యముల్ మఱియు వింశతి బాహువులుంగలట్టి, దుర్జనుఁడగు రాక్షసుండు యమరాజు జయించి జగాల నేలఁగా
ఘనతపమాచరించె నల కంజభవార్థ మనేక వర్షముల్
వనములఁ దీవ్రపస్థఁగాని వాయు వెతిండిగనుండి చండతన్.

ఆరావణుని దపోగ్నికి
వారకలోకాలు భగ్గుభగ్గున మండెన్
ధీరతఁ జెడి పరమేష్ఠియు
నారక్కసు ముందల నిలిచి యమరులు గొలువన్. 5

ఓయి పౌలస్త్య! విరమింపు మోయి! తపము
నీనితాపాన లోకవిధాన మెల్లఁ
దారుమారగుచుండెఁ జిత్తమునఁ గల్గు
వరము దెల్పు మొసంగెడివాఁడ ననిన. 6

రవిబింబంబున దీక్షన్
దవిలించినచూపు నల్లనన్ మరలిఁచి, యా
దివిజార్చిత విధిపదముల
కవనతుఁడై రావణుండు నడిగె వరములన్. 7

ప్రభువరా! దేవదేవ! వరమ్ము లొసఁగి
నన్ను నుగ్రహింపఁగ వచ్చినాఁడవుగద!
చావులేనట్టి వరము నొసంగుమయ్య!
యనఁగ విని బ్రహ్మదేవుండు ననియె నిట్లు. 8

నీ కోరిన యీవరమును
నీవలదు; మఱేద్దియైన నిచ్చెద; నడుగం
గావచ్చు నీవటన్నన్
రావణుఁ డిట్లడిగెఁ గపటనయమార్గమునన్. 9

అమరత్వ మీయఁగా ననువుగాకుండిన
నర్థింతు వేఱొండు నరయు మింక
సురరాక్షస నిశాటవరయక్షు లురగులు
నప్సరోగణము విద్యాధరులను

గిన్నరు లాదిగా నున్న దేవగణంబు
　　నను(జంపలేనట్టి ఘనవరంబు
నిడు మని వేడ(గా నిచ్చి, బ్రహ్మయు(బల్కె
　　నొకనా(డు నీకూతు నొడిసి పట్టి

పొందు(గోరంగ నిన్నామె పొందకుండు
నదియె కారణముగమృత్యు వౌ నటంచు
నమరగణపరివృతుడయి యంతలోనె
చిత్రముగ నదృశ్యుండయ్యె;సృష్టికర్త. 10

వ. అంత నా రావణుండును దనమనంబున. 11

మానవులనంగ నొకలెక్కలోనివారు
గారటంచును; దనచావు వారినుండి
కలుగనేర దటంచును దల(చి; యట్టి
వరము నాకేల ? యనుచు నిబ్బరమునుండె. 12

వ. మఱియు నారావణుండు. 13

వరగర్వంబున వీర్యదర్పమున దేవవ్రాతమున్ గెల్చి. యు
ద్ధుర దీక్షన్ జగతీత్రయంబునకు నెందున్ దానెయీశుండునై
మరల్ దానొకనా(డుమౌనులజయింపన్ గోరియాదండకన్
మరితాత్ముండయి చేరిబుద్ధి(దలచెన్ గ్రూరంబుగా నివ్విధిన్.

ఈమునుల గెల్వకుండ(గ
నే. "ముల్లోకముల గెల్చి నిల్చితి"ననరా

దేమాత్రము; వీరలఁగాని
నేమించియుఁ జంపవలయు నిష్ఫలమైనన్. 15

అని భావించి మునీంద్రులన్ బిలిచి
"యారా! మూఁడులోకంబులన్
ఘన దోశ్శక్తి జయించినాఁడ, నిటుపై
నాపూజలే సల్పుచున్
ననుగీర్తింపుఁ డనన్యభావముల"
నన్నన్, వారు నిర్భీకులై
"వినుమా! రావణ! నీకుమాకు జగతిన్
విశ్వేశ్వరుం డొక్కఁడే! 16

కావున నిన్ను దైవతముగాఁగ భజించుట యెట్లు? నీ మనో
భావము మార్చుకొమ్మిదియు భౌతిక దేహ మశాశ్వతంబు, నీ
వేవిధి మమ్మునర్చనను నిందలి యాత్మను జంపలేవు; నీ
చేవ యడంగు కాలమును జేకురునెన్నటికైన రావణా! 17

దశముఖుఁ డామహామునుల
తాత్త్విక వాక్యము లాలకించి, దు
ర్యశమె శుభంబటంచును శ
రాసనమెక్కిడి పండ్లుగీటుచున్
విశసనముం బొనర్చుట
కు వేగమె వారిపయిన్ శరంబులన్
నిశితములన్ విడల్చి యొ
క నేర్పునఁ దద్రుధిరంబు గైకొనెన్. 18

వ. అట్టి సమయంబున. 19

సుతశతకంబు గల్గిన విశుద్ధుఁడు, కృత్స్నక్షమరుండు నా, మహా
ప్రతతుఁడగు మహాని, లక్ష్మి తనపట్టిగఁ బుట్టఁగఁగోరి, పాలతో
సతత మొకపాత్ర నర్చనము సల్పుచు నుండఁగ,

దానిఁబట్టి క్రూ
రత మునిరక్తపూరణ పరంబొనరించియు దర్పమేర్పడన్. 20

మోదముతోడ నాకలశ

ముంగొని, లోకవిజేతయాచు, ర
క్షోదయితుండు రావణుఁడు

చొక్కుచు, లంకకుఁబోయి, యందుమం
దోదరిఁ గాంచి యాకలశ

మొప్పుగఁ జూపుచు "నోసి! దీనిలో
మేదురమై మహామునుల

మేనుల రక్తము నిండె నెండియున్. 21

ఈరక్తంబును ద్రావకు
మేరికినిడఁ బోకు; మిద్దియెంతయు విసమై
దోరించు; దీని విజయో
దారంబగు చిహ్నముగ నె, తనివింగనుమా! 22

ఆమహామునులైన బ్రాహ్మణులలోణి
తమిదియు మనకుఁ ద్రావంగఁ దగదు వినుము!
కాలకూటమునకు మించి కాలుఁజేర్చు
గాన భద్రంబుగా దీనిఁ గాంచవలయు. 23

మూఁడుజగంబుల గెలిచిన
వాఁ డని నాబిరుదు నిదియె ప్రకటింపంగా
నోఁపక గొని తెచ్చితి; నే
నాఁడేమఱకుండ దీని ననుపవలెఁ గనుమా! 24

నిశావృత్తము :-
కదివెసలను వీరవర్యుల్ మహారాక్షసుల్ దండకన్
గనిసిన జగమెల్ల గాటంపుఁ జీకట్లతోఁ నిండ, నా
యదనున నొకఁడీవె యంతన్ ఖరాఖ్యాదులన్ జంప, స
మ్మదము సకలజీవ పుంజంబు నొందెన్ గదే! రాఘవా! 25



సీతాజననము

శ్రీసూర్యాన్వయనాయక!
భాసురసూర్యాత్మజాత్మవందితమిత్రా!
దాసవిభీషణశరణో
ద్భాసిత చరణారవింద! భక్తోద్ధరణా! 1

వ. ఓ భరద్వాజా! రావణుండు త్రైలోక్య విజయ సంరంభుండై.

అంతటఁ దృప్తిఁ జెందక య
హంకృతి రూపము దాల్చినట్టు ల
త్యంత మహోగ్రహోగ్రుఁడయి
ధర్మమువీడి సురప్రకాండమున్
వంతలఁ బెట్టుచున్ మునులఁ
బట్టుచుఁ గొట్టుచుఁ గంతుచేతిలో
నింతఁగనోడి దేవతల
యింతులఁ దాఁజెఱపట్టి యేఁచుచున్. 3

గర్వము మేరమీఱుటయుఁ గాముకుఁడై సురయక్షనాగ గం
ధర్వ విలాసినీమణులఁ దారలుగాఁ గొని మందరాఖ్యహా

పర్వతమందు మాసములు
వర్షములుఁ గడు పంగఁ జొచ్చె; నీ
యుర్వి సుఖోపభోగవిభ
వోద్ధతుఁడై దశకంఠుఁ డయ్యెడన్. 4

పంతముమీఱ దేవతల భార్యలయందలి సుందరాంగులౌ
కాంతలఁ బట్టి రావణుఁడు కర్కశవృత్తినిమాని, వారితోఁ
గంతువిహారముల్ సలుపఁగాఁ దమకించిన, వారలెల్ల న
త్యంతరహీనులై యతనిఁగాదనఁజాలక భీతచిత్తలై. 5

ఈతని బారినుండి యెటులేనియుఁ బోవఁగశక్తిలేదు, మా
నేతలు వీనిగెల్తురన నింగినిఁ గల్గుసుమంబుగాదె! యం
చాతనుమధ్యలెల్లరును నాత్మవిచార మడంచికొంచు, నె
ల్లొ, తనువిచ్చి భోగ్యతఁగడుంగడు రావణుఁ దృప్తుఁజేసినన్.

మద్యపాత్రను నొక్క మంజువాణికి నోటి
కందించి త్రావించు మందగతిని
నొకకాంత యాకల నొప్పుగా నవరించి
మోవిఁగైకొను నొక్క మోముతోడ
గమగమావాసిత సుమమంజరుల నొక్క
యలివేణి కొప్పున కందగించు
మృగమద సౌరభస్థగిత తాంబూల మొ
క్కలతాంగి మోమున వెలయఁజేయు
పచ్చకప్పుర మొలసి, సువాసనలను
విరియు గంధంబు నొకచేత వెలయు, నొక్క

లలిత పీనస్తనీ స్తనలవణిమమునఁ
బాయు; రావణుఁ డిట్లుపభోగగరిమ. 7

వ. ఇవ్విధంబున ననేకవర్షంబులు కామోపభోగ పరాయణుండై, యంతఃపుర స్మరణంబైన మాని, దూరదేశంబగు మందరాద్రినున్న ప్రాణనాథుం దలంచిన మందోదరీ సతీమణియుం దనమనంబున నిట్లని విచారించె. 8

ఆనందంబున కాదిపీఠమయి యేతాత్మారాధ్యుఁడౌ నాథుఁడే
తానీరీతిని మేనుఁగానక యనంతశ్రీల భోగింపఁగా
నానే! యంతిపురంబునన్ గలుగు నర్ధాంగిన్ ననుం జూడఁగా
మానెన్, ఛీ! యిక జన్మమేమిటికి? సంపద్రాజి నాకేటికిన్?

భర్తచే వంచనంబు, సపత్నులగమి
చే నిరాదృతి నందిన స్త్రీకిఁ బ్రాణ
భరణమేటికి? యౌవనభర మదేల?
పతినిరాదృత జీవచ్ఛవంబుగాదె !

ఇంతకుఁ బూర్వ మవ్విధి ము
నీశ్వరరక్తముతోడ నిండి, యే
కాంతమునందు నున్న విష
కల్పముఁ దత్కలశంబువట్టి, దుః
ఖాంతముగాఁగఁ ద్రావెద, న
టంచును వేగఁ దదీయరక్తమున్
సాంతముగాఁగఁ గ్రోలు నిము
సంబున గర్భముదాల్చె; యిట్లనున్, 11

చావును గోరి యియ్యదివిషంబని త్రావితి నక్కటా! యిటుల్
జీవితశీలసంపదఁ జేటునొసంగునె శోణితంబు? నే
నేవిధి నీయపప్రథను హేయముగాఁ దలఁదాల్చుదాన? నా
భావమునందు నొందుదలఁపన్ విధిచైదము వేర యయ్యెనే?

ప్రాణనాథుండు కొన్నివర్షములనుండి
పరవనితలందు సంభోగ పరవశుండు
గాఁచు, దేశాంతరుండైన, నతివ యెట్లు,
గర్భవతియౌట? హేతువుగలదె పలుక? 13

ఎప్పటికైన నాదుహృదయేశుఁడు నన్ గనరాకయుండునే?
యిప్పటి నాదుగర్భము సమీక్షయొనర్పడె? హేతువేమటం
చప్పుడు చప్పునన్ బలుక నాతనికేమని చెప్పుదాన? నేఁ
జెప్పెడి సత్యమున్ వినునె? చేయున దేమిక? శంకరా! ప్రభో!

చింతానలదగ్ధంబగు
స్వాంతంబునఁ బొగిలి యిట్టివాదు వొలంగఁ
శాంతపథుఁదారిఁ గానక
చింతలలో మునిఁగి యిట్లు చింతించె మదిన్. 15

ఒరు లెఱుఁగరాని విధముగఁ
బఱచియు నెవ్వేని దీనిఁ బాపుకొనంగాఁ
గర ముత్తమసాధన మగు
నరయన్ వేరొండు మార్గమున లేదనుచున్.' 16

పుణ్యతీర్థసేవఁ బోవలెనని చెప్పి
పుష్పకంబు నెక్కి పోయిపోయి

దీక్షఁబట్టి యలకురుక్షేత్రమున కేగ
నంత నచటఁగనియె నాఁడుకూన. 17

దిశలు ప్రసన్నములయ్యెఁ; ద్రి
దశులంతటఁ బుష్పవృష్టిఁ దగఁగురిసిరి; ధా
త్రిశమంబు వహించెను; నట
దశకంఠుని గుండెలదరెఁ దక్షణముననే. 18

మందోదరి తనగర్భము
నం దుదయమునందియున్న యోనిసువు మొగం
బందముగఁ జూచినంతనె
కుంపై దిలకంబు నేలఁగక్కున ద్రాలెన్. 19

ఆవిధిఁ బుట్టియున్న పరమాద్భుత సుందరదివ్యరూప శో
భావహమంగళాకృతిని నారసి యారసి, దాని వీడఁగా
భావము నిచ్చగింపని యపారవిచారవిదారితాత్మయై
కేవల శీలపాలన, మకీర్తి వినాశమె బుద్ధినిల్పుచున్. 20

శ్రీకురుక్షేత్రమందునఁ జేవకొలఁది
వేగముగ విస్తృతంబగు వివరమొకటి
యేర్పడనొనర్చి; శిసువు సమీక్షఁజేసి
దాని యపరూపసౌందర్య మానియాని. 21

సౌరుమీరిన జిలుగుబంగారుపెట్టె
నొక్కదాని నాగోతిలో నుంచి యందుఁ
బచ్చనగు పట్టువస్త్రంబుఁ బఱచి, భద్ర
ముగ శిసువునందులోఁ బెట్టి పూడ్చఁదలఁచె. 22

చిత్తసమాధానమ్మున౯
దత్తఱవడి గోతవెట్టి; దయతోఁ గరముల్
మెత్తనయి పట్టుఁదప్పిన
నుత్తలపడుఁ జిత్తశాంతియును దననువిడన్. ౧

మనసు నొప్పింపఁ గరములు వినకయుండుఁ
గరములకుఁ జెప్పిరొప్పింపఁగా మనంబు
వినక భీష్మించు, నీరీతి మనముఁ గరము
లొక్క రీతి నొనర్పక చిక్కువెట్టె. ౨

కన్నబిడ్డను గోతిలోఁ గప్పిపోవఁ
దలఁచి ముద్దాడి, యందుంచి, తక్షణంబ
మరల వైటను బెట్టుచు, మానసమునఁ
జేవచాలక యక్కునఁ జేర్చికొనును. ౩

ఆలస్యంబయినంత మానవులు నే
వైనన్ స్వకార్యార్థ మీ
వేళన్ వచ్చి మదీయగోప్యమును ను
ర్వన్ జూటఁగావచ్చు, లే
దాఁ లోలాత్ములు దేవతాగణము లే
నాకాశమందుండి యీ
బాలన్ నన్ను జూచి, రావణుని దె
ప్పంబోదు రిప్పట్టునన్. ౪

అనుచు నీరీతి లోలోన బనవి, మనసు
రాయిఁగాఁ జేసికొని యు నేత్రములుమూసి

చేతులారంగ బిడ్డను గోతఁబెట్టి
నేల నెటువలెసరిఁ జేసి నిలువలేక. 27

ఏడ్చుచును, గంటికిన్ మంటి కేకధార
గాఁగ బాష్పములంగార్చి, వేగఁబోవఁ
గాళ్ళురాక; మందోదరి, కడకు నెట్లొ
స్నానమాడ సరస్వతీనదికిఁ జనియె. 28

స్నానమొనర్చియు మైలన్
బోనాడి విమానమెక్కి- పూర్వాకృతియై
తా నేఁగి లంకకును, దన
దీనత బయలుబ్బనీక తేకువ నుండెన్. 29

వ. ఓయి! భరద్వాజా! మఱియువినుము.

అంతటఁ గొంతకాలమున
కామిథిలాధిపుఁ డాస్థలాన, న
త్యంత సముత్సుకత్వమున
యజ్ఞముసేయఁ దలంచి, యాత్మలోఁ
జింతలుమాని యచ్చటకుఁ
జేరియు, నాఁగటిచేత దున్నఁగాఁ
గొంతుల నీను పట్టిరొక
కందుబయల్పడె చాలులోపలన్. 31

బంగరుపెట్టియం దపు డ
భంగురయై కనుపట్టుచుండి యా
బంగరు బొమ్మయై మెలఁగు
బాలికఁగాంచిన రాజయోగి, స

ర్వాంగమనోహరాంగిని స్వ
హస్తములన్ గొని, యీమె జన్మకున్
సంగతియైన యీపృథివి
నన్ గృపఁజేసె నటంచు నెంచుమన్. 32

ముద్దులు మూటఁగట్టు నెలమోమున నవ్వులు
మోసులెత్తఁగా
నద్దిర! కాలుసేతులును నట్టిటులాడఁగఁ, జూపుబిత్తరుల్
దద్దయుఁ జిత్తశాంతినిడ, దైత్యకులాంతక దీక్షఁబూని న
ట్లిద్దశలోనె ముచ్చటగ నాపిశికిందనను బట్టె బాలయున్.

వ. అట్టి దివ్యబాలారత్నంబు గాంచుచు జనకుండును
దనమనంబున. 34

చిత్రముగాఁగ మంగళవిశేషములన్ వెలుఁగొంది యీకురు
క్షేత్రపవిత్రభూమి నెటుచేరెనో యీ శిశుమూర్తి
యింతకున్
బాత్రుఁడ నౌదునే పరమపావన యాగవిశేషదీక్షకున్
శాత్రవవిఘ్నమేమొ? యని, చాలఁగనాజనకుండు చింతిలన్.
ఆకాశంబుననుండి యంత నశరీరాశ్చర్యవాక్యంబు లి
ట్లాకాలంబున విన్చె, "నోయి జనకా! యా త్మాను
మానంబు త్రే
లా! కల్యాణము లెల్లలోకముల కత్యంతంబు సంధిల్లె; నీ
వీకన్యామణిఁ గూతుఁగాఁ దలఁపుమో యిం! శాశ్వతా
నందమూ.

నాఁగటి చాలులోన జన
నంబును బొందినదాట నీమెకున్
రాగమెలర్ప 'సీత'యను
నామముఁ గూర్పుము; యజ్ఞకార్యమున్
వేగమె దీక్షఁబూని నెర
వేర్పుము విఘ్నము లే; దటంచుఁ దా
బాగుగఁ బల్కు యా గగన
వాణియు సత్యముఁ దెల్పెనర్మిలిన్. 37

ఆ యశరీరవాగ్విభవ మంతయు మైథిలుఁ డాలకించి, యా
హ్లాయముమీర సీతఁగొని, యంతిపురంబును జేరి, రాజ్ఞికిఁ
బాయక సర్వముఁ దెలియఁ బల్కుచు, బాలనొసంగ,
నామెయున్
దీయని ప్రేమ నాశిశువు నెక్కొను నక్కునఁజేర్చె ముద్దుగాన్.

వ. అట్లంతఃపురంబున దినదినప్రవర్ధమానయగు
నబ్బాలయు. 39

పకపకనవ్వగా బాష్పంబులేగాని
యితరమూ కన్నీరు నెఱుఁగకుండు
స్నానకాలమునందె మేను గన్పడుఁ గాని
యేవేళ భూషల నెనసియుండు
కాలిమువ్వలసద్దు గలుగఁగోరినవేళ
నేగాని, నేలఁగా ల్నిలుపకుండు
నిదురలోఁ గదలీక పదలియుండుటె గాని
చురుకుఁదనంబెప్డు చూపుచుండు

నిట్టు లల్లాకుముద్దులపట్టియగుచు
నామహాలక్ష్మి సీతాసమాఖ్యవడసి
యలరె నెలబాలుపగిది నత్యంత నేత్ర
పర్వముగ జనకాధీశు భవనమునను. 40

ఓ భరద్వాజ! జానకీశోభనాంగి
పుట్టినవిధంబు వింటి వీపుణ్యచరిత
నెవరు వినినను జదివిన నిహపరముల
భుక్తిముక్తులఁ దప్పక పొందఁగలరు. 41

చంద్రకళావృత్తము :—

జానకీహృదయాంబుజభృంగా ! సాధుమునీశ్వరసంగ ! స
మ్మానితాఖిల నిర్జరసంఘా ! మర్దితదైత్యసమూహా! రా
మా! నిరంతరమున్ భవదంఘ్రుల్ మానక సేవలఁ జేయఁగా
దీనభావములేని సుఖాప్తిఁ దేవ! శరణ్య! యిడంగదే!



సీతాకళ్యాణము - శ్రీరామమహిమ

శ్రీకర ! రణరంగమహా
భీకర ! పరమమౌనిచిత్త విలసన్నవప
ద్మాకరహంసా ! ఘనసుగు
ణాకర ! శ్రీరామచంద్ర ! హరిహరరూపా ! 1

వ. మఱియు నో భరద్వాజ! సీతారాములకల్యాణంబును శ్రీరామమహిమావిశేషంబును దెలిపెద నాకర్ణింపు మని వాల్మీకిమునిపుంగవుం డిట్లని చెప్పందొడంగె. 2

దశరథతనయుండై దశముఖాదుల ద్రుంపఁ
బుట్టిన శ్రీరామ భూవిభుండు
జనకు నానతిని విశ్వామిత్రమౌనితో
నరిగి తాటకిం జంపి, యంత నసురుఁ
డౌ సుబాహునిఁ గూర్చి యపుడె మారీచరా
క్షసు నబ్ధిఁ ద్రెళ్ళఁగా ఘనత నేసి
కౌశిక యాగరక్షణ జేసియు నహల్య
కును శాపముం బాపి, జనకపురముఁ
జేరి, శివధనుర్భంగము సేసి, వీరుఁ
డై దశరథుఁడు బంధుమిత్రాది జనులఁ

గూడితా, రామచంద్రుండు గోర్కెమీర
విధివిధానముగా సీత బెండ్లియాడె. 3

స. అట్టి శ్రీరామభద్రుండును.

జనకుఁ బూజలన్ గాని ప్రశాంతమనోహర దివ్యభాసితో
జ్జనహృదయంబుతో, సకల బంధుజనంబులు తోడురాఁగఁ ద
ద్ఘనతర తూర్యనాదము లెకాయెకీ దిక్కులఁ బిక్కటిల్ల, సీ
తను దన చెంతనుండి ముదంబున నేఁగె నయోధ్య చేరఁగన్. 5

అటు శ్రీరాముఁ డయోధ్యకుం దరలు నా
యధ్వంబునన్ గ్రోధదృ
క్చటు లాశాంతములంట, భీకరమహా
గంభీర వాగ్వైఖరిన్
కుటిలభ్రూకుటి ఫాలభాగవికట
స్ఫూర్జరంబుగా నొప్పు నా
ర్భటిమీఱన్, జమదగ్నిసూనుఁ డెదురై
వచ్చెన్ ధనుర్ధారియై. 6

ఫాలమునన్ విభూతియును
బన్నని దీర్ఘ జటన్ శిరంబునన్
గ్రాలఁగ, నోష్ఠముల్ వడఁకఁ,
గృష్ణమృగత్వచముం ధరించియు
ద్వేలమహోగ్రుఁడై, పరశు
దీధితు లల్లడఁబర్వ, రక్తనే
త్రాలసు రాముఁ గ్రమింగెడి వి
ధంబునఁ దోఁచెను జామదగ్న్యుఁడున్. 7

రాముఁడు ధీరతన్ బరశు
రాముని వాలక మెల్ల, జూచి, నె
మ్మోమున మందహాసరుచి
పొంగిపొరిపోవ, వచించె, నిట్లు, లో
హో! మునిసర్య! స్వాగతము!
యోగివరేణ్య! మదర్చనావిధుల్
ప్రేముడిఁ గైకొనంగదె! ప
విత్రముఁ జేసి మదీయవంశమున్. 8

సాక్షా జ్జంగమదేవత
లీక్షితి బ్రాహ్మణులె యన్న, ఋషిపుంగవులన్
దక్షులు వచింపఁదగమే !
యక్షీణ సపర్యలంది యలరింపుఁ డిఁకన్. 9

అన విని జామదగ్ని హృద
యంబున విస్మయమంది, వీని యా
ననమున భీతి దోపదు, మ
నంబున ధీరతఁ గల్గియుండియుఁ
వినయవచః ప్రసంగముల
విజ్ఞతఁ జూపుచు నున్నవాఁ డహో !
ఘనతర రామనామమునఁ
గల్గు మహాత్మ్యపటుత్వమే యగున్. 10

వీనికిఁ గల్గుధైర్యమును వీనిపరాక్రమ మెంతదాకఁ గా
లూనఁగ నౌనొ? యింతయును నొక్కక్షణంబున
మాడ్చివైతు; నెం

దేవియు నెవ్వఁడేనిఁ గనుఱెత్తి ననుంగని యున్న శాలిలన్
గానఁగ నయ్యెనే? ముసలి కాలము వాఁడ నటంచు నెంచెనో?
అనుచు లోలోనఁ దర్కించుకొనుచుఁ, బరశు
రాముఁ డాగ్రహోదగ్రుఁడై రాముఁజూచి
పలికె, వర్షర్తుగంభీర జలదగర్జ
నానుకారి వచస్సుల నహరియిల్లు. 12

ఓరీ! రాఘవ! నేనెవండని నీయుద్దేశ్య? మీవింతకున్
'పోరా! బోనముసేసి' యన్నటుల సంబోధించు చున్నావు;గీ
బీరం బిప్పుడు సూపఁగావలయు రావే! ప్రాత్పైయు త్రుటిస్పాకీ
జీరల్ వారిన విల్లుపట్టి విరుపన్ జేకూరునే? సర్వమున్. 13

ఇదె బాణాసన మిద్దివైష్ణము సివి
ద్దానిఁ బూరింపి, బా
హు దురాడంబర మిప్డు సూపఁ బస
యెంతో! చేలు; నాపైని నీ
మదమెల్లన్ భసితంబొనర్చెదను,
రమ్మా! యంచు వేఁ బిల్చినన్
మదినేమాత్రము సంచలించక చిదా
నందుండు రాముండనెన్. 14

బ్రాహ్మణోత్తమ! మునివరా! పరశురామ!
యింతవరకును నైక్ష్వాకు లెంతయైన
బ్రాహ్మణతిరస్కృతిని బరాక్రమముఁజూపు
వారు గారన్న నామాటపలుక నేల?

బ్రాహ్మణులయందు నాపరాక్రమముఁ జూపఁ
బోవుట యధర్మ మట్లాటఁ బూజ్యభావ
మునవచించెద నాసపర్యనుగ్రహించి
నన్ను ధన్యాత్ముఁగాఁ జేయుఁడన్న; మునియు. 16

చాలుఁ జాలింక నీవినయా లవేల?
బాపఁడనటంచు నన్నొక పందఁ జేసి
పలుకుచున్నావు; మాటలఁ దొలఁగువాఁడఁ
గానని యెఱుంగవే మాయకలనయేల?

ఆమాటల్ విని రామమూర్తియును
గోపాటోపముం జూపి, "యే
నీ! మీ బోధనువిండు! నా క[illegible]నుచు నెం
[illegible] భార్గవున్ [illegible]చి, [illegible]
రాముం డిచ్చిన విల్లుపట్టికొని,
చక్రప్రక్రియన్ వంచి; బ్ర
హ్మాస్త్రం[illegible] నారినెక్కించి ధను
ష్టంకారమున్ [illegible]. 18

నారిని నాకర్ణాంతము
నారయమున లాగి విడువంగాఁ, [illegible]
స్తారరవంబది జగతిని
వారకదశదిశలు నిండి భరమై [illegible]. 19

ఉపములులేక యాకసము
నుండి హఠాత్తుగ భూతరాశి; తా
సునుగతిఁ ద్రుళ్ళిపాటుగ నే;
నొప్పుగ భార్గవుఁజూచి, రాముఁడున్
"వసుధరాణీసురా! మఱియు వాంఛి
తమెయ్యది? పల్కు"మన్న నా
శరమిది దీనినిన్ దొడిగి చా
తురిఁజూపు మటంచుఁ బల్కినన్. 20

రాముఁడు భార్గవాస్త్రము బి
రాన గ్రహించియు; నారిఁగూర్చి, సం
ధానవిశేషలాఘవము
గన్పడఁ గర్ణమునంటలాగి, యో
రామ! భవత్ప్రతాపమున
రాజులఁజంపితి వింతదాక, యెం
తో మహిమాన్వితుండవయి,
దుర్భరమయ్యాది యింకనీపయిన్. 21

ఓయీ! భార్గవ నన్నెఱుంగక మదోద్యోగోద్ధతిన్ జూపి నా
నాచాకితులఁ; నేనొసంగెదను దివ్యంబైన యాదృష్టి, నా
శ్రాయుత్తంబగు జ్ఞానమార్గమున సత్యంబౌచు జీవావళీ
శ్రేయంబై తగు విశ్వరూపమును భక్తిన్ గల్గి వీక్షింపుమా!
అనవినిన పరశురాముఁడు
ఘనలజ్జావినయభక్తి గౌరవములు మో

మున వెసఁగొని కనుపింపన్
గనె విశ్వాని దివ్యమూర్తిఁ గడు విస్మయతన్, 23
ద్వాదశాదిత్యు లేకాదశరుద్రులు
నష్టవసువులు నశ్వివ్యాదినక్షత్ర
పితృదేవతలును నశ్విన్యాదినక్షత్ర
ములును ప్రేతాగ్నులు మునిగణంబు
నల మరుద్గణములు యక్షులు గంధర్వు
లును, గ్రహమ్ములు నదులును, సమస్త
దేవర్షులును, బుణ్యతీర్థంబులును, నెల్ల
భూతంబులు; సముద్రములును, బర్వ
తములు, నుపనిషత్సహిత వేదములునాల్గు,
సాధ్వరుపతులును, బుక్ప్రసారములును
మఱి ధనుర్వేదములు మేఘమండలములు
మెఱపు లుఱుములుఁ గాన్పించె పరుసమీరి. 24
నెలలును బుతువులు, నయనం
బులు, వత్సరములును, సకలభోగములును జీ
వుల, లోకావళులును, గాం
చె; లయంబయి సృష్టియగుట శ్రీరామునిలోన్. 25
తోఁక చుక్కలు పిడుగులు వీఁకపడిన
యట్లు, భూకంపములు గల్గినట్లు, మిగుల
భీకరధ్వను లెసఁగ నాపిల్లునుండి
విడిచె బాణంబు శ్రీరామవిశ్వమూర్తి. 26

అనియును భార్గవుఁగప్పిన
పవనాగ్నేయ మత్సరముల మాయించి, వెసన్
పావనుఁడైనవమానై; భువనము
లవిరెన్ జూపఱలచూపు లక్షైనిలుపన్. 27

రాముని విశ్వరూపముఁ ది
రంబుగ దర్శనముం బొనర్చి, యా
రాముఁడెఁ శ్రేష్ఠదక్షి యటు బ్రక
న్ననఁ దెల్వినిగల్గి, భక్తిభా
వామృత హృద్వికాసుఁడయి,
యక్షరమూర్తి పదద్వయంబునన్
వేమరు సాగిలంబడుచు,
వేవినుతింప దొడంగె నీక్రియన్. 28

దండకము :—

దేవాదిదేవా! దివారాత్రముల్ నీవ; యాదిత్యుఁడున్ జంద్రుఁడున్ దారలున్, సర్వభూతంబులున్ భూతతన్మాత్రలున్ నీవ; వేదంబులున్ వానిభావంబులున్ భాషలున్ సర్వకావ్యంబులున్ గావ్యసారంబులున్ నీవయై; యెల్లలోకంబులన్ లోపలన్ వెల్పలన్ నీవె వర్తిల్లుచున్నావు; శిష్టావళిన్ బ్రోవఁగా దుష్టులం ద్రుంపఁగాఁ గష్టముల్ దీర్పఁగా విష్టపశ్రీసతిన్ బుష్టిఁబోషింపఁగా ధర్మసంస్థాపనోద్ధారివై శౌరివై శూలివై బ్రహ్మవై వజ్రివై నిర్జరుల్ కిన్నరుల్ యక్షగంధర్వ

లుఁ నాగులున్ దానవుల్ దైత్యులున్, రాక్షసుల్ సర్వ జీవావళుల్ గొల్వఁగా వారలే నీవుగా నీవెవారందఱందుండి, యీవిశ్వకావ్యంబునకు నాయకుం డీవయై, తద్రసంబీవయై రీతులుం శయ్యయున్ వాకులర్థంబులున్ సర్వపాత్రంబులున్ నీవయై, కావ్యకర్తృత్వమున్ సూత్రధారిత్వమున్ సర్వనేతృత్వమున్, సత్త్వమున్ దత్త్వమున్ నీవయై, సచ్చిదానంద రూపుండవై, త్యాగులున్ యోగులున్ మౌనులుం గొల్వ నాత్మస్వరూపుండవై, స్వర్గపాలాది దిక్పాలకుల్ బ్రహ్మముఖ్యామరుల్ నిన్ను సేవింపఁగా శంఖచక్రాదులంబట్టి శ్రీవత్సమున్ గల్గియున్ గౌస్తుభోద్దీప్తవక్షుండవై శేషశయ్యావిశేషంబునందుండి, యాపక్షిరాడ్వాహనంబొప్ప, శ్రీకామినిన్ వక్షమందూని, శ్రీనారదాద్యాత్మభక్తావళిన్ దేవమౌనీంద్రబృందంబులన్ గూడి పేరోలగంబుండి, ముల్లోకరాజ్యంబు నేలంగ మాయావిలాసుండవై, వేయినామంబులం గల్గి, వైతాళికానంతసంస్తూయమానుండవై, వజ్రవైడూర్యమాణిక్యముక్తాఫలాద్యాభమా భర్మసింహాసనారూఢ తేజోమయాకారముం బొల్చు దేవా! పరబ్రహ్మమూర్తీ! సదానందవర్తీ! స్వభక్తార్తి సంత్రాసకీర్తీ! నమస్తే నమస్తే నమస్తే నమః.

అనుచు వినుతించి, శిరమున నంజలించి
యమిత సాష్టాంగవినతుల నాచరించి

వేదవేద్య! సదానంద! విశ్వరూప!
రాఘవాకృతిఁ జూపింపరావె! యనిన. 30

రాముఁడు శాంతినొంది భృగు
రాముని ముందర సస్మితాస్యుఁడై
హైమవిలాసభాసురశు
భాభరణంబులఁ దాల్చి, జానకీ
శ్రీమతిఁగూడి, దీర్ఘమయి
చెన్నెసలారు ధనుస్సుపట్టి, ప్రే
మామృతమొల్కు చూపుల మ
హత్త్వమునన్ గనుపట్టె నెంతయున్. 31

ఆమూర్తిన్ గని భార్గవుండు రఘు
రామా! నన్ను గ్రసించి, ని
ర్వ్యామోహాత్ము నొనర్చినాఁడవు; మహేం
ద్రగ్రావముం జేరి, హ్రీ
శ్రీమన్ దాసకవిశ్వరూపమును
సంసేవింతు, నాకాజ్ఞ నీ
వే! మద్గర్వమడంగఁ, దేజమును
నిన్నే యావహించెన్ గదా! 32

అనుచు విస్మితుఁడై రాము ననుమతిఁ గొని
తరలెను మహేంద్రగిరికి నెంతయును ధైర్య
మెడలి దైన్యంబు నొందియు, హృదయమందు
రామచంద్రుని పై భక్తి రంజిలంగ.

వ. అట్టియెడ నాతని దీనత్వముం గాంచి. 34

భృగువంశ్యులు పితృదేవత
లగువారలు వచ్చి, "పుత్త్రి! హరిమాయయె; నీ
యగడునకు మూలమైనది
తగఁ దీర్థంబులకు యాత్రఁ దరలుము; నీకున్". 35

పూర్వపు ధీరతయుబ్బును
"సర్వము శుభమా" నటంచు సత్యముఁబలుకన్
బర్విన విశ్వాసముతో
నుర్విన్ దీప్తోదసేవ లొనరఁగఁ జేసెన్. 36

శ్రీపరశురాముఁ డటు హృ
త్తాపంబులడంగ దివ్యతాత్త్వికమతియై
తాపస భావము వెలుఁగన్
దీపిలెఁ జిరజీవియగుచు నిర్మలబుద్ధిన్. 37

ఇట శ్రీరాముఁడు బూర్వతేజమునకున్
హెచ్చైన తేజంబుతోఁ
బటుబాహాబలమొప్ప, సీతయును బా
ర్శ్వంబందు వెల్గొంద, నా
దట మాతాపితృబంధువర్గముల యా
త్మల్ విస్మయానంద సో
ద్భటవృత్తిన్ వెలయంగఁ దాఁ జనె నయో
ధ్యాపట్టణంబున్ వెసన్. 38

వ. ఓభరద్వాజా! యింతయును వింటివేగదా!
జానకీరామ కల్యాణ చరిత్రమందుఁ
బరశురాముని గర్వంబు భంగమగుట
దాశరథి విశ్వరూపసందర్శనంబుఁ
జదివినను విన్నఁ దాపప్రశాంతిగలుగు. 4(

ఏకరూప వృత్తము :-
శ్రీరామా! నీచరణ శ్రీయొకండే
యీరేడున్ లోకముల నేలఁగా, యా
కారంబే ధర్మమది, కంజనేత్రా!
శ్రీరమ్యా! భక్తజన సేవ్యధామా!



శ్రీరాముని యరణ్యావాసము

హనుమత్స మాగమము

శ్రీకువలయనాథా! సీ
తాకాంతా హృదయపద్మధామా! హనుమ
ద్వ్యాకృత తారకనామా!
సాకారబ్రహ్మమూర్తి! జయజయ! రామా!

వ. తదనంతర శ్రీరామచరితంబాకర్ణింపు మనుచుఁ బ్రాచే
తసుండు భరద్వాజ శిష్యుంగాంచి యిట్లనియె. **2**

దశరథుండును జ్యేష్ఠతనయుని రాజ్యప
ట్టాభిషిక్తుని జేయునట్టి తటిని
కైకవరంబులు కారణంబుగ, రాము
వనవాసమునకును, భరతురాజ్య
మేలుటకును; నెట్టకేలకు నియమింప
శ్రీరాముఁడంతట సీతతోడ
సౌమిత్రితోడను సత్యప్రతిజ్ఞుఁడై
చిత్రకూటంబునఁ జేరియుండ

బెంగను దశరథుఁడు వీడె ప్రాణంబులు;
భరతుఁ డన్నవేడి పాదుకలను

తెచ్చి గద్దె నునిచి యచ్చటఁ దాఁ బ్రతి
నిధిగ నేలె నేల నిండుభక్తి.

భరతుఁడు రాజ్యభార విభవంబుల నెల్లను రామపాదుకో
ద్ధరణము లట్లఁ జేసియు, ముదంబున వల్కలధారియై, జడల్
వరలఁగ రామచంద్రుని శుభంబగు రాకఁ దపించిమించి, ని
ష్ఠురముగఁ దా నరణ్యమున వర్తిలునట్లు దలంచె రాముతోఁ. 4

దశరథసూతి రాముఁ డటు దండకఁ జేరియు సీతతోడఁ దాఁ
బ్రశమనచిత్తుఁడై, యొకటఁ బంచవటీస్థలి దివ్యగౌతమీ
విశదనొకపర్ణశాలను సుధీమణి లక్ష్మణమూర్తి గట్ట మౌ
నిశతశరణ్యుఁడై నిలిచె, నిర్మలతత్త్వవికాసభాసుఁడై.

తమ్ముఁడైనట్టి భరతుని ధర్మసూక్ష్మ
విజ్ఞతకు మెచ్చికొనుచు, నాపిన్నవాఁడు
భూమి పరిపాలనా భారమును వహించి
యెట్టులున్నాఁడో? యను చింత నెందునొందు. 6

వ. ఇవ్విధిం గడపుచున్న కాలంబున నొక్కనాఁడు.

రావణావరజ శూర్పణఖ, శ్రీరామునిఁ
గామించి వలుక లక్ష్మణుఁడు చూచి
నాసికాకర్ణకృంతన మొనరించి, కు
రూపినిఁ జేయ ఖరుండు దూష

ణాదులు రాక్షసు లావెంటఁ బదునాల్గు
వేలసైన్యము రామవిభుని దరికి
నరుదేర వారల నర్ధముహూర్తాన
రాముఁ డొక్కఁడె బహురాములగుచు
విశ్వరూపమంది యశ్వర మొనరింప
రావణుండు మాయఁ జేవమీఱి
యపహరించి సీత, నతిమోహవివశుఁడై
లంకలోన నునిచె సంకటమున. 8

అంతట రామచంద్రుఁడు ధ
రాత్మజ గన్పడకున్నఁ జిత్త వి
భ్రాంతినిఁ జెంది, దుఃఖమున
బాష్పముల్ గురియింపఁ దజ్జలం
బెఁతయు భూమిపైనిఁ బ్రవ
హించెను వైతరిణీసనూఖ్య, న
త్యంతపవిత్రతాగరిమ
నందెఁ బితౄణముఁ దీర్చువారికిన్. 9

రాముని దుఃఖముఁగని, యా
సౌమిత్రియు నధికదుఃఖచకితుం డయ్యెన్
దామనమున నిగ్రహుఁడై
స్వామి ననునయించెఁ గొంత శాంతిని బొందన్. 10

రాముఁడు లక్ష్మణుండును ధరాసుతఁ గానక యెల్లతావులన్
వేమరుఁ బిల్చుచున్ నెమకి, పృథ్వినిబడ్డ జటాయు దుస్థితిన్

దా మటుచేరి కాంచి, విశదంబుగ భూసుతగూర్చి తెల్పు నా
ధీమహితాత్మ నిన్ విగతతేజుఁడుగాఁగ నెఱింగి జాలితోన్.

మరలఁ బ్రశ్నించుచున్న రామధరణీశు
వీక్ష సేయుచుఁ బ్రాణముల్ విడచె నతఁడు,
పితృసమానునిగా నెంచి ప్రేతకర్మఁ
జేసి, యతనికి మోక్ష మిచ్చెను విభుండు.

ఆపయి నేగి చంపిరి మ
హాద్భుతదైత్యుఁ గబంధు; నాతఁడున్
శాపవిముక్తుఁడై ధరణి
జాతను దెచ్చు నుపాయపద్ధతుల్
దీపిలు వాక్యముల్ వలుకఁ
దృప్తిని బొందిన రామలక్ష్మణుల్
శ్రీపతిఁ గొల్పుచుండు శబరిన్
గన నేగిరి తద్వనాంతమున్. 13

గబగబ చిన్నిరాఘవులె కామెకి నన్ గనవచ్చుచుండి రం
ట, బహుకృతార్థతన్ దనరె నాభవ మంచును దీపిపండ్ల నే
దబదబ నేరి తెచ్చి, సముదంబున రామునితోడి తెచ్చి, యా
శబరియు రామపాదములసాగిలి, విందు నొసంగె భక్తితోన్.

దాశరథియును శబరివాత్సల్యభక్తి
నారముగ్గినపండుగా నరసి మెచ్చి,
యాత్మసాయుజ్య మోక్షమ్ము నందఁజేసి
చేరువనె గల పంపను జేరియుండ. 15

నీలమేఘచ్ఛాయ నిండారు బంగారు
పన్నెలమీఱిన వారలగుచు
నాయత ధనువుల నక్షయతూణీర
ములను ధరించిన మూర్తులగుచు
వల్కలమ్ములఁగట్టి వర్థితదేహులై
జడలుధరించిన సాధులగుచు
క్షాత్రమ్ము ఋషిత్వ జనమును రెండను సమం
బుగ వెల్గువారలై పూజ్యులగుచుఁ

పంపతటమున విహరించువారి; రామ
లక్ష్మణుల నెఱుంగక; వానరప్రభుండు
వాలిపనుపున వచ్చినవార లెవరొ?
యనుచు, భీతిల్లి సుగ్రీవుఁడ తిరయమున. 16

వ. ఋష్యమూకాద్రి నొక్కచో నిలుపోపక. 17

అటునిటుఁ బరువులనిడి, త-
త్తటమున నైదుగురు మంత్రిధార్మికమతు లొ
క్కటఁ గలియ, నందు హనుమఁ
బటుధీయుతుఁ బంపె వారిభావము నరయన్. 18

మతిలోకోత్తరుఁడైన వాయుసుతుఁడా
త్మన్ దా విలోకించి, భా
నుతనూజాజ్ఞను రామలక్ష్మణుల పొం
దున్ గోరి యవ్వారితో

హితసంభాషణఁ జేసి, వారిఁ గానిరా
నే తేర, నత్యద్భుతో
న్నతదృశ్యంబది యమ్మహాత్మునకు గ
న్పట్టెన్ మహాత్తేజమై.

శంఖచక్రమ్ములు శార్ఙ్గగదాయుధ
ములుఁ జతుర్భుజముల వెలుఁగువాని
వక్షస్థలంబు శ్రీవత్సాంకితంబునై
సువిశాలమై యుండఁ జొక్కువాని
కటిభాగమునఁ బీతకౌశేయపరిధాను
రత్నకిరీట శీర్షంబువాని
నీలమేఘచ్ఛాయ నేలుదేహమువాని
నాయత పద్మాక్షుఁడైనవాని

వామభాగాన లక్ష్మితో వరలువాని
దక్షిణంబున నాద్దేవిఁ దనరువాని
నటు సనందాదిమునులు నయ్యమరవరులు
భక్తి నినుతింప నలరెడువాని, మఱియు.

వేయి సూర్యులకాంతితో వెలుఁగువాని
జంద్రశతచంద్రికా సుప్రసన్న ముఖు స
హాస ఘనఫణిరాజ దివ్యాతపత్రు
గరుడసేవిత పాదపంకజుని మఱియు.

ఎంతటి యోగిపుంగవుల కేని యలభ్యుని, నాదిశేషుఁడున్
స్వాంతమునందుఁగూడ నుతిసల్ప నశక్యుని, విశ్వరూపు,

ద్యంతము లేవిలేని పరమాత్ముని రాముని(గన్నులార, నా
శాంతుఁడు వాయుసూనుఁడతి సాధ్వసవృత్తిఁ గనెన్
హఠాత్తుగా. 22

ఆ దివ్యాకృతి యాంజనేయుని విశుద్ధాత్మన్ బ్రకాశింప, స
మ్మోదాశ్రుల్ ముఖమండలమ్మును నురమ్మున్ నిండ,
నిశ్చేష్టతన్
భేదం బా పరమాత్మ జీవులకు లేనేలేని తత్త్వజ్ఞుఁ డ
ట్లై, దివ్యస్మృతి వెల్గఁ గొంతపడి నోలిన్ బ్రహ్మభావంబునన్.

అంత హనుమంతుఁ డాశ్చర్యమంది, మోద
భక్తిభావములొక్కట ప్రబలి పొంగ
గన్నులనువిప్పి యచట నైతూకు రాము
ద్విభుజ సంయుతుఁ గాంచి నుతించెనిట్లు. 24

శ్రీజగదీశ్వరా! నిగమసేవిత దివ్యపదారవింద! య
వ్యాజకృపానిధీ! సకల భక్తజనావన! మానిమానసాం
భోజనివాస! రాజగుణ భూషణ! దానవనాశకా! మహా
ద్రాజిత విశ్వరూప! పరతత్త్వహారీ! యభవా! శుభోదయా!

ఆదిమధ్యాంతరహిత! సత్యప్రకాశ!
పరమ యోగీశ్వరేశ్వరా! పరమపురుష!
విమల యాజక యజన హవిస్స్వరూప!
సచ్చిదానందమయ! నిత్య! సామగేయ 26

నే సుగ్రీవునిమంత్రినై యతనికిన్ నీభీతిపూర్ణింపఁగా
నీ సద్భావ మెఱుంగవచ్చితిని, నీనిస్తుల్య తత్త్వోన్నతిన్

దాసత్వంబు వహించి గాంచితిని, మత్కర్మంబు లావాస
గాసింజెంది నశించిపోయినవి, నీకారుణ్యాగ్నికీలావళిన్.

నిజము దెలుపుమయ్య! నిత్యసత్యవ్రతా;
నీవెవండవాదు? నిర్మలాత్మ!
మహిమ! వెలుఁగునీవు మానవుఁడవు గావు
హరివి నీవిఁక బరమాత్మవాదు.

అను హనుమంతుని వినుతుల
విని రాముం డాత్మనలరి, 'విశ్వంబున నీ
తని కొక్కని కేనాయా
త్మను దెలిపెద నీనిజన్మ ధన్యతఁగాంచన్'.

వ. అని యాత్మం దలపోసి.

వ్యాకులపాటు భక్తియును
నాత్మసమర్పణ లొక్కమారుగా
వాకులఁ జేతలం దేలియ
వందనముల్ గయిసేయుచుండి. యీ
లోకము విస్మరించి, యెటు
లో నిలువంబడియున్న యాంజ నే
యాకృతి గాంచి రాముఁడు
ముదాన్వితమంజులవాణి నిట్లనెన్.

మహాస్రగ్ధర :—

పరమానందంబు నీవిశ్వమునకు నొసఁగన్
భద్రము విల్ ద్రుంచి, సీతా
కరపద్మగ్రాహివౌచున్ ఘనపరశుఋషి
గ్రామణిన్ జామదగ్నిన్
వరవీరోద్దాము గర్వాపహరణ మొనరన్
భవ్యతేజుండవౌ నిన్
దరమౌనే సన్నుతింపన్ దశరథతనయా
ధర్మతత్త్వస్వరూపా!

—O—

పరమాత్మ తత్త్వము

శ్రీ వానరపతి సంసే
వావిమలపదాబ్జయుగ్మ! వైదేహీనా
థా. విశోద్ధరణచణా!
ప్రావృడ్ఘన నీలదేహా! ప్రజ్ఞాచక్షుసా! 1

వ. ఓ భరద్వాజా! శ్రీరామభద్రుండు స్వస్వరూపంబును
దెలియఁ జేయుచు నాంజనేయుంగాంచి యిట్లనియె వినుము! 2

వత్స! హనుమంత! భక్తిహృద్యాభసమాన!
నీ వెవఁడవని, నన్నుఁ బ్రశ్నించినాఁట
పతిరహస్య మవాచ్య మయ్యాది సనాత
నంబు; విను నాదుతత్త్వమున్ శ్రద్ధఁజూపి. 3

సురలును ద్విజులుఁ బ్రయత్నం
బురపడిఁ గావించియైన నొక్కింతయుఁ దా
మరయంగలేని తత్త్వము
హరివర! యెఱిఁగింతు నీకు నాలింపఁగదే! 4

ఇట్టి నాజ్ఞానమునె యాశ్రయించి మించి
బ్రహ్మవాదులు ద్విజులు తద్బ్రహ్మభూతు
లౌచు, మఱిజన్మ లేనివారైరి; జ్ఞాన
సంపదకు భక్తిమూలమ్ము సత్య మిదియె. 5

వ. ఓయీహనుమంతా! ఆత్మస్వరూపుఁడనైన నేను, కేవల శాంతస్వచ్ఛ సూక్ష్మ సనాతనత్వంబులంగలిగి యుండు. అట్టి యాత్మ సర్వాంతర్యామియు సాక్షి చిన్మాత్రంబును దమస్సుకంటెం బరంబునునై యుండు. అదియే పురుషుం డును సర్వప్రాణుండును మహేశ్వరుండును గాలాగ్నియు నై యుండు. అట్టి నాయందే యీవిశ్వమంతయు నుద్భవించి వృద్ధియై లీనంబగుచుండును. అట్టి న న్నసంఖ్యకులగు వేదంబులు వినుతించు. మఱియు నేను మాయకున్ బద్ధుండనై, మాయావినై యీజగత్తున శరీరంబులం గల్పించుచు, నందు లగ్నంబుగాక సాక్షీభూతుండనై యుందు. వెండియు నోయాంజనేయ! సావధానుండవై వినుము. ఈదృశ్యాదృశ్య ప్రపంచ ప్రకృతులుగాని, తన్మాత్రలుగాని నేనుగాక వేఱయుండు. జ్ఞానకర్మేంద్రియవ్రాతంబును నేనుగానని యెఱుంగుము. వెలుఁగునకుం జీకటికిని సంబంధము లేనట్లు పరమాత్ముండనైన నాకును మాయకును సంబంధంబు లేకున్యంబు. వృక్షచ్ఛాయలకు సంబంధంబు లేనట్లే ప్రకృతికిని బరమేశ్వరుండనైన నాకును సంబంధంబు మృగ్యంబు. 6

మలినమయి యస్థిరంబగు మానసంబు
ప్రకృతిచేతనె యది వికారంబు నొంది
యుండు, నాజీవునకు ముక్తియుండదోయి!
యెన్నియేసియు జన్మంబు లెత్తవలయు. 7

ఏ వికారంబులేనిది, యెట్టిదుఃఖ
మైన నంటని దీపరాత్మయనుచు బుధులు
నిత్య మవ్యయ మానందనిరతిశయ మ
నంత మగు నాత్మ నెఱిఁగి తరింతురోయి! 8

నేనె చేయుచునుంటిని నేనెసుఖము
దుఃఖమును బొందుచుంటిని, స్థూలమయితి
నేనెకృశియించి తనుచు, నజ్ఞానితలఁచి
తన యహంకృతి యాత్మకుఁ దగులఁబలుకు. 9

ప్రకృతికతీతము సాక్షియు
నకలంకము నక్షయమ్ము, నగునాత్మయె యీ
సకలమునఁ గర్తభోక్తయు
నకుటిల మనిపండితాళియందురు హనుమా! 10

కావున సంసారంబీ
జీవుల కజ్ఞానమూలసేవ్యంబగు; నా
భావమున నన్యథాజ్ఞా
నావృతియగుఁ బ్రకృతిజన్యమజ్ఞానమనన్. 11

సర్వగుఁడు స్వయంజ్యోతియు
సర్వోత్తముఁడయ్యు నింతజ్ఞానము లేమిన్
గర్వావివేకిజీవుఁడు,
సర్వమునకుఁ గర్తనని యసన్మతిఁదలఁచున్. 12

బ్రహ్మాదులు ఋషులు, నవ్యక్తుఁడెౕచు
సదసదాత్మకుఁడున్ నిత్యసత్యుఁడైన

వాని నెఱిఁగినవారలై ప్రకృతిఁ గాంచి
బ్రాహ్మ్యభావనచే ముక్తిఁబడయుచుంద్రు. 13

వ. కావున నో వాయునందనా! కూటస్థుండును నిరంజనుండును నైన యాపరమాత్మయే యిక్కడసంగతుఁడయ్యె. అవివేకు లగువార లాత్మనక్షరంబుగా దెలియంగంజాలరు. ఆత్మపదార్థమునందే యాత్మవిజ్ఞానము కలుగుచున్నది. భ్రాంతిజన్యంబైన రాగద్వేషాదులవలన సర్వానర్థంబులును గలుగుచున్నవి. నిత్యుఁడును సర్వవ్యాపియుఁ గూటస్థుండును దోషరహితుండును నేకాకారుండు నైన పరమాత్మయొక్కఁడే తన మాయచేత నానావిధభేదరూపముల నందుచున్నాఁడు. అందుచేతనే తత్త్వవేత్తలైన మును లద్వైతంబునే పేర్కొందురు. పరమాత్మయొక్క యవ్యక్తప్రకృతిచేతనే మాయావశంబయి యీభేదము కలుగుచున్నది. 14

ధూమమునఁజేసి, యద్దము దోషరహిత
మయ్యు, మలినమ్ముగాఁ గననైనయట్టు
లాకసంబును బోలు నీయాత్మ మలిన
మనఁగఁ దోపించుఁగావి సత్యంబుగాదు. 15

స్ఫాటికోపల మెంతయో స్వచ్ఛమయ్యు
నది, యుపాధినిగల భేదమంది, వివిధ
వర్ణముల నొందువిధమున, వరలు నాత్మ
యును నుపాధులఁబట్టి యే యుండు నెపుడు. 16

కానఁ బరమాత్మ నిత్యుఁ డక్షరుఁడు శుద్ధుఁ
డవ్యయుండు నుపాస్యుఁడు, నంతటను జ
రించువాఁడును మంతవ్యుఁ డుంచితముగ
నతఁడె శ్రోతవ్యుఁ డెఱుఁగుమో యాంజనేయ; 17

ఎల్లయెడలను వ్యాపించి యెప్పుడుండు
నట్టి చైతన్యమది మనమందు వెలుఁగు
నపుడె యీసర్వభూతములందు స్వాత్మ
రూపము, కనంబడుచునుండు రేపుమాపు. 18

వ. ఓకీశాగ్రణీ! ఆత్మజ్ఞానియగువాఁడు సమాధినిష్ఠుఁడై సర్వభూతంబులను వేఱుగాఁ దర్శింపక పరమాత్మను సంధానుండై శుద్ధాత్మస్వరూపుండై యుండును. అట్టి పండితుఁడు హృదయమునంగల కోరికలెల్లం దిగవిడిచి యున్నవాఁడే, యమృతస్వరూపుఁడై క్షేమము నందుచున్నాఁడు. అట్టివాఁడు భూతములయొక్క వేర్పాటుం గణింపక యేకస్థంబుగనే యంతటను దర్శించినవాఁడై, బ్రహ్మత్వంబు నందుచున్నాఁడు. మఱియు నోవనచరోత్తమా! తన్ను దాను కేవలునిగా నెప్పుడు చూడఁగలుగుచున్నాఁడో, యప్పుడె వానికి జగంబంతయు మిథ్యామాత్రంబని తోఁచును. ఆత్మజ్ఞానమే జన్మజరామరణ వినాశక మహౌషధంబై, తత్క్షణ సదా[illegible] ప్రాప్తిం గలిగించుచున్నది. కావున నీవిశ్వంబున జ్ఞానం బొక్కటియే యున్నదిసుమీ! అయ్యది జీవులయం దజ్ఞానావృతంబై తెలియంబడక యడఁగి యున్నది. ఓవానరపుంగవా!

లోకంబంతయును మోహమునే పొంది యున్నది. జ్ఞానంబెప్పుడును నిర్మల సూక్ష్మనిర్వికల్పంబై యున్నది. ఈ జగంబంతయు నజ్ఞానావృతంబు. ఓయాంజనేయా! అత్యంతరహస్యంబైన యీ బ్రహ్మతత్త్వంబు నీకుపదేశించితిని. ఇదియే సర్వవేదాంతసారము. వెండియు నాలింపుము! 19

యోగ మది జ్ఞానమునఁ గల్గుచున్నదయ్యె
యోగమును జ్ఞానమును గల్గియున్నవాఁడు
పొందరాని దొకింతయుఁ బొసఁగఁబోదు
యోగులును సాంఖ్యులును బొందుచున్న లోకెు. 21

హనుమా! యోగము సాంఖ్యము
లను రెండిటి నొకటిగాఁగ నరసినవాఁడే
ఘనతత్త్వవేత్త యనఁబడు
వినుమీ గోప్యంబు! దీని వినరింతుఁ దగన్. 21

జ్ఞాన మెఱుఁగని యోగు లైశ్వర్యమందుఁ
దవిలియుండిన చిత్తులై తనువుతోడ
విషయసుఖముల నద, సంప్రీతు; లింక
జ్ఞానయోగుల సంగతి, బూని వినుమ!

సర్వగతమును నిత్యమ్ము, సత్యశాంత
నిలయమును నిర్మలమ్మును నిత్యమగుచు
నన్నిఁటను నధికమ్మగు నట్టిపథము
నందుచుందురు వారు దేహాంతమందు. 23

అడిగితివి నన్ను దెలియంగ నాంజనేయ!
వినుము, నీ కింతవరకుఁ జెప్పినదియైన
యాత్మయే నేను; మాయాగూహితుఁడైన యా ప
రాత్పరుఁడఁ గాఁగ నన్ను నరయుము నీవు! 24
ఎల్లకాలములు, రసము లెల్ల, గంధ
సమితియంతయు నేనె, యీజరయు మరణ
మనఁగ లేకుండు నాకు; నెందును మదీయ
కరచరణములె నిండఁగాఁ గలిగియుండు. 25

వ. మఱియు నో సమీరకుమారా! సమస్తాంతర్యామినై సనాతనుండనై, పాణిపాదరహితుండనయ్యు నధికజవంబునం జనుచుండుదు. ఎవ్వరిచేనైనను గ్రహింపఁ బడనివాఁడనై యందఱి హృదయంబులందును నివసించియుందు. నేత్రములు లేనివాఁడనయ్యు సర్వసమీక్షకుఁడనౌదు. శ్రోత్రములు లేకున్నను ధ్వనుల నెల్ల నాలింతును. ఏలోకంబునందైన నాకుం దెలియనిది లేదు. కాని నన్ను మాత్ర మెవ్వండును దెలిసికొనలేకుండును. ఓ వానరోత్తమా! తత్త్వవేత్తలు నన్ను మహాపురుషుండైన విశ్వరూపుంగాఁ దెలిసికొనుచున్నారు. సమస్త దేవతలును మదీయమాయామోహితులై, నిర్గుణ నిర్మల నిత్యసత్యంబైన నావిభూతి నెఱుంగలేకున్నారు. ఓయంజనీతనయా! తత్త్వవేత్తలైన యోగిపుంగవులు సర్వవ్యాపకంబును నత్యంతరహస్యంబు నైన నాదేహంబునం బ్రవేశించి, నాసాయుజ్యంబు నందుచున్నారు. మఱియు నీరహస్యంబు వినుము! జగద్రూపిణియగు మహామాయ

యెవ్వరియందుఁ బ్రవేశింపక దూరంబై యుండునో, యట్టి వారే మదీయాత్యంతపరిశుద్ధ బ్రహ్మనిర్వాణము నొందు చున్నవారై యెన్నికల్పంబులైనను జన్మంబులేని వారగు చున్నారు. మఱియు నోసుగ్రీవసచివా! మదీయాత్మ తత్త్వంబుం దెలిపెద నాకర్ణింపుము. 26

ఆంజనేయ! జనించె నవ్యక్తమునను
గాలమిద్ది; ప్రధానము, నోలిఁబరమ
పురుషుఁడును గాలముం బట్టిపుట్టె సర్వ
జగము; వీని నెఱుంగుము! సాధుభావ! 27

స్థలము లెల్లెడఁ బాణిపాదములు, నేత్ర
ములు, శిరోముఖములుఁ, గర్ణములును గలిగి
యఖిలమును నిండి పరతత్త్వ మమరియుండె
ననుచు నెఱుఁగుము! హనుమ! నీయాత్మలోన. 28

వ. ఓవాయుపుత్రా! ఇంకను వినుము! సర్వేంద్రియంబు లును సర్వగుణంబులుం గలిగిన వానింబోలె గోచరించు వాఁడయ్యు నయ్యింద్రియ గుణరహితుండై, సర్వాధారుం డును సుస్థిరానందమయుండును నవ్యక్తుండును ద్వైతవర్జితుం డును సర్వోపమానశూన్యుండును సకల ప్రమాణంబులకు నగోచరుండును నిర్వికల్పుండును నిరాభాసుండును సర్వాభా సుండును నభిన్నుండును భిన్నసంస్థితుండును శాశ్వతుండును నవ్యయుండును నిర్గుణుండును సర్వోత్తముండు నైన యాత్మ స్వరూపునే జ్ఞానస్వరూపంబుగా నెఱుంగుము. ఓపవన

తనయా! అట్టిపరమాత్మ సర్వభూతబాహ్యాంతరవ్యాపియై యుండును. అట్టి పరమాత్మ నేనేసుమీ! నేనే యీ సర్వంబునై యుండ నాచేతనే యీ ప్రపంచమంతయు నావరింపఁబడి యున్నది. సర్వభూతాత్మకుఁడను నేనే యని యెఱింగినవాఁడే సర్వజ్ఞుండగుచున్నాఁడు. ఓనిర్మలస్వభావా! ప్రధానము పురుషుఁడు నని రెండుతత్త్వంబులం జెప్పితిని గదా! ఆ రెంటింటిం గలుపు కాలమొండుగలదు. మొత్తమీ మూఁడును ననాదులఁసుమా! ఇది యవ్యక్త తత్త్వంబున నిలచియున్నవి పైనాల్గును నాయధీనంబులు. సకలప్రాణిమోహజనకంబైన యీప్రకృతితత్త్వమే జగముల సృజింపఁ గలుగుచున్నది. ఓయీ! లసన్మతీ! పురుషుండు ప్రకృతితత్త్వము నందున్నను బ్రాకృతంబైన గుణంబులకాతఁడే యనుభోక్తయై యున్నాఁడు. ఈ తత్త్వంబులన్నియుం గలసి యిరువదియైదగుచున్నవి అందు మొదటిదియైన వికారమే ప్రకృతియనియుఁ మహదాత్మయనియు నెఱుంగుము విజ్ఞానము వలన జ్ఞానశక్తియు దానివలన నహంకారమును గలుగున్నవి. ఈ యహంకారమే యాత్మయనియు నంతరాత్మయనియుఁ దత్త్వవేత్తలు పలుకుచుందురు. జీవరూపకమైన యంతరాత్మ జననరూపక సుఖదుఃఖాదుల ననుభవించుచున్నది. అట్టిదానికి మనస్సే యుపకారమై యున్నది. ఆమనస్సుయొక్క యవివేకమే పురుషునకు సంసారమును గలిగించుచున్నది. కాలము ప్రకృతితత్త్వసంబంధి యగుటచేఁ గ్రమముగ నవివేకముగలది యగుచున్నది. ఈకాలమే జనన మరణములకుం గారణం

బగును. ఈసర్వంబును గాలవశంబగుఁ గాని కాలముమాత్రము
దేనికిని వశంబుగాదు.

వినుము ! కాలమునా సనాతనము, సర్వ
మునకు నదియె యంతర్యామి యనఁగ నుండు
నీప్రపంచము సర్వంబు నెట్టులైనఁ
గాలరూపంబె యై యుండుఁగాదె హనుమ! 30

షడ్గుణైశ్వర్య సంపన్న సహితమగుచుఁ
బ్రాణమొప్పు; సర్వజ్ఞుఁడౌ పరమపురుషుఁ;
డన్నియింద్రియములకంటె నధికమగుచు
మనసు వెలుఁగొందు; నిఁక హనుమంత వినుము. 31

వ. అట్టిమనస్సుకంటె నహంకారంబును, దానికంటె మహత్తత్త్వంబును, నద్దానికంటె నవ్యక్తంబును, నవ్యక్తంబుకంటెఁ బరమపురుషుండును నెక్కుడని తెలియుము. ఓపవనకుమారా ! నేనీసర్వంబునందును వ్యాపించి యుంటిని. శాంతియు జ్ఞానంబును బరమేశ్వరుండును నేనే యయి యున్నాను. నాకంటె నితరం బెద్దియును లేదు. నన్ను దెలిసినవాఁడే ముక్తుండగుచున్నాఁడు. నే నొక్కండ నుదక్క తక్కిన యీ స్థావరజంగమాత్మకసర్వప్రపంచంబును నసత్యంబని యెఱుంగుము. ఈ లోకంబుల సృష్టిస్థితిలయంబులు నావలననే కలుగుచున్నవి. మాయామయుండనైన నేనీకాలముతోఁ గలిసియుందును. నా సాన్నిధ్యమువలననే యనం

తాత్మయగు కాలము సకలలోకములను సృష్టించుచు నియోగించుచున్నది 32

సత్స! హనుమంత! వేదాంతభావ మిదియె
సుతసమానుని శిష్యునిజూచియైన
శిష్యసముఁడగు సుతుని వీక్షించియైనఁ
జెప్పఁదగు దీని నొరులకుఁ జెప్పఁదగదు. 33

కౌముదీవృత్తము :—

పరమభక్తావనో ద్భాసితాం
ఘ్రిరజ! నిత్యా! రిపుధ్వంసకా!
సురుచిరాస్యా! సుధామాధురీ
భరితనామా! పరా। రాఘవా!



భక్తి తత్త్వము

శ్రీ వై దేహీ హృదయా
బ్జావాస విలాసభృంగ! హరిహరరూపా!
దేవాదిదేవ! దేవా!
భూవర దివ్యావతార! మోహనరావా! 1

వ. మరల శ్రీరామచంద్రుండు హనుమంతుం జూచి, దేనిచే నీస్వరూపంబు లభించుచున్నదో, దేనిచేత నీలోకంబంతయుఁ బ్రవర్తిల్లుచున్నదో యద్దానిం జెప్పుట కుపక్రమించె. ఓభరద్వాజా! సావధానుండవై వినుమని వాల్మీకి యిట్లనియె.

నేను సర్వోత్తమంబైన నీదుభక్తి
చేత సాధ్యుండఁగాని, విశేషతపము
లైన దానమ్ములైనను యాగముఖవి
ధానములునైనను నను జేర్పఁదగినవానె. 3

సకల భూతంబులందు నేనొకఁడ బాహ్య
మునను నభ్యంతరంబున, మునిఁగియుందు
నేనె సర్వంబునకు సాక్షిని, ననునెవఁడుఁ
జూడఁ దెలియంగ శక్తుండుగాఁడు హనుమ!

సకలలోకము లెవనిలో సాగుచుండు
నెవ్వఁ డాసర్వసద్వ్యాప్తి నివ్వటిల్లు
నట్టి పరమాత్ముఁ డన నేనె యనుచుఁ దెలియు
మయ్య! వానరముఖ్య! యో యాంజనేయ! 5

వ. ఈజగత్తున ధాతనై విధాతనై విశ్వతోముఖుండనై నేనే యున్నాను. సకల మునిసురవిప్రపర్యులును, దేవేంద్రాది దిక్పాలకులును నింక నెందఱెందఱో నన్నుం దెలియంజాలక ప్రవర్తింతురు. వేదరాశియంతయుం బరమాత్ముఁగా నన్నే కీర్తించుచున్నది. మానవులు యజ్ఞాదికర్మంబులచే నన్నే యజించుచున్నారు. ఓమారుతీ! సర్వలోకములవారును బితామహుని బ్రస్తుతింతురు. యోగులగువారు భూతాధిపతియునీశ్వరుండు నగు నామహాదేవుని ధ్యానించుచున్నారు. అన్నిఁటి యందు నున్న నేనే సర్వయజ్ఞభోక్తనై ఫలప్రదుండనై సర్వదేవతామూర్తినై సర్వాత్ముండనై సర్వజనస్తోత్రుండనై యున్నాను. ఓయాంజనేయా! ధార్మికులును వేదవాదులును నన్నుఁ జూడఁగలుగుచున్నారుగాని వారిలోఁ బరమభక్తాగ్రేసరులై యెవరు నన్ను సేవించుచున్నారో, వారుమాత్రమే సర్వకాలంబులయందును నావారై నాసాన్నిధ్యంబున నుందురు. బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులలో, ధార్మికభక్తి తత్పరులైనవారే నన్ను సేవించి మహదానందధామంబైన నాస్థానంబుం జేరి నిత్యసుఖంబు ననుభవించుచున్నారు. ఓవానరోత్తమా! విశేషం బొకండు వినుము! వికర్మములందున్న

వారైన శూద్రాదులును నాయం దనన్యభక్తిం గలిగి యున్నచో నన్నే పొంది ముక్తింబడయుదురు. నాయందు భక్తిలేనివాఁ డెంతటిఘనుండైనను నశించుట తథ్యంబు. నాయందు భక్తిఁగలవారు పాపరహితులై యెన్నఁటికిని నాశంబునొందరు. అంజనేయా. ఇది నాయొక్క ప్రథమ ప్రతిజ్ఞఁగా నెఱుంగుము!

నాదుభక్తు నెవండు నిందలనుజేయు
నతఁడు నన్నవమానించినట్లె యగును
నాదుభక్తు నెవండు సమ్మోదమలర
పూజ సేయునో, వాఁడు మత్పూజ్యుఁ డగును. 7

నను భక్తినెవఁడు పత్రం
బును బుష్పము ఫలము నొసఁగి పూజించునో, వా
జనునే ప్రేమింతును. నిత
రుని విలువల సరకుఁ గొనను ద్రుతులన్ శ్రీలన్. 8

అదిలోఁ బరమేష్ఠియౌ బ్రహ్మదేవుని
నియమించి యతనికి నిఖిలవేద
ములఁ జెప్పినాఁడ; యోగులకును నవ్వయుఁ
డైతి ధార్మికపర్యు లందరకును
నేనే రక్షకుఁడను, నిగమనిందలజేయు
వారిఁ జంపుదు; భక్తవర్యులకును
సంసారబంధంబు సమసిపోనఁగఁ జేతు;
సంసారమే లేని సాధునయ్యు

నొందు సంసారకారణమైనవాఁడ;
మఱియు సృష్టిస్థితిలయముల్ సెఱపువాఁడ
నేనె, నాకంటె నొరు లెవ్వరేని లేరు;
మాయకుండను నాశక్తి మాయయగును.

ఆమాయ సకలలోక
వ్యామోహము గలుగఁజేయు; నత్యుత్తమమౌ
నా మహిత శక్తియే వి
ద్యామూర్తిఁగ నొప్పు, నట్టి దాధారముగాన్.

యోగీంద్ర హృదయములలో
నేఁగలుగుదు; వారలందు నిలిచిన మాయా
రోగములఁ బాపుచుండెద
నీగతి; నో యాంజనేయ! యింకను వినుమా!

సర్వేశ్వరుఁడ నేనె విశ్వమున నీప్ర
వృత్తియు నివృత్తియుంజేసి వెలుఁగుచుందు
భూతములకెల్ల నాధారభూతుఁడేను
ఘనతరామృతమున కేనె కారణుండ. 1:

వ. వెండియు నో భక్తాగ్రణీ! సర్వాంతర్వర్తియైన నా శక్తియొక్కటియే సర్వలోకంబులను నడిపించుచున్నది. నేననంతుండను జగన్నాథుండను జగన్మయుండను నారాయణుండను నేనే సర్వనియామకుండనై యున్నాను. అత్యుత్కటమై మాఁటపదియగు నాశక్తియే సకలలోకంబులను సళింపఁ

జేయుచున్నది. అమ్మహాశక్తియే రుద్రరూపిణిగను దమో రూపిణిగను జెప్పఁబడుచున్నది. మఱియు నో యాంజనేయా! వినుము. 13

కొందఱు ధ్యానయోగమునఁ
గొందఱు జ్ఞానముచేత, భక్తిచేఁ
గొందఱుఁ, గర్మయోగమునఁ
గొందఱు, నన్ను నెఱుంగుచుంద్రు వా
రందఱియం దనుగ్రహుఁ డ
నయ్యెను, జ్ఞానియటన్న నెంతయున్
బొందెదఁ బ్రేమభావము, సు
పూజ్యత నాతనియందుఁ గాంచెదన్. 14

సర్వకాలము నెవ్వఁ డీజగతియందు
జ్ఞానయోగముచే నన్ను సత్యరూపు
సేవలను తన్పు నాతఁడే సిద్ధుఁడగుచు
నందు నందర నుత్తముఁ డన్నకీర్తి. 15

వ. ఓ భక్తిహృదయా! యింకను వినుము, ధ్యానజ్ఞాన భక్తి కర్మయోగంబులలో దేనినైన నవలంబించి, నన్ను సేవించుభక్తులు పునరావృత్తి రహితంబైన నాలోకంబునందే శాశ్వత నివాసులగుదురు. నే నీసర్వంబునకుం ద్రష్టనై, షడ్గుణైశ్వర్యసంపన్నుండనై ప్రభుండనై మహాత్ముండనై పర మేశ్వరుండనై యున్నాను. యోగీశ్వరుండనై ఓయాంజనేయా! యోగీశ్వరేశ్వరుఁడ నైన నన్ను నెవ్వఁడు యోగంబునం

తెలియుచున్నాఁడో, వాఁడు నా యోగంబున లీనంబగు చున్నాఁడు. పరమానందాశ్రయుండనగు నేనే యీసర్వంబును బ్రేరేపించుచున్నాను. సర్వకాలయోగి యగువాఁడే వేదవేత్త యగుచున్నాఁడు. 16

హనుమా! యివి వేదంబులఁ
గనుపించు నిగూఢమగు నర్థముఁ; గావున నీవున్
బూని వినిర్మలమగు శ్ర
ద్ధను నడిగినఁ జెప్పఁదగును దత్త్వార్థంబుల్, 17

వ. మదీయ భక్తుండవైన యోహనుమంతుఁడా! యీయర్థం తత్త్వంబు నెంతఁగా నెన్నమాటలు వచించినను మిగుల గాహంబై యుండును గావున దీనికిం [illegible]. నీవు మదీయమహాద్భుత విశ్వరూపంబుం జూచితివి. [illegible] నీకు గోచరించుటయు, నామాయయే యని [illegible]. ఓపవనతనయా! ప్రకృతము ననుసరించి, [illegible] ప్రాకృత దేహంబును గూర్చి వచించెద వినుము! నేను [illegible] యించి దశరథపుత్త్రుండనై జనించితిని. నన్ను శ్రీరాముం డండ్రు. ఈతండు లక్ష్మణుండు. భరతశత్రుఘ్నులిద్దఱును గృహంబున నున్నవారు. నేనే [illegible] దేహంబులను ధరించి యిద్ధరం బుట్టితిని. ఓ సుగ్రీవసచివా! నీకు [illegible] బున కలిగి యత్యంతార్ద్రహృదయుండనై [illegible] తత్త్వమాహాత్మ్యం బును జెప్పితిని. సమ్యగ్దర్శనుండవై [illegible] లోకంబున నెవ్వండైన నీవిషయముం బఠించినవాఁడు సర్వ

పాపవిముక్తుండై జీవన్ముక్తుండు కాఁగలఁడు. నన్నుఁగూర్చిన యీవిషయంబును బరిశుద్ధాంతఃకరణులగు బ్రాహ్మణాది చతుర్వర్ణంబులవారికిని వినిపించినవారును, నిందలి యర్థంబును బాగుగ గ్రహించినవారును, భక్తిశ్రద్ధలతో సాలించిన వారును, సకలాఘౌఘ వినిర్ముక్తులై బ్రహ్మలోకంబునఁ బూజ్యులై యుందురు.

మత్తకోకిల వృత్తము : —

రామరామ! హరేహరే! యని
బ్రహ్మముఖ్య సురాదులున్
శ్రీమహేశ్వరుఁడున్ సమస్తము
నీశ్వరుల్ నియతాత్ములై
నీమహత్త్వ మెఱింగి నిత్యము
నృత్యముల్ వెలయింపరే!
ధీమనోహర! భద్ర! దాశర
థీ! సుధాసమ సన్నిధీ!

—O—

హనుమత్కృత శ్రీరామస్తోత్రము

శ్రీసీతాసేవితపద!
దాసజనావన! ప్రశాంత సాత్త్వికమూర్తీ!
యోసామగానలోలా!
భాసురరామావతార! పరమాత్మ! హరీ! **1**

వ. ఓయి భరద్వాజా! భక్తినిర్మలాంతఃకరణుండవై వినుము. ఇవ్విధంబున శ్రీరామచంద్రుండుపదేశించిన వేదాంతసారంబును భక్తితత్త్వంబును నవధానపరత నాకర్ణించుకొనిన యాంజనేయుండును విశ్వరూపధ్యానతత్పరుండై, హృదయాంతరాళ విరాజమానుండైన దేవదేవుం దలంచి నమస్కరించి, యోంకారోచ్చారణపూర్వకంబుగా శరీరాంతర్గత గుహానివాసుండైన శ్రీరామపరాత్పరుని నకుంఠితశక్తి సామర్థ్యములుగల వానిగను, సనందాది సకలమౌని స్తుత్యునిగను నప్రమేయునిగను నవలోకించినవాడై వేదాధ్యయన నియమిత మనస్కుండగు నాంజనేయుం డిట్లని సన్నుతింపం దొడంగె. **2**

ఓరామచంద్ర! మహోదార! సర్వని
యామకా! ప్రాణేశ్వరా! పవిత్ర
అంతములేని యోగాత్మ! ప్రచేతసా
బ్రహ్మమయా! సర్వవరద! సుఖద!

జగతిసర్వాంతర సన్నివిష్టుఁడవైన
ప్రణుతులు నీకివే రామచంద్ర!
భక్తహృత్పద్మసంవాస! నీలాభ్ర స
న్నిభగాత్ర! విద్వాంస! నిశ్చలాత్మ!
దేహసందోహముల నీవె దేహివగుదు
పరమునకు నీవె పరుఁడవై పరలు విశ్వ
రూప! నిన్నె ధ్యానించెద రేపుమాపు
భజనఁ జేయుదు శ్రీరామభద్ర నిన్ను. 3

ఈలోకములు భవదిచ్ఛాజనితములు
సర్వాత్మసృష్టికిఁ జాలునట్టి
పరమాణుభూతుఁడ పరయ నీవేయాదు
నణువున కణురూపుఁ డౌదు నీవె
యలమహత్తునకు మహత్తువౌదు; పురాణ
పురుషుఁడ వీవు, నీముదలఁ జేసి
బ్రహ్మదేవుఁడు శాస్త్రపద్ధతి జగముల
నంతరాత్మం డౌచు నఖిలసృష్టి
జేయుటను సృష్టికర్తఁగాఁ జెప్పఁబడును
నీవలన వేదరాశి జనించిమించె
నఖిలజగములు నీయందె యధివసించుఁ
బ్రణుతులర్పింతు నీకు శ్రీరామచంద్ర! 4

జగదేకనాథుఁడ వగణిత మాయావి
వని నిన్ను శరణంబు నందువాఁడ
నాకాశమధ్యంబు నందు నృత్యమొనర్చ
ఘనభవన్మహిమంబు గాంచినాఁడ
నఖిలాత్ముఁడవుఁ బరమాత్ముఁడవు ననేక
విధములుగా నున్న విశ్వరూప
నిన్ను సందర్శించి నేను బ్రహ్మానంద
భరితుఁడ నైయుంటి భవ్యమూర్తి!
నీవె యోంకారశబ్దంబు, నీవె ముక్తి
కారణుండవు; నీవె యజ్ఞుఁడవాదు
ప్రకృతియందు నిగూఢరూపమున నుందు
వనుచుఁ దెలిసెను శ్రీరామ! ఘనసుధామ! 5

సత్పురుషులు నిత్యసత్యునిగ స్వయంప్ర
కాశునిగా నిన్ను గాంతు రెపుడు
సకలదేవతలు నిన్ సన్నుతింతురు, దివ్య
మునిపుంగవులు నీకు మ్రొక్కుచుంద్రు
బ్రహ్మర్షులు శాంతభావగరిష్ఠులై
సర్వోత్తమోత్తమ సౌమ్యమూర్తి
వనుచు నీ మూర్తియందునఁ బ్రవేశమొనర్చి
నిశ్చలతత్త్వులై నిలిచియుందు,
రేకుఁడవై యుండి వివిధరూపకుఁడ వౌచు
వెలుఁగుదువని సన్నుతించును వేదరాశి
నిన్నెఱుంగ నెంచువానికే నెగడు శాంతి
సాఖ్యములటంచు నుపనిషత్సరణి దెలుపు. 6

సకలలోకంబుల శాసించువాఁడవు
బ్రహ్మవు తేజోవిరాజితుఁడవు
వణిమాద్యులైన యష్టైశ్వర్యయుతుఁడవు
నీవె పరిష్ఠుఁడవై వెలుంగ
నిన్నె సేవించుచు సత్యముక్తిని బొందు
చుందురు భక్తులానందమయులు
దేవోత్తముఁడవైన నీవొక్కరుండవే
యీ విశ్వమెల్ల సృజించి పెంచి
సర్వము లయింపఁజేయుదు; సర్వసాక్షి
వగ్నియన వాయువన్నను సూర్యుఁడనఁ
జంద్రుఁడన నీవొకండవె యంద్రు బుధులు
ప్రణుతులర్పింతు నీకు శ్రీరామచంద్ర!
అక్షరుండవు నీవె యఖిలప్రపంచంబు
నకు మూలకారకుఁ డొకఁడ వీవె
ధర్మగోప్తవు సనాతనుఁడ వవ్యయుఁడవుఁ
జతురాననుఁడవు శాశ్వతుఁడ వీవె
పురుషోత్తముఁడవును నరయ విష్ణుండవు
రుద్రుఁడవును వీరభద్రుఁ డీవె
జగతిని షడ్గుణైశ్వర్య సంపన్నత
సర్వనియామకోత్సాహి వీవె
విశ్వనాభుఁడవును విశ్వేశ్వరుఁడవుఁ
బ్రకృతిరూపుఁడవుఁ బురాణపురుషు

దేవును సూర్యవర్ణుఁ దేవును నీవేయైన
రామచంద్ర! నీకుఁ బ్రణుతిశతము. 8

రామభద్ర! పరాత్పరా! రమ్యధామ!
సకలలోకంబులును నిన్నె శరణ మొందు
సర్వభూతాధినాథ! ప్రసన్నమూర్తి
వగుము నాయెడ, నీకిదే ప్రాంజలింతు. 9

భవబీజంబులు భస్మమై చెడును నీ
పాదాబ్జయుగ్మంబు, నెం
దెనఁ జేసిన్ హృదయంబునం దునిచి;
ధ్యానింపంగ నానందధా
మ విశేషోన్నతి నందఁగల్గు రసవ
న్మాధుర్యరూపంబునన్;
జపులూరన్ వినుతింతు నీకృపకునై
సర్వేశ్వరా! రాఘవా! 10

కాలరూప! భవోద్భవ! కమలనాభ!
శ్రీమదాత్మాభిరామ! శ్రీరామభద్ర!
యోకపర్ది! మహాత్మ! సర్వైకహారణ!
సతత మొనరింతు నిటు నమస్కారశతము. 11

అని వినుతించిన హనుమం
తుని కలరిన విశ్వమూర్తి తొల్లిఁటిరూపం
బును రామాంకితమును జూ
పెను లక్ష్మణసహితుఁడౌచుఁ బ్రేమాస్పదుఁడై. 12

పలికె వాత్సల్యమున రామభద్రుఁడంత
వాయుసూనుని వినయసంభరిత వివిధ
భావబంధుర సంస్తుతి వాక్యసరణి
వినుచు గాంభీర్యమున మితంబును హితంబు. 13

వానరోత్తమ! నీవు సద్భావమలరఁ
జేసియున్నట్టి స్తోత్రంబు చెవులఁజవులు
పుట్ట నెవ్వండు వినునో యప్పుణ్యమూర్తి
యుత్తమోత్తమలోకంబు లొందఁగలఁడు. 14

వ. ఓ యాంజనేయా! నీవింకస్థిరత్వంబునొంది, యీపై జేయందగిన కార్యంబుఁ జక్కఁగ నాలోచించి, యాచరింపుము. 15

వసంతతిలకవృత్తము :—

శ్రీమన్మహాముని నిషేవిత పాంపతీరో
ద్దామాశ్రమంబునను దాశరథీ! దయాబ్ధీ!
రామా! యటంచు నిను బ్రార్థన జేయఁగా, నీ
వే! మోక్ష మాశబరి కెంతయుఁ బ్రీతితోడన్. 16



రావణ సంహారము

శ్రీవిశ్వరూప! విశ్వా
త్మా! విశ్వపతీ! మహాత్మ! దశరథతనయా!
దేవాదిదేవ దేవ! సు
ధీవర! వేదాంతసారదీప్తా! రామా, 1

వ. ఓయిభరద్వాజా! శ్రీరామచంద్రుండు హనుమంతుం
జూచి మరల నిట్లనియె వినుము, 2

హనుమంతా! విను రావణాసురుఁడు
నాయర్ధాంగియౌ జానకిన్
గొనిపోయెన్; దగ నిప్డు డాతనిని నేఁ
గూల్పంగ సుగ్రీవ మై
త్రిని గాంక్షించితి, దానినీవె
యనుసంధింపన్ సమర్థుండవౌ
దనినన్ వాయుసుతుండు నిట్లనియె
సమ్యగ్రీతితో నవ్వుచున్. 3

నీచుఁడై రావణుండటు నీదుభార్య
నపహరించుట తెలిసెఁ గీశాధిపతియు
మిమ్ముఁ దెలియంగ నన్నుఁ బంపించినాఁడు
నాదుభాగ్యముఁ బండించినావు నీవు. 4

స్వామిఁ బ్రేషితుఁడై తదాజ్ఞలను సం
భావించుటే యెన్నఁగా
సామాన్యంబగు లోకధర్మ; మిఁ
క నాస్కంధంబులన్ మీరు స్వే
చ్ఛామాత్రంబునఁ గూరుచుండుఁడని,
భాస్వద్వాయుసూనుండు శ్రీ
రామున్ లక్ష్మణున్ వహించి యటు
సూర్పన్ బోయె సుగ్రీవుకడన్. 5

ఇనసూనుండును రామలక్ష్మణులఁ దా
నీక్షించి యుత్సాంగ వా
లిని సంహారమొనర్చి భార్యనపుడా
శ్లేషించి గైకొన్నటుల్;
ఘనుఁడై యంతట రామసఖ్యమును
గాంక్షన్ జేసె; వెన్వెంటనే
యనలుం డచ్చట సాక్షియై వెలుఁగ, స్నే
హంబంది రయ్యిర్వురున్. 6

రావణరాక్షసాధముఁడు
ప్రాజ్ఞత దక్కి హరించినట్టి నీ
దేవినిజూచి, సేమమును
దెల్పఁగఁ గీశులఁబంపువాఁడ, నా

రావణుఁ జంపఁ దోడ్పడుదు
రామ! యటంచుఁ బ్రతిజ్ఞఁ జేసె సు
గ్రీవుఁడు; వాలిఁజంపుదును
గీశపతీ! యనె రామభద్రుఁడున్. 7

శ్రీరామభద్రుండుఁ గ్రీడఁగానొకకోల
చే వాలిఁజంపి కిష్కింధ కపుడు
ముదమున సుగ్రీవు మూర్ధాభిషిక్తునిఁ
గావించె; నంత సుగ్రీవరాజు
జగతిఁగల్గిన హరిసంఘమ్ము రప్పించి
జానకిక్షేమంబుఁ బూని తెలియ
నన్నిదిక్కులకును నంపింప, హనుమంతుఁ
డతివేగముగ లంకకరిగి, సీత
నరసి, రామచంద్రు నానందపరవశుఁ
గాఁగఁజేసెఁ, గీశగణము లెల్ల
రావణాది సర్వరాక్షసులం జంప,
గడగి, వెడలిరి దివిభువిఁ గప్పివైచి. 8

అధివసించెను రాముఁడు హనుమభుజము
నంగదునిపైని లక్ష్మణుఁ డధివసించె
నఖిలవానరు లావెంట నరిగినారు
విశ్వముపడంక వీరాధివీరు లెల్ల.
వారిధితటమున వానర
వీరులతోఁ గలిసి విడిసి, వీరాగ్రణి యా

శ్రీరామభద్రుఁ డంతట
ధీరున్ లక్ష్మణుని జూచి తేకువఁబలికెన్. 10

ఈపాథోనిధిమధ్య-లంకగలదో
యీ! లక్ష్మణా! సైనికా
టోపం బింతయు వెంటరాగ, మనమో
ట్లో దీనిలంఘించిత
ద్వీపంబుం దగముట్టడింపవలె; వే
వేగన్ మహాక్రూరనీ
చాపీనుండగు రావణాధముని సం
హారంబు సేయన్వలెన్. 11

అన్న వచించుమాటలను
నన్నియు విన్న సుమిత్రసూతి,! య
భ్యున్నత వాగ్గభీరత మ
హోదధిఁజూచి, "సమస్తసైన్యముల్
నిన్ను దరించుమార్గము వి
నీతుఁడవై వచియింపు" మంచు, నె
న్నెన్నొ విధాలవేడినను
నించుకయిన్ వినకుండె నాతఁడున్. 12

లక్ష్మణమూర్తి దేహము వి
లక్షణమై. సువిభక్తకంపమై
పక్ష్మలుపై పయిన్ దాలఁగఁ
బట్టఁగరాని కృధాగ్ని లక్షులక

సూక్ష్మములైన రోమముల
సూటిగ వెల్వడి భీతిఁ గొల్పు నా
లక్ష్మలుగల్గి వారిధిజలం
బులమధ్యఁబడెన్ మహోగ్రుఁడై. 13

ఆకాయంబుననుండి వెల్వడిన విషవ్యాత్తాగ్ని లెన్నేనియుఁ
మాకల్ గానగు జంతుసంతతుల రూపున్ మాపుటేగాక, య
ఘ్రాకల్ పెట్టు జలంబులింక నుదధిన్; బ్రాల్మాలి యూవానరా
నీకంబెల్ల వడంకుచుండె; సురలున్ భీతిల్లి రెంతేనియున్.

ఆమూలోకములన్ జరాచరములుఁ
హాహాకృతుల్ సేయఁ ద
ద్వ్యామోగంబుఁ దలంచి స్వోసుమన
ప్రాతంబు పూనీంద్రులున్
శ్రీయున్ స్వస్తియుఁ గల్గుఁగాక! యని యూ
శీర్వాదముల్ సేయ ధ
ర్మాయత్తుండగు రామచంద్రుఁడు నకా
ర్యంబంచు వారింపఁగన్. 15

ఆసౌమిత్రియు రామునాజ్ఞ నటుశాం
తాత్మన్ దరిం జేరఁగా
నాసంద్రంబున నీరువోయి, కుతలం
బైయున్నఁ దజ్జంతు సం

త్రాసం బేర్పడె; నంత రాముఁడు దయా
ర్ద్రింబైన చిత్తంబునన్
గాసిం జెందుచు బాష్పవారి వెలయం
గా నింపె నవ్వారిధిన్. 16

రామచంద్రునిదయకు సురప్రకాండ
మెంతయును సంతసిలి సుమవృష్టిఁ గురిసి
రలసముద్రుండుఁ గూడ నంజలిఘటించి
వచ్చి, సద్భక్తి రాముని బ్రస్తుతించె. 17

రామా! నీకరుణాకటాక్ష మిటుసం
ప్రాప్తించె; ధన్యుండ; నీ
ప్రేమన్ వాకొన నేర్కైనఁ దరమే ?
విధ్యాదిసర్వామర
స్తోమం బెప్పుడు నీమహామహిమలన్
స్తోత్రంబు గావించు; దే
వా! మర్త్యాకృతినున్న వేదవినుతా!
బ్రహ్మాండభాండోదరా! 18

భూతము లెల్ల నీమొదలఁ బొందుచు హద్దులుమీఱకుండు; నె
ట్లేతటి నేనువానరుల కీయఁగలాఁడను త్రోవ? వానర
వ్రాతమునందు నీలుఁడనువాఁడు గలండతఁ డీజలంబునన్
ఖ్యాతిగ సేతుశిల్పము నొనర్చును; వాహిని చేరు లంకకున్.

అని కడునమ్రతన్ బలుకు
నంబుధిఁ గాంచి, రఘూద్వహుండు, నా
తని వచనప్రకారము ము
దంబునఁ జేసియు లంకఁ జొచ్చి, రా
వణుఁ దెగటార్చి రాక్షసుల
వంశవినాశ మొనర్చి, విజ్ఞతన్
వినయవిధేయతల్ గల వి
భీషణు రాజొనర్చె లంకకున్. 20

ఈసున నైన ముజ్జగతి నీజనకాత్మజతో సమంబుగా
భాసిలు సాధ్వి లేదనెడి భవ్యమతిన్ దృఢభావుఁడయ్యు నా
డాసుచరిత్ర లోకముల యందు వెలుంగఁగ, రాముఁ
డగ్నికిన్
జేసెఁ బరీక్ష, యగ్ని యటు సీతను రామున కొప్పగించినన్

శ్రీరఘురామచంద్రుఁ డటు సీతనుగూడి విభీషణాదులున్
వీరులు వానరుల్ గొలువ, విశ్వజనీనముఁ గూర్చి, పుష్పకో
దారవిమానయానమునఁ దక్షిణ మార్గమయోధ్యఁ జేరి, వి
స్తారముదంబు నా భరత ధన్యునకున్ సమకూర్చె సత్తటిన్.

ఆంజనేయుఁడు రామపాదాశ్రయుండు
గాఁగ సుగ్రీవుఁడు స్వదారగణముఁ గూడి
సకలవానరసతులు జానకిని గొలిచి
రాఁగ రాముఁడయోధ్య జేరంగ నయ్యె. 23

ఉత్సుక వృత్తము :-

శ్రీగుహుఁడే కడుసిద్ధుఁడై
జాగృతినొకనిశన్ నినున్
బాగుగఁదన్పఁడె పాదసే
వాగతి రాఘవ! భక్తుఁడై. 24

—0—

శ్రీరామ పట్టాభి షేకము

శ్రీసత్యాత్మక! ధర్మో
ద్భాసిత దివ్యావతార! తారకనామా!
దాసజనపోష! రామా!
నీసరి దేవతలుగలరె ? నిత్యానందా! 1

వ. ఓభరద్వాజా! శ్రీరామసన్నిధింబఱసిన యయోధ్యా
వాసు లెల్లరును బ్రహ్మానందభరితులై యుండిరిసుమా. 2

శ్రీరామచంద్రుండు సీతతోఁ గౌసల్యఁ
జేరి తత్పదములఁ జేసె నతుల
నాపై సుమిత్రాంబ యడుగులకున్ వంద
నంబాచరించెఁ; గైకాంబ! జేరి
నిర్మలచిత్తంబు నిండారువిశ్వాస
మలర నమస్కృతు లాచరించె
గురుపాదజనిత పాదరజంబు శిరమంట
మునివశిష్ఠుని పాదపూజఁ దనిపె
దుఃఖమెడలంగ భరతశత్రుఘ్నులకును
గాఢ పరిరంభసౌఖ్యంబు! గలుగ! జేసె
వృద్ధమంత్రులకును బౌరవృద్ధజనము
లకును వేర్వేర వందనాదిక మొనర్చె. 3

వ. మఱియు నాసమయంబున.

సకల నదీనదంబులను సంద్రములన్ హిమవన్నగంబునన్
బ్రకటితమైన తీర్థముల భద్రమహౌషధులన్, వనేచర
ప్రకరము వోయి, తెచ్చి రటువాయుజవంబునఁ బౌరు
లెల్లరున్
సకలకళావిలాసముల స్వర్గముఁజేసి రయోధ్యనంతటన్. 5

వామదేవాదులౌ వరమౌనిబృంద మెం
తయు సామవేదగానంబు సేయ
వేదవేదాంగాదివిధులు బ్రాహ్మణులెల్ల
శ్రద్ధతో దేవతార్చన లొనర్ప
నఖిలసామంతులు నతులరత్నాభర
ణాదులఁ గానుకలీయఁగ నిలువ
గాంధర్వవిధిఁ బౌరకాంతలు పంచమ
స్వరములఁ దనకీర్తి పాడుచుండ
భరతశత్రుఘ్నులిరువైపుల రహింజామ
రములవీవ, లక్ష్మణుఁడు ఛత్రమునుబట్ట
సీతవామాంకమున నధిష్ఠించియుండ
సార్వభౌముఁడు శ్రీరామచంద్రమూర్తి. 6

గుఱుతింపరాని యనుపమ
మణిమయ సింహాసనమున మహిమాన్వితుఁడై
ఫణిపతి శయనుఁనుపగిది, సు
గుణరాశి యనంగ శీవిఁ గూర్చొని యుండెన్. 7

పాదసమీపదేశమున వాయుజుఁడున్ గృతమస్తకాంజలుం
డై; దరహాసచంద్రికల నాస్యము శాంతిని గల్గియుండ, స
మ్మోదభరమ్మునన్ గనులఁ బొంగుచు బాష్పజలంబు
రాల నా
త్మోదయ రామదాసుఁడయియుండెను కేవలచిత్ప్రకాస్తిమైన్.

అత్తఱి నావశిష్ఠుఁడు మహాత్ముఁడు తాను త్రికాలవేది, స
ర్వోత్తమహైమపాత్రముల నొప్పిన సర్వపవిత్ర తీర్థముల్
చిత్తము పల్లవింప నభిషేక మొనర్చియు రాజరాజసం
పత్తిఁ గిరీటముంచె, రఘువర్యుని శీర్షమునందుఁ బొందుగన్.

దివినుండి యింద్రాది దేవతల్ సుమవృష్టిఁ
గురిపించి రచట సంబరములలర
ఘనుల సుగ్రీవాదులను విభీషణముఖ్యు
లను దన్పె బహుమతుల్ దగనొసంగి
రామరాజ్యమున సర్వము సర్వకాలమున్
సర్వార్థసిద్ధులు సంభవించె
దున్నకుండగనె యీమన్నున బంగారు
పంటలే పండి సంపదలు పెటిగె

జారచోరాదిభయములు సమసిపోయె
విధవలేలేరు; పెద్దలు పిన్నలకిలఁ
బ్రేతకర్మలొనర్చు దుర్విధి నశించె
నన్నిఁటను రాముఁడాదర్శమై వెలింగె. 10

స్రగ్విణీ వృత్తము :-

ఆపరాశక్తియేయౌను సీతమ్మ; నీ
వే పరబ్రహ్మవై విశ్వసృష్టిస్థితి
స్థాపనంబుల్ దగన్ సల్పు శ్రీరామ! భ
క్తాపదల్ బాపి శాంతాత్ములన్ జేయవే! 11



శ్రీరామ మునీంద్ర సమావేశము

శ్రీరవివంశ పయోనిధి !
సార సుధాసహితచంద్ర ! జయజయరామా !
వీరోదారచరిత్రా !
ధారాధరనీలదేహా ! దశరథరామా ! 1

వ. ఓ భరద్వాజా! యీపైనం జెప్పంబడు నద్భుతకథా విధానం బాలింపు మని వాల్మీకి మహర్షి యిట్లనియె. 2

రాముడు వైరివీరఘనరాక్షసనాశ మొనర్చి, మేదినిన్
శ్రీమహిమాన్వితుండగుచు దేవపతిం బలె రాజ్యమేలఁగాఁ
క్షేమ నయోధ్యకున్ జనిరి విశ్వమునిప్రకరంబు; లాతనిన్
సేమముగోరి గాంచుటకుఁ జిత్తవినిర్మల భక్తియుక్తులై. 3

కణ్వాయసక్రీత కౌశిక రైభ్యులున్
చ్యవనాది ప్రాగ్దిశాస్థలులు కొంద
అరి ముచుండు నగస్త్యుఁ డాత్రేయుఁడును నము
చాదులు దక్షిణాశాంతవాసు
లటు, కౌమతుఁడు ధూమ్రుఁడరయ రౌద్రాశ్వుండు
మొదలగు పశ్చిమమ్మునఁగలారు
శిష్యప్రశిష్య విశిష్టవశిష్ఠాదు
లుత్తరదిశ నొప్పియుండువార

లైన, మునిపుంగవులు వచ్చి రగ్నిహోత్ర
తేజములఁబోలు దేహసందీప్తు లలర
ఫలసమితి, మూలములను గానుకలుగఁ దెచ్చి
యప్పనము సేసి శ్రీరాము నరసినారు. 4

అవిధి వచ్చినట్టి మునులందఱకుఁ రఘురామమూర్తి, సీ
తావనితాయుతుండయి యథావిధి నిర్మలభావ మేర్పడన్
సేవలొనర్చి, యాసన విశేషములందు సుఖోపవిష్టులై
యావిధినున్న వారలకు స్వాగతవాక్యలు పల్కి యంతటన్.

ఘనరత్నఖచితసింహా
సనమున తన రాజ్ఞి సీత శాంతగభీరా
ననయై వామాంకంబున
నెనయన్, శ్రీరామభద్రుఁ డేర్పడి యుండెన్. 6

అంతట నమ్మహామునుల యందు నగస్త్యుఁడు దొట్టి కొందఱ
త్యంతప్రచుర్యప్రకల్పులయి దాశరథిం గని, దివ్యభాగ్యశో
భాంతరసార్వభౌమతను నట్టె పచించుచు, సంస్తుతించుచున్
సంతసమందుచున్ మరల శాంతిసుధానలు వల్కిరివ్విధిన్.

సకలలోకోపకారక కార్యదక్షుండ
వై, జగన్నాథాఖ్య నందినావు
ఖరదూషణాది ముష్కరచతుర్దశ సహ
స్రబలుల గడియలోఁ జంపినావు

పౌలస్త్యసంహారవశమున జగములు
మరలఁబుట్టఁగఁ జేసి వరలినావు
షాడ్గుణ్యసంప దక్షయుఁడవై లోకావ
నుండవో నారాయణుండ వీవు

ధాత ప్రార్థింపఁగా నయోధ్యాపురమునఁ
బరమధార్మికమౌ సూర్యవంశ మెల్ల
నటుతరింపఁగ నవతారమందినావు
మాతపస్సులుపండె, రామ క్షితీశ! 8

శ్రీరామా! యిఁక నేవసంబునయినన్ జేరంగ, మాదీక్షలన్
ప్రారంభింపఁగ నిర్భయత్వ మమరెన్, ధర్మంబు సంపూర్ణ సా
కారంబై విహరించె; నెల్లరు మముంగానంగ నుద్యుక్తు; లీ
సారంబై తగు రామ తారకమె మాసౌభాగ్య
మెప్పట్టునన్. 9

ఇంతకు నీకటాక్షమున
నెంతసుఖంబుగ నున్నజానకీ
కాంతను రావణాసురుఁడు
గర్వితుఁడై యటులంకనుంచి, యెం
తెంతటి కష్టపాట్లు ఘటి
యించెనో! వానిఁ దలంచినంత, మా
స్వాంతములెల్ల దుఃఖ విన
శంబులునై కలుషంబు లయ్యెడిన్. 10

వనవాసంబుననుండ, నేము దనుజావారంబు నున్మూలనం
బొనరింపన్ నినువేడ నేమిటికి ? తద్యోగంబె మూలంబుగా
ఘనదుఃఖంబుల నెంత లెంతలుగ నీకంజాక్షిసీతమ్మ యో
ర్చినదో? యంచును మామనఃప్రకృతిలో శేఁగుఁ
విచారాగ్నులుఁ. 11

అనవిని సీత సుస్మితము
ఖాంబుజయై మధురాక్షరాన్వితం
బును, పరమార్థతత్త్వపథ
మ్ముఁ హితభావముగల్గు వాక్యముల్
మునివరు లాలకింపనిటు
ముచ్చటగా నటుకీవిమిాఱఁగా
వినయమునఁ వచించె రఘు
వీరవరున్ గనుసన్నఁ గాంచుచున్. 12

రావణుఁడు దురాచారుం
డై, పరలుట నిజము, దశముఖారభటిన్ దు
ర్భావుండై లోకమ్ములఁ
దా వేధించుటయు నిజము దానవపతియై. 13

అని వెండియు నవ్వుచు
జనక యిట్లనియె మౌనిసంఘముతోఁ
వినుఁ, డీ! రావణుఁ జంపుట
ఘనకార్యంబౌనె? రాముఁ గనుఁగొని వాఁగఁ. 14

రావణుఁడు క్రూరరాక్షసుఁడై పరలుట
సత్యమయ్యెను వాఁడు నిస్సారుఁడు మఱి
ధర్మహీనుఁడు, వాని యుద్ధమున సంహ
రించుట యు వహ్వారే! వినుతించినారె! 1

వ. అన విని యాసమయంబున. 1

అమలాత్మ్రన్నతు లామునీంద్రులు హ
తా దత్యంతవిభ్రాంతు. లా
రమణీవాక్యములందుఁ గల్గిన మహా
ర్థంబేమొ యూహింప లే
క, మముం గాంచిన యీమె చిర్నగవుతోఁ
గల్పించి యేమేమొ, వ
ల్కె—, మనంబి ట్లవమానమందెఁ గద!
యూ లింపంగఁ దద్వాక్యముల్.

వ. అని మనంబునం దలపోయుచు మఱియు
ఒకరి మొగములనొకరు చూచుకొనుచుండి
వారిలోవార లేమేమొ వ్యక్తపడని
మాటలను జెప్పుకొనుచున్న మౌనులఁ గని
యెటు శపింతురో? యేమొ? మునీంద్రులనుచు.

భయవినయంబులుం గదురఁ
బ్రాంజలిపట్టి ధరాత్మజాతయున్
"దయఁగలవారలై యనుమ
తంబు నొసంగ, నవి స్థరంబుగాఁ

ప్రియమలరంగ మీకునొక
విన్నపముం బొనరింతు నంచుఁ బ
ల్కి-యు నటులూరకున్న పరలెన్
సభయంతయు విస్మితాత్మయై. 20

వ. అంత నమ్మహామునులం దగస్త్యుం డులేచి, సీతమ్మా! నీభాషంబే మెు వచింపుమూ! యని యర్థించిన— 21

ప్రాణవిభుండైన శ్రీరామభద్రు నాజ్ఞ
వడసి, యవ్వసిష్ఠాది సభాసదులను
గాంచి మెల్లన యనుమతిఁగలిగి సీత
యిట్లు వివరించె నాశ్చర్య మేర్పడంగ. 22

పృథ్వీవృత్తము:-
ఎలుంగులును వానరంబులును నెంతయున్ నీదు సే
వలన్ జెలఁగి శక్తియున్ బరమభక్తియుక్తిన్ నిశా
టులన్ రణమునందు పేరతనటుల్ వినాశంబు సే
యులీలలవి నీవె గావుకొ? మహోదయా! రాఘవా!



సహస్ర కంఠ చరిత్ర

శ్రీధర్మవిగ్రహా! స
చ్చిదానందస్వరూప! బుధజన హృదయా
రాధిత పదపంకేరుహా!
సాధిత సత్యప్రతిజ్ఞ! జయజయరామా! 1

స. ఓయీ! భరద్వాజా! సీతామహాసాధ్వి యమ్మునుల నుద్దేశించి, శ్రీరామచంద్రుండును నచ్చెరువు పడివిన వచించిన సహస్రకంఠ రావణచరితంబు నాలింపుమని ప్రాచేతసుం డిట్లని చెప్పందొడంగె. 2

మానినిశ్రేష్ఠులార! మును మ
త్పితృసన్నిధిఁ గన్యనయ్యు, నే
జ్ఞానము గల్గి వర్తిలిన కాల
మునం దొక బ్రాహ్మణుండు స
న్మానముతోడ మజ్జనకమం
దిరమందుఁ బ్రవేశమంది, ప్ర
జ్ఞానిధియౌ ప్రభుం గనుచు
"స్వస్తి! జయోఽస్త్వని" యిట్లు వాకొనెన్.

సీతో నీగృహమందె యుండి కడుమన్నింపంగ నేనిత్తఱిన్
జాతుర్మాస్యము దీక్షతో నెఱపఁగా సంకల్పముం జేసి, యీ
రీతిన్ వచ్చితి; నన్నుఁగొల్వఁదగువారిన్ గూర్చి పోషింపుమా!
యాతిథ్యంబు గ్రహింపఁగాఁ దగిన కర్మార్థుండ నేవిప్రుఁడన్.

అనినన్ మజ్జనకుండు నల్లెయని బ్రహ్మానందముం బొందు, చున్
ననుఁ వీక్షించి మృదూక్తులన్ బిలిచి, చెంతన్ జేర "నీ యోగివ
ర్యునకున్ నాలుగు మాసముల్ వినయభక్త్యుత్సాహివై
సేవలన్
దనుపంగావలె నీ"వటంచుఁ బలుకన్ సంతోషభావంబునన్.

అతిథి బ్రాహ్మణుఁడాపైని యఖిలవేద
శాస్త్రపారగుఁడేగాక, సర్వతీర్థ
సేవి, యగువాని సేవలుసేయఁగ నగు
భాగ్య మబ్బునె? యెంతటి వారికైన. 6

వ. అని భావించి జనకు నాజ్ఞ శిరసావహించి యమ్మహా
త్ముని నే నానాఁడు సేవించుచున్న యవసరంబున

ఆవిప్రుఁడును సర్వతీర్థమహిమా వ్యాపారముల్ నాకు నెం
తో వాత్సల్యము మీఱఁ జెప్పుచును సంతోషాత్ముఁడై
నాదు సే
వావైశిష్ట్యమునన్ బ్రసన్నుఁడయి విశ్వాసంబు సాధిల్ల; నా
ధీవర్యుం డిపుడున్ గలట్టి చరితన్ దెల్పంగ నాలించితిన్. 8

ఆవిధ నాంచేతఁడు మదీ
యావాసమునందుఁ జెప్పినట్టి చరిత్రన్
చేవిసిరితు యథాతథ
మై వెలయఁగ, సావధానులై వినుఁడయ్యా! 9

వ. అని పలికి మఱియు నమ్మునీశ్వరులంగాంచి సీత యిట్లనియె. 10

కరుణోదాత్తుఁడు బ్రాహ్మణోత్తముఁ డుషః
కాలంబునన్ లేచి, స
త్వరకాలోచిత కృత్యముల్ నెఱపి, సీతా!
యంచు నన్బిల్చి సా
దరభావంబున "నొక్కగాథ వినుమా!
తత్సర్వమున్ నేను సు
స్థిరతన్ నాకనులారఁ జూచినది భాషిం
తున్ విచిత్రంబగున్. 11

వ. అని మఱియు నాబ్రాహ్మణోత్తముం డిట్లనియె. 12

దధిమండోదక నామకంబగు సముద్రంబొప్పదే, యమ్మహో
దధి దాటంగని స్వాదునీరమను సంద్రంబొప్పు; నామధ్యమం
విధిచే నిర్మితమైన పుష్కరము నా ద్వీపంబు వెల్గొంను; న
త్యధికాగ్ని జ్వాలితోదయం బదియు; నందాశ్చర్య
మాలింపుమా! 13

వేయిపత్రంబుల వెలుఁగుచు బ్రహ్మస
నంబోచు నలరుఁ బద్మంబొకండు
ప్రథిత తద్ద్వీపవర్షముల మధ్యను బది
వేలయోజనముల వెడలుపుఁ, బొడ
వును బది వేలయోజనములు గలమాన
సోత్తరపర్వత'ముంగె, దాని
దిక్కుల నాల్గింట దేవేంద్రముఖ దేవ
తలపట్టణంబులు గలవు; 'విశ్వ
కర్మ' యవ్వాని నిర్మించె ఘనతమీఅ
మఱియు నాద్వీపమందు సుమాలియనెడు
రాక్షసోత్తముఁ డుండె నప్రతిమతేజుఁ
డతనికొక 'కైకసీ'నామ్ని సుతయుఁ గలదు. 14

తన కూతును 'విశ్రవసుం'
డను బ్రహ్మకొసంగి పెండ్లి యటుగావింపన్
జనియించిరి యాజంటకుఁ
దనయు లిరువురొచు దుష్టదర్పోద్ధతులై. 15

ఆసుతులందు నొక్కఁడు సహస్రముఖంబులు రెండువేలబా
హాసమితిం గలాఁడును, దశానన వింశతిబాహుసంతతీ
భాసుఁ డొకండు. నియ్యిరును, బ్రాకృతబాహుబలాఢ్యులై జగ
త్రాసకులౌట వారలను రావణులంచు వచింతురెల్లరున్. 16

వారలలో దశకంఠుఁడు
క్రూరుండై పరమశివునిఁగొల్చియు నాకౌ
బేరస్వత్వము లంకను
వీరుండై కొనియె లోకవిద్రావణుఁడై.

మఱియు సహస్రకంఠుఁ డన
మానుష నీచపిశాచ కర్ముఁ డే
డై యట పుష్కరాఖ్యమగు
ద్వీపము నాక్రమణంబొనర్చి, య
త్తఱి నినచంద్రులన్ గదిసి,
తానర చేతుల బంతులాడుచున్
గిఱగిఱఁ ద్రిప్పుచుండియు వి
కీర్ణతఁ గొల్పుచునుండుఁ జండతన్. 18

అరయన్ శ్రీయుతమానసోత్తర నగంబందున్న యప్పట్టణా
ల, రయంబొప్పఁగ నాక్రమించి యవలీలన్ దేవరాజేంద్రుఁ సు
స్థిరమౌ నయ్యమరావతిన్ స్వయముగా దీపించిభోగించి; యె
ల్లరుమంత్రుల్ నివసింపఁజేసెనట హేలన్ మూఁడు
పట్నంబులన్. 19

ఆ యమరావతీపురికి నారయ లోకములోన నెందు నే
గాయను నేపురంబయిన సాటికిరాదుగదమ్మ' దాని తో
యుతదివ్యసంపదలహో! మనసార గ్రహింపవచ్చు, ని
యుని మాటలన్ దెలుపుటెంకియొకండుగలండె? జానకీ! 20

వ. అయినను నాయోపినకొలందిగఁ జెప్పెద నాకర్ణింపుము! 21

పారిజాతములు చంపకము లశోకముల్
రంభా ప్రియంగువుల్ ప్రథితసాల
చూతాది నానావిధాతతవృక్షముల్
గల వాపురోద్యానములను, నవియు
సర్వకాలంబుల సర్వర్తుధర్మంబు
లను గల్గి నిత్యనూతనములలర
ఫలభారనమిత శాఖలుగల్గి ఘనసుమ
సురభిళవాయు సంశోభితంబు

నగుచు నమరావతీపురమలరు; నందుఁ
దనరు నుద్యానవనవిచిత్రప్రశస్తిఁ
జూడ మిరుమిట్లుగొలుపు, నాజూకులెల్లఁ
బ్రోగువడి నిలచెనందె; పూబోడిమిన్న! 22

అరయ సహస్రకంఠుఁడు విహారమొనర్చెడు నవ్వనంబులన్
గురుతరవృక్షరాజములు గొన్ని సువర్ణమయంబు;
లెంతయున్
భరమగు నగ్ని తేజముల వర్తిలుఁగొన్ని; సితేతరాంజనో
త్కర నిభవర్ణసంపదలఁ గ్రాలుచు నున్నవి కొన్నివృక్షముల్.

వెలలేనిమణులచే వెలయింపఁ జేసిన
సోపానపంక్తులు శోభిలంగ
బాగుగావికసించు బంగారుపద్మకాం
తుల తళత్తళలు దిక్కులనుబర్వ
భరతమ్ములును జక్రవాకమ్ములాదిగాఁ
గల జలపక్షులు గలసి [illegible]
ప్రాంతస్థలంబుల పచ్చికపట్లతో
నై వైడూర్యములకాంతి న[illegible]ంగ
నానసహస్రాస్య విహారణోద్యానవనము
లందుఁగల దిగుడుంబావు లమితమధుర
నీరములనిండి నిత్యవినిర్మలంబు
లగుచు నొప్పారు నమృతంబు నానినట్లు. 24

నందనమందపూర్వము లనంబడు పృథువితాన[illegible]
మందరమందుఁ, బెక్కులగు మాన్యగిరీంద్రము[illegible] [illegible]
యందముచిందు పాదపములన్నియు, నాతఁ[illegible]
బొందుగ సందడింగలిగి పొల్పుసహించి రహించుచుండెడిన్.

ఆపురమందు మేడలు మహాత్త్రరచిత్రవిచిత్రశిల్ప [illegible]
ద్యాపటిమన్ రచింపఁబడి, యద్భుతమై తగు [illegible]
దీపములై యినుండు, శశి, దీప్తులతో[illegible] సహాగ్ని [illegible]
దోపఁగ, భర్మరత్నమయ తోరణపంక్తుల నొప్పు [illegible].

రమందు గల్గిన మహావిభవంబులు భోగభాగ్య ని
వము లాదిగాఁగలుగు సృష్టివిచిత్రములెల్లఁ గాంచి, యా
వముగాఁ దపఃకృత పటుత్వముఁజూపి; తదద్భుతార్థముల్
బొనరించుకొంటకుఁ గరంబు యతింతురు దేవదానవుల్.

డియు నాసహస్రముఖ వీరుఁడు లోకములెల్లఁ దానె, యు
షతఁ జంషశాసనవిధంబులనేలుచు, హుంకరించి, యా
షలముఖ్య దిక్పతులఁగాటియపెట్టుచు నాత్మదేహమం
ఎడఁగఁ జేసె వారలను, నోర్వఁగఁ, జాలని బంధనంబులన్.

కానఁగ బాల్యక్రీడల
లోనే, మేరువును జిన్నపొంపఁగ, వార్ధిన్
జానెఁడు పొడవుఁగ; జగములుఁ
బూనన్ గుప్పెడు గఁదలఁచు మూర్ఖోద్ధతుఁడై. 29

ద్వీపములు మట్టిపెళ్ళలు
నై పరగును వానిదృష్టి; నటులోకములన్
వేపుకొని తినుచు, బాధా
వ్యాపరుఁడై, లక్ష్యహీనుఁడై వర్తించున్. 30

నిధిరాసణముండు సకలార్థములన్ భువనంబులెల్ల, బా
నసికలంబులై పరఁగు ధర్షణఁజూపుచునుండ, బ్రహ్మ తా
నునయుగర్గ విశ్రవసమునింటికిఁబిల్చి తదీయపుత్రిబా
నసహాసోకకంటకత నంతయుఁజెప్పె సవిస్తరంబుగన్. 31

బ్రహ్మ వెంటతను విశ్రవ బ్రహ్మఁజూచి
నీసుబూచినసహస్రాస్య నీచబలుని

నాజ్ఞ వెట్టుము! లేకున్న నతనినపంతుఁ
జెప్పుచుంటిని ముందుగాఁ జింతపడకు. 32

అనవిని యాతఁడు బ్ర
హ్మను గని వినయమునఁ బ్రణుతులర్పించి కఁ
రనియతిఁ బుత్త్రిని శాసిం
చెను, మానగవాఁడు నీచేష్టల నెల్లన్. 33

ఓమునివర్యులార! మఱియున్ ధరణీసురు [illegible]
బ్రేముడి నన్నుఁ జూచి, కడునింతలుగాఁగ [illegible]
రామితదుష్టచర్యల, ననంతములంచు సుచించి [illegible] న
న్నోఁగని శుభాశిషంబులిడి యుత్సుకతన్ [illegible] గ్రోసిన.

అజితప్రతాప వృత్తములు:— (స్వస్థా[illegible])

రజనీచరావళికిఁ బ్రాణభయం
బు, జనియింప, ధరఁబుణ్యశీలురా
సుజనావళీహృదయ సుందరభా
వ జయమందఁ గనుపట్టు రాఘవా! 35

—0—

యుద్ధయాత్ర

శ్రీ సీతాదేవీ హృ
ద్భాసిత పాదారవింద! భక్తానందా!
దాసజనపోష! పరమా
త్మా! సర్వజగన్నివాస! దశరథరామా! 1

వ. ఓ భరద్వాజా! సీతాదేవి యమ్మునివరులఁ గాంచి మఱియు నిట్లనియె, వినుము!

ఆనాఁ డాధరణీసురుం డటు సహస్రాస్యుండు నౌరావణున్
దానై చూచినలోకకంటకుని జిత్రంబైనవృత్తాంత మెం
తేనిన్ జెప్పఁగవింటి, నయ్యదియె నా కేవేళ నాశ్చర్యమై
గానంగాఁబడుఁ జిత్తమం దహితమై క్షుంతన్యతాహీనమై. 3

రాముఁడు నానిమిత్తమయి, ప్రాజ్ఞులు వీరవిహారులై యశః
కాములై కృతజ్ఞతను గల్గిన సూర్యసుతుండు నంగదుం
డామహితాత్ముఁడైన యనిలాత్మజుఁ డంతటజాంబవంతుఁ డీ
భూమినిగల్గు ఋక్ష హరిపుంగవులెల్లరుఁ దన్ను గొల్వఁగాఁ.
వారిధిఁ గట్టి, వీరవరవానరసైన్యముతోడ లంకకున్
జేరఁడె! రావణాసుర ననేకబలాఢ్యు నమాత్యపుత్రమి

[త్రా]రభటీసమేతు నటులంతమొనర్చి, మునీంద్రదేవతో
ద్ధారణఁజేసి ధర్మమును స్థాపనముం బొనరించి మించుచున్. 5

లోకాతీతమొ యయ్యె; నామ
తికి నాలోకింప నాశ్చర్యమే
మో కాన్పింపదు; నా మనోహరుఁడు
మున్నుం దాసహస్రాస్యునిన్
వీఁకన్ నాశమొనర్పఁజేయ నదియే
విశ్వంబునన్ దివ్యకీ
ర్త్యాకారంబయి సుస్థిరంబగును,
వహ్వాయంచు మోదింపఁగన్. 6

అమ్మహారాక్షసుండౌ సహస్రకంఠుఁ
జంపి లోకమ్ములెల్ల నిష్కంటకముగఁ
జలుపునందాక ధర్మసంస్థాపనమున
రామునకుఁ బూర్ణతావాప్తి లేమి నిజము. 7

ఇదియె నిమిత్తంబుగ నా
యెద నొదవిన భావసరణి నిటునన్వ్రేతి, నో
సదయాత్ములు మునులారా!
మదినెఱిఁగి క్షమింపుడీ' నమస్కృతు లివిగో. 8

జానకిమాటలన్ విన్న
సన్ముని సంఘము విస్మయంబు, గను
మ్మోనిని నెంతయుం బొగడి
మానసకీవనలిచ్చి యుబ్బె; భూ

జాని రఘూద్వహుండును య
శఃపరిపూర్ణపరాక్రమంబునన్
బూనిక ప్రోత్సహించె నను
భూమిజ; యంచుఁ దలంచి నెవ్వడిన్. 9

సింహనాదమొనర్చె నృసింహమూర్తి
భూనభోంతరములునిండ; భూజనంబు
యుద్ధసంసిద్ధమైయుండ హుంకరించె
మునులఁ బ్రార్థించెఁ దనను దామనుసరింప. 10

వ. మఱియు నా శ్రీరామచంద్రుఁ డెల్లవారలం జూచి యిట్లనియె.

వరసహోదరులైన భరతుండు లక్ష్మణ
శత్రుఘ్నులును రండు సరసనిలుఁడు
ప్రియమిత్రవరులు సుగ్రీవవిభీషణుల్
రండు మీమీసేన లండనిలువ
నారాజ్యమునఁగల్గు వీరాధివీరులె
ల్లరు సాయుధులు నౌచు రండు వేగ
నాయంతరాత్మలౌ వాయుసూనుఁడు జాంబ
వంతుండు రండు! మీబలము సూప
రండురండయ్య! నాయందు నిండుమనము
గొదలువారెల్ల రుత్సాహపూర్ణమతులు
పుష్కరద్వీపయుద్ధంబు పోసఁగె మనకు
జగము లన్నియు జయపెట్ట జయముగనుఁడు! 12

జానకీ! నాకు నర్ధాంగివైన నీవె
యింతకును గారణంబవై హితము [illegible]
నావు గావున నీవును రావలె, నను
వీడకుము యుద్ధమునఁ బర్యవే[illegible] 13

అని రాముఁడు పలికినఁ ద
జ్జను లెల్లరెగాక పురుషసంతతియు [illegible]
దునఁ గలవారును సంతస
మున లేచిరి యుద్ధయాత్ర [illegible]. 14

రామాజ్ఞ శిరసావహించి పరివారం[illegible] [illegible]
భూమిన్ నిండి చరింపఁ; బుష్పకము[illegible],
[illegible] (శ్రీ)
రాముం డాత్మఁదలంచినంత నదియున్ [illegible]
నామాసింధులు దాను జానకియు నం[illegible] [illegible]

తమ్ములు వానరోత్తములు
దానవవీరులు నాత్మ[illegible]
ముమ్మరమౌచు మూఁగినను,
ముందుగ నామానుపం[illegible]
దమ్ముగ నెల్లవారి నభి
ధానములన్ బిలుచుంగ [illegible]
గిమ్మనకుండ నెక్కిరి సు
నిశ్చలపుష్పకదివ్య[illegible]. 16

క్రూరరాక్షససంఘ విదారణమున
దీక్షితంబైన రామాని ధీరహృదయ
వీరరస సముద్దీపక విజయగేయ
ములను బాడిరి వీరవరులు ఘనముగ. 17

అంతట వీరమూర్తియగు
నారఘురాముఁడు సింహనాదమున్
బంతముమీఱఁ జేయ వది
పర్వె దిగంతములంటి, వెండి "య
భ్యంతరమేమిలేక చనుమా!
యిఁకఁ బుష్పకయాన! పుష్కరా
త్యంతసమీపదేశమున"
కంచు వచించినఁ దక్షణంబునన్. 18

అనిలవేగ మనోవేగమైన దివ్య
పుష్పకము ఱెప్పపాటులోఁ బుష్కరమను
దీవిఁ జేరెను; దాని ప్రభావ మరసి
యెల్లరాశ్చర్యచకితులై రుల్లమునను. 19

తమ్ములు సేనలున్ మునులు,
దాశరథిన్ బరివేష్టులై నిలన్
గమ్మన సింహనాదము
నొనర్చె నతండు మహోగ్రవైఖరిన్

హుమ్మని విల్లునెక్కిడి
మహోద్ధతి నారినిమీటు; నాధ్వనుల్
గ్రమ్మెను భూనభోంతర
జగంబది దద్దరిలంగ నల్లెడన్. 20

ఆగుణాష్టంకారమాలించి రావణుఁ
డదటున లేచె, నేమిది? యటంచు
రాక్షసానీక ముగ్రతఁబూని రావణుఁ
జేరి యాతని యాజ్ఞఁ గోరినారు
"నాభూమి నెవఁడురా యీభీలముగ నారి
మ్రోగించె?" నని మహాక్రోధయుక్తుఁ
'దరలుఁడు నాతోడ దానవులార! య
టంచు వేయిముఖాల నరయుచుఁ జన.

ద్వాదశాదిత్య తేజఃప్రభాకలితుఁడు
రాక్షసుఁ డనంతబలుఁడయి, తత్క్షణంబె
పురబహిర్ద్వారదేశంబు నరిగి, పంక్తు
పటపటఁగొట్టి కె లోకముల్ గటకటఁబడ. 21

ద్విసహస్రభుజంబుల, వా
ని సమానమ్మైన సంఖ్య నేత్రమ్ముల, మే
ఘసమ భయంకరగర్జల
వసదృశబడబాగ్నియనఁగ నారావణుఁడున్. 22

సవితృతేజముగల్గి శతయోజనంబులు
నడ్డుకొలతఁగల్గి నట్టిరథము
పరిఘమ్ము ప్రాసమ్ము పరశువు తోమర
మ్ములు భుసుండులు చక్రములును ముద్గ
రములు ఘంటాలోహగములుఁ బాశమ్ములు
వివిధధనుర్వర వితతియెల్ల
నిండియుండినదానిఁ జండతరాగ్రహో
దగ్రవీక్షణముల దానవుండు

శీఘ్రగా నెక్కి నిలచి, వీరావభాస
మూన సర్వేంద్రియోద్రిక్తుఁడైనవాఁడు
తరలి శ్రీరాముఁడున్న యాస్థలముఁ జేర
బోవుచుండియు లోలోనఁ బొక్కుచుండె. 23

ఎవ్వఁడువీఁడు ? నాపురిని నిట్టిభయంకర సింహనాదమున్
దవ్వులఁజేయుచున్ నెఱపె దప్పము; శత్రువునాకుఁ గల్గెనే!
యివ్విధినాదుకీర్తి కొకయింత కళంకముగల్గెఁగాక, నన్
జివ్వకుఁ బిల్వఁగాఁ దగిన జీవుఁడెవండు జగత్రయంబునన్.

దేవేంద్రాది దిశాపతు
లేవిధి ననుగెలువలేక నిట నూడిగముల్
గావింతురు జీవింతురు
పోవరు నను వీడి యాజ్ఞపొందెడుదాకన్. 25

పాతాళలోకంబు స్వర్గంబుగాఁ జేసి
స్వర్గంబుఁ బాతాళసమ మొనర్తు
నరలోకమును నేను సురలోకము నొనర్తు
స్వర్గంబు నరలోక సమ మొనర్తు
మేరునగంబాది మేలైన శిఖరుల
నణువులుఁగాఁ దల్తు నంతఁ బోక
పిండిఁగా నవ్వానిఁ జెండాడుదు; భూమండ
లంబెల్లఁ బెల్లగిలంగఁ జేసి

గోటికొనల ననంతుని మీటివైతు
విధియొకప్పుడు నాతండ్రిఁ బిలువనంపి
తన్ముఖంబున హింసలుఁ దక్కుమనుచు
నన్ను నొడఁబడఁ జేయ నట్లున్నవాఁడ. 26

అటులెగాకున్న మొనమొన్న నావిధమున
రావణుని జంపినట్టి శ్రీరామునపుడె
యమపురికిఁ బంపకుందునే! యఖిలలోక
నాశ మొనరింపకుందునే! నాఁడె కినిసి. 27

ఇంద్రత్వంబు బలాహకత్వమును
నేనే పూనఁగాలేనె! మ
త్సాంద్రప్రజ్ఞను వహ్నిభావము యమ
త్వంబున్ గుబేరత్వముం

జంద్రతత్వంబు నిసత్వముగ గలిగి,
విశ్వంబెల్లఁ బాలింపనే ?
తంద్రతత్వంబు నొకింతలేక; యనుచున్
దర్పోద్ధతిన్ వ్యగ్రుడై. 28

అంతములేని కోపమున నన్నిజగంబుల నాక్రమించుగాఁ
బంతముమీరఁ ద్రింగఁదగు పౌరుషమొప్పఁగ సింహనాదమున్
వింతఁగఁ జేసి ధర్మపక్ష వీరుఁడు రాముఁడు నిల్చెనట్టి యా
ప్రాంతముఁ జేరఁగా నరిగె రావణుఁ డవ్విధి వీరమూర్తియై.

నానాయుధపాణులు దమ
సేనలు వివిధములు దమ్ము సేవింపంగా
సేనానాయకులు సహ
స్రానను వెనువెంట వెడలి రగణితసంఖ్యన్.

వ. అని యివ్విధంబునఁ జెప్పుచు నవ్వాల్మీకియు భర
ద్వాజుంగాంచి, యారావణచమూపతుల సహస్రాధికులగు
వారి నామధేయంబులెల్లను జెప్పంబూనుట వ్యర్థంబని
యెంచి సంగ్రహంబుగా నిట్లనివచింపం దొడంగె. ఓభర
ద్వాజా! వినుము! కోపిష్ఠుఁడు, మనఃపూర్ణుఁడు, పాలుఁడు,
హాలీముఖుఁడు, పిచ్ఛలుఁడు మున్నగు నామంబులు గల సేనా
పతు లసంఖ్యులుసుమా! ఇంక వారి యాకారవిశేషంబులఁ
గొంతవరకును వచించెద నాలింపుము! వారందఱును శ్వేత
రక్తనీల వర్ణంబులుగవారు. భీకరాకారులై పర్వతశిఖరం

బాలుంబోలి యున్నతదేహులై కామరూపబల సంపన్నులై, కరా ఘట్టిత శూలాద్యనేకాయుధధారులై, నానావిధ భూషావిశేషభూషితులై యుండిరి. అట్టివారి క్రూరవికారాకారానుకూల్యంబులై వారివారి నామధేయంబులుం గలవు గాని, వాని నెల్ల వాకొనుట నిరర్థకంబు. అంతటి సేనానాయకులెల్లరును దమతమ సైన్యసమూహంబులతో నాసహస్రకంఠుని సేవించుచు.

రావణు వెంటవచ్చుచుఁ బరస్పరవీరవిలాసభాసులై
నానావిధ సేనలెల్లఁ బరమాద్భుతచర్యల భీకరాకృతుల్
చేవలుమీర రాముఁడు వసించినచోటికిఁ బోవుచున్ రణో
త్సాహితులౌట వారపుడు సేసిరహంకృతి సింహానాదముల్.

విను భరద్వాజమునివర్య! విస్తరింప
నలవిగాని సహస్రాస్య నాత్మసుతులు
బాహువీర్యమదోద్ధతిఁ బరగువారు
వివిధ శస్త్రాస్త్రములఁ దండ్రి వెంటఁ గలరు. ౬౩

వ. వారి నామధేయాదులను సంగ్రహింతు నాలింపుము! కాలకంఠుఁడు, ప్రభాసుండు, కుంభాండకుఁడు, కాకాక్షుఁడు మున్నగు వారేబదిమందియు నొకరికొకరు దీసిపోని పరాక్రమంబుగలవారై, జనకుండైన యాసహస్రకంఠున కత్యంత ప్రమోదంబుగా భుజాస్ఫాలనసింహానాదాది కఠోరధ్వానంబుల దశదిశలం బూరించుచున్నవారై యాతని వెంటం దరలిరి.

ఆసహస్రకంఠు నాత్మజులం దొక్క
యొక్కరికిని వేలనొప్పు నర్బు

దములసంఖ్య సైన్యగమి గలదది యనే
కాకృతుల ననేకనాయుధములు. 35

వ. మఱియు నో భరద్వాజా! కూర్మకుక్కుట సర్ప జృంభక గోమాయు శశిదివాంధాది ముఖంబులంబోలు ముఖంబులు గలవారును మహాజఠర పాదాంగులులును, స్తంబ కాష్ఠులును కోకిలసదృశ దేహచ్ఛాయఁ గలవారును, విర జస్కముౖలైనవస్త్రధారులును, వమదాశీవిషులును, ననంబకు నీమొదలైనవారు, కర్కశ వికారాకారాభరణాయుధాదులన్ ధరించియుండిరి. ఇంకను వారి స్వరూపస్వభావాదులను వివరింప నేవగింపు జనించు అట్టి రావణసుతసేనా సమూహంబు లోక వంక నమితసంఖ్యలో బయల్వెడలిరి.

ఆసైన్యంబునఁ గొందఱప్పుడు శరీరాచ్ఛాదితానేక ఘంటానాదోన్మాదరవంబు లెల్లదిశలంటన్ నృత్యముల్ సేయఁగా
నాసైన్యాధిపతుల్ మహత్కఠిన వాక్యంబుల్ ప్రలాపించుచున్
శ్రీసీతాపతిఁజేరి నిల్చిరి; నటజ్జీమూతసంఘాకృతుల్.

గజవిలసితము :-

భానుకులాగ్రగణ్య! వర మునివినుత! సతీ
జానకి నిన్నుఁగొల్వ జయమువలుకు హనుమ
ద్గానమునందుఁ గల్గు తరళమృదులరస మీ
వానుచు నాపయిన్ దయను, దరిసెన మిడుమా! 38

☞ ఈ వచనము 320 వ పేజి తరువాతది

వ. మఱియు నాసమయంబున ధానుష్కులు ధానుష్కు-
లతోఁ యుద్ధంబొనర్పఁ దక్కంగలబలంబు లెల్ల సంకుల సమ
రంబు గావించి పట్టిసమోసం దత్తునియులైన రథంబులును
వాఁడంబులం దెగిన యేనుఁగులును చెగవేయంబడిన పాదం
బులుగల గుఱ్ఱంబులును కరచరణశిరోభాగంబులు వేర్వేరం
జేయంబడి యమ్మహాహవార్ణసంబున ఝషనక్రాది జల
జంతువులుంబలె నట్టిట్టుంగొట్టుమిట్టాడు కాల్బలావయవం
బులునుం గలిగి. హతశేషులైన యుభయసైన్యంబులును,
కుంఁడు! పట్టుఁడు! కొట్టుఁడు! పిఱికిపందలై వెన్నుఁజూప
"రఁడు! విజయలక్ష్మి మనలనే వరించినది." యను నీమొద
లగు వీరాలాపంబులం గావించుచు యుద్ధంబుల నొనరించు
చుండిరి. క్షతగాత్రులు హా! హా! కారంబులతోఁ గొందఱు
పరుఁగులిడుచుఁ గొందఱు ప్రాణంబుల విడుచునుఁ గొందఱు
చావుబ్రతుకులమధ్యంబడి రణభూమిం బొఱ్ఱలుచుం బడిపోవు
చుండిరి. వెండియుం బర్వతంబులును, శిలలును వృక్షం
బులును ఖరనఖరంబులును నాయుధంబులుగాఁ గల వానర
వీరాగ్రేసరులెల్లరు నొక్కమ్మడిం బైఁబడి రావణసైన్యంబు
నెల్ల నుగ్గుఁగాఁ జేయుచుండిరి. రావణుండును దనచమూ
సమూహంబుఁ బురికొల్పి, రాక్షస మాయలనన్నిఁట నెదు
ర్కొనుచు వివిధాయుధంబులన్ బోరుసలుప, నయోధ్యా
రాజ్య వీరవర్గంబెల్లఁ బ్రాణంబులం దెగించి, శస్త్రాస్త్ర
పాణులై సహస్రకంఠ వాహినిం దుఃఖమాడుచుండ నుభయ

* దీని తరువాత 321 వ పేజి చదవాలి

యుద్ధారంభము

శ్రీవాణీ కాత్యాయను
లై వైదేహిగ హరివిధిహర దివ్యాత్మల్
నీవై వెలయరె! రామ! సు
ధీవరహృద్ధామ! ధర్మతేజస్స్తోమా!

విను భరద్వాజ! యప్పుడు రావణుండు తనదు
రెండు వేల కరమ్ములఁ గ్రీడసలుపు
నాయుధమ్ములతో రాముననసి తలఁచె
నెవ్వఁడేనొ? యెందుకు వైరమింతని? కనుచు. 2

వ. అట్లు యోచించు సహస్రకంఠునకు సమాధానంబుగా నశరీరవాణి యిట్లనియె. 3

వీరవర్య! సహస్రకంఠ! వివేకివై వినుము, విఖ్యాతుఁడౌ
శ్రీరఘూద్వహుఁడైన రాముఁడు, సిద్ధధర్ముఁడు దారాధ్యకున్
శూరుఁడౌ జనపాలుఁ డీతని దేవి సీతను రావణుం
డారహిన్ గొనిపోవ వానికి నంతకుం డితఁడెంతయున్. 4

దేవబ్రాహ్మణ గోసమాజములబాధింపంగ నుత్సాహులౌ
నీవంశీయుల రాక్షసప్రముఖులన్ ఛేదించి యున్నాఁడు; నీ

[illegible]న్ మూడంగ శిక్ష వెట్టుటకుదీర్ఘ బూనె సీతం దయా
[illegible] సంస్కాంతి భూపతి మునీంద్రారాధ్యుఁ
దత్యంతమున్. 5

[illegible] సుగ్రీవుఁడాదిగాఁగ
[illegible], విభీషణముఖ్య దానవులును
[illegible]తాది భల్లూకసమితి, మనుజ
[illegible]; వెంటరా నిను జంపవచ్చినాఁడు.

అని [illegible] యవ్విధి
[illegible] బలికినంత విని, రావణుఁడున్
[illegible] జూచి, కోపా
[illegible] సురిసి యనియెఁ గెవ్వున గేకన్. 7

[illegible] రాఘవుఁడంట ! చంపెనట! దుర్వృత్తిన్
మదీయానుజున్
[illegible] బనియేమి ? కుజ్జనొకనిఁ వేయంగ వీరాధి వీ
[illegible]నె? యదృశ్యవాణి కొకయర్థంబుండునే? దీనికేఁ
[illegible] వినరాదు వాఁడనని తాభావించెఁబో! వెఱ్ఱియై.

[illegible]వివ్వంబున నెల్లవారలను నే
నేడ్పించుచున్నాను, న
న్నెవ్వాఁడున్ గనులెత్తి చూడఁగలఁడే ?
యీదుర్బలుం డెవ్వఁడో ?

దావాగ్నింబడు దూదిప్రోవుకరణిఁ
దండెత్తుచున్నాఁడు, ని
ర్జీవున్ జేయుఁడు ! రాముఁడీతఁడట !
యిస్సీ ! వీనితో యుద్ధమా ? 9

మానవమాత్రుఁ డీతఁడట, మాకుసమానుఁడె ? దేవదానవా
మ్లాన పరాక్రమోద్ధతులె, మాపరివస్య లొనర్చు
చుంద్రు; నా
తోనిటుపోరి యిల్లుటమెదో ఘనకీర్తిఁగడల్చఁబోలుఁ; బ్ర
జ్ఞానిధి నెల్లరుంబొగడఁగా నటుగాదనుఘాతుష్మైకెవశిక్.

అనుచు వాహిని కొకసంక నాజ్ఞనిచ్చి
బాణతోమరచక్ర పర్వతములాది
నానాయుధమ్ముల నాకఁగా నట్టవిసరె
పుష్పకముపై రాముని పోషవసంప.

కేవలము పుష్యశక్తుల
తో నరలెను నట్టిరాటుఁ బోప్రశక్తిఁ
రావణు నాయుధసమితికిఁ
గావరము నరించెఁ బుష్పకవిమానంబున్. 10

అతని చమూసమూహములహంకృతిఁ గ్రిందనువిాడుఁ
గానకే
కుతలము దద్దరిల్ల, నటుకోతుల మానవపిపరిమ్యలన్
హతమొనరింప, భీకరతరాయుధ కోట్లు ధరించి వైచినన్
సతమతమైన రాఘవుని సైన్యము నీరతఁబూని నిల్చియున్.

* ఇది 315 వ పేజి తరువాత మేటరు

కొందఱు ముష్టియుద్ధములఁ గొందఱు తోమరఖడ్గధారలన్
గొందఱు భిండివాలములఁ గొందఱు పర్వతవృక్షపంక్తులన్
గొందఱు బాణవర్షములఁ గోట్లకొలందిగ రెండుసైన్యముల్
సంకులా నొనర్చెఁ దుములంబగుయుద్ధము నద్భుతంబుగన్.

అంతట శ్రీరాముఁడాభరతుఁడు లక్ష్మ
ణుఁడును శత్రుఘ్నుఁడున్ భూరిబలులు
వానరపతి, జాంబవంతుఁడు నలుఁడు నీ
లుఁడు నొట్టి వానరులును విభీష
ణాది రాక్షసులును వానరబలసంఘ
మెంతయుఁగూడి యనంతశక్తి
సంపన్నులై బాణజాలంబు గదలును
బరిఘంబులును భిండివాలములును
మొదలుఁగాఁగల నానాయుధములను శిలల
వృక్షపర్వతపంక్తుల వేగఁ దాల్చి
శాత్రవుల నెంతమాత్రము సరకుగానక
చీల్చి చెండాడి యుద్ధముచేసినారు. 1

రావణసైన్యసంపదలు క్రౌర్యముమీఱ మహోత్సాహస వి
క్రావభయంకరాయుధ పరంపరలన్ గలవోఁచు, రామసై
న్యావరణంబు నొచ్చియు భయంకరరీతుల బోరుసల్పె, నా
దేవగణంబు పంక్తులనుదీర్చి కనుంగొన నాకసంబునన్.

• దీని తరువాయి 316 వ పేజి చూడవలయును

సైన్యంబులును నొండొకటి తీసిపోని సమర సమధికోత్సా
హముం జూపుచుం బోరాడుచుండిరి. 17

అంతట వానరప్రముఖులందఱు రాక్షససైన్యమందు దు
ర్దాంత దురంతసాహస కరాళమదంబునం జొచ్చి, ముష్టుల
త్యంత మయస్సమాహితములై తగ గ్రుద్దున కొక్క రాక్షసున్
బంతము మీఱం జంపి,జయనాదములన్ విహరించి రయ్యెడన్.

కొందఱు వానరుల్ ఖరనఖుల్ పిశితాశనపర్మస తతిన్
బొందగు దేహచర్మములం బూనిక మీఱంగ నేకకాలమం
దందముగాంగం జీల్చియు భయంకరరక్తమహాహాసంబునన్
జిందులు ద్రొక్కి గర్జనలం జేసిరి విద్రవితారివర్గులై. 19

అరదంబులెల్లను విఱుగ వానినిబట్టి
యొండొరుం జంపుచు నుండువారు
నేనుఁగు తొండంబు లిటునటుద్రిప్పుచుం
బరగజంబుల నేలఁబరచువారు
గుఱ్ఱాలకాళ్ళను గుదిగట్టుగాంబట్టి
గిరగిరం ద్రిప్పి ప్రసక్కించువారు
శైలంబులను వృక్షషండంబులంబట్టి
పరశిరముల భిన్నపరచువారు
ధనువులంబట్టి రాక్షసఘనులతోడ
బాణయుద్ధమొనర్చెడు వారు సైన

వానరుల రాక్షసుల నరవరులఁగూడి
రాఘవేంద్రుండు శత్రువిద్రావియయ్యె. 20

మగతన మెల్లఁజూపియుఁ బ్రమాదములంది మహాహవంబునన్
దెగిన స్వమిత్రబంధులను దిక్కులడించియు భీతచిత్తులై
పోగులుచు రాక్షసప్రకరముల్ వడిఁ జెట్టునకొక్కపిట్టయై,
బగతుల వీరగర్జనలఁబారిరి రోదసలన్ హతాశులై. 21

ఆసమయంబునన్ దశరథాత్మజు రామునిఁ బ్రస్తుతించుచున్
వేసనుదెంచి దేవతలు నల్చి విమానములందుఁ బూవులన్
రాసులుగాఁగఁ జల్లిరి; ఘనంబుగ మానులు వేదఘోషలన్
ధీసముదంచితోక్తులను దీవన లిచ్చిరి, సత్యవాక్కులై. 22

భూతగణంబులు దేవ
వ్రాతము మునివరులు మోదభరితహృదయులై
రాతతబలులును రాక్షస
ఘాతుకులగు వారు మడియఁగా, సమరమునన్. 23

ప్రహరణ కలితవృత్తము :—

అనుపమ బలమయ్యది గననగు; ని
న్నని; ఖరముఖు లయ్యగణితదనుజుల్
గని; యరగడయన్ గటగటఁబడి, చ
చ్చిన యదితలపఁ జెలఁగు, రఘువరా! 24



సహస్రాస్యుని - చాతుర్యము

శ్రీమదనంత విలాసిని
భూమిజ, యిచ్ఛాదిశక్తి ముగ్ధాకృతివై
ప్రేమింపఁ జిద్విలాసిని
వై, మహిమాన్వితురాలైన పరిహారరామా! 1

వ. ఓయి భరద్వాజా! ఆసహస్రకంఠరావణ మూలబలం బెల్ల శిక్షింప నాతండును సక్రోధుండై గావించిన యత్యద్భుతంబును వచించెద నాలింపుమని ప్రాచేతసమునివరుం డిట్లనియె. 2

ప్రాకట కోపఘూర్ణిత విభావసుఁడౌచు సహస్రకంఠుఁడున్
వీఁక, రథంబు నెక్కి, కడు వేగము మీఱ మహార్ణవంబునన్
భీకరమౌ మహాఝషము నిల్చి కలంచినరీతి, నేల న
య్యాకసమెంతయుం గా జరచునట్టులఁదోచెఁ బరాక్రమోద్ధతిన్.

క్షణకాలంబున లోకము
లణగింపఁగఁజాలు శక్తియను నాయుధమున్
రణదుర్ధర్షము బ్రహ్మో
ల్బణమున్ గ్రహియించి మించె బలిమిన్ గలిమిన్. 4

వ. అవ్విధంబున సహస్రకంఠుం డానర వానర లంకాధిప సైన్యంబుం జొచ్చి వీక్షించి, యెల్లవారలను హీనసత్త్వులంగాఁ

[illegible] [illegible] క్షణకాలం బధికం బని యెంచి; తన
[illegible] [illegible] తలంచె. 5

[illegible]
[illegible] శాలలను విడచి లంఘించిరి, 'పు
[illegible] ద్వీపమునకుఁ
[illegible] శలభములగతిన్. 6

[illegible] వీరిని దోర్బలంబుఁ
[illegible] ఫలమేమి? చోద్యమేమి ?
[illegible] వీర తే యే ప్రదేశ
[illegible] యిటకేరీతి వచ్చినారొ? 7

[illegible] వారివారి స్థల [illegible] లుగా నొనరింతు; పండితుల్
[illegible] న్యమును బీఁచమడంచి వధింపఁజూతురే?
[illegible] ధనువున్ గుణసంగతిఁ జేసి, వాయుమం
[illegible] మహాస్త్రమును నట్టివిమోచనసేయ, వారలున్.

[illegible] దుకెల్ల, వానరులు సూర్య
పుత్త్ర [illegible], రాక్షసపుంగవులు వి
[illegible] పుష్కరద్వీపయుద్ధ
[illegible] వీడి యెగురుచుఁ బోయినారు. 9

[illegible] గజహస్తికన్ జూనిపి, రాజ
[illegible] పోయినట్లు వాయ్వస్త్ర మచటి
వారి నెల్లరఁ [illegible] పోయి, వారివారి
[illegible] చేరఁగా నిలిపి చనియె. 10

ఎక్కడివార మిక్కడికి నెక్కరణిం జనుదెంచినారమో?
యక్కజమయ్యె నంచు, నెవరంతటవార లెవిస్తువోయి; రా
ఘక్కని నాంజనేయుఁడను స్వస్థలమై తగు రాముసన్నిధిన్
జక్కగ వ్రాలి నిల్చెనటు జానకి మోదము
మిన్నుముట్టఁగన్. 11

వ. ఇవ్విధంబున భరతాదులెల్లరుం దమతమ నెలవులం జేరి సీతారాముల యునికిం గూర్చి యెఱుంగనివారై, యత్యధిక బాధావిలాంతరంగులై యుండి రట్టియెడ బుష్కర ద్వీపంబున. 12

వాయవ్యాస్త్రము జానకీరఘువర స్వర్గంబుఁ దా నేమియున్
జేయంజాలక యున్నఁ బుష్పకముతో సేమంబుగా వారలా
చాయన్ నిల్చిరి; సిద్ధసాధ్యగణముల్ సన్మౌనిబృందంబు లా
హా! యంచున్ గడువిస్తువోయిరి, వియద్యానంబులుఁ
నిల్వఁగన్. 13

సీతాసాధ్వి స్మితాననాబ్జయగుచున్
జెన్నొందె, శ్రీరాము సే
నాతండంబు సురక్షితంబగుచు నుం
డంగోరి దూదేవతా.
వ్రాతంబున్ మునిబృందముల్ మనములన్
బ్రార్థించి, రారాముఁ ద
త్త్వాతీతున్; భయవిహ్వలాత్ములయి హా
హాకారముల్ సేయుచున్. 14

వ. మఱియు నో భరద్వాజా! దేవగంధర్వాదు లీ సహస్ర కంఠరావణ పరాక్రమముం దలంచుచుఁ, బూర్వంబున శ్రీ మహావిష్ణువు గరుడవాహనుండై యీ పుష్కరద్వీపంబునకుం జనుదేర, సీతం డాతని వాహనసహితంబుగా లవణాంబుధిం బడవైచుట యాదిగా నెవ్వారు సీతనికిన్ బెగడువడి, యూ వం కకుఁ జనకుందురుగదా! యని తమలోఁ దాముప్రసంగించుచు నెండియు నిట్లనిరి.

ఘన మొనరించిన తపములు
ఘనముగఁ బండినవి; నేఁడు కరుణామయుఁడై
యని నిలచె దశరథాత్మజుఁ;
డని, యొండొరు చెప్పుకొనిరి యమరగణంబుల్. 16

నలినీవృత్తము :—

అరయన్ గుహునిన్ భరతున్ యతులైన మునీ
శ్వరులన్ ఖగరాజవరుఁ శబరిన్ గరుణన్
హరినాయకునిన్ బలుఁడౌ హనుమంతునివి య
ట్లరయంగఁదగున్ రఘురామ! నను సతమున్. 17

—○—

శ్రీరామ మూర్ఛ

శ్రీమచ్ఛంకరకీర్తిత
నామా! బ్రహ్మాదిదేవ నందితధామా!
భీమబలోద్ధత రక్ష
స్తోమ వినాశకవిధాన దోర్బల! రామా! 1

వ. ఓ భరద్వాజా మఱియు వినుమని వాల్మీకి మహర్షి యిట్లని చెప్పందొడంగె.

రావణుఁడంత నల్వురకుఁగ రామునిఁ గాంచుచు, శత్రుసంఘవి
ద్రావణసింహనాదమునఁ గ్రాలఁగ, శ్రీరఘురాముఁడట్టి మా
కీవరు చేష్టలన్ గనుచు, ధిక్కృతిసేసియు విస్మయాత్ముఁడై
చేవనుజూపఁగాఁ దగిన జెట్టియితండని యుత్సహించుచున్. 3

రాజీవాక్షుఁడు రామచంద్రుఁడు మహోగ్రవ్యగ్రకోపాగ్నివి
భ్రాజద్రోమోద్ధతభీకరాకృతిని గన్పట్టెన్; ధరాదేవికిన్
దేజంబెంతయు సన్నగిల్లెను; పయోధివ్రాత మత్యంతభీ
భ్రాజంబౌచు వణంకఁగాఁ దొడఁగె; క్షోభల్ పెక్కు
భూతాలకున్. 4

అంతట రామచంద్రుఁడు సహస్రశిరస్కుని గర్జనాదులం
తంతకు నిల్వఁ, గోపజనితాస్త్రులఁ బర్వఁగఁజేసిమించె గా
లాంతమునందు ద్వాదశ మహారవికాంతులు ప్రజ్వరిల్లున
ట్లెంతయు భ్రాంతియుక్ భయము నేర్పడ రాక్షసకోటి
కెల్లెడన్. 5

చండికా ఘూర్ణమానితా
క్షోణిప్రభ తల్లడిల్లి శైలధర్షింపఁగఁ గో
దండము సగుణ మొనర్చెన్
ఖండితరాక్షస ముఖండతాండవ మాజిన్.

ఆకర్ణాంతితముగా ధనుర్గుణముఁ దానాకృష్టముం జేసి, యా మూలకన్ జెంపఁగ బాణముల్ విడచె నంభోధారలై పర్వ; హా హాకారంబులు మిన్నుముట్టినవి; దేవారాతిసైన్యంబు లా హాకారంబులుమాసి రక్తిలలై వ్యాపించె యుద్ధావనిన్ నిల్లన్ బాణమున్ దిగిచి, యెప్పుడు నారినిఁగూర్చి వీడఁగ నెప్పుడు సేయునో; యన నొక్కింతయెఱుంగగ రాకపోయినన్ నెప్డు దరంబుగాని యరిసేనలఁ దుత్తునియల్ గనంబడన్ జెప్పఁగరాద్యునయ్యదియె; శ్రీరఘురాముని యుద్ధరీతుల.

ఉద్రుండు పశుగణములకు ను
పద్రవ మొనరించి మించుపగిదిని రాముం
డద్రాక్షసబలంబుల
నిద్రాతమైరాపు సెఁగఁ బృథివింగలిపెన్.

అంతట రావణాసురుండు నాత్మబలాహతశేషసైన్య ము త్సాంతముఖీతిఁ బాఱినను నందఱనొక్కటఁబిల్చి, మీరలీ చెంతనునిర్భయాత్ములయి చేరుఁడు! చూడుఁడు! నాదు
యుద్ధము
బంతమమీఱ రామనరపాలుని నొక్కత్రుటిన్ వధించెదన్.

ఈ రేడు జగంబులలోఁ
బోరన్ ననుదాకువాఁడె పూజ్యంబయ్యెన్
బోరెదను నేఁడు పంతువు
గా, రామునితోఁ దృప్తిగలిగెడుదాకన్. 11

ఎలుకనటువట్టి విడచుచు నిందునందుఁ
బోవకుండఁగఁ జెలలాడి పొంచునట్టి
యాఖుభుక్కు విధంబున నాఁచినాఁచి
యుద్ధమొనరించి, రాముని నుక్కడంతు. 12

మానవజాతినాశమయి మంటిని లీనముగాఁగఁ జేసెదన్
నేనయొకంట; సంద్రములు నిర్జలభూములుగా నొనర్చెదన్
దీనతఁ బర్వతంబులను ద్రెళ్ళఁగఁ బిండిని జేసిజల్లు, దెం
తేని నవగ్రహంబులను నీల్గవెలింగెద నేనె చూడుఁడీ! 13

అని సైన్యంబునునిల్పి, రాఘవుని
పై నత్యంతకోపోద్ధతిన్
జని 'యో రాముఁడ! నాగదాహతిని
నిన్ సంహారముం జేతు, లీ
లను జేఁజిక్కిన వెల్లపండును
మదోల్లాసంబునన్ సామజం
బు, నిమేషంబున రూపుమాపి, శక
లంబుల్ సేయు నట్లిత్తఱిన్. 14

ఈవిధిఁ బల్కి రావణుఁ డహీనబలోద్ధతి యుద్ధభూమిలోఁ
గావరమెక్కి నాప్రళయకాలభయంకర రామమూర్తితోఁ
జేసలుమీఱ యుద్ధమును జేయఁ దలంపఁడె; సూబలాఖ్యుఁ డా
దేవగణేశు మార్కొనుచు ధీరతఁ బోరొనరించినట్లుగన్.

ఎదురన్ నిల్చిన క్రూరరాక్షసుని
దానీక్షించి, శ్రీరాముఁ డ
య్యదనుం గాంచి, ముదంబునందె, బల
విద్యాన్వితుం జూపు, ని
య్యదె యోగ్యంబగు సాహసంబనుచు;
వా రారీతిఁ గానొండొరుల్
కదనంబుం బోనరింపనిల్చిరి,
బలోత్కర్షంబు దీపింపఁగన్ 16

వ. అంత నా సహస్రకంఠుండును. 17

చతుర్ముండోరు మహోగ్రహోగ్రచకిత
జ్వాలావిధూమంబు, ని
ర్జిత దేవాసుర సంఘమున్ ప్రళయసం
క్రీడన్మహాకాళిభీ
యుతమైనట్టి గదాయుధంబును దురు
ద్యోగంబుగా, రామునిన్
హతమార్పన్ గుఱి పెట్టివైచె, నదియున్
వ్యాత్తాస్యయై పైఁబడన్. 18

దాశరథి వచ్చుచున్న గదావిధంబుఁ
గాంచి, హనుమ్మని బాణమొక్కటిమె విడువ
నదియు నద్దానిఁ దునియలౌనట్లు సేసె
దానితోఁ బోరు తీవ్రతఁ దాల్చె నపుడు. 19

దైవాస్త్ర మేసిన దైవాస్త్ర మేసి, గాం
ధర్వంబు నేయ గాంధర్వమేసి
రాముఁడా రావణాస్త్రములను వమ్ముసే
యంగ రక్కసుఁడు కోపాగ్నులురలఁ
బన్నగాస్త్రంబును బట్టి వైవఁగ నది
బంగారునగలతోఁ బన్నగముల
మై, విషాగ్నులఁ బొడ నారామదేహంబు
గప్పి దిక్తటములఁ గ్రమ్ముకొనుచు
నంబరమునిండి భీకరమైచెలంగ
దానిఁగాంచిన రాముఁడుఁ బూనికమెయి
గారుడాస్త్రంబు విడువఁ దద్భూరిశక్తి
నదియు నిస్తేజమై భగ్నమై నశించె.

గారుడ మంతఁబోవక యొకొయెకి రావణుఁ జంపఁబోవ నా
క్రూరశరంబు నాతఁడు నకుంఠితబాణపరంపరాహతిన్
వారణఁజేసి వెండి రఘువర్యునిపైని మహాస్త్రవర్షమున్
ధారలుగాఁగ నేసి, యటు సైన్యము నార్తిని బొందఁ
జేసినన్. 21

న్యూనత్వంబనఁజేసి రాముఁడును
రాహుగ్రస్తచంద్రుంబలెన్
దీనత్వంబునఁబ్బొ, దేవతలు మహా
నిర్ఘాతముల్ బెగ్గిలం
స్థానభ్రష్టత్వముఁబొంద, నాబుధుఁడు
ప్రాజాపత్యమున్ రోహిణిన్
దానై యాక్రమణంబొనర్చెఁ బరమా
త్మప్రీతిఁ గాంక్షించుచున్.

ఉన్నతాధిక, తరంగోద్ధూత ధూమముల్
చెలఁగ సూర్యునిదాకె సింధువెల్ల
నత్తఱి నాదిత్యుఁడాధూమకేతువుఁ
బొంది తానష్టరూపుఁడును, మంద
కరుఁడుఁ, గబంధాంకకాయుండునై తోచె
భల్లూకములు గార్దభములు, నప్పు
డార్చెనరిడిగా నధమాధమగణంబు
లార్చె నాకాశంబు నంటినిండ

నట్టి యుత్పాతములఁగాంచి నట్టిసురలు
రాక్షసులు పూర్వచేష్టాసమీక్షఁ జేసి
తమతమయదృష్టము నెల్లఁ దలఁచికొనుచు
భయము దుఃఖంబుఁ గలుగ విభ్రాంతులైరి.

అంతట రామభద్రుండును మహత్తర కోపభయంకరుండ
డింతలు కన్నులెఱ్ఱపడి హెచ్చుగనిప్పులు గ్రక్కుచుండ

లాంతకుఁడోచు, రావణుని నప్పుడ దగ్ధమొనర్చెఁ గైవడిన్
ధ్వాంతము సర్వభూతములఁ బట్టఁగఁ గన్నడె యుద్ధ
భూమిలోన్. 24

ఆసమయంబునన్ రఘుకులాగ్రణి రావణుఁ గాంచి, దీర్ఘని
శ్వాసలఁ గోపదీపిత భుజంగముఁ బోలు ధనుస్సు నెత్తి, నాఁ
డాసరణిన్ దశాస్యుని గళాహతిఁ జేసిన తీవ్రబాణమున్
దీసి, గుణంబునన్ దొడిగె దిక్తటముల్ గటువై గనంబడన్.

వ. ఓయి భరద్వాజా! వెండియు వినుము.

ఏతదమోఘబాణమును నింద్రునకాదినొసంగె ధాత; త
ర్వాతమహేంద్రుఁడిచ్చె మునివర్యు నగస్త్యున కట్టిదాని; వి
ఖ్యాతినిగన్న రామునకుఁ గొంకనొసంగెను దానిమౌని ;
క్రూ
రాతతరాక్షసాధముల నందఱఁ గీటణఁగించుకోరికన్. 27

వ. మఱియు నట్టిదివ్యాస్త్రంబు శ్రీరామునిధనువునం
గూర్పంబడి ధూమంబుతోఁగూడిన ప్రళయాగ్నికీలల వలెను
ప్రజ్వలించు సహస్రకిరణుని చందంబునను ప్రకాశించె.
అయ్యది యత్యంతవేగంబున సర్వశత్రువిజేతయై, పరరథగజ
తురగ పదాతి వినాశంబై, సహస్రాధిక పరిఘలను బర్వతం
బులను భేదించుటయందు శక్తిసామర్థ్యంబులు గలదియై,
నానావిధరక్తవిలిప్త స్వరూపంబున మేదోదిగ్ధమై యత్యంత
భయంకరంబగుచు, ధగద్ధగాయమాన తేజోవిశేషంబుల నల
రారుచుండె. ఓ భరద్వాజా! కాకగృధ్రబక పిశాచాదులకు

మృష్టాహారంబుల నొసంగ సమర్థంబై, శత్రురాక్షస భయం
కరంబై, మోక్షానందప్రదంబైన యమ్మహాస్త్రముం
శ్రీరామభద్రుండును వేదోక్తవిధి నభిమంత్రించి, సహ
కంఠరావణసంహారార్థంబు ప్రయోగించెనంత.

ఘురఘురఘుర్ఘురధ్వనులఁగూడి శరంబది వ్యోమగామియై
పొరిపొరి యద్దహనా నసురపుంజముఁగూల్చుచు, నింద్ర
ముక్తవ
జ్రజయరవమ్ములన్ జనుచు, రావణుని గదియంగ, వాఁడుం
ద్ధురతరహుంకృతిన్ శరముధూర్తత దాపలికేలఁ బట్టి యున్
దాని మోకాలిపైనుంచి ధ్వనుల సెలఁగ
విఱిచి ముక్కలుగాఁజేసి, కఱకురక్క
సుండు నిలచిన నద్దానిఁజూచి, రాఘ
వుండు విమనస్కుఁడయ్యె సమ్మోదమెడలి. 30

రావణుఁ డంతటన్ దనప
రాక్రమమేర్పడి సింహగర్జనల్
గావరమొప్పఁజేసి, క్షణ
కాలములోనె యమోఘబాణమున్
జేవదలిర్పవైవ, నది
శ్రీరఘురాముని వక్షభాగమున్
దా, వివరంబొనర్చి భువిఁ
దాక్కనియేగె రసాతలాంతకున్. 31

అపుడు రామచంద్రుఁడు
నాపుష్పకమందె పడియు నచలుండైనన్

దానవులున్ సురవర్యులుఁ
దాపంబుల నందినారు దయనీయముగన్. 32

హా రామా! రఘురామ హా జనకజా
త్మానందరామా! యటం
చాక్రోశిన్ మునులున్ సురల్ భయమునన్
వ్యాత్తాస్యులై నిల్వ, వి
స్తారంబై గిరికాననోత్కరముతో
ధాత్రీదేవి కంపించె; హా
హారావంబుల నెల్లభూతములు బా
హాటంబుగా ఘోషిలెన్. 33

రావణుఁడప్పుడు పరివా
రావృతుఁడై నాట్యమాడె; నాకాశమునన్
దేవత లుల్కలఁ గురిసిరి
నావిధిఁ బ్రళయంబటంచు నార్చిరిమనుజుల్. 34

ఓ భరద్వాజ! రాముఁడట్లుండఁ జూచి
శాంతిపాఠకులై మునీశ్వరులు బెగడ
జానకీదేవి సుస్మితాస్యమున నిలువ
నవ్వసిష్ఠాదు లచ్చెరువందినారు. 35

కుసుమవిచిత్రవృత్తము:— భరమగు పాపప్రతతులపీడన్
వరలెడు ధాత్రీవనితకు సౌఖ్య
స్థిరత నొసంగన్ సిరియగు సీతా
పరసతితోడన్ వరలవె రామా!

—o—

సహస్రకంఠరావణ సంహారము

శ్రీ [illegible]చ్ఛక్త్యాత్మికియా
[illegible]నిజ నీహృదయసీమ మోదింపఁగఁ బ్ర
[illegible]వెలిఁగెదు తేజమై
[illegible] మున్న మమ్మునేలు శ్రీరఘురామా! 1

[illegible] ఓ భరద్వాజా! అట్టి మహాప్రళయ సన్నిభంబైన [illegible]సమయంబున శ్రీరాము నవస్థంగాంచియు సీతాసాధ్వి [illegible]చినదై యుండుట యెల్లభూతంబుల కాశ్చర్యంబు గలి[illegible], [illegible] మహర్షియు నా సతీలలామంబుంగాంచి యిట్ల [illegible]ము.

అమ్మా! సీతమ్మా! నీ భావ మరయఁ దరమె?
[illegible]సహస్రగళుం[illegible] తానెట్టివాఁడో?
[illegible]నుఁ జేసెనుఁ జెప్పనో? ప్రభునితమ్ము
[illegible]లు మంత్రులు నెటకుఁ జనిరో? 3

[illegible] జెప్పఁగదమ్మా! యన్న మునిస
మ్మాన్యంబులన్ గాంచు, సీ
తాక [illegible] మానుపల్కక యెటో
ధ్యానించి, శ్రీరామ దే

హాకారంబునుజూచి, వెండియును నా
త్మాక్షంబులన్ మూసి, తా
నేకాగ్రంబగు చిత్తయై మరల
నీక్షించెన్ ధరావల్లభున్. 4

పరమోదారతఁ బుష్పకంబున ధను
ర్బాణంబులన్ వీడ కే
వర తేజుండయి మూర్ఛనందిన
నిజస్వామిన్ సమీక్షించి, స
త్వర మా రాముని(గౌఁగిలించి, ముఖ
మంతన్ ద్రిప్పి, క్రూరాసురో
త్కరనాట్యంబునుగాంచి గర్జనములన్
గావించి వైదేహియున్. 5

మగసింగంబది నిద్రనుండఁగ మదోన్మాదాన నల్లంత ద
ర్పుగ నేనుంగులగుంపులాడఁగను నోర్వన్ లేక, వేవచ్చి యా
మగనిన్ దానొకవంకఁగాంచుచును సమ్యక్శివి నేనుంగులన్
పగనీక్షించెడు సింహిచందమునఁ గన్పట్టెన్ కదా! సీతయున్.

జనకపుత్రిక యీమె దాశరథిభార్య
యబల యనుభావ మేవారియాత్మలందుఁ
దోఁపకుండఁ బరాశక్తిరూపిణియయి
ప్రళయకాళియనన్ గనుపట్టెసీత. 7

[illegible]పమున నాకలిఁగొన్నదై, కోట
రములట్లు వెలుఁగు నేత్రములతోడఁ
[illegible]పైన జంఘలన్ గడిదేటి యత్యంత
భయముగల్గించెడు ధ్వనులతోడ
[illegible]మాలికలచే భూషితయై; యట్లు
కేరించు నస్థికింకిణులతోడ
[illegible]ధ్వనుల వేగపరాక్రమంబులఁ
జూపుము, వికారమౌ మొగముతోడ.

[illegible]యమున నొప్పుభూషణముల
[illegible] నాసికనుగల్గి దివ్యశీర్ష
ములను నత్యంతదీర్ఘ జిహ్వయును వ్రేల
[illegible]దినశక్తి సీతమ్మతోఁచె.
ప్ర[illegible] మేఘాకృతింగల్గి పాశఘంట
[illegible]లధరించియు భీకరమూర్తి యగుచు
[illegible]జూచుచుండ మహాద్భుతముగ
[illegible] సీతకాళియై గానుపించి, 9

శ్రీ [illegible] నచటఁ విడిచియు
[illegible]ముపైకి నతివేగమునన్
ప్ర[illegible] కేఁగపతనే
[illegible] మహాకాళివానిని [illegible] విఱిచెన్. 10

క. అంతంబోక నాక్షణంబున. 11

వేగమె రావణాసురుని వేయిశిరంబులఁ ద్రుంచెనోళ్ళఁ; దా
నాగతి రాక్షసాధముల సందఱఁబట్టి శిరఃప్రఖండనో
ద్వేగముఁజూపె; నిర్దయమతిన్ మఱికొందఱి గర్భగోళపుం
బ్రేగులులాగిచంపె; నతి భీకరరూపముదాల్చి యత్తఱిన్. 12

భీకరకాలకర్కశ రవిప్రభలొప్పు కరాళకాళికా
ప్రాకట రాక్షస ప్రళయ భావ గభీరమహోజ్జ్వలాకృతిన్
భీకృతులన్ గడంగుచు నపారపరాక్రమ మేర్పడంగ, న
స్తోకలఁ గ్రూరరాక్షస శిరంబులఁ ద్రుంచె నఖాగ్రపంక్తులన్.

ఒక్కొక్కరక్కసు నక్కడికక్కడే
రెండుసేసితుండెంబు లెండనెఱపె
రథగజతురగ సంరంభంబు లంతంత
నణగించి తుత్తునియలుగఁజేసె
నొకగుంపుసిగలెల్ల నొక్కచేతనుబట్టి
మూకఁగా వెసఁద్రిప్పి భూమినేసెఁ
గొందఱిస్కంధంబులందు హుంకృతిదాకి
శిరములఖండించె వరుసమిగిలి
రాక్షసులనెల్ల నీరీతి నాశనంబు
యూఁచకోఁతఁగ రణభూమి నొరఁగఁజేసి
శాత్రవాంత్రాదు లాత్మభూషలుఁగఁ జేసి
ప్రళయనాట్యంబొనర్చె దుర్వారసరణి. 15

అత్తఱి జానకీసతి రణావని రావణరాక్షసాధమో
న్మత్తశిరః ప్రకాండముల మస్తుగ హాస్తములన్ ధరించి, పూ

మొత్తపు బంతులట్లు నఖపుంజములం దెగురంగమీటుచున్
నృత్తమొనర్చుచున్ జెలఁగె నింగినిఁ దా, వికటాట్టహాసయై.

ఒంటిగ నచ్చటఁ బీనుఁగు
పెంటలపైఁ గేళిసలుపు వికృతాకృతికిన్
వెంటన్ సరియాడఁగ; వా
ల్గంటులకై మనసువోవక్షణకాలమునన్. 17

హరనర్తనవృత్తము :-

అమ్మలెల్లర కమ్మలై యహితమ్ముల్ సేయఁ గడంగు నీ
చమ్ములౌ నసురారిసంచయముల్ విధ్వంసముగాఁగఁ, గ
ష్టమ్ము లెన్నఁటినైన జంటగనుండన్ దీక్షనుబూని, సీ
తమ్మ నీవెను వెంటనే యలరెంగాదా! యటు రాఘవా!

—o—

పరాశక్తిక్రీడ

శ్రీమద్రామకథాసుధ
నీమూఁడు జగంబులందు హితవిస్తృతమై
క్షేమములఁగూర్పఁ జేసిన
భూమిజ కేవేళ భక్తిమ్రొక్కెద రామా! 1

వ. ఓ భరద్వాజా! అవ్విధంబున నా పరాశక్తియైన సీతాదేవి తనతో సమానంబుగా నాట్యంబొనర్పంగోరి స్మరించినంతనే యామె ప్రతిరోమమునుండియు ననేకమాతృగణంబులు ప్రభావతి, విశాలాక్షి, శ్రీమతి, గోపాలి, ధ్రువరత్న, మహోచూడ, కామాక్షి, శోభన, మాధవి, జటోజ్వల. గీతప్రియ, కల్యాణీత్యాద్యనంతనామంబులతో సముద్భవించిరి. కొండియు వారియాకారవిశేషంబులం జూచిన దీర్ఘనేత్రములును, దీర్ఘదంష్ట్రిలును, స్వర్ణచ్ఛాయావిరాజిత గాత్రములును గలిగినీలమేఘచ్ఛాయంగలవారును,ధూమ్రపర్ణమును, రక్తవర్ణమును, దీర్ఘకేశములును, బీతరక్తాక్షములును, హర్యక్షుములును, గలవారలై యుద్ధభూమి నా సీతామహాదేవితోఁ గ్రీడించుచుండిరి. ఓ భరద్వాజా! మఱియు వారివశిష్టచేష్టాదికంబుల వక్కాణింతు నాకర్ణింపుము!

వాయుమనోవేగ వర్తనులై కామ
రూపాలఁ గొందఱు క్రూరరాక్ష
సానీక శిరముల హస్తములంబట్టి
కందుకక్రీడల గడఁగినారు
ముండమాలికలతో భూషితలై కొంద
ఱా రణభూమి విహారులైరి
రక్తమాంసవిశేష రంజితకర్దమ
మైన యాస్థవిఁ గొందఱాడినార
లందఱనుగూడి సీత యమందగతిని
సకలభూతాళి భీభత్సచకితమగుచుఁ
బఱవఁ గ్రీడించెఁ; బ్రళయార్క పరిధిఁబోలు
నామహాయుద్ధభూమి నాహవము మాని. 3

ఆమహాదేవుల యంఘ్రిఘట్టనలచే
గడగడపడకె భూగర్భమెల్లఁ
దన్వారిహస్త విన్యాసంబులను గిరుల్
గిఱగిఱదిరిగె నిబ్బరములేక
తద్వేగజనిత ముద్యద్వాయువున వార్ధి
ఘుమఘుమ ఘూర్ణిల్లి కుంటువారె
విస్ఫారియున్నట్టి వేణీప్రవేగానఁ
జరచర సురయాన సమితిచెదరె
నాపరాశక్తి స్వేచ్ఛావిహారమైన
నినరథాశ్వము లటభీతి నెగిరి, కళ్ళె

ములను బటపటఁ దెగఁజేసి బోరలెత్తి
యేఁకుదారులకున్ బారె గోడుమిగుల. 4

సీతాదేవీ పదసం
ఘాతముల భరింపలేని కాశ్యపియట్టుల్
పాతాళమ్మునకున్ జన
నాతటిఁ దలఁపోసె నాత్మ నందినభీతిన్. 5

దేవీరూపము నాజగజ్జనని శక్తిన్ వేదశాస్త్రంబులన్
ధీవైశాల్యముమీఱఁ జెప్ప విననానేగాని, ప్రత్యక్ష భా
వావేశంబగు టెన్నఁ డేమెఱుఁగమబ్బా! యంచుమానీంద్రులున్
దేవవ్రాతము, నామహాప్రళయమూర్తిన్ గాంచి భీతాత్ములై.

మోరలుసాచి; కన్నులఱమోడ్పులనందఁ, గరాంబుజంబులన్
వారనిభక్తినెత్తి, ప్రణవంబు నొకేధ్వనిగాజపించి, యా
శ్రీరఘురామరాజ్ఞిని విశేషముగావినుతించి శాంతిమం
త్రారభటిన్ బటిష్ఠులయి యట్టెనిలంబడి రెల్లరయ్యెడన్. 7

మాతృగణముల హుంకారమధ్య నపుడు
మౌనికృత శాంతివచనముల్ మాసిపోయె
నట్టిసమయాన దిక్పాలకాదిసురలు
'ప్రళయమిది' యంచు భావించి బయలువెడలి. 8

పరమాహేశ్వరులై మహేశ్వరుని సంప్రార్థింప నాతండు, స
త్వరమాశక్తిపదారవిందముల నంతర్ధ్యాతుఁడై నిల్చె, యా

త్మరమన్ స్తంభనఁజేసి, భారవహుఁడై ధాత్రిన్ గటాక్షింప, న
ద్ధరయుఁ గ్రుంగకనిల్చె; నింతయు భరద్వాజా!
మహాశ్చర్యమా. 9

వ. ఇంతసేసినను నా సీతామహాదేవీపాద ఘట్టన ధ్వనుల
చేతను హుంకారంబులచేతను నూర్ధ్వలోకంబులు నిలువశక్తి
లేనివయ్యె. భూర్భువాదిలోకంబులుంగూడ నద్దేవీనిశ్వాస
పవనవేగంబుల కల్లాడం జొచ్చె. అట్టితఱి సర్వమానీంద్రు
లును జగజ్జాలంబునకెల్ల హానిగలుగునేమోయని శంకాకులా
క్రాంతమానసులై యుచ్చైస్స్వరంబుల శాంతివచనంబులం
బలికిరి. 10

భుజంగప్రయాతవృత్తము :-

భవద్దివ్యతేజః ప్రభావంబుచే నీ
భువుల్ జీవులెల్లన్ బ్రమోదాన జీవిం
పవే! నీచరిత్రంబు భక్తిన్ బఠింపన్
భవాబ్ధిన్ దరింపన్ శివంబౌను రామా!

బ్రహ్మకృత దేవీ స్తోత్రము

శ్రీమత్తారకనామా!
రామా! శరణార్థిభక్తరంజితచరణా!
భూమిసుతాహృదయాంబర
సోమ! పరంధామ! సత్యసుందరసీమా!

భయము భక్తియు నలర నా బ్రహ్మ యపుడు
పాకశాసని మొదలు దిక్పాలురెల్ల
పరసనిలువంగ, నాజగజ్జనని శాంతి
నందగోరి నుతించె సాష్టాంగనతుల. 2

మారామప్రియ! జ్ఞానరూప! జననీ!
మహేశ్వరీ! శక్తి! యా
త్మారామా! యతిలాలనా! విమలత
త్త్వస్వామినీ! సుస్వభా
వారమ్యా! రవికాంతినిర్మలపదాబ్జా!
దేవి! శ్రీవైష్ణవీ!
ధీరోదాత్తచరిత్రి! సాధువినుతా!
దీవ్యన్మతీ! జానకీ! 3

నీవలనన్ జగంబులు జనించిన వమ్మరో! కార్యకారణ
శ్రీవిభవంబు నీశ్వరుఁడుఁజెప్పఁగ, లేవుగదమ్మ! శాంతివి
ద్యావిషయప్రతిష్ఠలును; నావినివృత్తియనంగ నాల్గుశో
భావహశక్తులున్ గలుగ నాపరమేశ్వరుఁడైన దేవుఁడున్. 4

నాలుగు వ్యూహమ్ములతో
లీలన్ వెలుఁగొందుచుండు; లీలామూర్తిన్
బాలింపవె శ్రీరాముని
తో లలనాధర్మదీక్షతో నిజగతిన్. 5

పరమేశ్వరుఁడు రాముఁడరయ నీపొందుచే
నందు నానందంబు స్వాత్మయందు
నిరుపమైశ్వర్యుఁడై నీదు సంబంధంబు
కలనవెల్గు సతంబు ఘనతమీఱి.
నీ మహామహిమచే నిఖిలభూతంబులు
వర్తింపఁజేయవే వసుధలోన
నఖిలేశ్వరుండు మాయామయపురుషో త్త
ముఁడు నాఁగ నొప్పురాముఁడు సమస్త
జగము లేలుచునుండు నీశక్తివలన
సకలమును నిండి వెలుఁగు నీశక్తులెల్ల
నీదు ప్రాణములు గావె! నిస్తులమ్ము
లమ్మ సీతమ్మ! వందన మందుకొమ్మ! 6
శక్తి యొక్కటి, పురుషుఁ డీశ్వరుఁడొకండె
పరమపురుషుఁడొకండె సర్వమును నిండి

శక్తిమంతుఁడు నానొప్పు సత్యమరయ
భేద మాశివశక్తులం దేదియుంక ? 7

తల్లి! నీవాదిశక్తివి, దాశరథియె
శక్తిమంతుఁడు నా, ఋషీశ్వరులు నిన్ను
భోగ్యరాలుగ, రాముని భోక్తఁ గాఁగఁ
బలుకుదురు తత్త్వవేత్తలై భక్తిఁ గలిగి. 8

మననమొనర్చు రామప్రభుఁ డెపుడు నిన్
మఱవాఁ డనరే శ్రీమతిని నిన్ను
నేకంబు సూక్ష్మంబు నెల్లెడవ్యాపించి
నట్టి కూటస్థంబు, నచల మధ్రు
వం బనంతము నజరంబు బ్రహ్మంబును
బరము నిష్కలముఁ గేవలమునైన
నీ పరమపదంబు నిశ్చలయోగులు లీ
క్షించుచుందురు; జానకీ! త్వదీయ
భక్తులగువారి సంసారబంధ మెడలఁ
జేయుచున్నావు; నీవిప్పు డీయఘాత్ము
రావణుని మూలమట్టముగా వధించి
యెల్లలోకాలకును సౌఖ్యమిచ్చినావు. 9

తల్లీ! నీ ప్రళయాకృతిన్ విడిచి భూతవ్రాతసంరక్షణం
బెల్లన్ జేయఁగదే! యటంచు నిటు బ్రహ్మేంద్రాదిసర్వామరుల్
కొల్లల్ గా వినుతింప; నవ్వినయవాక్పూరంబు లాలించి, సం
ఫుల్లాబ్జాక్షి తదీయవందనములన్ మోదించి గంభీరయై. 10

ఓ దేవోత్తములార! శ్రీరఘుకులాఘ్యుండైన నాభర్త, స
మోదంబందక, పంచసహస్రముఖనిర్గతాస్త్ర
దర్పాహతిన్
జై దంబిగియుఁ బుష్పకాహ్వయవిమానంబందు మూర్ఛిల్లఁగా
వాదంబేటికి? లోకశాంతి యెటులొప్పంజేతు నిప్పాటునన్?
చేయుదు నీ చరాచర విశేషజగంబులనెల్ల ముద్దఁగా
నాయుదరాగ్నికాహుతి యనందగఁ ద్రేల్చెద వానినెల్ల; న
త్యాయతభీకరాకృతి నహర్నిశమున్ జరియింతు; నన్న హా!
హా! యని రాపితామహ ముఖామరవర్గము; భూమికంపిలెన్.

వ. తత్క్షణంబ యవ్విధాతయును వొట్రువకుచు నింద్రాది
సమస్తదేవతలంగూడి.

పుష్పకముమీఁదఁ బడియున్న పుణ్యమూర్తి
రామమూర్తిఁ జేరి సంభ్రమముమీఱ
మృదులహస్తాబ్జములను దత్పృథుల సకల
మోహనంబైన దేహంబుఁ బుణికినంత. 14

నిద్దురనుండి హఠాత్తుగ
నుద్దముఁడై లేచినట్టు లుద్రేకమునన్
గద్దించి వలికె రఘుపతి
పెద్దాముఁడు రాముఁడపుడు హుంకృతులనడిన్. 15

ఓసీ! రావణ! నాశరాహతి రణో
ద్యోగంబుచల్లారఁగాఁ
జేసంబోయెదు కాలులోకమునకున్
శీఘ్రంబుగా; నంచుదు

ర్వారావక్రపరాక్రమోద్ధతిని భ్రూ
భంగంబుఁగావించి, తే
జోరమ్యంబు ధనుస్సుఁబట్టి నిలచెన్
సూర్యాన్వయాఖ్యుండటుల్. 16

ఎదురుగ బ్రహ్మాదిసురల్
సెదరకనుండుటను గనియు, సీతాసాధ్వి
వదనముఁ గానక, యెదలో
నదవదపడి యిట్టునట్టు లాలోకింపన్. 17

వ. అంత నయ్యుద్ధరంగంబునందు శ్రీరామభద్రుండు.

తెఱచిననోట వ్రేలుచు మదించిన యెఱ్ఱనినాల్కఁగల్గి సం
బరమున నాట్యమాడుచును బాహుచతుష్టయమందు ఖడ్గముల్
గురుతరమైనపుర్రెలు విలోలతనొప్పి, శవస్వరూపుఁడౌ
హరుహృదయాన నిల్చిన దిగంబరకాళికఁగాంచె వెండియున్.

నాల్కతో రక్తధారల నాకుచుండి
[illegible]కభీకరమైన విలోకనముల
చంపతపహించి దనుజుల రుండములను
మాలికలుగా ధరించిన కాళిఁగాంచె. 20

అరయ భయంకరంబయి, మహాత్తరశక్తులతోడఁ గ్రీడలన్
జరుపుచు. రావణాహ్వయపిశాచరు వేయిశిరంబు. లక్షణదా
కరములఁబట్టి లీలమాయఁ గందుకవర్గముగాఁగ నాడు దు
ర్భరవిలయాంధకారనిభవర్ణవికాసినిఁగాంచె రాముఁడున్. 21

శాత్రవులఁజీల్చి యాంత్రము
లాత్రమ్మున హారములుగ నలరిచి, తా లో
కత్రాసమ్ముగ ఘుర్ఘుర
గత్రధ్వని లెసఁగ మెలఁగెఁ గాళికయచటన్. 22

ధరణిఁగూలినయట్టి దానవదేహంబు
లింతింత మొండెముల్ వింతగాలిపె
రథగజతురగముల్ క్రథితంబులై యెల్ల
యెడలఁ దుత్తునియలై పడఁగనొప్పెఁ
గరచరణాదులం గలిగినరాక్షసుఁ
డొకఁడైనఁ జూప లేకుండనయ్యె
గళముల శిరములన్ గలుగునాభరణంబు
లట్టెయుండఁగఁ దలల్ మట్టువడియె.

నట్టి మాయుద్ధరంగంబు యమునిమంది
రంబనఁగనొప్పె; నాసహస్రకళు మొండె
మతిభయంకరమై యుండెనచట; రాముఁ
డన్నిఁటినిజూచి యాశ్చర్యమందె మదిని. 23

మాతృగణంబుతోఁ గలిసి మానకనృత్యమొనర్చు కాళికా
మాతృభయంకరాకృతి సమాంతముగాఁగని, నేత్రపద్మముల్
మూతలువడ్డఁ గంపమున మూపుననున్న ధనుస్సు బాణముల్
బాతెళజారె, రామునకవారితభీరుత యావహిల్లఁగన్. 24

ధాతయును రామమూర్తి విధంబుగాంచి
యచ్చెరువు నంది, జరిగిన యంతవిషయ

మిట్టులని చెప్పఁదొడఁగెఁ, దా నెంతయేని
భక్తితాత్పర్యయుక్త సంభ్రమముతోడ. 25

నీవున్ రావణబాణసంహతిని దుర్నిద్రుండవై యుండఁగాఁ
దేవీభావము నంది సీతయును శక్తింబూని ఖడ్గంబునన్
దేవారాతిసహస్ర శీర్షములఁదున్మెఁ; దానితోఁబోక, యీ
దేవిన్ రాక్షససర్వనాశ మమరన్ దీపించె నుగ్రాకృతిన్.

రామా! యీరణభూమిపైఁబడిన శీర్షవ్రాతముల్ బట్టి, నీ
భామారత్నము వానిఁగందుకగతిన్ బల్మారుఁ గ్రీడించె, తా
నేమాత్రంబును దృప్తి లేనిదయి సృష్టించెన్ స్వరోమావళీ
ధామంబేర్పడ మాతృకాగణముఁ బ్రోద్యత్క్రీడలన్
దోష్పహన్. 27

అరయుము రామ! యీమె జనకాత్మజ; సత్త్వ నసత్త్వ మేక మౌ
నిరుపమమైన మాయాసగుణ నిర్గుణ తత్త్వముఁ గల్గినట్టి యీ
పరమపతివ్రతన్ భయవిరహితదృష్టిని గాంచుమయ్యా! సం
బరమును బొందు; మీవు నిఁక మాయను దాఁటంగ వెలుఁగు
బుద్ధిచేన్. 28

బ్రహ్మదేవుని మాటల భావమెల్ల
నెఱిఁగి యా పురుషోత్తముఁ డీశ్వరుండు
రామచంద్రుండు భీతివిరహితచిత్తుఁ
డగుచు నానందమునఁ బొంగె నాత్మలోన. 29

[illegible] యంబునందుఁ బవ
నాత్మజుఁ డాహనుమంతుఁ డాత్మ స
[illegible]దనంతభావమునఁ
దత్త్వమెఱింగియు దేహభావనా
[illegible]దక్షుఁడై మఱచి
ప్రాంజలియై రఘురామ జానకీ
[illegible]జమున
భాగము తానొకండై వెలుంగఁడే!

[illegible]త్తము :—
[illegible]! యంచున్ హరవినుత నామా! యనుచు, సం
[illegible]న్ నీపాదరజ లవ సంపాదనరతిన్
[illegible] యోగీంద్రుల్ వరహృదయసంశుద్ధిని సదా
[illegible]! నీగానముల నొనరింపన్ వెలుఁగరే!

——

శ్రీరామచంద్రుడు దేవీస్వరూపమును సందర్శించుట

శ్రీధార్మిక విగ్రహా! త
ద్బోధానందస్వరూప! మునిజనసేవ్యా!
సాధిత రక్షోధ్వంసక!
శ్రీధన! భక్తార్తిశోష! శ్రీరఘురామా! 1

వింటివిగదోయి! జానకీవిశ్వశక్తి
సంభరితదివ్యగాథను; సావధాన
భక్తిమెయి నింక నాపరాశక్తి మహిమ
ఓ భరద్వాజ! యాలింపుమోయి నీవు! 2

వ. అని మఱియు నవ్వాల్మీకిమునిపుంగవుం డిట్లని చెప్పం
ం గె. 3

ద్భుతాశ్చర్యభయవిహ్వలాత్ముఁడైన
ామచంద్రుఁడు జానకీరమణిఁ గాంచి
బ్రహ్మవాక్కుల నాలించి, భక్తినతుల
సి, యీరీతిఁ బలికె విశ్వాసమలర. 4

శశికళాలంకార సాంద్రదేహచ్ఛాయ
నలరారు దేహము నందిమించి
సువిశాలనేత్ర విస్ఫురదంజన వికాస
భాసురమ్మగు ముఖాబ్జమున మించి
[illegible]రనాభి ప్రకాశిత తనుమధ్య
మమర, విశాలవక్షమున మించి
భవ్యమైన కచకుచోద్భాసితాభరణ ర
త్నప్రభాదీప్తి దిక్తటులమించి

సర్వభూత భయంకరోత్సాహివాచు
ప్ర[illegible]సన్నత్వంబుగావించు రమణివీవు
[illegible]రూపంబు నీవెనాకు
[illegible] ప్రార్థింతు నెంతయేని. 5

[illegible] ప్రార్థించిన నా
దేని [illegible] గగనాంతరంగదీపితమూర్తియై
[illegible] నాపురుషోత్తముఁ
[illegible] నారామభద్రు నరసి యిట్టులనెన్. 6

[illegible] తత్త్వమాహాత్మ్యయుఁడ నద్వయమూర్తివి నీవు, నీమనో
[illegible] పరాప్రకృతినై వెలుఁగొందెడు శక్తినేను; భా
[illegible] దేహధారివయి దిగ్జయమందియు నిన్నుమాయతా 7
[illegible] జుట్టుకొన నాత్మనెఱుంగకయుంటి వీవిధిన్.

భవవారాన్నిధి దాటఁజేయుదును మ
ద్భక్తాళినేవేళ, రా
ఘవ రామా! యిఁక నాస్వరూపముఁ గనం
గా దివ్యదృష్ట్యాలము
త్సవమొప్పన్ క్షణకాల మిచ్చెదను భా
స్వత్ శ్రీకళాసత్యమున్
శివమున్ సుందరమున్ మహోన్నతము వీ
క్షింపంగదే! నన్నటుల్. 8

వ. అని యూరకున్న యా సీతామహాదేవి నిజస్వరూ
పంబుఁ గాంచిన శ్రీరాముండును. 9

కోటిసూర్యప్రభా కోట్లతో సర్వస్థ
లముల వ్యాపించిన విమలతేజ,
వేలకువేలుగా జ్వాలావళింగూడి
కాలాగ్నిశత భయంకరముఖాభ,
దంష్ట్రాకరాళ దుర్ధర్ష, మహోన్నత
శూలహస్త, భయోత్తాలశూరదేహ
దీర్ఘజటాసటోద్దీపితాలంకార,
చంద్రకళాన్విత, చారునేత్ర
యై, మకుటపంక్తియు, నమితదీర్ఘ
గదయు, శంఖము, చక్రంబుఁ గరములందు
నరల మణికాంతులెసఁగు నూపురములలర
వెలుఁగు దేవిని రాముఁడుఁ గలయఁజూచె. 10

[illegible] మాల్యాంబరశుభ
[illegible]గలుగు దివ్యమణికాంతులతో
[illegible] గంధపుఁబూతల
[illegible]కిన గమగమలు గలుగు నెలఁతఁ గనియెన్. 11

సీ. [illegible] నేత్రమ్ములఁ బూనియున్నదియు
[illegible] కుసుమసంపదఁ గల్గినదియు
[illegible]లుతో సరలునున్నదియు
[illegible]లనెల్లఁ గల్పించునదియు
[illegible] లోపలన్ విరిసినట్టిదియు
[illegible]లంబుల కపల నున్నదియు
[illegible]క్తులనుండి సాగుచున్నదియు
[illegible]ప్రకాశము గల్గినదియు
[illegible]రాననుఁడు పాకశాసనుఁడు మఱియు
[illegible] యోగీంద్రులు హరిహరులాది
సకల దేవస్తుత్య చరితంబు గలిగి
ప్రకట సనాతనత్వము గల్గినదియు
[illegible] సర్వవ్యాప్తమై యుండునదియు
[illegible] మేర చరితసంబంధయైనదియు
[illegible] దేవీకథాద్భుతం బరసి
[illegible]నంత నమ్మహోదార తేజమున
[illegible]చిత్తుఁడై యా రామచంద్రుఁ
[illegible] భక్తిమై, నాత్మలో నట్లు

సదా నాత్మసంధానంబు మించి,
తరోంకారమ్ము ధ్వనియింపఁ జేసి
యు నెన్నిదా వివిధనామములఁ
రక, స్తోత్ర మిప్పగిదిఁ గావించె.

ంకితదేహయై భూమిపుత్రి
షమొదఁగ శ్రీరఘురాడ్వ
నష్టోత్తరసహస్రమంకితమగు
లఁజెప్పి స్తోత్రమొనర్చి మించె. 13

జ! మహాభా
గ్యం బద్భుతమును గల యీస్తోత్రం
ంచిన వినినన్
బొందుదురు పరమపద మవ్యయమున్. 14

క్షత్రియులును వై
జదువంగ బ్రహ్మానంది నిలువరే!
శూద్రులు ధనధా
న్యాఢ్యులౌదు రధికవిభూతిన్. 15

! భరద్వాజ! యొప్పఁగానిను మిది,
మహామహామారీ భయంబునందు,
భయముల జోరభయంబులం దొప్ప
భయములం, దామయభయములందు,

వివిధకష్టములందు, వేధించుశాత్రవ
వితతిమధ్యను, ననావృష్టులందు.
నే యుపద్రవములందేనియు, సీతాస
హస్రనామస్తోత్ర మటుపఠింప
వలయుఁ; దక్షణమఖిల శుభంబులగును;
శాంతిసౌశీల్యసౌఖ్యముల్ సంపదలును
నెందుఁగామ్యార్థముల నంది యిహపరములఁ
బాపనాశముగలిగి కైవల్యమబ్బు. 16

ఎచ్చట దీనిఁబఠింతురో,
యచ్చట సీతాసమేతుఁడై శ్రీరాముం
డచ్చుపడనిలిచి, భక్తుల
కిచ్చు నిహపరములయందు నెల్లశుభంబుల్. 17

విశ్వదేవీవృత్తము :—

శ్రీమద్వామాంకమ్మున్ బ్రసిద్ధప్రదీప్తిన్
భామారత్నం బా సీత వర్తింపఁ దమ్ముల్
సేమంబై సేవాభావసిద్ధిన్ జరింపన్
రామా! నిన్నున్ సింహాసనస్థున్ నుతింతున్. 18

సీతా నిజస్వరూపము

శ్రీహరిహరమూర్తి! పా
పాహర! సంస్మరణమాత్ర మఖిలార్తిహరా!
యూహాతీతా! పుంసాం
మోహనరూపా! మహేశపూజితరామా!

వ. వాల్మీకిమునీంద్రుండు స్వశిష్యుండైన భరద్వాజుఁ గాంచి మఱియు నిట్లనియె.

శ్రీరాముండు సహస్రనామవినుతిన్ సేవించి, సంతుష్టుండై నీరజోదారవినమ్రముఖాంభోజస్థితిన్ ప్రాంజలుండై యుండు, సీతారూపాంతరంగాంచియిట్లనియె "దేవి నన్నుంచు, నీవిశ్వాకారంబు భయంకరంబు; నిజరూపావాప్తి నొందంగ దే!

అంతట రామచంద్రహృద
యాంతరభావ మాలించి, జానకీ
కాంత తదీయసంస్తుతుల
కాత్మను సంతసమంది, వికర
భ్రాంతము శక్తిరూపము ని
వారణసేసి నిజస్వరూపము
త్యంతమనోజ్ఞమై వెలుఁగ
దక్షిణ మద్భుతవైఖరిఁ జూపినన్. 4

[illegible]ౌయత భవ్య నేత్రములును
బాహాయుగ్మంబును బరిఢవిల్ల
[illegible]భపాద హస్తముల్
ముగ్ధమోహనమైన మోము వెలయ
[illegible]పనూత్నకస్తూరి
తిలక మెల్లెపకాంతులొలకఁజేయ
శ్రీ[illegible] దన్ను సేవింపవచ్చిన
[illegible] గర్ణములు శోభల వెలుంగ
[illegible] సువర్ణంబులైన
[illegible]ప్రరాద్యాభరణము
[illegible] లెనయు సీత
[illegible] శ్రీ[illegible]మచంద్రుఁ డీక్షించెనచట. 5

[illegible] జిలుగుబంగరుజరిన్
[illegible]మైన పట్టుపుట్టంబుతోడ
[illegible] మువ్వలారసి కలస్వన
[illegible]లపించెడు మొలనూలుతోడ
[illegible] రత్నములకాంతు లీనెడు
కమనీయమౌ కంకణములతోడ
[illegible] బింబఫలంబును మించఁగా
వెలసిన యధరోష్ఠతలముతోడ
[illegible]హాసుస్మిత ముఖముతోడ
[illegible] కట్టి సీతను గలయఁ జూచి

భక్తి వైరాగ్యములనొప్పు సూక్తులలర
రాణఁ దనరార వినుతించె రామవిభుఁడు. 6

నేఁజేసినట్టి తపమును
నాజన్మము సఫలమయ్యె; ననోఘమితి; వో
శ్రీజానకి! వేయేలను
నైజభసన్మహిమఁ గాంచినాఁడను నగుటన్. 7

అవ్యక్తము నీతత్త్వము
సువ్యక్తము సేసి నాదుచూపులఁ గనఁగా
భవ్యతఁ బ్రసన్నవైతివి
యవ్యయమది యింక నేఁ గృతార్థుఁడనైతిన్. 8

ఏలోకములును నీమాలోకనప్రభా
వమున సృష్టింపఁగాఁ బడియె; మఱియు
నల, ప్రధానాదులౌ నఖిలలోకమ్ములు
నీయందె సుఖముగా నిలిచియుండె
నట్టియీలోకమ్ము లన్నియునీయందె
యిమ్ముగ నణఁగి లీనమ్ములగును
వికృతికిఁబరమైన ప్రకృతివిగా నీవు
మంగళప్రదఁగఁ జెప్పంగనాదు

తనర, నోదేవి! నీవెప్రధానము, పురు
షుండనఁగ, మహత్తత్త్వమఖండమైన

బ్రహ్మ, విశ్వేశ్వరుడు నవిద్య పరమనియతి
[illegible] కాలాదికమునిల్చె నీయెడలనె. 9

[illegible]శక్తి, వనంత, వరయంగఁ బరమేష్ఠి
వై సర్వభేదము లంటకుండ
[illegible] నీవు వివిధభేదమ్ములఁ
[illegible] లేనిదానవుగనైతి,
[illegible]ముగనే నీవుజన్మించితివి, నిన్ను
పురుషుఁ డాశ్రయమంది పరలుచుండు

[illegible] ప్రధానం బాదియగు విశ్వమంతయు
నీయాశ్రయంబున నిలచినదచు
[illegible]నందమూర్తివి, నీవె మాప
[illegible] మతులమహానందసంప్రాప్తిఁ గూర్తు
[illegible] మూర్తివై యలరి; నీవె
[illegible]మైన తేజంబవౌదు నిజము. 10

[illegible]గతులను నాత్మన్ను సత్సనాత
[illegible] బ్రహ్మమనఁగ నిన్ బలుకవలయు
[illegible]చిన [illegible] దొక్క
[illegible] వేదిక స్వర్గశక్తియును నీవ. 11

[illegible]వేత్తలకును బ్రహ్మము నీవౌదు
[illegible]లందుఁ గపిలజన్మ వౌదు
[illegible]లందు శంకరుఁడ వౌదు, వాదిత్యు
లం దుపేంద్రుఁడ వన నౌదు వీవె. 12

వసువులలోనఁ బావకుఁడ వీవౌదువు
వేదమ్ములను సామవేదమౌదు
వల, ఛందములను గాయత్రివి, విద్యలం
దధ్యాత్మవిద్యవై యలరుచుందు
గతులయందు పరమగతి, వెల్లశక్తు లు
లోన మాయాశక్తివై నెగడుదు
వాపరిచ్ఛేదమ్ములందుఁ గాలస్వరూ
పమున వెల్గుదువీవె విమలమగుచు
సర్వగోప్యంబులౌవాని సారమౌచు
నొప్పు నోంకారమనఁగ నిన్ జెప్పవచ్చు
నాశ్రమంబులలో గృహస్థాశ్రమంబు
వీశ్వరులలోన నీవె మహేశ్వరుఁడవు. 13

పురుషులలో సర్వభూతాంతరగతంబ
వై, పురుషాహ్వయమంది యుంటి
వుపనిషత్తులను గుహ్యోపనిషత్తువు
శాసింతె వెల్లభూజానితతిని
యుగములలోఁ గృతయుగమూర్తివౌదువు
విమలార్చిరాది మార్గములలోన
నాదిత్యమూర్తివై యలరారుచుందువు
వాక్కులలో సరస్వతివినీవె. 14
యతి మనోహర సౌందర్యయుతులలోన
శ్రీమహాలక్ష్మివై ప్రకాశింతువీవు

పక్షులందున గరుడాఖ్య పక్షి వీవు
సూక్తములలోపలఁ బురుషసూక్త మీవు. 14

సామగానములలో సామంబవీవయ్యె;
జపియింపఁగాఁ దగు సకలమంత్ర
సమితిలోపల నీవు సావిత్రివై తివి;
శాతరుద్రీయవు సర్వయజన
ములకు; ధాత్రీధరమ్ములలోన మేరువౌదు;
దువు; సర్పముల ననంతుండవౌ
విశ్వమంతట వెల్గు వివిధభూతములలో
బ్రహ్మవౌదువు; నీదుపరమతత్త్వ
మును విశేషించి చెప్పంగఁబోవ నేల ?
సంతతమును నీస్వరూపమై యలరు, నీకు
సత్యమైన యాకృతులే దరసిచూడ
సకలశక్తిప్రభాజగజ్జనని! సీత! 15

సంచితర కళావిశేష మగోచరంబు
నేకమును, నాదిమధ్యాంతహీన మహాచుఁ
జెలుపుకంటెఁ బరంబు శ్రేష్ఠము వివిక్త
ంబగు నగు నీదు తేజమ్ము నెమ్మిఁ దలఁతుఁ.

వ. మఱియు నోమహాదేవి! సకలసూత్రాంతరసన్నివిష్ట
మును ప్రధానమును, సంయోగవియోగ కారణంబును, తేజో
మయంబును, జన్మవినాశరహితంబును, ప్రాణాభిమాన సహి
తంబును నైన నీరూపంబునకు నమస్కారము. ఓ సీతాసతీ!

సర్వాశ్రయంబును, సర్వజగన్నిధానంబును, సర్వవ్యాపకంబును, నణుప్రభేదంబును, నాద్యంబును, బురుషానురూపంబును నయిన నీమహాతేజంబునకు సహస్రప్రణామంబులు. ఓ జగద్ధాత్రీ! ప్రకృతితత్త్వంబునందున్నదియు, త్రిగుణంబులకును బీజంబైనదియు, విజ్ఞానైశ్వర్య వైరాగ్యంబులం గూడినదియు, సప్తలోకాత్మకంబైనదియు నైన నీ తేజోరూపంబునకు నమస్కారము. ఓ జానకీనామ్నీ! అత్యద్భుత భేదసహితంబును, బురుషైకనాథంబును, ననేకర్తువిచారసంబును, జగదంతసంజ్ఞన్ బ్రవర్తిల్లునదియు, నశేషవేదాత్మకంబును నేకంబును, నాద్యంబును నైన నీదివ్యతేజంబునకు నమస్కారము. ఓ వైదేహీ! సూర్యమండలాంతర్గతంబును సహస్రశిరోవిరాజమానంబును సహస్రబాహుప్రభావయుతంబును, నపరిమితశక్తిసహితంబును; పురాణపురుషాకృతియు, నారాయణసమాఖ్యంబున నగు నీస్వరూపంబున కివే ప్రణామంబులు. ఓ దేవీ! కోరపంక్తితో బ్రళయాగ్నిసన్నిభంబై భయంకరంబైనదియు, సర్వభూత వినాశకారణంబైనదియుఁ, గాలాఖ్యంబగునదియు నైన నీ దివ్యరూపంబున కివే నా నమస్కారంబులు. ఓ సీతామహాదేవీ! సహస్ర ఫణిమండితంబును భూతాధిష్ఠితంబును, నప్రమేయంబును, సకలభారసహన సమర్థంబును, నైన నీయనంతమూర్తి వంతంబున కివే సాదంష్ట్రప్రణామంబులు. ఓజానకీ! అవ్యాహతంబైనయైశ్వర్యంబు గలదియు, జేసి కన్నులుగలదియు, బ్రహ్మానంద రసజ్ఞయు, నేకాకారయుఁ, బ్రళ

యంబు నందును నిలచియున్నదియు, నాకాశంబుననత్యంబు సేయుచున్నదియు, నగు నీ రుద్రరూపంబునకు సాష్టాంగ ప్రణామంబు లర్పించుచున్నాను. అని యనేక ప్రకారంబుల బ్రహ్మభావనాపరవశుండై నమస్కరించి,

తాసీరీతిగ రామచంద్రుండును సీతావిశ్వరూపంబు, నాత్మానందంబుగ, మాటిమాటికిని స్తోత్రావారమున్ జేసి, విజ్ఞానంబొప్పఁగఁ బ్రాంజలించుచు, నమస్కారంబులన్

జేయుచున్,

భూనాథుండటనిట్లు(దత్సవిధమందుఁ భక్తిభావంబునన్.
సామీప్యంబుగ భక్తిన్
స్వామిరఘూద్వహుఁడు నిలువ, వనితామణి సీ
తామహిమాన్వితనవ్వుచు
సామవచనములనుబలికెఁ జాతుర్యమునన్. 19

ఈరావణ సంహారం
బేరూపముతో నొనర్చి తిప్పుడు, మఱి నే
నారూపంబున నిత్యము
నూరక నిలచెదను మానసోత్తరమందున్. 20

కాయంబు నీదినీలం
బై యున్నను రావణోగ్రమగు శరపీడఁ
గాయము రక్తిమమైతగు
నీయెదుటన్ లోహితమున నిలచితి ననఘా! 21

రామా! నినునీ వెఱుఁగక
నా మహిమాకీ ర్తనమ్మునన్ గడగితి వే!
నీనూ(పావిలసన మిది
యేమని చెప్పంగను నహీనశ్లాఘ్యా!
అనురాగంబునఁ బల్కుచుంటి రఘు
రామా! నీమనో వేదనల్
గననయ్యెన్; భరతాదిసోదరులు, లం
కావాసులున్ వానరుల్
ఘనవాయ్వస్త్రమహత్వవేగముగ
నాకాశంబునన్ బోయి, స్వ
స్వనివాసంబుల (వాలినారు; సుఖులై
వారుండిరందందులన్. 23

అనియారీతిని బల్కు జానకిని
బోధానందుఁడౌ రామునిన్
గని యాకాశమునుండి దేవతలు
సానందంబునన్ బుష్పవృ
ష్టివర్షించిరి, (బహ్మదేవుఁడును
స్వస్తిన్ బల్కి దిక్పాలకా
ది నిలింపావళిఁగూడియేగె నటు
సంతృప్తాత్మభావంబునన్. 24

సీతారాములు మానవ
చేతస్సులతో పురంబుఁ జేరఁదలంపన్

వాతతథంబునఁ దక్షిణ
మే తరలి యయోధ్యఁ జేరె నీపుష్పకమున్. 26

భాస్కరవిలసితవృత్తము:—

నీకిటుప సుమతిఁ బట్టము గట్టన్
నిశ్చయమున సకలము సమకూర్పన్
ప్రాకటముగ భవదీయముఖంబున్
భాస్కరకరసమ సముదయమైన
ట్లాకృతి వెలిఁగె; నదే క్షణమందున్
న్యాయము గనకనె యడవులఁ కేగన్
నైకపరమునకుఁ గాదనకుండన్
గాఁ జనియటులనె వెలుఁగవె; రామా! 27

—o—

సత్యం శివం సుందరము

శ్రీసత్యాత్మ! శివంకర!
దానావన! శ్రీనివాస! ధార్మికమూర్తీ!
భాసురసుందరరూప వి
లాసా! శ్రీమత్పదాబ్జ! రఘుకులరామా! 1

అంత వాల్మీకి, శిష్యుడైనట్టి మౌని
నా భరద్వాజు నీక్షించి యనియె; నిట్లు
జానకీ సమాలింగితుఁడైన రాముఁ
డరుగఁ బుష్పకమున నయోధ్యాపురమ్ము. 2

అంతకుముందె వానరులు నట్లువిభీషణుఁ డాదిరాక్షసుల్
పంతము లెల్లఁ జెల్ల రఘువర్యుని రాముని గూర్చి యెంతయున్
జింతలవంతలన్ జివికి చేరిరయోధ్యకు; వారలెల్ల రా
వంతయు భావికార్యమెటులౌనొ యెఱుంగకయుండిర త్తఱిన్.

ఆపుష్పక నేమిస్వన
మాపురి భరతాదులెల్ల రావించి, మహో
ద్దీపితహృదయానంద
శ్రీపదులై నిలచి రెదురఁబృథ్వీస్థలిపైన్. 4

భరతాదుల్ కయివోడ్పులన్ నిలువ
నాపంక్తుల్ జలోద్భూతసుం
దరసౌగంధిక పుష్పజాలంబులన
నత్యంతంబు సీతమ్మకున్
బరమాత్మం దగు రామమూర్తికి
ఋషీంద్రస్వాదుభావాలకున్
ధర సుస్వాగత మిచ్చుచున్నదియనన్
రాజిల్లె నప్పల్వలున్. 5

వ. అట్టి సమయంబున నెల్లరును మహాత్మసంహాత్రాద్భుతానందకందళిత హృదయారవిందులై యుండ. 6

భరతాది సోదరపరివారమును గాంచి
యావానరాధిపుఁ డాదిసకల
వానరులను గాంచి వరవిభీషణముఖ్య
రాక్షసులను గాంచి రామవిభుఁడు
జానకితో ఋషీశ్వరులతో హనుమఁగూడి
యాంజనేయుఁడు వెంటనంటికొలువఁ
బుష్పకంబును డిగ్గి పుణ్యావశంబున
నెల్లవారలు సుఖులౌటఁ దెలిసి
పుష్కరద్వీప వృత్తాంతమును సమస్త
మెల్లరకుఁ దెల్పి రావణమృతివిధాన
మును, మహాశక్తి జానకీఘనతఁ దెలుప
నందఱును నద్భుతాత్ముల నలరినారు. 7

ప్రకృతియె సీత, రామనరపాలుఁడె యావరమాత్మ యంచు, భ
క్తికలితచిత్తులౌచు వినుతించిరి, నిర్మలభావసంపదన్
సకలజనంబుఁ; దా మచట జన్మమునొందుట, రామచంద్ర సే
వకులయి యుంటయే పరమభాగ్యముగాఁ దలపోసి రత్తఱిన్.
వానరరాక్షసప్రముఖభవ్యజనంబులు వారివారిసు
స్థానములందుఁ జేరికొనదాశరథిప్రభుఁ డానతిచ్చి, స
న్మానముసేయ, నెల్లరును మానసవీథుల రామచంద్రునిన్
జానకినిన్ స్మరించుచుఁ బ్రశాంతిని దాంతినిగల్గి యేఁగినన్. 9
మును వెల్లరు నత్తఱి సీ
తను రాముని దృష్టిఁదీర దర్శించియు దీ
వనలిచ్చి వెడలి రేతయు
సనాతనులు మీరటంచు, సన్నుతులలరన్. 10
పయిరామచంద్రుఁడు ధరాత్మజసీతనుగూడి, వేదవి
ద్యాపరతంత్రులై పరమ ధార్మికులౌచు దశ దశక ప్రభావశో
భాపరమేష్ఠులై యలరు బ్రాహ్మణవర్గము మార్గదర్శులై
పిలఁగా, దిగంతరావధిన్ గల ధాత్రికి సార్వభౌముఁడై. 11
సరయూనదీతటంబున
సురుతర నానావిధాధ్వరోద్భాసుండై
యిరవుగ సకలజనంబులఁ
బరిపాలనమున వెలింగె భద్రతమీరన్. 12
భరతలక్ష్మణశత్రుఘ్న పరసహోద
రత్రయంబటు భక్తిగౌరవము లెసఁగఁ

జనను సేవింప రాముఁ డిద్ధరను నేలె
రమ్యముగ నెల్లరకు రామరక్ష యనఁగఁ. 13

పదునొకండువేల వర్షములను రాజ్య
మేలె, రామవిభుఁడు; మేలుమేల
టన్న, రామరాజ్య మదియన్న విఖ్యాతి
యుగయుగాల నిలచియుండు నట్లు. 14

గురుతరానందమయము వైకుంఠమేమొ?
సకలభాగ్యోన్నతిన్ గల్గు స్వర్గమేమొ?
లేక, సుఖశాంతులకు సత్యలోకమేమొ?
యనఁగఁ బాలించె శ్రీరాముఁ డఖిలధరణి. 15

సురకిన్నరవిద్యాధరు
లరయఁగ గంధర్వులాది యక్షులమరులున్
ధర నేలు రామచంద్రుని
శిరములఁ గైమోడ్పులలరఁ జేయుదురనతుల్. 16

వ. అని యివ్విధంబున వాల్మీకిమహర్షి మంగళప్రదుం డగుచు బుద్ధిమంతులందును నగు భరద్వాజుం గాంచి మఱియు నిట్లనియె.

రామచరిత్ర యిట్టిదిఁగలరమ్యము నద్భుతమైనగాథలం
బ్రహ్మహితార్థ మిద్దాని విరచించితి, నన్నియు జెప్పరాదనన్
నేనమునే నెవ్వాత; యటు నేనును బద్ధుఁడనౌచుఁ జెప్పితిన్
నేనముగూర్చుదీనిని వచింపుము మానుల కెల్ల నీమునీ! 18

అద్భుతోత్తరకాండ సమాఖ్యఁదనరు
నీచరిత్రంబు సద్భక్తినెవఁడు వినునొ,
యట్టివాఁడు పరబ్రహ్మమై వెలుంగు
నో భరద్వాజ! మఱి, వినుమోయి! దీని. 17

మూఁడుసంధ్యల నీగ్రంథమున వెలుంగు
పద్యమొక్కటియైనను బఠనఁజేయు
వాఁడు సర్వోత్తమంబైన పథమునందు;
వినుము దీనిమాహాత్మ్యంబు మునివరేణ్య! 20

ఆదికావ్యము రామాయణాఖ్యఁదనరు
నందు, నిరువదినాల్గువేలైన శ్లోక
ములుగలవు, వానిపఠియించు పుణ్యమునకు
నెక్కుడగు నొక్కశ్లోకంబు నిందుఁజదువ. 21

ఇంద్రునకు నేను నాఁడు శుభేచ్ఛఁగలిగి
కఱపితినిదీని; నేఁడు నీగాంగతటము
నందుఁ జెప్పితి నీకు నియ్యది యనంగ
వేదమునకును మిన్నయై వెలుఁగుచుండు. 22

ఆదిక బ్రహ్మహృదబ్ధిరత్నమయి, తా
నాపైని, యూనారదా
త్మోద్బాత్తామృతవాచు నాహృదయని
త్యోపాసితం బయ్యె; నా
వేదంజేయనఁ జెల్లు రామచరితా
విర్భావమీరీతి ; యం
దేదోకొంత ప్రచారమయ్యె భువిలో
నిండాక నత్యల్ప మే. 23

రామచరిత మశేషంబు బ్రహ్మనార
దులకు నాకును దెలియు; నొరులకు నెవరి
కైన స్వల్పమె తెలియు; నయ్యదియు నేనె,
విశ్వకళ్యాణవాంఛఁ జెప్పితిని గొంత. 24

వ. ఓ భరద్వాజా! ఇప్పుడు మరల నద్భుతోత్తర కాండంబు నందలి సంగ్రహకథా విధానంబుం దెలిపెద నాలింపుము.

అంబరీషచరిత మాధారముగఁ జేసి
శ్రీమతీవిష్ణుల ప్రేమగాథ
నారదశాపంబు కారణంబుగ దండ
కాటవి మునులరక్తాశియైన
మండోదరీగర్భమందు లక్ష్మీదేవి
జన్మించి, సీతయై జనకునింట
నుండుట మఱియు విష్ణుండు నారదశాప
మున రామచంద్రుఁడై పుట్టుటయును
జానకీరాములకుఁ బెండ్లి జరుగుటయును,
భార్గవుఁడు రామవిశ్వరూపంబుగనుట,
యాంజనేయుఁడు పంపాప్రవాహినీత
టంబునను రామునందు విశ్వంబు, గనుట. 26

ఋశ్యమూకాద్రిపై శ్రీరామసుగ్రీవు
లకు సఖ్యమౌటయు లక్ష్మణుండు
కపిలిసంకింపఁగా గడఁగుట; రాముఁడు
రావణాదులఁ జంపి రాజ్యమొంది

మాయ యోధ్యాపురమందు మునీంద్రులుఁ
జేర, సంభాషించి, సీతవలన
వేయిశిరంబుల వెలుఁగు రావణగాథ
విని, యంతఁ బుష్కరద్వీపమునకు
సకలపరివారసహితుఁడై సనుట; మఱియు
నందు సీతామహాదేవి యద్భుతముగ
నాదిశక్తిస్వరూపిణియై యసురవి
నాశమొనరించుటయును విన్నాఁడవుగద. 27

మునులు సీతఁ దనను మునుకొని సేవింపఁ
బుష్కరంబునుండి పుష్పకమున
రాముఁడటు లయోధ్య రయమునఁ దాఁజేరె
సార్వభౌముఁ డగుచు జగతినేలె 28

శ్రీసీతారఘురామచంద్రుల మహచ్ఛ్రీచిత్తత్త్వమాగాథ, భా
షాసౌలభ్యము, భక్తవాంఛితఫలస్వాదుప్రపూర్ణం బహా!
శ్రీసౌభాగ్యదమైన యీకృతిని సచ్చింతాత్ముఁడై విన్నచో,
దాసుండై పఠియించుచో నిహపరార్థం బెవ్వఁడేనిన్ గనున్.

(శ్రీ)జనకాత్మజాహృదయభృంగ! భవస్మహిమావిలాసవి
భ్రాజితదివ్యగాథనటు రమ్యముగా విరచింపఁ జేసి, ని
ర్వ్యాజకృపాకటాక్ష పరిపాలనఁ జేసితి; వింక నీకృతిన్
దేజమెలర్పఁగా నయవిధిన్ బ్రియురాలుగఁ గైకొనంగదే!
మంగళమో రఘూద్వహా! యుమాపతిసంస్తుతదివ్యనామ! స
న్మంగళమోయి రాక్షసవినాశక! సజ్జన భక్తపాలకా!

మంగళమోయి మౌనిగణ మాన్యచరిత్ర! సమస్తభారతా
భంగుర ధర్మవిగ్రహ! శుభంకర! శ్రీకర! రామభూవరా!

మంగళ మహాశ్రీవృత్తము :—

శ్రీదశరథాత్మజుని సేవకులు భక్తులగు
సిద్ధులకు మంగళముగల్గున్
శ్రీద రఘురామజప జీవులకు రామకథఁ
జెప్పు సుకవీంద్రులకు నిత్య
శ్రీఁ దగనొసంగు మతిశేఖరులకున్ భరత
పృథ్విఁగల యార్షమత ధర్మా
రాధులకు మంగళము; ప్రాజ్ఞులగు సాధ్వులకు
రమ్యశుభమంగళమహాశ్రీ. 32

అద్భుతరామాయణము సంపూర్ణము